ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-9-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 238, పేజీలు : 10+6 వెల : 6.50

గత 30 రోజుల్లో 85 మంది ప్రపంచ నేతలను కలిశా: మోడీ 5లో

అయోధ్య రామమందిరం డిసెంబర్‌లో పూర్తి

# ఇక గేర్ మార్చి జనంలోకి



- వచ్చే రెండు నెలలు జగనన్న సురక్ష, 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమాలు
- మనల్ని ఎదుర్కొనే శక్తి విపక్షాలకు లేదు..
- టిక్కెట్ రానివారికి ప్రత్యామ్నాయం చూపిస్తాం
- ఎన్నికల్లో ఘనవిజయం మనదే: సిఎం జగన్

**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో మనమే ఘన విజయం సాధిస్తామని సిఎం దీమా వ్యక్తం చేసారు.మనం నిరంతరం జనంలో ఉండాలన్నారు.రాష్ట్రంలో వచ్చే రెండు నెలలు జగనన్న సురక్ష కార్యక్రమం, వై ఎపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని పార్టీ నుంచి చేపడుతున్నామన్నారు.రాష్ట్రంలో ఇక మనం గేర్ మార్చాల్సి వచ్చిందన్నారు,ఇప్పటి వరకు మనం చేసిన కార్యక్రమాలు ఒక ఎత్తు,ఇకపై చేసే కార్యాక్రమాలు మరొక ఎత్తు అంటూ కీలక వ్యాఖ్యలు చేసారు.
మంగళవారం సాయంత్రం సిఎం జగన్ తన క్యాంపు కార్యాలయంలో వైకాంగ్రెస్ పార్టీ రీజనల్ కో- ఆర్డినేటర్లు, ఎమ్మెల్యేలు,నియోజకవర్గ ఇన్‌చార్జీలు, ఎమ్మెల్సీలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. గడప గడపకు. జగనన్నకుచెబుదాం. జగనన్న సురక్ష కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష, ఎందుకు ఆంధ్రాకు జగనే (వై ఎపి నీడ్స్ జగన్) పేరుతో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై నెలరోజుల పాటు ప్రచారంపై చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఆరునెలలు ఎలా పనిచేసామన్నదే ముఖ్యమైన విషయం అన్నారు. 175కి 175 వైనాట్ అనేదిశలోనే మనంఎన్నికలు రణక్షేత్రంలోకి అడుగు పెడుతున్నామన్నారు. మనంఅనుకుంటున్న లక్ష్యం సాధ్యం (పాజిబుల్) కాబట్టే క్షేత్రస్థాయిలో సానుకూల పరిస్థితులున్నాయన్నారు. గడప.గడప కార్యక్రమంలో మనం ప్రజల దగ్గరకు నేరుగా వెళ్లా డం,వారు అడిగిన కార్యక్రమాలు చేసామన్నారు.మనం చేసిన ఈ పనికి జనంలో అత్యధిక స్పందన వచ్చిందన్నారు. వచ్చే ఎన్నికల్లో మనల్ని ఎదుర్కోనే మద్దతు లేనందుకే ఒంటిరిగా పోటీకి రాకుండా ప్రతిపక్ష పార్టీలు పొత్తులకు వెళ్తున్నాయన్నారు.పార్టీ పట్ల, ప్రభుత్వం పట్ల సానుకూల స్పందన చూసారు.ఇదే ఆత్మవిశ్వాసం,ఇదే ధైర్యం,ఇదు ముందస్తు ప్రణాళికతో అందరు అడుగులు ముందుకు వేయాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రజలతో నిరంతరం సంబంధాల నెరుపుతూ ఉండడం ముఖ్యమైన విషయం మన్నారు.
ఆర్గనైజెషన్, ప్లానింగ్, వ్యూహాలు మరొక ముఖ్యమైన అంశం అన్నారు. శాసనసభ నియోజకవర్గాల్లో విబేధాలు లేకుండా మానుకోవాలన్నారు. విబేధాలను పరిష్కరించుకోవాలన్నారు. వచ్చే ఆరు నెలల్లో వీటిపై దృష్టి పెట్టాలని స్పష్టం చేసారు. మనం అంతా ఒక కుటుంబంలో సభ్యులమేఅన్నారు. చాలామందికి టిక్కెట్లు రావొచ్చు, మరి కొంత మందికి ఇవ్వలేకపోవచ్చు అన్నారు. ≫2



# 'ఫాల్కే' వహీదా

## నాటి మేటి నటి వహీదా రెహ్మాన్‌కు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు

భారతీయ సినిమాకు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా అత్యున్నత పురస్కారం

'పద్మ భూషణ్' అందుకున్న జాతీయ నటి

మహిళా బిల్లు ఆమోదించిన తరుణంలో మహిళకు ఫాల్కే అవార్డు విశేషం: కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** ప్రముఖ నటి వహీదారెహ్మాన్ 2021 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంపిక అయ్యారు. కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ ఈ విషయాన్ని ప్రకటించారు. భారతీయ సినిమాకు చేసిన విశిష్ట సేవలకు గాను వహీదారెహ్మాన్‌ను ఈ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుకు ఎంపిక చేసినట్లుచెప్పారు. చారిత్రక మహిళా బిల్లును పార్లమెం ≫2

## ఇన్నర్ రింగ్‌రోడ్ కేసు

# లోకేష్‌ను ఎ-14గా చేర్చిన సిఐడి

**విజయవాడ, సెప్టెంబరు 26, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డులో మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను సిఐడి నిందితునిగా నిర్ధారించింది.ఈ కేసులో ఆయన ప్రమేయాన్ని,అధికార దుర్వినియోగాన్ని ఉటంకిస్తూ సంబంధిత విచారణ పరిధిలో 14వ నిందితుడిగా చేర్చింది.ఇందుకు సంబంధించిన పిటిషన్‌ను సిఐడి కోర్టులో అధికారులు మెమోగా ఫైల్ చేస్తున్నారు.ఈ కేసులో ఇప్పటికే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నిందితునిగా ఉన్నారు.అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో నిబంధనలకు విరుద్ధంగా అప్పటి మంత్రి పి.నారాయణతో కలిసి చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారని సిఐడి ఆరోపణ. ఆయనపై పిటి వారెంట్ ఎసిబి కోర్టులో పెండింగ్‌లో ఉంది.ఈ కేసులో నిందితునిగా ఉన్న నారాయణ హైకోర్టు క్వాష్ పిటిషన్ వేసారు.విచారణను అక్టోబరు3కు హైకోర్టు వాయిదా వేసింది.ఈ క్రమంలో ఇన్నర్‌రింగ్‌లో అక్రమాల పరిధిలో విచారణ చేస్తున్నట్లు సిఐడి ప్రకటించారు.ఇప్పుడు ఆయనను నిందితునిగా ఈ కేసులో చేరుస్తూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ప్రస్తుతం లోకేష్ తన తండ్రి కేసు విషయమై న్యాయవాదులతో ≫2



మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో ఎంపీలతో కలిసి భేటీ అయిన టిడిపి నేత లోకేష్

రాష్ట్రపతిని కోరిన టిడిపినేత లోకేష్

కేశినేని, గల్లా జయదేవ్, మరికొందరు ఎంపీలతో కలిసి రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన లోకేష్

అధికారపార్టీకి త్వరలో రిటర్న్ గిఫ్ట్ ఇస్తానని హెచ్చరిక

# ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు విజ్ఞప్తి చేసారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ ఎంపీలు కేశినేని శ్రీనివాస్(నాని), గల్లా జయదేవ్, కింజరపు రామ్మోహన్‌నాయుడు, కనకమేడల రవీంద్ర కుమార్‌లతో కలిసి రాష్ట్రపతిని కలిసారు.ఆమెకు ఎపి ప్రభుత్వ విధానాలపై వినతి పత్రం అందజేసారు, స్కిల్ డెవలప్‌మెంట్ కేసుపెట్టి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుపై ఎపి ప్రభుత్వం వేధింపు చర్యలకు పాల్పడిందన్నారు. ఆయన అరెస్ట్ విషయాన్ని ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు దృష్టికి తీసుకుని వెళ్లారు.
జగన్ పాలన, ప్రతి పక్షాల అణచివేతపై రాష్ట్రపతికి వివరించారు. రాష్ట్రపతితో భేటీ అనంతరం లోకేశ్ మీడియాతో మాట్లాడుతూ 2019 నుంచి ఎపిలో ప్రతిపక్షాలపై జరుగుతున్న అరాచకాలను రాష్ట్రపతికి వివరించామన్నారు. తెలుగుదేశం పార్టీ నేతలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన అంశాలను వివరించినట్లు తెలిపారు.మా వద్ద ఉన్న ఆధారాలన్నింటిని రాష్ట్రపతికి అందజేసామన్నారు.సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడితే కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారన్నారు. యువగళం పాదయాత్ర తిరిగి ప్రారంభిస్తానని నిన్న తాను ప్రకటించిన తరువాతనే తనను ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ఇరికించారన్నారు.ఇన్నర్ రింగ్ రోడ్డు,ఫైబర్‌గ్రిడ్, స్కిల్ డెవలప్‌మెంట్‌తో నాకేంటి సంబంధమన్నారు.ఇన్నర్ రింగ్ రోడ్డు లేకపోయినా కేసు ఎలా పెట్టారో అర్థం కావట్లేదన్నారు.ఢిల్లీలో ప్రతిపక్షపార్టీల నేతలను కలిసి ఎపిలో అరాచకాలపై ≫2

# సిఎం జగన్ పగటి కలలు

## లోకేష్‌ను అడ్డుకుంటే ప్రజలు గోరీ కడతారు

టిడిపి సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు



**అమరావతి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపిలో 40ఏళ్ల నుంచి నాలాంటి వారెందరమో రాజకీయాలుచేస్తున్నామని, మేం ఎపుడూ ప్రభుత్వ విధానాలపై విమర్శలుచేస్తామేకానీ,,. బరితెగించి వ్యక్తిగత ఆరోపణలు చేసింది లేదని టిడిపి సీనియర్ నేత, పొలిట్‌బ్యూరో సభ్యుడు సిహెచ్ అయ్యన్న పాత్రుడు అన్నారు. మంగళవారం ఆయన ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో మీడియాతోమాట్లాడారు. జైలుపక్షి జగన్‌రెడ్డి వచ్చాక రాజకీయాలు మొత్తం దారుణంగా తయారయ్యాయని అన్నారు.. చంద్రబాబుపై ఆయన కుటుంబ సభ్యులపై వ్యక్తిగత విమర్శలుచేయటం తప్ప, వైకాపా చేస్తున్నదేమిటని ప్రశ్నించారు. మంత్రి తన అధికారం ఉపయోగించుకుని డబ్బులు సంపాదించుకోవటం తెలిసినంతగా కొడాలినానికి ప్రజల గురించి రాష్ట్రం గురించి తెలియదని అన్నారు. సంస్కారం ఉన్న వారెవరూకూడ నానిలా దిగజారి మాట్లాడరు అని అన్నారు.
ఎన్టీఆర్ కుటుంబసభ్యుల మోచేతినీళ్లుతాగి నాని బతికాడనే విషయం ≫2



మంగళవారంమీడియాతో మాట్లాడుతున్న టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

# త్వరలో టిడిపి-జనసేన యాక్షన్ కమిటీ

## శుక్రవారం నుంచి మళ్లీ లోకేష్ 'యువగళం' పాదయాత్ర

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి పొలిటికల్ యాక్షన్ కమిటీ మంగళవారం భేటీ అయ్యింది. ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో తొలి సమావేశమైన భవిష్యత్ వ్యూహాలపై చర్చించిందని ఎపి టిడిపి అధ్యక్షుడు అచెన్నాయుడు తెలిపారు. ప్రధానంగా టిడిపి-జనసేన కలిసి ఈ ప్రభుత్వ దుర్మార్గాలు, దుశ్చర్యలపై పోరాడాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలిపారు. ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులు, కక్షసాధింపు విధానాలతోపాటు పాలకుల అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించినట్టు తెలిపారు. అలాగే త్వరలో రెండుపార్టీలసభ్యులతో ఉమ్మడి జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం జరిగినట్టు పేర్కొన్నారు. ఎక్కడా చిన్న ఆధారం లేని కేసులో అన్యాయంగా తమ అధినేత చంద్ర బాబును జైలులో పెట్టిన వైనంపై ప్రజలపక్షాన పోరాడుతూ ప్రశ్నించేవారిపై పెడుతున్న అక్రమ కేసులపై, టిడిపి యువనేత లోకేష్‌పై పెట్టిన ఇన్నర్ రింగ్‌రోడ్ కేసులోని వాస్తవాలను కూడ ప్రజలకు తెలియజేయాలని నిర్ణయించినట్టు తెలిపారు.
ఏకేసు లేదా మరే విషయంలో అయిన దొంగతనం, అవినీతి జరిగినట్టు తేల్చాలంటే కనీసంగా కొన్ని ఆధారాలు ఉంటాయని, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో అన్యాయంగా ≫2

# చంద్రబాబు 'క్వాష్'పై నేడు 'సుప్రీం' విచారణ

**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నిందితునిగా ఉన్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడి క్వాష్ పిటిషన్ భారత అత్యున్నత న్యాయస్దానం నేడు విచారిస్తుంది.చంద్రబాబు తరపు న్యాయవాదులు దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్‌ఎల్‌పీ)ని బుధవారం విచారించడానికి అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నిర్ణయం తీసుకున్నారు. ఎస్‌ఎల్‌పీని వాస్తవానికి నిన్న మెన్షన్ చేసేందుకు అనుమతినివ్వాలని సుప్రీం కోర్టును చంద్రబాబు న్యాయమూర్తి ≫2

# ఎసిబి కోర్టు విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బెయిల్,కస్టడీ పిటిషన్లపై విచారణకు విజయవాడ ఎసిబి కోర్టు బుధవారానికి వాయిదా వేసింది.ఈ కేసును ఇప్పటి వరకు విచారిస్తున్న న్యాయవాది ఒక రోజు సెలవుపై వెళ్లారు. దాంతో ఆమె స్థానంలో మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఇన్‌చార్జీ బాధ్యతలు తీసుకున్నారు.మంగళవారం ఈ కేసు విచారణకు వచ్చిన సందర్భంలో ఇన్‌చార్జీ జడ్జి రేపటికి వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. బెయిల్ పిటిషన్‌పై ఈ రోజు తమవాదనలనువినాలని బాబు తరపు ≫2

# సంక్షేమమే సర్కార్ లక్ష్యం

## గ్రామీణ పాలనలోనూ అద్భుతమైన మార్పులు

జగనన్న ఆరోగ్య సురక్ష వినూత్న పథకం

అసెంబ్లీలో జవాబిచ్చిన వివిధ శాఖల మంత్రులు



**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** సచివాలయ వ్యవస్థతో గ్రామీణ పరిపాలనలో అద్భుతమైన మార్పులు తీసుకుని వచ్చినట్లు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు స్పష్టం చేస్తే,దూపదీప నైవేద్యాల స్కీమ్‌కు ఎప్పటికప్పుడు నిధులు విడుదల చేస్తున్నామని మరో ఉపముఖ్య మంత్రి కొట్టు సత్యనారాయణ, వైద్య ఆరోగ్య రంగంలో ఆరోగ్యశ్రీ విప్లవాత్మక చర్యని,జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి దీర్ఘకాల వ్యాధి గ్రస్తులను గుర్తించి ప్రత్యేక ఆరోగ్యశిబిరాల అందిస్తున్నామని వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు నాలుగవ రోజు ప్రారంభమయ్యాయి.ఉదయం తొమ్మిది గంటలకు స్పీకర్ తమ్మినేని సీతారామ్ సభ ప్రారంభం కాగానే ప్రశ్నోత్తరాలకు అనుమతించారు.విపక్ష సభ్యులు సమావేశంలో లేనప్పటికి,సభలో అధికార పార్టీ సభ్యులు నిష్కర్షగా, నిర్మోహమాటంగా అడిగారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఆయా మంత్రులు వివరణఇస్తూ పలుచలోక్తులు విసిరారు. ముఖ్యంగా ఆయన తామంతా ప్రసాదం భక్తులమంటూ ఒక సందర్భంలో చేసిన వ్యాఖ్య సభలో నవ్వులు పూయించింది.
సభలో టిడిపి ఎంఎల్ఎల ప్రశ్నలకు సంబంధించి చర్చకు వచ్చినప్పుడు వారు సభలో లేనందున వాటిని వాయిదా వేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని సీతారామ్ తెలిపారు. దేవాదాయశాఖపై శాసన సభలో ఎంఎల్ఎలు బియ్యపు మధుసూధన్‌రెడ్డి, మల్లాది విష్ణు,బ్రహ్మనాయుడు తదితరులు అడిగిన ప్రశ్నలకు ఆ శాఖను నిర్వహిస్తున్న ఉపముఖ్య మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ హిందు ధర్మం ఒక మతం కాదని,మన జీవనశైలి అని అన్నారు. సనాతన సంప్రదాయాలు,హిందు ధర్మాన్ని భావితరాలకు అందించాలనే మహోన్నత ఆశయంతో పెద్దఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దేవదాయశాఖ పరిధిలో ఉన్న 23,001 దేవాలయాలు, 1742 ధార్మిక సంస్థలు, 133మఠాలు పవిత్రతను కాపాడేందుకు, ఆస్తులను పరిరక్షించేందుకు సిఎం జగన్ ≫2

# పరిటాల సునీత ఆమరణ దీక్ష భగ్నం

3లో

27-09Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:19 AM Page 1





మంగళవారం ముంబయిలోని ఎండిఎల్ షిప్‌యార్డ్స్‌ను సందర్శించిన రక్షణ కార్యదర్శి గిరిధర్ అరమనె

# ఇక గేర్ మార్చి జనంలోకి

≫ ప్రజల్లో ఎవ్వరి ఇన్నేళ్ళ కోరిక అనే ప్రతిపాదిక నిర్ణయాలు తీసుకోవచ్చున్నారు. టిక్కెట్టు ఇవ్వనంత మాత్రాన,ఆ వ్యక్తి మన మనిషి కాకుండా పోతారా? అని ప్రశ్నించారు.టిక్కెట్టు ఇవ్వనంత మాత్రాన నా వాళ్ళు కాకుండా పోరు అంటూ కీలక వ్యాఖ్యలు సీఎం జగన్ చేసారు.ఇట్టు ఉంటే, మూడేసుకోవచ్చు అని ఇది వరకే చెప్పానన్నారు.టిక్కెట్టు ఇవ్వే విషయంలో ప్రతి ఒక్కరు నా నిర్ణయాలను పెద్ద మనస్సుతో స్వాగతించాలా అన్నారు. టిక్కెట్టు ఇవ్వని వాళ్ళలో వారికి మరొకటి ఇస్తామన్నారు. వీడరు మీద,పార్టీ మీద నమ్మకం ఉంచాలన్నారు. సర్వేలు కూడా తుది దశలో వస్తున్నాయన్నారు.వివిధ దశ సర్వేలు కూడా జరుగుతుంటాయి. ఎంత ఎక్కువ ప్రజల్లో ఉంటే, అంత మంది ఫలితాలు మీ పట్ల వస్తాయన్నారు.,అందుకనే ప్రజల్లో మమేకమయ్యే ఉండాలని సూచించావన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని పార్టీ నుంచి చేపడుతున్నామన్నారు. వచ్చే రెండు కార్యక్రమాలు చేపడతామన్నారు. గతంలో చేసిన జగనన్న సురక్ష కార్యక్రమం వల్ల చాలా పాజిటివ్ వచ్చిందన్నారు.దాదాపు 98 లక్ష సర్టిఫికెట్లు ఇచ్చామన్నారు.అర్హులైనారికి అవసరమైన ద్రువ పత్రాలను జారీ చేసామన్నారు.దీని లాగే ఆరోగ్య సురక్ష ఉండబోతున్నారు అన్నారు. ఆరోగ్యపరంగా ప్రతి ఇంటిని జల్లెడపడతామన్నారు. ఉచితంగా మందులు,పరీక్షలు చేస్తామన్నారు. గుర్తించిన వారికి చేయూతనిచ్చి వారికి మెరుగైన చికిత్సలు అందిస్తామన్నారు.నయం అయ్యేంత వరకు విలేజ్ క్లినిక్,ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో వారికిచేయూతనిస్తామన్నారు.ఇందులో ప్రజాప్రతినిధులను, పార్టీ శ్రేణులను మమేకం చేస్తామన్నారు. మొత్తం 5 దశల్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు.మొదటి దశలో వాలంటీర్లు, గృహ సారథులు ప్రతి ఇంటికీ వెళ్లి ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురించి వివరిస్తారు.రెండో దశలో ఎఎన్ఎంలు, సీహెచ్‌ఓలు,ఆశా వర్కర్లు ప్రతి ఇంటికి వెళ్లి పరీక్షలు చేయడానికి వెళ్తారు. ఆరోగ్యశ్రీపైన అవగాహన కల్పిస్తారన్నారు.మూడో దశలో వాలంటీర్లు, గృహ సారథులు, ప్రజా ప్రతినిధులు క్యాంపు ఏర్పాటు,తేదీ. వివరాలు తెలియ చేస్తారన్నారు.నాలుగో దశలో క్యాంపులను ఏర్పాటు చేస్తారు.ఐదో దశలో అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి వారికి నయం అయ్యేంత వరకు చేయూత నిస్తారని వివరించారు. ఎఎన్ఎం/సిహెచ్‌ఓల ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో అవసరమైన శిక్షణ, ప్రచార సామాగ్రి టెస్టింగ్ కిట్లను,ఔషధాలను,అవసరమైన ఇతర సామాగ్రిని ముందుగానే వారికి అందజేయాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో సాధారణ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు, గర్భిణీలు,బాలింతలు తగిన బరువులేని పిల్లలు, క్షయ, కుష్టు సంక్రమించని, సంక్రమించే వ్యాధులతో బాధపడేవారిపై ప్రత్యేక దృష్టి సారించేలా చూడాలన్నారు. ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్ అనీమియా, మలేరియా,డెంగ్యూ తదితర వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.పట్టణ ప్రాంతాల్లోని మురికివాడ ప్రజలకు పూర్తిస్థాయిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలా అన్నారు.వారిలో ఎటువంటి ఆరోగ్య సమస్యలున్నా వెంటనే తగిన వైద్యసేవలు అందజేయాలని ఆదేశించారు.



మంగళవారం సూరత్‌లోని స్వామి నారాయణ్ గురుకుల్‌లో పుణ్య స్నానాలు ఆచరిస్తున్న సాధువులు

## నేటికి వాయిదా

≫ న్యాయవాదులు జడ్జిని అభ్యర్థించారు.బెయిల్ విషయంలో విచారణలో తాత్సర్యంపై వారు ఆందోళన వ్యక్తం చేసారు.రిమాండ్‌లో ఉన్న చంద్రబాబు ఆరోగ్యపరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోవాలని చంద్రబాబు న్యాయవాదులు ఎసిబి కోర్టు న్యాయమూర్తిని కోరారు.ఒక్క రోజు వాదనలు విని ఉత్తర్వులు ఇవ్వడం కష్టమని ఎసిబి కోర్టు జడ్జి అభిప్రాయపడ్డారు.బుధవారం నుంచి తాను సెలవుపై వెళ్తున్నట్లు తెలిపారు.బుధవారం రెగ్యులర్ కోర్టులో వాదనలు వినిపించాలని ఏసీబీ కోర్టు ఇన్‌చార్జ్ జడ్జి సూచించారు.సిఐడి, చంద్రబాబును మరో ఐదు రోజులకు కస్టడీ కోరుతూ వేసిన పిటిషన్‌పై నిర్ణయం కూడా బుధవారం తీసుకుంటారు. ఇన్నర్ రింగ్‌రోడ్డు,ఫైబర్‌నెట్ స్కామ్‌పై సిఐడి పీటీ వారెంట్లపై పిటీషన్లను ఎసిబి కోర్టులో దాఖలు చేసింది. వీటిపై విచారణ రేపు జరిగే అవకాశం ఉంది.సోమవారం బెయిల్ పిటిషన్ విషయంలో ఎసిబి కోర్టు న్యాయమూర్తి చంద్రబాబు న్యాయవాదులకు ఒక స్పష్టత ఇచ్చారు.కస్టడీ పిటిషన్ తరువాత మాత్రమే తాను బెయిల్ పిటిషన్ విచారిస్తామని, ఈరెండు పిటిషన్లను మంగళవారానికి వాయిదా వేస్తున్నామని వివరించారు. బెయిల్‌పై పలు పిటిషన్లు దాఖలు చేసిన అంశంపై ఏసీబీ కోర్టు న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.నేడు కొందరు న్యాయవాదులు చంద్రబాబుకు బెయిల్‌పై పిటిషన్లు వేసినట్లు సమాచారం.ఈ క్రమంలో బెయిల్,కస్టడీ పిటిషన్‌పై నిర్ణయాన్ని ఇన్‌చార్జ్ న్యాయమూర్తి వాయిదా ఒక రోజు వాయిదా వేశారు.

## పగటి కలలు

≫ తెలుగువారందరికీ తెలుసు అని అన్నారు. దివంగత హరికృష్ణకు టీలు అందించి ఆయన ఆశీర్వాదంతో చంద్రబాబు దయతో నాని ఇప్పుడు ఈస్థితిలో ఉన్నారని అన్నారు. నాని లాంటి వ్యక్తిని తరిమేసి మంచి వ్యక్తిని ఎన్నుకోవాలని గుడివాడ నియోజకవర్గవాసులను కోరుతున్నానని అన్నారు. ప్రజాస్వామ్యంలోఎవరైనా మాట్లాడుకోవచ్చని, కానీ నాని నువ్వు నోరు అదుపులో పెట్టుకోకుండా మాట్లాడితే మహిళలు చెప్పులతో కొట్టే రోజు వస్తుందన్నారు.వచ్చేవారం నుంచి లోకేష్ పాదయాత్ర ప్రారంభిస్తున్నట్లు చెప్పి, అనుమతులకు దరఖాస్తు చేస్తే, వెంటనే రాజమహేంద్రవరం వదిలి మరమ్మతులు గుర్తొస్తాయన్నారు.. యువగళం పాదయాత్ర రాజమహేంద్రవరం వంతెనపై నుంచివెళ్లకూడదని ఆలోచిస్తారా? అని ప్రశ్నించారు. లోకేష్ దెబ్బకు ఎందుకు భయపడుతున్నారని అన్నారు. ఇలాంటి పిచ్చిపనులు మానుకోకుంటే ప్రజలు మీకు శాశ్వతంగా గోరీ కడతారని తెలుసుకోవాలన్నారు. ప్రజల కోసం ప్రజామద్దతుతో జరిగే యువగళంను ఆపితే ఈ ప్రభుత్వం తన గొయ్యి తానుతవ్వుకున్నట్టే ..అని అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు.

## 'ఫాల్కే' వహీదా

≫ టులో ఆమోదించిన తరుణంలోనే ఫాల్కే అవార్డుకు వహీదా రెహమాన్ ఎంపిక కావడం గర్వ కారణమని ఒక ట్వీట్‌లో అభినందనలు తెలిపారు. వహీదారెహ్మాన్‌కు దాదాసాహెబ్ ఫాల్కే లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ప్రకటించడం చాలా సంతోషంగా ఉంది. భారతీయ సినిమాకు ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా ఈఅవార్డులభించింది. ప్యాసా, కాగజ్‌కాఫూల్, చాందినీ కా చాంద్, సాహెబ్ బీబీ ఔర్ గులామ్, గైడ్, ఖామోష్ వంటి పలు హిందీ చిత్రాలు చేశారు. అయిదు దశాబ్దాల నట చరిత్రలో ఎన్నో గొప్ప పాత్రలు చేశారు. ఆమె నటించిన రేష్మా ఔర్ షెర చిత్రానికి జాతీయ ఉత్తమ చిత్రం అవార్డు వచ్చింది. పద్మశ్రీ, పద్మభూషణ్ అవార్డులు ఆమెను వరించాయి. కఠోర పరిశ్రమ, వృత్తి నిబద్ధతతో భారతీయ మహిళా శక్తిని వహీదా చాటుకున్నారు. నారీ శక్తి వందన్ బిల్లును పార్లమెంటు ఆమోదించిన తరుణంలో ఆమెకు జీవిత సాఫల్య పురస్కారం రావడం అందరూ గర్వించదగిన విషయం. సినిమాలు, ఫొటోగ్రఫీ, సమాజసేవ వంటిరంగాలలోనూ వహీదా తమ ప్రతిభను, సేవా భావాన్ని చాటుకున్నారు. భారతీయ చలన చిత్ర పరిశ్రమకు పేరు ప్రతిష్టలు తెచ్చిన వారిలో ఒకరైన వహీదా రెహ్మాన్‌కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియచేసుకుంటున్నాను అని అనురాగ్ ఠాకూర్ తన ట్వీట్‌లో తెలిపారు. వహీదా రెహ్మాన్‌కు ఈ ఏడాది చివర్లో దాదాసాహెబ్ ఫాల్కే జీవిత సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. ఆమెకు ముందు భారత చలనచిత్ర పరిశ్రమ నుంచి ఆశాపరేఖ్ ఈ అవార్డును అందుకున్నారు.

## యాక్షన్ కమిటీ

≫ చంద్రబాబును జైలులో పెట్టారన్నారు. ఆధారాలు చూపమంటే విచారించి చెబుతామంటున్నారని, అలాగే ఫైబర్ గ్రిడ్ నెట్ ప్రాజెక్టును తెరపైకి తీసుకొచ్చారన్నారు.. దానికి కొనసాగింపుగా ఇన్నర్ రింగ్‌రోడ్ వ్యవహారంలోనూ జరిగిందని అంటున్నారని అన్నారు.నిర్మాణమే జరగని ఇన్నర్ రింగ్‌రోడ్‌లో అవినీతి జరిగిందని చెప్పటం ఈ పనికిమాలిన ప్రభుత్వానికే చెల్లిందన్నారు. ఈ విధంగా ప్రభుత్వం కక్షసాధింపులే ధ్యేయంగా రోజుకొకటి తెరపైకి తెస్తున్న అంశాలపై ప్రజల్లోకి తెల్చుకోవాలని టిడిపి పొలిటికల్ యాక్షన్ కమిటీ నిర్ణయం తీసుకున్నారు. అలానే నారా లోకేష్ యువగళం పాదయాత్రలను అడ్డుకోవాలని చూస్తున్నారనిఅన్నారు. దీనిపైకూడా సమావేశంలో చర్చించామని, చంద్రబాబు అక్రమ అరెస్టుతో నిలిచిపోయిన పాదయాత్రను తిరిగి శుక్రవారం రాత్రి 8.15 గంటలనుంచి రాజోలు నుంచే ప్రారంభించాలని లోకేష్‌తోపాటు తామంతా ఉమ్మడిగా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. పాదయాత్ర కొనసాగింపుకు అన్ని అనుమతులు తీసుకున్నామని తెలిపారు. ఇన్నర్ ఒకవేళయితే, మమ్మల్ని దైవాలలో పెట్టిన ఈ ప్రభుత్వం మరోవక్క ఓటర్ల జాబితాలో అవకతవకలు, దొంగ ఓట్లు చేర్పటంపై దృష్టిసారించి అనుకున్న పనిని పక్కా ప్రణాళికతో చేసుకుంటూ పోతోందన్నారు. ఓటరు జాబితాను పరిశీలించి తొలగించిన అర్హుల ఓట్లు తిరిగి చేర్పించటంపై దృష్టిపెట్టాలని నిర్ణయం చేసినట్లు తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అధికారులు దృష్టికి సమస్యలు తీసుకెళ్లి అవి పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు.. ప్రభుత్వం నుంచి ప్రతిఘటనను వస్తే ఈ వ్యవహారంపై కూడా పోరాడతామన్నారు.

## కాపాడండి

≫ వివరించామన్నారు. రోజుకో వదంతి,రోజుకో కేసులతో వేధిస్తున్నారన్నారు. తప్పకుండా రిటర్న్‌గిఫ్ట్ ఇచ్చే బాధ్యతను తీసుకుంటానన్నారు. జగన్ ప్రభుత్వం దొంగ కేసులు పెట్టి మమ్మల్ని వేధిస్తోందన్నారు. కేసులకు సంబంధించిన ప్రభుత్వం వద్ద ఎలాంటి ఆధారాలు లేవన్నారు. కేసు పెట్టాక ఆధారాలు ఇవ్వాలని సీఐడీ అధికారులను కోరుతున్నారు.చంద్రబాబుపై కక్ష సాధించడానికి తప్పించి ఆయనపై పెట్టిన ఒక్క కేసులోను చంద్రబాబు పాత్రలేదన్నారు.తనకు,తన కుటుంబ సభ్యులకు పైసా రాలేదన్నారు.ఆయా కంపెనీల వద్ద ఒక కప్పు టీ కూడా తాగలేదన్నారు.

## చేర్చిన సిఐడి

≫ సమాలోచనలు చేస్తూ ఢిల్లీలో ఉన్నారు.లోకేష్ తాను వారం రోజుల తరువాత ఆపేసిన యువగళం పాదయాత్రను ప్రారంభిస్తానని ప్రకటించారు.ఈ నేపథ్యంలో ఆయనపై ఇన్నర్ రింగ్‌రోడ్డు అక్రమాల వ్యవహారంలో నిందితునిగా చేరుస్తూ కోర్టులో పిటిషన్ నమోదు చేసింది. ఈ అంశంపై ఏపి హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేసేందుకు లోకేష్ తరపు న్యాయవాదులు ప్రయత్నిస్తున్నారు.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:26/09/23

DAY - SINGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 923418
2nd Prize Rs.7000/- 88391
3rd Prize Rs.3500/-
01598 12584 13448 26383 32745
38320 57258 64608 74276 85278
4th Prize Rs.200/-
2585 2866 3648 4309 6279 6721 6939
7294 8253 9380
5th Prize Rs.100/-
0744 1918 2191 4219 4483 4808 4840
4915 5222 7422
6th Prize Rs.50/-
0076 1469 3095 4025 5328 6964 8713
0294 1530 3105 4067 5499 7038 8894
0356 1646 3113 4074 5571 7729 8959
0413 1875 3196 4256 5729 7770 9106
0693 2030 3203 4272 5761 7785 9298
0704 2251 3214 4436 5952 7873 9536
0733 2253 3225 4699 6062 7989 9572
0763 2349 3284 4747 6083 8030 9575
0854 2473 3313 4827 6233 8133 9595
0894 2484 3335 4905 6262 8193 9708
0961 2701 3387 4944 6348 8302
1089 2847 3411 4949 6473 8471
1168 2868 3620 5039 6783 8505
1265 2931 3632 5063 6784 8526
1276 3074 3912 5095 6875 8642

DAY - KUIL SERIES Dr No:206
1st Prize Rs.100000/- 829240
2nd Prize Rs.7000/- 24018
3rd Prize Rs.3500/-
16803 21893 42721 54498 56021
60807 67208 77426 83200 95796
4th Prize Rs.200/-
0040 1311 1318 1751 2230 2533 3393
5758 6011 6338
5th Prize Rs.100/-
0519 0773 1508 2625 6373 6697 6985
7627 8512 8583
6th Prize Rs.50/-
0130 1471 3243 5443 6933 8011 9416
0324 1557 3308 5471 6951 8042 9430
0373 1802 3435 5636 7074 8129 9450
0388 1975 3480 5690 7114 8511 9545
0430 2064 3690 5751 7181 8532 9625
0435 2080 3791 6053 7205 8688 9628
0483 2183 3819 6063 7235 8769 9735
0486 2194 3869 6079 7254 8797 9838
0524 2408 4085 6193 7267 8874 9858
0596 2413 4141 6212 7612 9023 9954
0602 2874 4243 6245 7700 9130
0955 2917 5192 6470 7777 9163
1297 2923 5233 6610 7791 9317
1347 3005 5344 6704 7838 9344
1373 3036 5421 6862 7956 9375

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:26/09/23

DAY - ROSA SERIES Dr No:206
1st Prize Rs.100000/- 557583
2nd Prize Rs.7000/- 00427
3rd Prize Rs.3500/-
03111 03942 25985 48240 49466
49846 63147 72301 88007 95604
4th Prize Rs.200/-
0044 0406 1111 3251 3882 5047 5787
6683 6978 7175
5th Prize Rs.100/-
1214 2822 3054 4413 6983 8500 9107
9182 9229 9747
6th Prize Rs.50/-
0035 0688 2601 4128 5851 7008 8548
0038 0722 2703 4194 5889 7147 8571
0057 0861 2746 4201 6076 7215 8914
0130 1125 2867 4209 6173 7260 8933
0174 1223 2897 4331 6293 7420 8999
0182 1434 3120 4402 6348 7426 9093
0191 1442 3158 4547 6403 7468 9460
0275 1605 3289 4835 6419 7686 9575
0355 1635 3506 4957 6528 7779 9780
0429 1706 3859 5092 6535 8043 9806
0563 1891 3887 5150 6580 8113
0574 2085 3941 5212 6764 8128
0578 2203 4002 5284 6863 8153
0615 2223 4046 5695 6881 8355
0661 2288 4079 5696 6966 8409

DAY - DEAR SERIES Dr No:206
1st Prize Rs.100000/- 483834
2nd Prize Rs.7000/- 22619
3rd Prize Rs.3500/-
11217 16083 24864 34374 61659
63951 67811 76341 78051 81939
4th Prize Rs.200/-
0595 0759 2238 3092 3940 5491 7389
7527 7661 7998
5th Prize Rs.100/-
3376 3444 3604 4025 5630 5965 6431
7161 7881 9125
6th Prize Rs.50/-
0036 1155 2664 4362 5356 6593 7904
0149 1495 2685 4478 5365 6596 8193
0153 1799 2697 4520 5372 6606 8877
0279 1843 2830 4527 5439 6639 9048
0289 1975 2909 4563 5502 6851 9089
0499 2065 3094 4614 5549 6892 9406
0581 2066 3166 4636 5732 6933 9567
0618 2174 3267 4718 5748 6956 9661
0636 2219 3290 4849 5827 7008 9879
0704 2253 3327 4929 5830 7058 9896
0847 2254 3703 4991 5890 7088
0848 2423 3832 5138 5977 7131
0982 2513 3933 5149 6004 7375
0992 2534 3974 5166 6054 7689
1150 2554 4177 5320 6217 7748

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:26/09/23

DAY - THANGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 923100
2nd Prize Rs.7000/- 94883
3rd Prize Rs.3500/-
03985 04006 09543 13617 14020
17768 41407 45098 76809 82257
4th Prize Rs.200/-
0306 0394 0904 1063 1721 2353 5511
7403 7480 9796
5th Prize Rs.100/-
0005 1180 3589 3702 4110 6065 7604
7676 8544 9896
6th Prize Rs.50/-
0084 0982 2143 3539 4485 6779 8981
0138 1067 2151 3662 4597 6884 9096
0197 1174 2291 3693 5000 7083 9195
0247 1284 2514 3877 5172 7247 9204
0353 1293 2640 3885 5457 7852 9242
0494 1299 2663 3928 5665 7890 9427
0608 1365 2791 4095 6151 8058 9666
0613 1396 2814 4096 6174 8280 9692
0622 1416 3023 4115 6178 8297 9854
0641 1512 3168 4117 6246 8307 9929
0711 1573 3237 4137 6282 8474
0814 1634 3362 4241 6411 8673
0850 1933 3374 4282 6529 8685
0930 1992 3496 4306 6630 8884
0933 2102 3510 4382 6639 8947

DAY - VAIRAM SERIES Dr No:65
1st Prize Rs.50000/- 139294
2nd Prize Rs.7000/- 51048
3rd Prize Rs.3500/-
10405 20764 60415 64834 66693
68196 81106 82713 84828 90470
4th Prize Rs.200/-
0381 0497 0664 3268 3715 3756 5467
7700 8101 9858
5th Prize Rs.100/-
2750 3794 4223 4790 5221 6305 7341
8050 9372 9419
6th Prize Rs.50/-
0011 2328 3558 4324 5596 7752 8945
0223 2349 3601 4458 5697 7762 8976
0249 2403 3666 4521 5812 7987 9148
1045 2597 3742 4553 6104 8041 9210
1210 2619 3792 4691 6152 8090 9228
1285 2641 3838 4906 6198 8122 9477
1397 2801 3872 4943 6504 8134 9491
1442 2876 3878 4997 6692 8198 9513
1604 2933 3899 5030 6935 8413 9778
1613 3150 3912 5222 7051 8415 9891
1698 3152 3973 5364 7057 8545
1770 3170 3990 5388 7080 8609
1831 3307 4294 5480 7093 8617
1889 3373 4295 5499 7337 8791
2046 3459 4322 5518 7439 8836

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:26/09/23

DAY - NALLANERAM SERIES Dr No:206
1st Prize Rs.50000/- 837238
2nd Prize Rs.7000/- 78362
3rd Prize Rs.3500/-
08270 26361 37679 39488 39869
61487 70401 86814 87849 95218
4th Prize Rs.200/-
2160 3405 7370 7530 8710 9526 9762
9801 9923 9924
5th Prize Rs.100/-
1268 1579 4062 4853 5378 7281 8131
8245 8492 9932
6th Prize Rs.50/-
0195 1424 3358 4607 6069 7486 8726
0205 1453 3372 4830 6124 7563 8891
0267 1468 3522 4859 6240 7675 8949
0426 1758 3609 5245 6252 7777 9321
0560 1856 3759 5344 6393 7815 9328
0586 1877 3783 5349 6436 7921 9399
0759 2308 3828 5366 6611 8006 9431
0947 2394 3937 5464 6629 8185 9816
0999 2415 3952 5519 6991 8230 9908
1014 2558 4146 5644 7123 8265 9977
1178 2983 4149 5775 7195 8447
1258 3037 4164 5817 7256 8455
1278 3132 4271 5932 7312 8486
1331 3318 4343 5982 7473 8668
1381 3344 4438 5991 7484 8669

DAY - MANI SERIES Dr No:65
1st Prize Rs.50000/- 685775
2nd Prize Rs.7000/- 34913
3rd Prize Rs.3500/-
14686 26217 32378 41819 42259
42944 53595 54620 66840 75460
4th Prize Rs.200/-
0030 2720 3112 5282 5629 5720 6019
7800 9199 9627
5th Prize Rs.100/-
0246 0796 5047 6051 7376 7401 7649
7965 9405 9871
6th Prize Rs.50/-
0040 1479 2194 3482 5184 6433 8085
0139 1611 2200 3791 5246 6515 8496
0181 1632 2316 3831 5427 6564 8498
0207 1697 2325 3856 5450 6779 8579
0211 1714 2365 3862 5539 6787 8702
0262 1723 2367 4054 5541 7102 9192
0424 1768 2374 4215 5696 7134 9711
0435 1814 2625 4217 5718 7464 9865
0691 1815 2637 4342 5742 7478 9932
0802 1923 2717 4460 5852 7578 9983
0846 1997 2757 4485 6150 7605
0863 2022 2851 4502 6164 7717
0886 2038 3139 4906 6264 7932
1260 2112 3389 4970 6329 8043
1290 2182 3470 5001 6342 8045

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:26/09/23

DAY - KUMARAN SERIES Dr No:206
1st Prize Rs.50000/- 172701
2nd Prize Rs.7000/- 66665
3rd Prize Rs.3500/-
16025 20529 40008 67025 71454
72498 83630 86691 89715 98161
4th Prize Rs.200/-
2346 2406 3573 4760 4926 5979 6224
8530 8689 9587
5th Prize Rs.100/-
1807 1864 2169 3343 4670 5278 7669
8072 8273 9762
6th Prize Rs.50/-
0081 1620 3807 5018 6098 7161 9259
0139 1978 3837 5022 6173 7315 9364
0192 2000 3925 5060 6185 7472 9381
0389 2299 3972 5221 6240 7481 9426
0609 2348 4169 5551 6474 7651 9498
0693 2424 4273 5560 6593 7677 9536
0750 2459 4326 5613 6605 7892 9542
0819 2473 4347 5631 6682 7900 9593
0884 2839 4451 5659 6734 8003 9701
0887 2854 4566 5834 6866 8024 9766
0890 3301 4642 5907 6954 8203
1047 3433 4647 5981 7029 8205
1418 3541 4888 6004 7086 8473
1468 3633 4940 6038 7119 8498
1474 3763 4964 6061 7151 8592

DAY - VISHNU SERIES Dr No:206
1st Prize Rs.50000/- 758632
2nd Prize Rs.7000/- 38720
3rd Prize Rs.3500/-
01927 17401 22873 28726 28927
65232 69798 71953 80900 99009
4th Prize Rs.200/-
2270 4316 4321 5091 5488 7333 9357
9406 9473 9741
5th Prize Rs.100/-
0138 0831 1284 3763 4214 4353 5278
7343 7469 8411
6th Prize Rs.50/-
0029 1627 3189 4780 6909 7952 9296
0045 2122 3220 4958 7021 8211 9301
0174 2352 3287 5023 7022 8264 9377
0334 2505 3800 5071 7073 8301 9487
0344 2523 3988 5186 7154 8410 9554
0359 2531 4252 5258 7159 8480 9634
0482 2617 4267 5308 7161 8545 9737
0491 2702 4277 5703 7254 8594 9814
0543 2722 4288 5728 7310 8608 9818
0796 2834 4363 5861 7525 8752 9903
0856 3016 4373 6101 7678 8775
0892 3019 4516 6176 7742 8786
1019 3025 4530 6516 7836 8889
1344 3088 4714 6618 7859 8925
1573 3159 4767 6717 7897 9096

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:26/09/23

SWARNALAXMI SERIES Dr No:206
1st Prize Rs.50000/- 564203
2nd Prize Rs.7000/- 97206
3rd Prize Rs.3500/-
18627 29511 31632 42646 53637
64804 75446 75736 86386 86945
4th Prize Rs.200/-
0338 3313 5447 6131 6607 6881 8252
9064 9338 9807
5th Prize Rs.100/-
0628 1164 2644 3889 5243 5375 6149
6277 6508 7930
6th Prize Rs.50/-
0008 1299 2782 4505 5848 7198 9247
0064 1498 3102 4528 5961 7400 9323
0065 1597 3182 4547 5979 7592 9380
0099 1624 3184 4655 5993 7748 9428
0146 1704 3188 4716 6092 7802 9433
0169 1725 3233 4817 6279 8005 9599
0196 1911 3238 4854 6338 8076 9622
0204 2024 3468 4919 6369 8166 9802
0349 2039 4086 5018 6373 8282 9924
0566 2096 4119 5175 6535 8501 9972
0765 2351 4207 5216 6575 8579
0844 2354 4246 5502 6617 8829
0995 2560 4381 5815 6715 8919
1082 2671 4395 5818 6908 8923
1169 2772 4433 5839 7001 9174

DAY - LION SERIES Dr No:65
1st Prize Rs.50000/- 728961
2nd Prize Rs.7000/- 41338
3rd Prize Rs.3500/-
17562 28335 39680 39904 41781
52494 63384 74883 85344 96607
4th Prize Rs.200/-
0744 0931 1015 1171 2858 3890 4119
4862 6334 9280
5th Prize Rs.100/-
1068 1370 1966 3119 5622 5814 7378
7519 8166 8403
6th Prize Rs.50/-
0102 1618 3071 4740 6382 7859 9232
0214 1705 3114 4776 6399 8278 9335
0336 1750 3158 4903 6510 8308 9554
0425 1783 3223 5011 6609 8364 9571
0563 1897 3381 5047 6626 8457 9768
0615 1901 3473 5102 6865 8546 9862
0756 2322 3601 5318 6886 8556 9902
0832 2362 3681 5348 7035 8583 9915
0947 2405 3819 5388 7066 8649 9960
1008 2435 4131 5673 7196 8766 9975
1173 2444 4148 5782 7210 8874
1267 2485 4330 5894 7271 8920
1369 2512 4443 6195 7402 9059
1471 2673 4671 6232 7484 9107
1484 2929 4716 6271 7659 9180

# చంద్రబాబు 'క్వాష్'పై నేడు 'సుప్రీం' విచారణ

≫ సిద్దార్థ్ లూద్రా అభ్యర్థించారు. చంద్రబాబుపై ఎపి ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని సిజెఐ దృష్టికి తీసుకుని వెళ్లారు. ఎన్ని రోజుల నుంచి కస్టడీలో ఉన్నారని సిజెఐ చంద్రబాబు న్యాయవాదిని ప్రశ్నించారు. ఈ నెల 8న ఆయనను అరెస్ట్ చేసారని లూథ్రా ఆయనకు తెలిపారు. అయితే కేసును రేపు మెన్షన్ చేయాలని సిజెఐ ఆయనకు సూచించారు. మంగళవారం సుప్రీం కోర్టులో చంద్రబాబు కేసు మెన్షన్ కాకపోవడంతో తొలుత సందిగ్ధత నెలకుంది. దాంతో సిజెఐ దృష్టికి చంద్రబాబు క్వాష్ పిటిషన్‌కు మెన్షన్ మెమోను దాఖలు చేసినట్లు వివరించారు. కేసు విచారణ అత్యవసరంగా చేయాలని కోరారు. వారి అభ్యర్ధన మేరకు బుధవారం కేసు విచారణకు సిజెఐ అంగీకరించారు. ఈ పిటిషన్ విచారణ ఏ బెంచ్ పరిధిలోకి వస్తుందో ఈ సాయంత్రానికి వెల్లడి అయ్యే అవకాశం ఉంది. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ కింద గవర్నర్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండా స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలంటూ చంద్రబాబు సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

# సంక్షేమమే సర్కార్ లక్ష్యం

≫ విప్లవాత్మక చర్యలు చేపట్టారని తెలిపారు. రాష్ట్రంలోని 32 ప్రముఖ ఆలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసామన్నారు. భక్తులకు సౌకర్యాల కోసం అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రాష్ట్రంలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ, మత్స్యకారుల కాలనీలో రూ.296.20కోట్లుతో 2962 నూతన ఆలయాలకు రెండు దశల్లో నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ దేవాలయాల్లో దూపదీప నైవేద్యాలకు ప్రభుత్వం నిధులను అందిస్తోందన్నారు. ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనీ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీలో 600ల క్యాన్సర్ ప్రోసీజర్లులో రూ.600కోట్లుకుపైగా నిధులు వ్యయం చేస్తున్నట్లు తెలిపారు. ఎంఎల్ఎలు కాపు చంద్రారెడ్డి, డాక్టర్ మొండితోక జగన్మోహనరావులు మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వాస్పత్రుల పరిధిలోనే ప్లాస్టిక్ సర్జరీ సదుపాయాలున్నాయన్నారు. విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో బైపాస్ సర్జరీలు జరుగుతున్నాయన్నారు. అందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రులపై విశేష ప్రచారం జరగాలన్నారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ముఖ్యంగా అనంతపురం జిల్లాకు సమీపంలో 10కిలో మీటర్లులో బళ్లారిలోని ఆస్పత్రులకు ఆరోగ్యశ్రీ వర్తింపచేయాలని,108 సర్వీసులను అక్కడి ఆస్పత్రులకు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. ఆ దిశలో స్పందిస్తామని మంత్రి విడుదల రజనీ తెలిపారు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వ సేవలు అన్ని ప్రజల వద్దకే అందిస్తున్నామన్నారు. సచివాలయల్లో ఎప్పటి కప్పుడు ఉద్యోగాల భర్తీ చేస్తున్నామన్నారు. అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్నామన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఎంతో మేలు జరుగుతుంది, గతంలో ఒక్కో సర్టిఫికెట్ కోసం ఒక్కో ఆఫీస్‌కు తిరగాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడు జగనన్న సురక్షతో ఒకే చోట అన్ని సరిఫికెట్లు అందిస్తున్నాం. పేదలకు డిబిటి ద్వారా ఖాతాల్లో నేరుగా నగదు జమ చేస్తున్నామన్నారు, ఇచ్చిన హామీలన్ని సిఎం జగన్ అమలు చేసారన్నారు. అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలు అందుతునా న్నయన్నారు. ప్రతీ పథకంలోను పారదర్శకతే ప్రాధాన్యం ఇచ్చారన్నారు. సచివాలయాలద్వారా మరిన్ని సేవలు అందుబాటులోకి తెస్తామనా న్నరు. ఎంఎల్‌ఏ కిలారి రోశయ్య మాట్లాడుతూ కులం, మతం పార్టీ బేదం లేకుండా పారదర్శకంగా ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. సమగ్ర సర్వేలో సాంకేతికత కుడా కీలకం అని ఒక ప్రశ్నకు బదులు ఇస్తూ రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ఈ విధానం వలన ఫోర్జరీలకు అవకాశం లేకుండా పోయిందన్నారు. సంస్కరణలు అమలులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటున్నామన్నారు. ప్రశ్నోత్తరాల సమయం నిర్దేశిత వ్యవధికన్నా ఎక్కువ సేపే జరిగింది. ప్రశ్నోత్తరాల సమయం ప్రారంభమైన తరువాత ఉదయం 10గంటల ప్రాంతానికి సీఎం జగన్ సభలోకి ప్రవేశించారు. ఆయన ఆయా అంశాలుపై వివరణ ఇస్తున్నప్పుడు ఆసక్తిగాఉన్నారు. సభ్యులు అడిగిన అనేకప్రశ్నలను సీఎం జగన్ ప్రత్యేకంగానోట్ చేసుకున్నారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్ వరకు గోరుముద్ద**

శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో పిడిఎఫ్ అధికారపార్టీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ విద్యావ్యవస్థలో ప్రభుత్వం అనేక సంస్కరణలను తీసుకుని వచ్చిందన్నారు. కీలకంగా ఇకపై గోరుముద్ద(మధ్యాహ్నాంభోజనం) పథకంను ఇంటర్ విద్యార్థులకు అమలు చేస్తామన్నారు. ప్లస్‌టు ఉన్న ప్రతి హైస్కూల్‌లో ఈ పథకం అమలు అవుతుందన్నారు. జూనియర్ కళాశాలలను ప్రతి మండల కేంద్రంలో అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. ప్రతి మండలంలో రెండు జూనియర్ కళాశాలు ఉంటాయని, వాటిలో ఒకటి మహిళలకు కాగా, మరొకటి కోఎడ్యుకేషన్‌గా ఉంటుంద న్నారు. అంతకుముందు శాసనమండలిలో రాష్ట్ర సమగ్ర శిక్ష, కస్తూరిబా విద్యాలయాల్లోని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఉద్యోగ భద్రతపై వాయిదా తీర్మానాన్ని పీడీఎఫ్ సభ్యులు మండలి చైర్మన్ మోషేన్‌రాజుకు ఇచ్చారు. వాయిదా తీర్మానాన్ని ఆయన తిరస్కరించారు.

**పోలవరం వ్యయం పెరిగింది: అంబటి రాంబాబు**

శాసన మండలిలో గతంలో కంటే ప్రస్తుతం ప్రాజెక్టు వ్యయం పెరిగిందని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టుకు రూ.55కోట్లు అవసరం ఉందన్నారు. నిధుల కోసం కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం ప్రయత్నిస్తున్నామని తెలిపారు. వరదల కారణంగా దయాఫ్రం వాల్ కొట్టుకుని పోవడంతో పనులు నిలిచిపోయిందన్నారు. పనులు ఆగిపోవడంతో కేంద్రం నుంచి నిధులు ఆగిపోయాయన్నారు. రెండు క్యాపర్ డ్యామ్‌లు నిర్మించకుండా గత ప్రభుత్వం దయాఫ్రం వాల్ నిర్మించ దంతో ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ పనులన్నింటి కారణంగా నిర్మాణ వ్యయం పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ ప్రాజెక్టును నిర్మిస్తున్నట్లు తెలిపారు.

## వారం - వర్జ్యం

27-9-2023, బుధవారం
శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం,
దక్షిణాయనం, భాద్రపద మాసం,
వర్షఋతువు, శుక్లపక్షం
త్రయోదశి రా.10.07,
ధనిష్ఠ ఉ.9.02, శతభిష తె.5.29,
వ.మ.1.33-2.59,
దు.ఉ.11.34-12.22,
శుభసమయం - ఉ.6.00-6.40,
రాహుకాలం - మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** గృహ సంబంధమైన విషయముల పట్ల దృష్టిని సారిస్తారు. సులభంగా కావలసిన పనులకు కూడా ప్రయాస పడవలసి వస్తుంది.

**వృషభం:** ప్రత్యర్థుల వ్యూహాలకు ప్రతి వ్యూహాలు అమలు చేస్తారు. న్యాయంగా మీకు రావలసిన ధనం చేతికి అందుతుంది.

**మిథునం:** చర్చలు ఫలిస్తాయి. ప్రజా సంబంధాలు మరింతగా వృద్ధి చెందుతాయి. వస్తులాభం.

**కర్కాటకం:** అవసరాలకు సరిపడా ధనాన్ని కలిగి ఉంటారు. దూర ప్రాంతంలో నివసిస్తున్న మీ వారి యోగక్షేమాలను తెలుసుకుంటారు.

**సింహం:** వాస్తవికత ప్రామాణికగా అడుగులు ముందుకు వేస్తారు. ఆహార ఆరోగ్య నియమాల పట్ల దృష్టిని సారించడం మంచిది.

**కన్య :** వత్తిడిని తగ్గించుకోవడానికి గాను బాధ్యతలను ఇతరులకు అప్పగిస్తారు. దేవాలయాలను సందర్శిస్తారు.

**తుల:** దురలవాట్లకు స్వస్తి చెప్పుతారు. నిర్మాణాత్మక కార్యక్రమాలలో చురుకుదనాన్ని తీసుకువస్తారు.

**వృశ్చికం:** నూతన పంథాలో వినూత్న వ్యూహాలను అమలు పరుస్తారు. ఆత్మవిమర్శ చేసుకుంటారు.

**ధనుస్సు:** రహస్య సమాచారం వెలుగు చూస్తుంది. మీ అభిప్రాయాలలో రాజీ ధోరణి ఏర్పడుతుంది.

**మకరం:** ఆర్థికాభివృద్ధిని సాధించడానికి నూతన మార్గాలను అన్వేషిస్తారు. క్షణం తీరిక లేకుండా గడుపుతారు.

**కుంభం:** ప్రయాణాలలో మెలకువలు అవసరం. సంఘ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మీనం:** ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు అవసరం. చిన్నపాటి వివాదాలను ఆదిలోనే పరిష్కరించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'సమసమాజ స్థాపనకు జాషువా రచనలు దోహదం'



మంగళవారం మహాకవి గుర్రం జాషువా 128వ జయంతి ఉత్సవంలో ప్రసంగిస్తున్న విజయబాబు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు26, ప్రభాతవార్త:** మహాకవి గుర్రం జాషువా జీవితం అజరామరమని ఆంధ్రప్రదేశ్ తెలుగు అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయ బాబు అన్నారు. తెలుగు అధికారభాషా సంఘం, వర్సిటీ తెలుగు, సంస్కృత భాషా విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మహాకవి గుర్రం జాషువా 128వ జయంతి ఉత్సవం వర్సిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజయబాబు మాట్లాడుతూ జాషువా రచనలు సమాజంలో అంటరానితనాన్ని, అస్పృశ్యతను నిర్మూలించేవిగా ఉన్నాయన్నారు. తన జీవితంలో ఎదుర్కొన్న వివక్షను ఎదిరించి సమాజ మేల్కొలుపు నాందిపలికారన్నారు. ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న ఆయన వాటిని సన్మానాలుగా మలుచుకుని గొప్ప కవిగా ఎదిగారన్నారు. ప్రతీ సామాజిక అంశంపై ఆయన చేసిన రచనలు నేటికీ అజరామరంగా నిలుస్తాయన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న వీసి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ విశ్వజనీనతను, విశ్వసౌభ్రాతృత్వాన్నిసమాజానికి అందించే రచనలు చేసిన జాషువా ఎంతో కీర్తిని ఘడించారన్నారు. విశ్వకవి రవీంద్రనాధ్ ఠాగూర్ తన రచనలు ద్వారా ప్రపంచాన్ని చుట్టారని, గుర్రం జాషువా తన సాహిత్యం ద్వారా జాతిని జాగృతం చేశారని కొనియాడారు. వర్సిటీలోని తెలుగు విభాగంలో ఠాగూర్, జాషువాలపై విస్తృత అధ్యయనాలు చేస్తామన్నారు. రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి మాట్లాడుతూ గుర్రం జాషువా కవిత్రయానికి వారసుడుగా నిలిచారన్నారు. తెలుగుభాషా, జాతి ఉన్నంత కాలం జాషువారచనలు ఉంటాయన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ప్రిన్సిపాల్స్ ఆచార్యులు స్వరూపరాణి, గంగాధర్, సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, ప్రమీళారాణి , సిడిసి డీన్ ఆచార్య మధుబాబు తదితరులు జాషువా గొప్పతనాన్ని వివరించారు. అనంతరం విశిష్టసేవలు అందించిన వారికి సాహితీ పురస్కారాలను ప్రదానం చేశారు. తెలుగు అధికార భాషా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సాహితీ పురస్కారాలను ప్రదానం చేశారు. పురస్కారాలు పొందినవారిలో ఎఎన్‌యు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్. స్వరూపరాణి, దుగ్గిపల్లి ఎజ్రయ్య, కొమ్మవరపు విల్సన్‌రావు, విడదల సాంబశివరావు, పోగుల విజయశ్రీ, కొండపల్లి సుదర్శన రాజు, డాక్టర్ గుమ్మా సాంబశివరావు, డాక్టర్ కాకాని సుధాకర్, గుమ్మడి విజయ్‌కుమార్, డి.అనిల్‌కుమార్, డాక్టర్ పి.వి.సుబ్బారావులు ఉన్నారు.

## అధికారంలోకి వస్తాం.. అందరి లెక్కలు తేలుస్తాం

### ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారు.. టిడిపి జిల్లా నేతలు

**అనంతపురం, సెప్టెంబరు 26 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ టిడిపిని ఒక శత్రువుగా చూస్తోందంటూ మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, పల్లె రఘు నాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పార్థసారధి, పరిటాలసునీత ధ్వజమెత్తారు. మంగళ వారం అనంత పురంలో మాజీ మంత్రి పరిటాల సునీత ఆమరణ దీక్షను భగ్నం చేయడంపై వారు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో పలువురు నేతలు పరిటాల సునీతను ప్రభుత్వ ఆసుపత్రిలో పరామ ర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసు కున్నారు. దీక్ష భ్నగంచేసిన తీరును వారు తెలుసు కుని పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ.

సిఎం జగన్ పర్మినెంట్‌గా ఏపికి ముఖ్యమంత్రిగా ఉంటారన్న ఉద్దేశ్యంతో పోలీసులు ఉన్నారని ధ్వజ మెత్తారు. మహిళలని కూడా చూడకుండా వారిని ఇష్టాను సారంగా తిడుతూ లాక్కెళ్లిన తీరుపై మండి పడ్డారు. అడుగడుగునా ప్రజా హక్కులు ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ పాలన సాగిస్తున్నారని ధ్వజ మెత్తారు. పోలీసు వ్యవస్థ గుర్తు పెట్టుకోవాల్సింది ఒక్కటేనని రానున్న ఆరు నెలలలోపు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ తర్వాత ఎవరి పరిస్థితి ఏంటో ఊహించుకోవాలని హెచ్చరించారు.

## టిడిపి జిల్లా నేతలను పరామర్శించిన జనసేన నేత



మాజీ మంత్రి పరిటాల సునీతను పరామర్శిస్తున్న చిలకం మధుసూధన్‌రెడ్డి

**అనంతపురం, సెప్టెంబరు 26 ప్రభాతవార్త బ్యూరో:** జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి అనంపతురంలో టిడిపి నేతలను పరామర్శించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ఆమరణ నిరాహార దీక్షకు దిగిన మాజీ మంత్రి పరిటాల సునీత దీక్షను పోలీసులు భగ్నం చేయడంపై చిలకం ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుని నిరసిస్తూ మాజీ మంత్రి పరిటాల సునీత చేపట్టినటువంటి ఆమరణ నిరాహార దీక్షను భగ్నం చేసి పోలీసులు విచక్షణ రహితంగా ఈడ్చుకెళ్తూ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిచిలకం మధుసూధన్‌రెడ్డి స్థానిక అనంతపురంలోని పరిటాల సునీత స్వగృహంలో మంగళవారం పరామర్శించి మద్దతు తెలిపారు.

అదే విధంగా తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుని కూడా ఆయన స్వగృహం వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని పరామర్శించి, భవిష్యత్తులో తెలుగుదేశంపార్టీ జనసేన ఉమ్మడి కార్యక్రమంలో గురించి చర్చించినట్లు చిలకం తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అనంతపురంజిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, రాప్తాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాకే పవన్, గార్లదిన్నె జనసేన నాయకులు మూలి శ్రీకాంత్‌రెడ్డి తదితరులున్నారు.

# పరిటాల సునీత ఆమరణ దీక్ష భగ్నం

### తీవ్రంగా ప్రతిఘటించిన టిడిపి శ్రేణులు, మహిళా నేతలు

### చివరకు బలవంతంగా ఆసుపత్రికి తరలించిన పోలీసులు



పరిటాల సునీతను అరెస్టు చేస్తున్న దృశ్యాలు

**అనంతపురం, సెప్టెంబరు 26 ప్రభాతవార్త బ్యూరో:** తీవ్ర ఉద్రిక్త పరిస్థిఉతల నడుమ మాజీ మంత్రి పరిటాల సునీత ఆమరణ దీక్ష భగ్నమైంది. పోలీసుల తీరును చూసి ఉరి అయినా వేసుకుంటాను కానీ దీక్ష విరమించబోనని పరిటాల సునీత పంతం పట్టడంతో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. అనంతపురం రూరల్ పరిధిలోని జొన్న ఐరదన్ మార్ట్ వద్ద మాజీ మంత్రి పరిటాల సునీత చేపట్టిన ఆమరణ దీక్షను మంగళవారం పోలీసులు భగ్నం చేశారు. సోమవారం రిలే దీక్షలో పాల్గొన్న పరిటాల సునీత, టీడీపీ చంద్రబాబు పరిస్థితిని తలచుకుని మెరుపు ఆమరణ దీక్షకు దిగారు. అయితే ఈ దీక్షను మంగళవారం ఉదయం పోలీసులు బలవంతంగా విరమింపజేసే ప్రయత్నం చేశారు. ఉదయం 7:30 గంటలకే పోలీసులు అధిక సంఖ్యలో దీక్షా శిబిరం వద్దకు చేరుకున్నారు. మాజీ మంత్రి పరిటాల సునీతతోపాటు మరికొందరు మహిళ నేతలను బలవంతంగా దీక్షలు విరమింపజేసి ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే అక్కడికి చేరుకున్న టిడిపి శ్రేణులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అడ్డొచ్చిన వారందరినీ లాఠీ చార్జ్ చేసి అరెస్టు చేసుకుంటూ పోలీసులు అక్కడి నుంచి తరలించారు. చివరకు మాజీ మంత్రి పరిటాల సునీతతోపాటు కొందరు మహిళా నేతలు ఉండిపోయారు. అయితే సరైన ఉమెన్ ఫోర్సు లేకుండానే వారితో దీక్ష విరమించాలని పోలీసులు మొండిగా వాదించారు. దీతంఓ పరిటాల సునీత ఆగ్రహంతో ఉరి అయినా వేసుకుంటాం కానీ దీక్ష విరమించబోమని చంద్రబాబు కోసం ప్రాణ త్యాగమైనా చేస్తామన్నారు. చివరకు మహిళాపోలీసుల ద్వారా పరిటాల సునీతను బలవంతంగా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలోచికిత్సలకు సహకరించకుండా దీక్ష చేస్తానని పరిటాల సునీత తేల్చి చెప్పారు.

దీంతో అక్కడ కూడాచాలా సేపు వాగ్వాదం జరిగింది. చివరకు ఆమెకు లో-బిపి ఉండడంతో బలవంతంగా వైద్య చికిత్సలు అందించారు. మరోవైపు పోలీసులు బలవంతపు అరెస్టులతో పలువురు మహిళా నేతలకు గాయాలయ్యాయి. ఒక మహిళకు వేలు విరిగింది. పోలీసులు వ్యవహరించిన తీరు మీద మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులకు ఇంత అత్యుత్సాహం ఎందుకని ప్రశ్నించారు. తన ఆరోగ్యం బాగుందని చెబుతున్నప్పటికీ ఇలా మహిళా పోలీసులు లేకుండా దౌర్జన్యంగా దీక్షలు విరమింపజేశారని ఫైర్ అయ్యారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి పరిటాల సునీతను టిడిపిజిల్లానేతలు పలువురు పరామర్శించారు. మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధి, టీడీపీ నేతలు ఎల్.నారాయణ చౌదరి, నరసానాయుడు, రామ్మూర్తి నాయుడు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# రికార్డు స్థాయిలో అభిషేకాలు

### సామాన్యభక్తుల తిప్పలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల సందడి

**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం రికార్డు స్థాయిలో స్వామి అమ్మవార్ల అభిషేకాలు జరిగాయి. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా జరిగినట్లు అధికారులు అందించిన సమాచారాన్ని బట్టి తెలుస్తుంది.పూజలు వేలల్లో జరుగగా అభిషేకాలు వందల్లో జరిగాయి. అయితే ఆలయంపై వస్తున్న విమర్శల దృష్ట్యా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవ చూపి ఉదయం నుంచి సాయంత్రం వరకు పర్యవేక్షించారు.స్వామి అమ్మవార్ల అభిషేకాలు 57 జరిగాయి. అలాగే సాయంత్రం నిర్వహించే మహాన్యసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 23 జరిగినట్లు వివరించారు.గోపూజలు 108,శనీశ్వరస్వామి అభిషేకాలు 13,రాహుకేతుదోష నివారణ పూజలు 3343లు జరిగాయి. అలాగే శీఘ్రదర్శనం,ప్రత్యేక ఎంట్రన్స్ టిక్కెట్లు 1373 ప్రసాదాలు పాతికవేలు అమ్ముడుపోయాయి.

**ముక్కుసూటిగా డెప్యూటీ ఇఓ:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు టిక్కెట్లు కొనుగోలు చేసి స్వామి అమ్మవార్ల దర్శనాలకు వస్తారు.కానీ దళారీలు ప్యాకేజీలు మాట్లాడుకొని సొమ్ములు వసూలు చేసుకొని తమ పలుకుబడితో విచ్చల విడిగా దర్శనాలు చేయిస్తూ శివయ్య ఆదాయాలకు గండి కొడుతున్నారు.అయితే ఆలయ ఆదాయాలను పరిరక్షించుటకు డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య కృషి చేస్తూ శెహభాష్ అనిపించుకుంటున్నారు. మంగళవారం ఆలయంలో రద్దీ విపరీతంగా ఉంది.వారం రోజులుగా ఆలయం మీద మీడియాలో వస్తున్న విమర్శలు, అరోపణలతో డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య ఎఇఓ ధనపాల్ కఠినంగా వ్యవహరించారు.ఒకవేళ దళారులు పిలుచుకొని వచ్చినా పది మంది వస్తే కనీసం 5 టిక్కెట్లు అయినా కొనుగోలు చేయమని సూచిస్తూ కొనుగోలు చేయిస్తూ శివయ్య ఆదాయాలను పరిరక్షించటంలో తనవంతు కృషి చేస్తున్నారు.ఇక స్వామి గర్భగుడి వద్ద చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కట్టడి చేసారు. అంతరాలయ దర్శనం విఐపిలకు మాత్రమే అనుమతించారు.సాయంత్రం వరకు బాగానే జరిగింది.కానీ సాయంత్రం మళ్లీ దళారులు విజృంభించారు. తమ సత్తా చాటుకున్నారు.

# సుబ్రమణ్యస్వామికి అభిషేకాలతో ఆలయం కిటకిట



**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమా లతో తులతూగుతుంది.స్థానిక భక్తులేకాకుండా దూరప్రాంతాలనుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. ఓ వైపు సుబ్రమణ్యస్వామి ఆలయాలు మరోవైపు ధార్మిక కార్యక్రమాలతో వెల్లివిరిసింది.

**కొండలపై ప్రత్యేక పూజలు:**
పట్టణానికి ఓవైపు దుర్గంబాకొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వ రాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వ రాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరు వీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూప రులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**షణ్ముఖ స్వామి ఆలయానికి పోటెత్తున్న భక్తులు:**
శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలుమూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను,పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక్కడవెలసిన వినాయకుడు మహిమా న్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తులకొంగుబంగారంగావరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయంఅవుతుందనే నమ్మకం ఉంది.

# తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు



## వైభవోపేతంగా చక్రధారుడి చక్రస్నానం

### వేడుకగా ముగిసిన బ్రహ్మోత్సవాలు

### రూ. 28.73 కోట్లు హుండీ ఆదాయం

**తిరుమల, సెప్టెంబరు 26, ప్రభాతవార్త ప్రతినిధి :** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన మంగళవారం ఉదయం చక్రస్నానం వైభవంగా నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీ వారి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అంతకుముందు తెల్లవారుజామున 3 నుండి 6 గంటల వరకు స్వామి వారికి పల్లకీ ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం 6 నుంచి 9 గంటల నడుమ భూవరాహస్వామి ఆలయం ముఖ మండపంలో శ్రీదేవి, భూ దేవి సమేత శ్రీమలయప్పస్వామి వారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, చత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. వీటిని శంఖునిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమయుక్తంగా స్నపనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపనిషత్తు మంత్రములు, దశశాంతి మంత్రములు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలా సూక్తం, విష్ణుసూక్తం వంటి పంచసూక్త మంత్రములు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానము చేసే వేదాలను టిటిడి వేదపారాయణదారులు పారాయణం చేశారు. అభిషేకానంతరం వివిధ పాశురాలను తిరుమల పెద్దజీయర్ స్వామి, తిరుమల చిన్నజీయర్ స్వామి వారి శిష్యబృందం పఠించారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమ జాతి పుష్ప మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. శ్రీ వారి ఆలయ ప్రధాన అర్చకులు అర్చకం రామకృష్ణ దీక్షితులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. తొమ్మిది రోజుల ఉత్సవాలలో జరిగిన అన్ని సేవలూ సఫలమై - లోకం క్షేమంగా ఉండడానికి, భక్తులు సుఖ శాంతుల్తో ఉండడానికి - చక్రస్నానం నిర్వహించారు. ఉత్సవాలు ఒక యజ్ఞమే కనుక యజ్ఞాంతంలో అవభృథస్నానం చేస్తారు. యజ్ఞనిర్వహణంలో జరిగిన చిన్న చిన్న లోపాల వల్ల ఏర్పడే దుష్పరిణామాలు తొలగి, అన్నీ సంపూర్ణ ఫలాలు చేకూరడం కోసం చేసే దీక్షాంతస్నానం అవభృథం, ఈ ఉత్సవాలు చేసిన వారికి, చేయించినవారికి, ఇందుకు సహకరించి వారికీ, దర్శించిన వారికీ అందరికీ ఈ ఉత్సవయజ్ఞఫలం లభిస్తుంది. శ్రీ వారి వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామి వారికి 28.73 కోట్లు హుండి ఆదాయం వచ్చిన్నట్లు తెలిపారు. గత బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామి వారికి లభించిన 22.38 కోట్లు కంటే ప్రస్తుతం 6.35 కోట్లు అదనంగా హుండి ఆదాయం భక్తులు సమర్పించారు.

**ధ్వజావరోహణం..**
చక్రస్నానం నాటి సాయంకాలం ధ్వజావరోహణం యథావిధిగా చేవారు. ఇంతటితో బ్రహ్మోత్సవయజ్ఞం మంగళాంతం అయ్యింది. ఎవరైతే బ్రహ్మోత్సవాలలో పాలుపంచుకొంటారో వారు సమస్త పాప విముక్తులై, ధనధాన్య సమృద్ధితో తులతూగుతారు. విషమృత్యు నాశనం, రాజ్యపదవుల వంటి సకల ఐహిక శ్రేయస్సులు పొందుతారు. పరాంతకాలం వరకూ ఎటువంటి జనన, మరణ వికారములు లేకుండా సర్వలోకాలంలో యథేచ్ఛగా విహరిస్తూ బ్రహ్మానందాన్ని పొంది శాశ్వతమైన విష్ణులోకాన్ని చేరుకున్నారు. అనంతరం రాత్రి 7 నుండి 9 గంటల మధ్య బంగారు తిరుచ్చి ఉత్సవం జరిగింది. రాత్రి 8 నుండి 10 గంటల మధ్య ధ్వజావరోహణంతో శ్రీ వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి దంపతులు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు, ఈవో ఎవి. ధర్మారెడ్డి దంపతులు, జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి, జెఈవోలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఎస్పి పరమేశ్వర్ రెడ్డి, సివిఎస్వో నరసింహా కిషోర్, పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు, ఇతర అధికార ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ చిరుతను నిరంతరాయంగా కొనసాగిస్తున్న టిటిడి

**తిరుమల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** గత వారం రోజులుగా నడకదారిలో చిరుతలసంచారం కనిపించకపోవడంతో నడకదారి భక్తులుకు కొంత ఉరట లభించింది. టిటిడి ఇఓ ధర్మారెడ్డి ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. ఆపరేషన్ చిరుతలో భాగంగా ఆరు చిరుతలను బంధించారని, చిరుతల కదలికలను గుర్తించేందుకు నడకదారిలో 300 ట్రాప్ కెమరాలు ఏర్పాటుచేసారు. 19వ తేది నుంచి చిరుత, ఎలుగు బంట్ల సమాచారం కనిపించడం లేదు. నడకదారికి సమీపంలో సంచరిస్తున్న చిరుతలను అన్నింటిని ట్రాప్‌చేసినట్లు అటవిశాఖ అధికార్లు భావిస్తున్నారు. భక్తుల భద్రత దృష్ట్యా నడకదారిలో ట్రాప్ కెమెరాలు ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఇఓ ధర్మారెడ్డి ఆదేశించారు. టిటిడి రెండు నడక దారిలో ఇనుపకంచే ఏర్పాటుకి వైల్డ్ లైఫ్ అనుమతులు కోరారు.

డెహ్రాడూన్‌కి చెందిన వైల్డ్ లైఫ్ సైంటిస్ట్ రమేష్ నేతృత్వంలో కేంద్ర వైల్డ్ లైఫ్‌ను కమిటీ ఏర్పాటుచేసారు. రేపటి నుంచి రెండు నడకదారిలో పరిశీలన జరపనున్న సైంటిస్ట్ రమేష్ నేతృత్వంలోని కమిటీసభ్యులు నడకదారిలో ఇనుపకంచె ఏర్పాటుకు వున్న సాధ్యాసాధ్యాలపై కమిటి నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు.

## కృష్ణపట్నం ఇండస్ట్రియల్ నోడ్ అభివృద్ధికి రూ.1021 కోట్లతో టెండర్లు

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** చెన్నై - బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లో అంతర్భాగంలో భాగంగా కృష్ణపట్నం ఇండస్ట్రియల్ నోడ్ అభివృద్ధికి ఎట్టకేలకు తొలి అడుగు పడింది. దక్షిణ భారత దేశంలో ప్రధానంగా ఈ పారిశ్రామిక నడవఎంతో కీలకమైంది. కేంద్ర ప్రభుత్వం ఈ కారిడార్ అభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తుంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృష్ణపట్నం ఇండస్ట్రియల్ సిటీ డెవలప్‌మెంట్ లిమిటెడ్ (ఎన్‌కెఐసిడిఎల్)ను ఏర్పాటు చేసింది. అందులో భాగంగా సంస్థ చీఫ్ ఇంజనీర్ కృష్ణపట్నం నోడ్ వద్ద మౌళిక సదుపాయాలు కల్పించేందుకు 1021.41 కోట్లవ్యయంతో ఇపిసి పద్ధతిలో మంగళవారం చీఫ్ ఇంజనీర్ నోటిఫికేషన్‌ను ప్రకటించారు. కృష్ణపట్నం ఇండస్ట్రియల్ సిటీ డెవలప్‌మెంట్ కోసం డిపిఆర్ సిద్ధం చేయడంతో పాటు నిర్మాణం పనులు కూడా చేపడతారు. రోడ్లు, బ్యూటిఫికేషన్ వంతెనలు, డ్రైనేజి పనులు, అగ్నిమాపక వ్యవస్థ, రీసైకిల్ నీటిసరఫరా వ్యవస్థ, వరదనీటి కాలువలు, నివాసాలకు మురుగునీటి వ్యవస్థ, పారిశ్రామిక వ్యర్థాల సేకరణ, పంపింగ్ స్టేషన్‌లు, వాటర్ ట్రీట్‌మెంట్ పాంట్లు, డ్రైనేజి ట్రీట్‌మెంట్ ప్లాంట్లు నాలుగేళ్ల వరకు పైన పేర్కొన్న అభివృద్ధి పనులన్ని చేపట్టడంతో పాటు నిర్వహణకు కూడా పనులు దక్కించుకునే సంస్థనే నిర్వహించాల్సి ఉంటుంది. ఈ టెండర్లకు సంబంధించి అక్టోబరు 4న గుత్తేదారులతో ఫ్రీబిడ్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ నెల 9న గుత్తేదారులు టెండరు దర ఖాస్తులు దాఖలు చేసేందుకు చివరి గడువుగా పేర్కొన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఈ ప్రాజెక్టు టెండర్ నోటిఫికేషన్ వెలువడడంతో పారిశ్రామికవర్గాల్లో చర్చనీయాంశమైంది.

## రాష్ట్రంలో పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని, దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనుల కారణంగా తెలుగు రాష్ట్రాల నుంచి రాకపోకలు సాగించే పలు రైళ్లనురద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17329 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 01 వరకు రద్దు చేశారు. అలాగే విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17330 ఎక్స్‌ప్రెస్ రైలును అక్టోబర్ 02 వరకు, మచిలీపట్నం నుంచి మంత్రాలయం వెళ్లే నెంబర్ 07067 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 26, 28, 30 తేదీల్లోను, మంత్రాలయం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07068 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 27,29అక్టోబర్ 1వరకు గుంటూరు నుంచి డోన్ వెళ్లే నెంబర్ 17227 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 02 వరకు గుంటూరు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17251 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 01 వరకు, కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 02 వరకు రద్దు చేశారు. గుటూరు-సికింద్రాబాద్-గుటూరుల మధ్య తిరిగే నెంబర్ 17253/54 డెమో ఎక్స్‌ప్రెస్ రైళ్లను అక్టోబర్ 1 వరకు, కాచిగూడ-నడికూడి-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్07791/92 ప్రత్యేక రైళ్లను, విజయవాడ-గుటూరు-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 07464/65 ప్రత్యేక రైళ్లను అక్టోబర్ 01 వరకు రద్దు చేశారు. మెదక్-కాచిగూడ-మెదక్‌ల మధ్య తిరిగే నెంబర్ 07578/77 ప్రత్యేక రైళ్లను, అక్టోబర్ 02 వరకు రద్దుచేశారు. రేపల్లె- మార్కాపురం- రేపల్లె మధ్య తిరిగే నెంబర్ 07889/90 ప్రత్యేక రైళ్లను అక్టోబర్ 01 వరకు గుంటూరు-మార్కాపురం-గుంటూరుల మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

27-9Pg4 :Layout 1 1/1/02 6:20 AM Page 1



వార్త

తేలికగల పదార్థాలలో తృణమే తేలిక, దానికన్ననూ దూది తేలిక, దానికన్నా యాచకుడు తేలిక.

-చాణక్యుడు

# తెలుగుపై 'ఆచరణ' కావాలి!


భారతదేశంలో అమలులో ఉన్న చట్టాలను అందరికి సులభంగా అర్థమయ్యే రీతిలో భారతీయ భాషల్లోకి మార్చేందుకు ప్రభుత్వం త్రికరణశుద్ధిగా కృషి చేస్తున్నదని మొన్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ వెల్లడించారు. గత శనివారం ఢిల్లీలో బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ న్యాయవాదుల సదస్సును ఆయన ప్రారంభిస్తూ చట్టాలు, న్యాయప్రక్రియల్లో వాడే భాష న్యాయం అందించడంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వపరంగా చట్టాలు రెండు విధాలుగా అందుబాటులో ఉండాలని తమ ఆలోచన అని, ఒకటి న్యాయవ్యవస్థలోని వారు సులభంగా ఉపయోగించుకునేలా ఉండాలి, మరొకటి సామాన్యులు సైతం అర్థంచేసుకునేలా రూపొందించాలని భావిస్తున్నట్లు ప్రధానమంత్రి పేర్కొన్నారు. వ్యవస్థ పుట్టుక, చట్టాల రూపకల్పన, సంక్లిష్టత నుంచి బయటకు రావాలని ప్రయత్నిస్తున్నాం కానీ దీనికి ఎంతో సమయం పడుతుందని, అయినా ప్రయత్నాలు కొనసాగిస్తూనే డేటా రక్షణ చట్టంతో ఈ ప్రక్రియ ప్రారంభించినట్లు ప్రధాని వెల్లడించారు. వలసకాలం నాటి భారతీయ శిక్షాస్మృతి, సాక్ష్యాధారాల చట్టాలను మారుస్తున్నట్లు ప్రకటించారు. వాటిస్థానంలో భారతీయ న్యాయం సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యాబిల్లులను ప్రవేశపెట్టినట్లు కూడా తెలిపారు. దేశవ్యాప్తంగా స్థానిక భాషల్లోకి ఈ చట్టాలను, న్యాయపరంగా జరుగుతున్న ఉత్తరప్రత్యుత్తరాలను ఆయా ప్రాంతాలవారికి అర్థమయ్యే విధంగా రూపొందించాలనే డిమాండ్ ఎంతో కాలంగా ఉన్నా ఇన్నాళ్లకు అమలుకు శ్రీకారం చుడుతుండడం ఆహ్వానించదగ్గ పరిణామం. మన దేశానికి సంబంధించి ఇంకా ఇంగ్లీషును వదలలేకపోతున్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికీ ఆప్రయత్నం జరగడం లేదనే చెప్పొచ్చు. అమ్మభాషలో ఉన్న ఆత్మీయత,ఆనందం మరెందులోనూ లభించదనేది తెలియని విషయం కాదు. రెండువేల సంవత్సరాల చరిత్ర కలిగిన తెలుగు భాష పరిస్థితి ఆశాజనకంగా కన్పించడం లేదు. ఒకనాడు సంస్కృతం, ప్రాకృతం, అరబిక్, పార్సీ,ఉర్దూ, పోర్చుగీస్, ఇంగ్లీషుతోసహా అనేక భాషల ప్రాభవాన్ని తట్టుకొని నిలబడగలిగిన తెలుగుకు ప్రస్తుతం ఆశించిన మేరకు ఆదరణ లభించడం లేదేమోననిపిస్తున్నది.మాతృభాష అయిన తెలుగుపై పాలకులకు అభిమానం, ప్రేమ, వాత్సల్యం లేదనుకోలేం. తెలుగుకున్న ప్రాముఖ్యతను చాటిచెప్పేందుకు ప్రపంచవ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కానీ మరొకపక్క తెలుగు రాష్ట్రాల్లోనే క్షేత్రస్థాయిలో ఇంగ్లీషు మోజులోపడి తెలుగుకు తీరని అన్యాయం చేస్తున్నారనే వాదనను కొట్టివేయలేం. తెలుగుభాషకు జరుగుతున్న ద్రోహం, అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ఆలోచిస్తే ఆవేదన కలగక తప్పదు. ఇదంతా పరాయిప్రభువులు ఎవరో చేస్తున్నది కాదు. ఉభయ రాష్ట్రాల్లో తెలుగు ప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటున్న నేతలే కావడం విచారకరం. ప్రపంచం గ్లోబల్ విలేజ్‌గా మారినమాట వాస్తవమే కావచ్చు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు,తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలాఅని ప్రశ్నించేవారున్నారు. అభివృద్ధివైపు పరుగులుపెట్టొద్దని చెప్పడం లేదు. అన్యభాషలను ద్వేషించమని అనడం లేదు. కానీ తెలుగు రాష్ట్రాల్లో మమ్మీ, డాడీ చదువులు ఆరంభమైన తర్వాత తెలుగులో బోధన క్రమేపీ తగ్గిపోతున్నది. తెలుగులో బోధించే ప్రభుత్వ ఎయిడెడ్ విద్యాసంస్థలు దాదాపు మూతపడ్డాయనే చెప్పొచ్చు. ఇంగ్లీషు చదివించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హిందీతో పోటీపడిన తెలుగు అప్పట్లో దేశంలోనే రెండోఅతిపెద్ద భాషగా గుర్తింపుపొందింది. తమిళ,కన్నడ, మళయాలం వంటి వాడుకల్లోఉన్న ఇరవైఆరు ద్రవిడ భాషల్లో తెలుగుది ప్రత్యేక స్థానంగా చెప్పొచ్చు. ఒకప్పుడు రాజ్యాలు ఏలిన భాషలు క్రమేపీ కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకుంటున్నాయి. ఐరోపాలో గ్రీకు, లాటిన్, భారత్‌లో సంస్కృతం తదితర భాషల పరిస్థితి అలాగే ఉంది. ఎన్నోదేశాలు తమతమ మాతృభాషల్లోనే విద్యాబోధన చేసుకుంటున్నాయి. ఆంగ్లభాషలోకి భావాలను అనువదించుకుంటూ తల్లిభాషను కాపాడుకుంటున్నాయి. జపాన్, సింగపూర్,కంబోడియా,వియత్నాం, థాయిలాండ్, మలేషియా లాంటి ఎన్నో దేశాలు విద్యాబోధన పాఠశాల స్థాయిలో మాతృభాషలోనే జరుగుతున్నది. ఇక రష్యా, ఫ్రాన్స్, చైనా తదితర దేశాధ్యక్షులు ఆంగ్లభాషలో పరిజ్ఞానం ఉన్నా విదేశీ నాయకులతో తమతమ భాషల్లోనే మాట్లాడుతున్నారు. కానీ తెలుగురాష్ట్రాల్లో తెలుగులోతమ భావాలను స్పష్టంగా చెప్పగలిగినా ఆంగ్లంలో వ్యక్తం చేసేంత పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడడం నామోషిగా భావించే రోజులు దాపురించాయి.తెలుగు భాష అమలుకు ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. దశాబ్దాలు దాటిపోయినా నేటికీ అవి అమలుకు నోచుకోవడం లేదు. న్యాయస్థానాల్లో జరిగే వాదోపవాదనలు, తీర్పులు ఆంగ్లంలోనే ఉండడం వల్ల కక్షిదారులకు అవి అర్థంకాకపోవడంతో ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కేసులు వీగిపోతున్నాయి. ఇప్పటికైనా ఆలోచించాలి. కేంద్రపాలకులే కాదు రాష్ట్రాల పాలకులు కూడా మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలి. సభలు, సమావేశాలు పెట్టి తెలుగు గురించి గొప్పలు చెప్పుకుంటే సరిపోదు. ఆ తెలుగుకు పుట్టినిల్లు అయిన రాష్ట్రాల్లో తెలుగు భాషకు ద్రోహం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉంది.

అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం.



జార్జి ఆర్వెల్

యజమాని కావడం కోసం సేవకుడిగా నటిస్తాడు రాజకీయ నాయకుడు.



డీగాల్

## ప్రజావాక్కు



### సీనియర్ సిటిజన్లకు ఊరట

ఎపి ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సీనియర్ సిటిజన్లకు మరింత సులభతరమైన ప్రయాణినికి వీలు కల్పించింది. ప్రస్తుతం 60ఏళ్లు దాటిన వారికి టిక్కెట్‌పై 25శాతం రాయితీ అందిస్తున్నారు. అందుకు ప్రయాణ సమయంలో ఆధార్‌కార్డు, పాన్ కార్డు, ఓటర్ ఐడికార్డు వంటి గుర్తింపుకార్డును కండక్టర్‌కు చూపాల్సి వచ్చేది. వృద్ధులు ప్రయాణ సమయంలో గుర్తింపు కార్డును తమవెంట తీసుకువెళ్లడం మరిచిపోయేవారు. కండక్టర్ అడిగినప్పుడు గుర్తుకువచ్చేది. కార్డు లేకపోవడంతో పూర్తి ఛార్జీ చెల్లించాల్సి వచ్చేది.దీంతో వారికి రాయితీలభించేదికాదు. ఇకపై ఈ గుర్తింపుకార్డును ఫోన్లోడిజిటల్ రూపంలో ఉన్నా రాయితీకి అనుమతించేలా ఆర్టీసీకి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. రిజర్వేషన్ చేసుకునే సందర్భంలోనూ ఈ నిబంధన వర్తిస్తుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### అడ్డాకూలీల భవన్ ఏర్పాటు చేయాలి

ఎటువంటి నిర్మాణంచేపట్టాలన్నా,మరమ్మతులు చేయాలన్నా, రోడ్డు వేయాలన్నా ఏ పనికైనా అడ్డాకూలీలు తప్పక అవసరం ఉంటారు. ఒక విధంగా చెప్పాలంటే మనదేశానికి వీరే అసలైన బలమైన పునాదులు. ఈ అడ్డ కూలీలు చౌరస్తాల వద్ద ప్రతి ఉదయంనుండి సాయంత్రం వరకు పనికోసం ఎదురు చూస్తూ ఉంటారు. ఎదురుగా వస్తున్న ప్రతి మనిషి తమ కోసమే వస్తున్నారని గంపెడు ఆశతోఎదురు వెళుతుంటారు. ఈ అడ్డాకూలీలకురోజుకు మగవారికి రూ.800ఆడవారికి రూ.700 చొప్పున కూలీ పైసలు ఇస్తారని తెలుస్తున్నది. ఆ రోజు పని దొరికితే వారి జీవితంలో ఆ రోజు గడిచినట్టే. అయితే వీరుప్రతిరోజూ ఏ కాలమైనా కాళ్లపై నిలుచోని రోజువారి పనికోసం గంటల తరబడి ఎదురుచూస్తుంటారు. అడ్డాకూలీలు గౌరవంగా తమ దైనందిన జీవనయానం కొనసాగించడానికి వసతులు ఏర్పాటు చేస్తూ ఒక భవనం ఏర్పాటు చేయాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### ప్రజల చేతుల్లో పార్టీల భవిష్యత్తు

ఎన్నికల సమయంసమీపిస్తుండటంతో రాజకీయపార్టీల్లో హడావిడి మొదలైంది.అన్ని ఎన్నికలుఒకేసారి జరిగేఅవకాశం ఉంది. కాబట్టి ఎవరికి వారు తమ తమ పార్టీల గురించి గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో గెలిచి అధికారం అందుకోవాలని దృఢసంకల్పంతో అన్ని పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ఏపార్టీ అయితే అధికారంలోకి వస్తుందో ఆపార్టీ ప్రజలకు మంచి పాలనను అందించాలి. లేకుంటే తిరగబడతారు.

- రామరాజు, హైదరాబాద్

### మనుషులు మారాలి

మనుషులందరూ ఒకేలా ఉండరు.కొందరు ఎదుటివారికి ఉపకారం చేయాలని చూస్తారు.మరికొందరేమో అపకారం చేయడంలో ముందుంటారు. మంచి స్వభావం ఉన్నవారు ఇతరులను గౌరవిస్తారు. అహంకారపూరిత వ్యక్తులు ఎవ్వరినీ లక్ష్యపెట్టరు. ఒక మంచి పనిచేస్తే అది ప్రచారంలోకి రావడం కష్టం. వచ్చినా ఆదిఆలస్యంగా ప్రచారంలోకి వస్తుంది. అదే చెడు పని మాత్రం అతి శీఘ్రంగా అంతటా వ్యాపిస్తుంది.ఇది లోకస్వభావం. మనిషిలో ఎన్ని మంచి గుణాలున్నా అవి లెక్కలోకిరావు. ఒక్క చెడు గుణం ఉంటేచాలు. దాన్ని భూతద్దం పెట్టి చూస్తారు. అహంకారంతో తమ ఆధిక్యతను నిరూపించుకుంటారు. అందుకే ఎవరు ఏమనుకున్నా మనకంటే తక్కువస్థాయిలో ఉన్నవారిపట్ల కరుణ చూపి మంచి మనసుతో వారికి సహాయం చేయాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### నామినేషన్ ఫీజులు తగ్గించాలి

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో పంచాయతీ నుండి పార్లమెంటు స్థాయి వరకు వార్డుమెంబర్, సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి, ఎంపిపి, జిల్లా పరిషత్ ఛైర్మన్, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు,రాజ్యసభ్యులు,రాష్ట్రంలో ముఖ్యమంత్రి పదవి, దేశంలో ప్రధాన మంత్రి పదవికి నూతన అభ్యర్థులు రానున్నారు. 2024వ సంవత్సరంలో ఎన్నికలు చాలా జరగనున్నాయి. ప్రస్తుతం ఉన్న నామినేషన్ ఫీజులను చాలా వరకు తగ్గించాలి. సామాన్య ప్రజలు ప్రజాస్వామికవాదులు పోటీ చేసే విధంగా దరఖాస్తు ఫీజులు ఉండాలి. జనరల్‌స్థానాలు, ఎస్సీ,ఎస్టీ, బిసి మహిళలు, వికలాంగులు అభ్యర్థులు పోటీ చేసే స్థానాలలో నామినేషన్ ఫీజులను తగ్గించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### రిజర్వేషన్‌ను అమలు చేయాలి

ఎట్టకేలకు మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలపడం హర్షణీయం.దాదాపుగా పార్లమెంటులోని అన్ని పార్టీలు ఈ బిల్లును బలపరచడం మహిళా లోకం చారిత్రాత్మక విజయం అని అభివర్ణించకతప్పదు. ఆ తరువాత కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీలు దీనిని ఆమోదించాల్సి ఉంది. ఈ ప్రక్రియ ఎంత త్వరగా పూర్తయితే అంత మంచిది. బిల్లు చట్టరూపం దాల్చితేలోక్‌సభతోపాటు రాష్ట్రాలశాసనసభల్లో మహిళలకు 33 శాతం సీట్లు దాఖలుపడతాయి.ఇది ఒక్కరోజులో చోటుచేసుకున్న పరిణామం ఏమీకాదు. దశాబ్దాల తరబడి మహిళాలోకం చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం పోరాడుతోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మహిళా బిల్లు సరే! మరి ఒబిసి బిల్లు ఎక్కడ?

*దేశ జనాభాలో ఒబిసిలు యాభైరెండు శాతానికిపైగా ఉన్నారు.కులవృత్తులు ఆధారంగా ఈఒబిసిలు జీవనం సాగిస్తుంటారు.అభివృద్ధి చెందిన సాంకేతికతను ఆసరాచేసుకుని కార్పొరేట్‌శక్తులు ప్రవేశించడంతో ఒబిసిల కులవృత్తులు అత్యధికభాగం కుదేలయిపోయాయి. తద్వారా ఒబిసిల జీవనప్రమాణాలు నానాటికి దిగజారిపోతున్నాయి.ఒబిసిలకు విద్య,ఉద్యోగాలలో మూడుదశాబ్దాల క్రితం 1992లో ఇరవైఏడుశాతం రిజర్వేషన్లు కల్పించారు. నాటినుంచి నేటివరకు ఒబిసిల జనాభా దేశవ్యాప్తంగా రెండురెట్లు పెరిగింది. అయినా విద్య,ఉద్యోగాలలో ఒబిసి రిజర్వేషన్లు కేంద్రం పెంచకపోవడం ఆశ్చర్యకరం.*

కైలసాని శివప్రసాద్

మహిళలు దశాబ్దాల నుంచి ఎదురుచూస్తున్న చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే నారీశక్తి వందన్ బిల్లు పార్లమెంటు ఉభయసభలలో దాదాపు ఏకగ్రీవంగా ఆమోదించబడింది.ఈ పరిణామం వెనుక భారతీయ జనతాపార్టీ అగ్రనాయకత్వం చొరవ,కృషి అధికంగా ఉన్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ మహిళా బిల్లులో ఎస్సీ,ఎస్టీలకు ముప్పై మూడు శాతం కోటా కల్పించారు. అదే సమయంలో మహిళా బిల్లులో ఒబిసిల గురించి విస్మరించడం జరిగింది. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి దేశంలోని ఒబిసిలు తమకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు, ఒబిసిల జనాభా లెక్కించడం, చట్టసభలలో జనాభా దామాషా ప్రకారం ఒబిసిలకు రిజర్వేషన్లు కల్పించడం, విద్య, ఉద్యోగ, పంచాయతీ రాజ్‌సంస్థ ఆధ్వర్యంలోని స్థానిక సంస్థలలో బిసిలకు ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల శాతం పెంచడం, ప్రభుత్వ ఉన్నత ఉద్యోగాలలో, ఇండియన్ సివిల్ సర్వీస్ ఉద్యోగాల్లో, జడ్జీల నియామకాలలో ఒబిసిలకు రిజర్వేషన్లు కల్పించడం వంటి అనేక విజ్ఞప్తులు చేశారు. వాటిలోఒక్క దానిపై కూడా నరేంద్రమోడీ ప్రభుత్వం సానుకూలంగా స్పందించిన దాఖలాలు ఇప్పటివరకు లేవు. అదేవిధంగా ప్రస్తుత నారీశక్తి వందన్ బిల్లులో కూడా ఒబిసిలకు స్థానం కల్పించకపోవడంతో భారతీయ జనతాపార్టీ వ్యవహారశైలిపై రెండు తెలుగు రాష్ట్రాలతోపాటూ దేశవ్యాప్తంగా ఉన్న ఒబిసిలు రగిలిపోతున్నారు. దేశ జనాభాలో పురుషులతోపాటు సమానంగా మహిళలు యాభైశాతం ఉన్నారు. అదేవిధంగా అన్ని రంగాలలో పురుషులతో సమానంగా మహిళలు కూడా దూసుకుపోతున్నారని కచ్చితంగా చెప్పవచ్చు. అయినా దేశానికి స్వాతంత్ర్యం లభించి డెబ్బైఆరు సంవత్సరాలు గడిచినా మహిళల్లో అత్యధిక భాగం ఇంకా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా నిరాధరణకు గురి అవుతూ సమాజంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విధంగా నిరాధరణకు గురవుతున్న మహిళలకు రాజ్యాధికారంలో వాటా కల్పించినప్పుడు మాత్రమే మహిళలు పురుషులతోసమానంగా సమాజంలో మనుగడ సాగించే అవకాశం ఉంటుందని ప్రముఖ సామాజికవేత్తలు, మేధావులు, రాజకీయ నాయకులు అభిప్రాయపడ్డారు. అందులో భాగంగానే మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించే మహిళా బిల్లు పార్లమెంటు ఉభయసభల్లో ఆమోదం పొందబడింది. ఇది నిజంగా శుభపరిణామం. ఈ బిల్లును ప్రతి ఒక్కరూ ఆహ్వానించవలసిందే. అదే విధంగా దేశ జనాభాలో ఒబిసిలు యాభై రెండు శాతానికిపైగా ఉన్నారు. కులవృత్తులు ఆధారంగా ఈ ఒబిసిలు జీవనం సాగిస్తుంటారు. అభివృద్ధి చెందిన సాంకేతికతను ఆసరా చేసుకుని కార్పొరేట్‌శక్తులు ప్రవేశించడంతో ఒబిసిల కులవృత్తులు అత్యధికభాగం కుదేలయిపోయాయి. తద్వారా ఒబిసిల జీవన ప్రమాణాలు నానాటికి దిగజారిపోతున్నాయి. ఒబిసిలకు విద్య, ఉద్యోగాలలో మూడు దశాబ్దాల క్రితం 1992లో ఇరవై




ఏడు శాతం రిజర్వేషన్లు కల్పించారు. నాటి నుంచి నేటివరకు ఒబిసిల జనాభా దేశవ్యాప్తంగా రెండు రెట్లు పెరిగింది. అయినా విద్య, ఉద్యోగాలలో ఒబిసి రిజర్వేషన్లు కేంద్రం పెంచకపోవడం ఆశ్చర్యకరం. గత కొద్ది కాలంగా విద్య, ఉద్యోగాలలో జనాభా దామాషా ప్రకారం ఒబిసి రిజర్వేషన్లు పెంచమని అధికార పార్టీలకు ఒబిసి సంఘాలు పలుమార్లు విజ్ఞప్తి చేసినా అధికారంలో ఉన్న కేంద్రప్రభుత్వపెద్దలు ఈ విషయంలో నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. బిసిల సంక్షేమం కొరకు స్థానిక రాష్ట్రాలు నామమాత్రంగానే నిధులు కేటాయిస్తున్నాయి. యాభైరెండు శాతం పైగా జనాభా ఉన్న ఒబిసిలు ఇప్పటివరకు కేవలం పధ్నాలుగు శాతం మాత్రమే రాజకీయంగా అవకాశాలు పొందారు. రాజ్యాధికారంలో వాటా లభించినప్పుడే సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బలపడడంతోపాటూ అణగారిన తమ బతుకులు బాగుపడతాయని ఒబిసిలు అందరూ భావిస్తుండడం గమనార్హం. అందుకు అనుగుణంగా ఒబిసిలకు చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల సాధన కొరకు గత నాలుగు దశాబ్దాలుగా అన్ని రకాల ఒబిసి సంఘాలు నిర్విరామ పోరాటాలు చేస్తూనే ఉన్నాయి. అయినా కేంద్రంలోని పెద్దలు ఒబిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించే విషయంలో నామమాత్రంగా కూడా స్పందించిన దాఖలాలు ఇప్పటివరకు లేవు. ఒబిసిల జనగణన చేయడంలో కూడా కేంద్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది. ప్రస్తుత నారీశక్తి వందన్‌మహిళా బిల్లులో ఒబిసి మహిళలకు కోటా కల్పించమని అధికార, ప్రతిపక్షం, తటస్థంగా ఉన్నపార్టీలలో అత్యధిక భాగం పార్టీలు పార్లమెంటు ఉభయ సభల్లో స్పష్టం చేశాయి. ఈ విషయంపై కేంద్రప్రభుత్వం గుంభనంగా వ్యవహరిస్తూ తన అభిప్రాయాన్ని ఇంతవరకూ బహిర్గతం చేయకపోవడం చర్చనీయాంశం. అదే సమయంలో ఇదే కేంద్రప్రభుత్వం అగ్రవర్ణాల వారిలో పది శాతం లేని ఆర్థికంగా వెనుకబడినవారికి విద్య, ఉద్యోగాలలో పదిశాతం రిజర్వేషన్లు కల్పించింది.ఒబిసిల సమస్యల పరిష్కారంలో కేంద్రప్రభుత్వం ఎందుకు అంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో మేధావులకు సైతం అంతుచిక్కడం లేదు. కేంద్రప్రభుత్వ పెద్దలలోని అత్యధికభాగం సభ్యులలో అగ్రవర్ణ భావజాలం ఉవ్వెత్తున ఎగిసిపడుతుండడంతోనే తమ సమస్యల పట్ల ప్రభుత్వ పెద్దలు నిర్లక్ష్యవైఖరి అవలంభిస్తున్నట్లు దేశవ్యాప్తంగా ఉన్న ఒబిసిలు భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లులో ఒబిసిలకు కోటా కల్పించకపోయినట్లయితే అన్నివర్గాల ప్రజలు అదేవిధంగా భావించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. చట్టసభల్లో ఒబిసిలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎందుకు సంకోచిస్తున్నట్లు? ఒబిసిలంటే కేంద్ర ప్రభుత్వ పెద్దలకు భయమా?చులకనా? లేక తమకుగడ్డం గీసేవాళ్లు,బట్టలు ఉతికేవాళ్లు, కల్లు తెచ్చేవాళ్లు, బట్టలు నేసేవాళ్లు ఇంటికి ఇటుకలు మోసే వాళ్లు భవిష్యత్తులో దొరకరని భావిస్తున్నారా?లేక వీళ్లుచట్టసభల్లో కూర్చోవడం ఇష్టంలేకనా?ఒబిసిలు చట్టసభల్లో రిజర్వేషన్లు అడిగేది రాజ్యాలు ఏలేందుకుకాదు,తమ బతుకులు బాగు చేసుకునేందుకు మాత్రమే అనేవిషయాన్ని కేంద్రప్రభుత్వ పెద్దలతోపాటు చట్టసభల్లో ఒబిసి రిజర్వేషన్లు వ్యతిరేకించే ప్రతిఒక్కరూ గ్రహించాలి. మహిళాబిల్లు ఆమోదించి ఒబిసిబిల్లును విస్మరిస్తే బిజెపి,ఒబిసి రిజర్వేషన్లు వ్యతిరేకించే ప్రతిరాజకీయ పార్టీరాబోయే ఎన్నికల్లో ఒబిసిల ఆగ్రహానికి గురిఅవుతాయని కచ్చితంగా చెప్పవచ్చు. ●

# పాత పెన్షన్ విధానం అమలు చేయాలి!

వాసిలి సురేష్

రెండువేల నాలుగుసంవత్సరంలో కేంద్రంలో, రాష్ట్రంలో పాత పింఛను విధానం స్థానంలో ప్రవేశపెట్టబడిన సిపిఎస్ విధానం ఉద్యోగుల పెన్షన్‌హక్కుని హరించివేసే ప్రమాదకర పథకమని నేడుసర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సిపిఎస్ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తంచేస్తూ ఉద్యోగులు అసంతృప్తిని తెలియచేస్తున్నారు. అనేక రాష్ట్రాల్లోసిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలుచేస్తున్నారు. కానీ రాష్ట్రంలో గత ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన వారంరోజుల్లో సిపిఎస్ రద్దుచేసి పాతపెన్షన్ విధానం అమలుచేస్తామన్న రాష్ట్రప్రభుత్వం సిపిఎస్ స్థానంలో జిపిఎస్ అనే మరో కొత్తవిధానం ప్రవేశపెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని కొనసాగించాలని మరోప్రత్యామ్నాయ మార్గాలు ఏవైనా ఒప్పుకునే ప్రసక్తే లేదని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. నిరసన కార్యక్రమాలు, కలెక్టరేట్లవద్ద ధర్నా కార్యక్రమాల కార్యాచరణ ప్రకటించాయి.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పెన్షన్ విషయంలో మరొక మారు పునరాలోచన చేయాలి.ఉద్యోగ ఉపాధ్యాయుల భవిష్యత్తు కోసం వారి జీవితాలను మెరుగుపరిచే జీవితభద్రతనిచ్చే పాతపెన్షన్ పథకంఅమలుపరచాలి. పాతపెన్షన్ విధానంవల్ల కలిగేలాభాలు ఏమిటంటే ప్రభుత్వంతో జీవితాంతం సంబంధంఉంటుంది. అంటే సంవత్సరానికి రెండు డిఏలు,ఐదేళ్లకు ఒకసారి పీఆర్సీతో పెన్షన్ పెంపు సౌలభ్యం ఉంటుంది.పదవీవిరమణ తరువాత కూడా హెల్త్‌కార్డులు వర్తిస్తాయి. ఉద్యోగులు పెన్షన్ కోసం నిర్వహణ ఛార్జీలు చెల్లించనక్కర్లేదు. పెన్షన్ కొరకు ఉద్యోగి ప్రతినెలా చందా చెల్లించనవసరం లేదు. పదవీ విరమణ తరువాత ఉద్యోగి మరణించినా కూడా వారి కుటుంబానికి ప్రభుత్వం తోడుగా ఉంటుంది. జీవితాంతం పెన్షన్ సౌకర్యం కమ్యూటేషన్ సౌలభ్యం ఉంది. గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ ఉంటుంది. ఫ్యామిలీ పెన్షన్ కొరకు ఉద్యోగి ఒక్కరూపాయి చెల్లించనవసరం లేదు. కాంట్రి




బ్యూటరీ పెన్షన్ పథకం విధానం వల్ల కలిగే నష్టాలు ఏమిటంటే పదవీ విరమణ తరువాత ఉద్యోగికి, ప్రభుత్వానికి సంబంధం ఉండదు.పదవీ విరమణ తరువాత డిఏలు, పీఆర్సీ వర్తించవు. ఉద్యోగి ప్రతినెలా బేసిక్ పే, డిఏపై పదిశాతం అమౌంట్ చెల్లించాలి. పి.ఎఫ్.ఆర్.డి.ఏకు ఉద్యోగి, ప్రతి సంవత్సరం నిర్వహణ ఛార్జీలు చెల్లించాలి. పదవీ విరమణ తరువాత హెల్త్‌కార్డులు వర్తించవు. షేర్ మార్కెట్ ఆధారిత పెన్షన్. అది కూడా 70 సంవత్సరాల వరకే. పదవీ విరమణ తరువాత తీసుకునే అరవై శాతం అమౌంట్‌కు పన్ను చెల్లించాల్సి ఉంటుంది.మిగిలిన నలభై శాతం అమౌంట్‌తో అన్యూటీ ప్లాన్‌లు కొనవలసి ఉంటుంది. పెన్షన్‌కు ఎటువంటి గ్యారంటీ లేదు. పదవీ విరమణ తరువాత ఉద్యోగి మరణిస్తేవారి కుటుంబానికి దిక్కులేదు. ఫ్యామిలీ పెన్షన్ వర్తించదు.ఉద్యోగం చేస్తూ మరణించిన సిపిఎస్ ఉద్యోగి కుటుంబానికి మాత్రమే ఫ్యామిలీ పెన్షన్‌వర్తిస్తుంది.అయితే అప్పటివరకు సిపిఎస్ ఉద్యోగి కాంట్రిబ్యూషన్ మొత్తాన్ని ప్రభుత్వానికి జమ చేయాలి. పదవీ విరమణ తరువాత కూడా ప్రభుత్వ పథకాలకు అనర్హులు. గ్రాట్యుటీ వర్తిస్తుంది.గ్యారంటీ పెన్షన్ స్కీమ్ విధానం వల్ల కలిగే నష్టాలు ఏమిటంటే పెన్షన్ కొరకు పది శాతం చందా తప్పకుండా చెల్లించాలి.పెన్షన్ అంటే ఉద్యోగికి రిటైర్మెంట్ తరువాత ప్రభుత్వం చెల్లించే భరణంలేదా జీవనభృతి.ఉద్యోగి నుండి చందా తీసుకుంటే దానిని పెన్షన్ అనిఎలా పిలుస్తారు? రిటైర్మెంట్ తరువాత యాభైశాతం పెన్షన్ కావాలంటే ఉద్యోగి తనప్రాన్ అకౌంట్‌లో అప్పటివరకు దాచుకున్న మొత్తం డబ్బును ప్రభుత్వానికి ఇచ్చేయాలి. సిపిఎస్ ఉద్యోగి డబ్బును మొత్తం ప్రభుత్వం తీసుకుని నెలసరివాయిదాలు చెల్లించినట్లు నెలనెలా అకౌంట్‌లోవేస్తారు. పూర్తియాభైశాతం పెన్షన్‌కావాలంటే 33 సంవత్సరాల సర్వీసు పూర్తిచేసి ఉండాలి. యాభైశాతం పెన్షన్ కావాలంటే పాక్షిక ఉపసంహరణ చేసి ఉండకూడదు. డిఏలు వర్తిస్తాయి. పీఆర్సీ వర్తించదు.మినిమం పెన్షన్ పదివేలరూపాయలుగా ఉంటుంది.ఫ్యామిలీ పెన్షన్ వర్తిస్తుంది.అయితే ఉద్యోగి ప్రాన్ అకౌంట్‌లోని మొత్తం డబ్బును ప్రభుత్వానికి ఇచ్చేయాలి. రిటైర్మెంట్ తరువాత హెల్త్‌కార్డుల అమలు గురించి క్లారిటీ లేదు. అడిషనల్ క్వాంటంఆఫ్ పెన్షన్‌వర్తించదు. పదవీవిరమణ తరువాత సిపిఎస్ ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి ఫ్యామిలీ పెన్షన్ వర్తింపు గురించి క్లారిటీలేదు.సిపిఎస్ జిపిఎస్ వద్దు. 1980 పెన్షన్ రూల్స్‌ప్రకారం ఉన్న పాతపెన్షన్ మాత్రమే ఇవ్వాలి. ●

# జి-20 విజయంతో పెరిగిన భారత్ కీర్తి!



పుప్పల నరసింహం
సీనియర్‌జర్నలిస్టు

ప్రతిష్టాత్మక జి-20 శిఖరాగ్ర సదస్సు అత్యంత వైభవంగా గతవారం సంపన్నమైంది.అధ్యక్ష స్థానంలోని భారత్ తనను తాను ఎంతో గొప్పగా ఆవిష్కరించుకుంది. కూటమి చరిత్రలో కనివినీ ఎరుగని రీతిలో శిఖరాయమానంగా సదస్సు నిర్వహించి సభ్యదేశాల మన్ననలు పొంది, మనసులు గెలుచుకుంది. కేవలం బాహ్య అలంకరణ, సౌందర్యమే గాక, భారత తాత్వికత, దార్శనికత అడుగడుగునా ఆహుతులను అబ్బురపరిచింది. విశ్వశ్రేయస్సు విశ్వకల్యాణమే శ్వాసగా భావించే భారతీయ ఆత్మను ఎంతో శక్తిమంతంగా భారత్ ప్రదర్శించింది. ఇక అన్నిదేశాల ఏకాభిప్రాయ సాధనతో రూపొందించిన 'ఢిల్లీ డిక్లరేషన్'నూ అది ప్రతిఫలించడం మహాద్భుతం. ఒకే భూమి, ఒకే కుటుంబ, ఒకే భవిష్యత్,వెరసి వసుధైక కుటుంబమ్ అన్న మానవీయ పరిమళం సదస్సు ప్రాంగణమంతా గుబాళించింది. ఇదేకదా భారతీయత అంటే, ఇదే కదాగాయపడిన దేశాలకు విశ్వసనీయత ఓదార్పు మలాం రాయడమంటే.భూగోళపు ఉత్తర, దక్షిణ ప్రాంత దేశాలమధ్య అంతరాలు అంతరించి సమస్త మానవాళి వికాసనమే కీలకమని అందరి గుండెలకు హత్తుకునేలా భారత్ వివరించి చెప్పిన వైనం. విశ్వకల్యాణానికి బీజం వేసినట్టయింది. ఇది యుద్ధాల శకం కాదు. అణుయుద్ధాల కాలం అసలే కాదన్న భారత్ మాట ప్రపంచానికి శిరోధార్యం కావడం భారత తాత్వికత సాధించిన తాజా ఘన విజయం. ప్రకృతి ప్రకోపాలు, ఆర్థిక సంక్షోభాలు, విశ్వాసలేమితో ఏర్పడే ఉద్రిక్తతలు, ఇలాగే కొనసాగితే అంతిమంగా మిగిలేదేమిటి? అని ఆత్మపరిశీలన చేసుకుని సరైన నిర్ణయం తీసుకునేందుకు ప్రధాని మోడీ ప్రదర్శించిన చాణక్యం,నైపుణ్యం, దౌత్య బలం ఎంతో గొప్పఫలితాల్ని ఇచ్చింది.ప్రపంచంలోని అధిక జనాభా, 85శాతం జిడిపి గల ఈ కూటమికి జవసత్వాలు అందించడమేకాక, దిశానిర్దేశం చేస్తూ అరుదైన ఉత్ప్రేరక మంత్రంలా 'డిక్లరేషన్' రూపొందించడం అత్యంత కఠినమైన కసరత్తు అయినప్పటికీ దిగ్విజయంగా పూర్తిచేసి భారత విద్వత్‌ను, విశిష్ట,విశేష మేధస్సును ప్రపంచానికి చాటి చెప్పినట్టయింది. తాజాగా ఆఫ్రికా దేశాల యూనియన్ (ఏయూ)కు శాశ్వత సభ్యత్వం అందరి ఆమోదంతో కల్పించడంతో భారత్ దౌత్యనైపుణ్యం అంకితభావం మరింతగా ద్యోతకమైంది. ఆఫ్రికాలోని పేదదేశాలకు అన్ని విధాలా అండగా నిలవాల్సిన ఆవశ్యకతను గుర్తించి అటుగా బలమైన అడుగులు వేయడం భారత తాత్వికతకు మరో గొప్ప నిదర్శనమే చెప్పాలి. ఆర్థిక అంతరాలు, వెనుకబాటుతనం, వివక్ష, వెలివేత 21వ శతాబ్దపు ప్రజాస్వామ్యయుగంలో ఏమాత్రం అభిలషణీయం కాదని మొత్తం ప్రపంచంపై దానిప్రభావం నకారాత్మకంగా పడుతుందని చాటిచెప్పి దాఖలాలు చూపి ఆయా దేశాలను ఆర్థికంగా, సాంకేతిక పరిజ్ఞానంతో ఆదుకోవడానికి అనుసంధానం చేయడానికి భారత్ అందరిని ఒప్పించింది. నిజమైన స్వాతంత్ర్యం తమకు ఇప్పుడే లభించినట్లుగా 'ఏయూ'లోని పలు దేశాలు సంతోషంగా సంబరాలు చేసుకోవడమంటే ఇది భారత్ సాధించిన ఘన విజయంగా భారతీయతలోని చెదిరిపోని చెరిగిపోని మానవీయ లక్షణమని భావించాలి. అగ్రరాజ్యం అమెరికాసైతం భారత ప్రతిపాదనలకు, దృక్పథానికి ఎక్కడా అడ్డంకులు సృష్టించకుండా సహకరించడమంటే భారత్ విలక్షణ శక్తి, సంపన్నతే అందుకు కారణమన్నా అతిశయోక్తి అవదు.రుణవితరణ, ఆర్థిక సంస్థ పునర్వ్యస్థీకరణ సంస్కరణలకు సైతం అమెరికాతోసహా అన్నిదేశాలు అంగీకరించడం గమనార్హం. దీనివల్ల పేదదేశాలకు ఎంతో మేలుకలుగుతుంది. వాటి ఆర్థిక వికాసానికి బాటలు పడతాయి. సమ్మిళిత వృద్ధి జరుగుతుంది. అంతిమంగా మానవ వికాసం కొత్తఉషస్సులా తేజోవంతమవుతుంది. కూటమి లక్ష్యం ఇదేకదా. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ పాలం విమానాశ్రయం నుంచి నేరుగా ప్రధాని మోడీ అధికార నివాసానికి చేరుకుని అక్కడ ద్వైపాక్షిక చర్చలు జరిపి జి-20 సదస్సు చక్రం కదలికకు అంకురార్పణ చేయడం, అనంతరం అప్రతిహతంగా ప్రపంచం అబ్బురపడేలా, విరోధులు సైతం ఊపిరి బిగపట్టి వీక్షించేలా భారతమంటపం కళకళలాడింది. తళుకులీనింది. తాండవమాడే అంతెత్తు నటరాజమూర్తిని దాటుకుని, పచ్చికబయళ్లు, ఫౌంటేన్లు, భారతీయ సంగీత ఝరిని ఆస్వాదిస్తూ లోపలికి అడుగిడి మయసభను చూస్తున్నామా? అన్న విస్మయంతో అతిథులు ఉత్తేజితులయ్యారంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. మంటపం అంటేనే శుభసూచకం, భారతీయ సంస్కృతికి పర్యాయపదంగా ధ్వనించే శోభస్కర మాట. దాన్ని మరింత శోభాయమానం చేసేలా ఐదువేల ఏళ్ల భారతీయ, ప్రజాస్వామ్య, సంప్రదాయ సాంస్కృతిక, కుడ్యచిత్రాలు, వర్ణచిత్రాలు, ఆధునిక కృత్రిమ మేధ(ఏఐ) మాధ్యమంలో చరిత్రను,సమాచారాన్ని పొందుపరిచి ప్రజాస్వామ్యానికి భారత్ తల్లిలాంటిదని సభ్యదేశాలకు చూపడంతో, భారతీయ ఆత్మఎంత విశిష్టమైనదో, ఇక్కడి నీరు, గాలి ఎంత పవిత్రమో చాటిచెప్పడంతో ప్రతినిధుల జ్ఞానచక్షువులు విప్పారాయన్నా పొరపాటవదు. కోణార్క్ సూర్యదేవాలయానికి చెందినరథచక్రం బ్యాక్‌డ్రాప్‌గా (నేపథ్యంలో) ప్రధాని ఆహుతులకు స్వాగతం పలికి ఆ శిల్పకళ విశిష్టతను, చారిత్రక వైభవాన్ని వివరించడం,అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అతిథుల కిచ్చిన విందు సందర్భంలో వేల ఏళ్లనాటి నలంద విశ్వవిద్యాలయం ఆనవాళ్ల బ్యానర్‌ను బ్యాక్ డ్రాప్‌గా ఏర్పాటు చేయడం, జ్ఞానానికి, పరిశోధనలకు, భారత్ క్రీస్తు పూర్వం నుంచే పెద్దపీట వేసి ప్రపంచాన్ని ఆకర్షించిన అంశాన్ని ప్రధాని అందరికి దగ్గరుండి క్లుప్తంగా వివరించడం,ఇక రెండవరోజు రాజ్‌ఘాట్‌లో జాతిపితకు ప్రపంచప్రముఖ నాయకులు పుష్పాంజలి ఘటించే సందర్భంగా సబర్మతీ ఆశ్రమం బ్యానర్‌ను బ్యాక్‌డ్రాప్‌గా ఏర్పాటు చేయడం, దానిగూర్చి వివరించడంతో సంపూర్ణత సమకూరినట్టయింది. వైవిధ్యభరిత అనుభూతిని అతిథులు పొందారు.ఇక బ్రిటన్ ప్రధాని రిషిసునాక్ ఢిల్లీలోని అక్షరధామ్ మందిరాన్ని సందర్శించి సాష్టాంగ ప్రణామం చేయడం భారతీయ సంస్కృతికి,సంప్రదాయానికి ఆయనిచ్చే విలువ,గౌరవం మరోసారి రుజువైంది. సదస్సు సందర్భంగా ఇది హైలైట్‌గా నిలిచింది. అలాగే జపాన్ ప్రధాని సతీమణి కంచిపట్టుచీరకట్టి భర్తతో పాటు వేదికపైకి రావడం అందరిని అబ్బురపరిచిన మరో అంశం. భారతీయత పట్ల అనురక్తి, ఆసక్తిని ఆమె అలా వ్యక్తపరిచారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి ఉన్నతాధికారి గీతాగోపీనాథ్ కూడా చీరకట్టుతో మన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో కనిపించారు. 'భారతీయత' అతిథులను కమ్మేసిందంటే ఏమాత్రం పొరపాటు అవదు. సదస్సుల్లో కీలక పరిణామం భారత్ మిడిల్‌ఈస్ట్ (అరబ్బు దేశాలు) మీదుగా యూరప్-ఇజ్రాయిల్‌కు రైలు సముద్ర మార్గం కారిడార్ ఏర్పాటుకు అంగీకారం కుదరడం. దీంతో అనేక పేద దేశాలు వాణిజ్యపరంగా ఇతరత్రా లబ్ధిపొందడమే గాక ప్రధాన స్రవంతిలో చేరిన భావన వారిలో కలుగుతుంది. ఇలాంటిదే చైనాకు చెందిన 'బిల్ట్‌రోడ్డు' ప్రాజెక్టునుంచి ఇటలీ వైదొలుగుతున్నట్టు, ఈ సందర్భంగా ప్రకటించడంతో ఆ ప్రాజెక్టుపూర్తిగా అయోమయంలో పడినట్లు పరిశీలకుల భావన.భారత ప్రతిపాదిత ప్రాజెక్టు పెద్దఎత్తున స్వాగతం పలుకుతున్నారు. ఏదిఏమైనా ఇంతటి చారిత్రాత్మక అపురూప సదస్సునిర్వహణ, కత్తులు దూసుకునే వారిని కలహాలతో కాలంగడిపే వారిని ఏకాభిప్రాయానికి తీసుకొచ్చి విజయవంతంగా డిక్లరేషన్ రూపొందించడం వెనుక మన విదేశాంగ మంత్రుల అవిశ్రాంత శ్రమ దాగిఉంది. ప్రధాని వారందరికి వేదికపై నుంచే ధన్యవాదాలు పలికి వారిలో నూతనోత్సాహం నింపారు. ఏ ప్రమాణంతో చూసినా, ఏ కొలమానంతో కొలిచినా ఇదో మిలినీయం మిరాకిల్ అని చెప్పకతప్పదు. దీనివెనుక 'భారతీయ ఆత్మ' దాగి ఉందని జగత్ అంతటికీ భారత కీర్తి వ్యాపించిందని మరువరాదు. ●

# విద్యార్థుల దారుణ హత్యతో వేడెక్కిన మణిపూర్: పెల్లుబికిన నిరసనలు



**ఇంఫాల్, సెప్టెంబరు 26:** ఇప్పుడిప్పుడే ఆంక్షల చట్రం నుండి బయటపడుతోన్న మణిపూర్‌లో తాజాగా వెలుగులోకి వచ్చిన విద్యార్థుల హత్య దృశ్యాలు సంచలనంగా మారాయి. దాంతో ఒక్క సారిగా నిరసనలు పెల్లుబికాయి. రాజధాని నగరం ఇంఫాల్‌లో వందలాది మంది విద్యార్థులు వీధుల్లోకి వచ్చి ఆ దారుణాన్ని నిరసించారు. జాతుల మధ్య వైరంతో అట్టుడికిపోతున్న ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో అల్లర్ల సమయంలో చోటుచేసుకున్న ఈ దారుణం ఇంటర్నెట్‌పై ఆంక్షలు ఎత్తివేయడంతో వెలుగులోకి వచ్చింది. మృతులు మైతేయ్ వర్గానికి చెందిన 17 యేళ్ల అమ్మాయి, 20 యేళ్ల అబ్బాయిగా గుర్తించారు. వారిని సాయుధులు కిడ్నాప్ చేసి, హత్య చేసినట్లుగా తెలుస్తోంది. పొదల మధ్యలో విద్యార్థుల మృతదేహాలను పడేసిన మరో ఫొటో కూడా వైరల్ అయింది. దీంతో ఈ ఘటన మరోసారి దుమారం రేపింది. ఇది తోటి విద్యార్థుల ఆగ్రహానికి దారితీసింది. దాంతో వందలాది మంది విద్యార్థులు ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ నివాసంవైపు దూసుకెళ్లేందుకు యత్నించగా భద్రతా సిబ్బంది వారిని చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ షెల్స్,స్మోక్ బాంబ్స్‌ను వాడాల్సి వచ్చింది. పోలీసులు లాఠీ చార్జి చేయడంతో 30 మంది గాయపడ్డారని, వారిలో ఎక్కువ మంది బాలికలే ఉన్నారని మీడియా కథనాలు పేర్కొన్నాయి. గాయపడినవారిని వెంటనే ఆసుపత్రులకు తరలించారు. జులై 6వ తేదీన ఆంక్షలు సడలించడంతో అమ్మాయి నీట్ కోచింగ్ నిమిత్తం ఇంటి నుంచి బయటకు వెళ్లింది. పరిస్థితులు సద్దుమణిగాయని భావించిన ఆమె తర్వాత తన స్నేహితుడితో బైక్‌పై లాంగ్ డ్రైవ్‌కు వెళ్లింది. ఇక అప్పటి నుంచి వారి జాడలేకుండా పోయింది. వారు ఇంఫాల్‌కు సమీపంలోని నంబోల్‌వైపు వెళ్లినట్లు సిసిటివి కెమెరాల్లో రికార్డ్ అయిందని పోలీసులు అప్పట్లో వెల్లడించారు. ఈ క్రమంలోనే సాయుధులు వారిని కిడ్నాప్ చేసి హత్య చేసి ఉండవచ్చని భావిస్తున్నారు.

# బెంగళూరు బంద్, వెయ్యిమందికి పైగా అరెస్టు



**బెంగళూరు, సెప్టెంబరు 26:** కావేరీ నీటిని తమిళనాడుకు విడుదల చేయరాదంటూ కన్నడనాట ఆందోళనలు తీవ్రస్థాయిలో కొనసాగుతున్నాయి. తమిళనాడుకు 5 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలన్న కావేరీ వాటర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఆదేశాలపై రైతు సంఘాలు భగ్గుమంటున్నాయి. మంగళవారం బెంగుళూరు బంద్‌కు పిలుపునిచ్చిన రైతు సంఘాలు శుక్రవారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు సిద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో బెంగళూరులోని విధాన సౌధ నుంచి రాజ్‌భవన్ వైపు నిరసనకారులు ప్రదర్శన చేపట్టగా నిషేధాజ్ఞలు ఉల్లంఘించారన్న కారణంగా దాదాపు 1000 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కర్ణాటక జలసంరక్షణ సమితి సారథ్యంలో రైతు సంఘాలు, కన్నడ అనుకూల సంఘాలు చేపట్టిన ఈ బంద్‌కు బిజెపి, జెడిఎస్ మద్దతు ప్రకటించాయి. ఈ బంద్ నేపథ్యంలో కన్నడ అనుకూల సంస్థలు ఫ్రీడమ్ పార్కు, రాజ్‌భవన్, టౌన్‌హాల్ వద్ద నిరసనలు చేపట్టాలని రైతు, పలు కన్నడ సంఘాలు భావించగా పోలీసులు మాత్రం ఫ్రీడమ్ పార్కులో మాత్రమే అనుమతిస్తామని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా కాటన్‌పేట బద్ద భారీగా పోలీసులను మోహరించారు. అత్యవసర సర్వీసులు మినహా మిగతా దుకాణాలన్నింటినీ మూసివేశారు. మరోవైపు నగరంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటిస్తూ బెంగళూరు అర్బన్ జిల్లా డిప్యూటీ కమిషనర్ కెఎ దయానంద్ ఆదేశాలు ఇచ్చారు. అయితే క్యాబ్ సర్వీసులు ఈ రోజు యథాతథంగా నగరంలో నడుస్తాయని, ఓలా, ఉబర్ డ్రైవర్లు, ఓనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు తన్వీర్ పాషా ఇప్పటికే స్పష్టం చేశారు. నగరంలో హోటళ్లు, రెస్టారెంట్లు తెరిచే ఉన్నప్పటికీ బెంగళూరు హోటళ్ల సంఘం తమ బాధ్యతగా ఈ బంద్‌కు మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపింది. శుక్రవారం నాటి రాష్ట్రవ్యాప్త బంద్ నేపథ్యంలో హోటళ్లు మూతపడే అవకాశం ఉంది. ఆటో డ్రైవర్లు సైతం నేటి బెంగళూరు బంద్‌కు మద్దతు తెలిపినట్లు సమాచారం, అటు, వాల్‌మార్ట్, గూగుల్, ఐబిఎం, యాక్సెంచర్ వంటి ప్రపంచ దిగ్గజ సంస్థలు బెంగళూరులోని తమ ఉద్యోగులు ఈ రోజు ఇంటి నుంచే పనిచేయాలని సూచించాయి. కర్ణాటక, తమిళనాడు మధ్య కావేరీ జలాల కోసం జగడం బ్రిటిష్ కాలం నుంచే కొనసాగుతోంది.

# అరుణాచల్ ఇప్పటికీ, ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే: అనురాగ్ ఠాకూర్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** అరుణాచల్‌ప్రదేశ్ ఇప్పటికీ, ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని కేంద్ర క్రీడలశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ స్పష్టం చేశారు. దీనిపై వెనక్కితగ్గే ప్రసక్తేలేదని ఆయన అన్నారు. హాంగ్‌జౌ వేదికగా జరుగుతున్న 19వ ఆసియా క్రీడల్లో పాల్గొనేందుకు వెళ్లిన అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన ముగ్గురు అథ్లెట్లకు చైనా వీసా నిరాకరించడంపై ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఒలింపిక్ చార్టర్ ప్రకారం ఆసియా క్రీడలకు ఆతిథ్యం ఇస్తున్న దేశం అందులో పాల్గొనే అథ్లెట్లకు ఖచ్చితంగా వీసా మంజూరు చేయాలన్నారు. కానీ, ప్రస్తుతం ఆసియా క్రీడలకు ఆతిథ్యమిస్తున్న చైనా ఉద్దేశపూర్వకంగానే ఆ ముగ్గురు అథ్లెట్లకు వీసా, అక్రిడిటేషన్ నిరాకరించిందని విమర్శించారు. అరుణాచల్‌ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్ అని పిలుస్తున్న డ్రాగన్, ఆసియా క్రీడల్లో పాల్గొనేందుకు వెళ్లిన ముగ్గురు అరుణాచల్ అథ్లెట్లకు వీసాలు నిరాకరించడంపై విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఉద్దేశపూర్వకంగానే చైనా ఈ చర్యలకు దిగిందని అధికారికంగా ఫిర్యాదు చేసింది. భారత్ అథ్లెట్లపై వివక్ష చూపడం సరి కాదన్న అనురాగ్ ఠాకూర్ తన చైనా పర్యటనను కూడా రద్దు చేసుకున్నారు.

# అయోధ్య రామమందిరం డిసెంబర్‌లో పూర్తి, జనవరిలో ప్రారంభోత్సవం

### రామాలయ నిర్మాణ కమిటీ చైర్‌పర్సన్ నృపేంద్ర మిశ్రా

**లక్నో, సెప్టెంబరు 26:** అయోధ్యలో భవ్య రామ మందిరం నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మూడంతస్తుల ఈ ఆలయం గ్రౌండ్ ఫ్లోర్ డిసెంబర్ చివరి కల్లా పూర్తవుతుందని రామాలయ నిర్మాణ కమిటీ చైర్‌పర్సన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 22న ప్రాణప్రతిష్ట కార్యక్రమం ఉండవచ్చని అన్నారు. జనవరి 20 నుంచి 24 మధ్య ఏరోజైనా ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొంటారని, ఖచ్చితమైన తేదీని ప్రధానమంత్రి కార్యాలయం ఇంకా తెలియజేయలేదని చెప్పారు. ఆలయ నిర్మాణ పనులపై మిశ్రా మాట్లాడుతూ, ఆలయ శిఖరానికి సంబంధించిన డిజైన్ వర్క్ జరుగుతోందని, ఏటా శ్రీరామనవమి రోజున



గర్భాలంయలోని దేవతావిగ్రహాలపై సూర్యకిరణాలు ప్రసరించేలా దీన్ని డిజైన్ చేస్తున్నారని చెప్పారు. బెంగళూరులో శిఖర నిర్మాణం జరుగుతోందని, సైంటిస్ట్‌ల పర్యవేక్షణలో డిజైన్‌వర్క్ జరుగుతోందన్నారు. ఇందుకోసం రూర్కీలోని సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, పుణెలోని మరో ఇన్‌స్టిట్యూట్ కలిసి కంప్యూటరైజ్డ్ ప్రోగ్రాం రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. కాగా, అయోధ్యరామాలయం రామ్‌లల్లా విగ్రహాన్ని గర్భగుడిలో ప్రాణప్రతిష్ట చేసే కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీని శ్రీరామ్ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు లాంఛనంగా ఆహ్వానించనుంది. జనవరి 14వతేదీ మకరసంక్రాంతి తర్వాత రామ్‌లల్లా ప్రాణప్రతిష్ట ప్రక్రియ ప్రారంభంపై నిర్ణయం తీసుకోనుంది.

పదిరోజుల పాటు ప్రాణప్రతిష్ట కార్యక్రమాలు ఉంటాయి. ప్రాణప్రతిష్ట అనంతరం జనవరి 24 నుంచి భక్తులకు దర్శనానికి అనుమతించే వీలుంది. కాగా, ప్రాణప్రతిష్టకు ఎందర్ని ఆహ్వానించనున్నారని అడిగినప్పుడు సాధువులు, సంతులు, రామాలయ ఉద్యమంతో ముడిపడిన వ్యక్తులతో సహా 10,000 మందితో ప్రాథమిక జాబితా సిద్ధం చేస్తున్నామని మిశ్రా తెలిపారు.

# బకాయిల వివాదం, 50 లక్షల లెటర్లతో తృణమూల్ సిద్ధం!

**కోల్‌కతా, సెప్టెంబరు 26:** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల విడుదల విషయంలో పశ్చిమబెంగాల్, కేంద్రప్రభుత్వం మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది. రాష్ట్రానికి రావాల్సిన బకాయిలను విడుదల చేయాలని పశ్చిమబెంగాల్ పోరాడుతుంది అని తృణమూల్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి అభిషేక్ బెనర్జీ పేర్కొన్నారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌లో నివాళులు అర్పించడంతోపాటు మరుసటి రోజు నగరంలో



డిమాండ్ చేస్తూ దేశ రాజధానిలో తృణమూల్ కాంగ్రెస్ భారీ నిరసనకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే 50 లక్షల లెటర్లను కేంద్ర మంత్రికి పంపించనున్నట్లు తెలిపింది. ఉపాధిహామీ పథకం కింద పని చేస్తున్నప్పటికీ బకాయిలు మాత్రం విడుదల చేయడంలేదు. అందుకే కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాయాలని నిశ్చయించాం. ఇప్పటివరకు 50 లక్షల లేఖలను సేకరించాం. ప్రధాని మోడీ కార్యాలయంతోపాటు కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్‌కు వీటిని పంపిస్తాం. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేస్తోన్న అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపడతామన్నారు. ఉపాధి హామీ పథకంతోపాటు గ్రామీణ్ ఆవాస్ యోజనకు సంబంధించి రాష్ట్రానికి రావాల్సిన రూ.50వేల కోట్లను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిలుపుదల చేసిందంటూ తృణమూల్ కాంగ్రెస్ ఆరోపిస్తోంది. దీంతో దేశ రాజధానిలో నిరసనలకు సిద్ధమైంది. ఇందుకు అనుమతికోసం ప్రయత్నించినప్పటికీ ఇప్పటివరకు రాలేదని సమాచారం. ఈ క్రమంలోనే కేంద్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్‌కు లేఖలను పంపిస్తామని తృణమూల్ కాంగ్రెస్ వెల్లడించింది.

# ఆధారాలు లేకుండా ట్రూడో ఆరోపణలా?: భారత్‌కు మద్దతుగా శ్రీలంక

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** కెనడాతో వివాదం విషయంలో భారత్‌కు పొరుగుదేశమైన శ్రీలంక నుంచి మద్దతు లభించింది. ఆ దేశ విదేశాంగ శాఖ మంత్రి అలీ సబ్రీ తాజాగా ఓ ఆంగ్ల వార్త సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. జస్టిన్ ట్రూడో ఎటువంటి ఆధారాలు ఇవ్వకుండా దారుణమైన ఆరోపణలు చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. కొందరు ఉగ్రవాదులకు కెనడా సురక్షితమైన అడ్డాగా మారింది. ఎటువంటి ఆధారాలు లేకుండానే కెనడా ప్రధాని దారుణమైన ఆరోపణలతో ముందుకొచ్చినట్లు అనిపిస్తోంది. ఇలాంటి ఆరోపణలనే శ్రీలంకపై కూడా వేశారు. మా దేశంలో ఎటువంటి హత్యాకాండ జరగలేదని అందరికీ తెలుసు. బలహీనమైన ఆరోపణలతో ట్రూడో ముందుకు రావడాన్ని చూసి నేనేమీ ఆశ్చర్యపోలేదు. నాజీలతో కలిసి పనిచేసిన వారికి ట్రూడో స్వాగతం పలకడం నిన్న చూశాను. అందుకనే ఆయన చర్యలు ప్రశ్నార్థకం అని వ్యాఖ్యానించారు. చైనా పరిశోధన నౌక షియాన్ 6 అక్టోబర్‌లో శ్రీలంకకు రానుంది. ఈ నేపథ్యంలో భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై శ్రీలంక మంత్రి అలీ సబ్రీ మాట్లాడుతూ తాము అనుమతులు ఇవ్వడానికి ఓ విధానం ఉందని పేర్కొన్నారు. తాము భారత్ సహా మిత్రదేశాలను సంప్రదిస్తామన్నారు. గతంలో కూడా ఇటువంటి చర్చ చాలాకాలం జరిగింది. మేము ఒక ఎస్‌వోపి తో ముందుకు వచ్చాం. దీనిని తయారు చేసే సమయంలో మేము మిత్రులను సంప్రదించాము. వీటిల్లో భారత్ కూడా ఉంది. ఈ నేపథ్యంలో చైనా నౌక మా నిబంధనలు పాటిస్తే ఎటువంటి సమస్య లేదు. పాటించకపోతే మాత్రం మాకు అభ్యంతరాలున్నాయి. నాకు తెలిసినంతవరకు షియాన్ 6కు అనుమతులు ఇవ్వలేదు. చర్చలు జరుగుతున్నాయి. భారత్ ఆందోళనలు వాస్తవమైనవి. మాకు అవి చాలా ముఖ్యం. మా ప్రదేశాన్ని శాంతియుతంగా ఉంచాలని మేము ఎప్పుడూ చెబుతుంటాం అని పేర్కొన్నారు. విదేశీ నౌకలు, విమానాలు శ్రీలంక పరిధిలో ప్రయాణించే సమయంలో ఎస్‌వోపిని పాటించాల్సిందేనన్నారు. చైనాకు చెందిన పరిశోధన నౌక షియాన్6 అక్టోబర్‌లో శ్రీలంక తీరంలో లంగరేయనుంది. ఇక్కడ ఆ నౌక పలు పరిశోధనలు నిర్వహించ



నుంది. మరోవైపు అమెరికా అండర్ సెక్రటరీ విక్టోరియా నూలాండ్ ఇటీవల శ్రీలంక విదేశాంగ శాఖ మంత్రితో భేటీ అయిన సమయంలో ఈ నౌక విషయంలో ఆందోళన వ్యక్తం చేశారు.

# కేసు విచారణకు 40 యేళ్లు, 75 యేళ్ల దోషికి సుప్రీంకోర్టు బెయిల్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** మేనకోడలిపై హత్యాచారం కేసు విచారణలో 40 యేళ్ల తీవ్ర జాప్యాన్ని దృష్టిలో ఉంచుకుని పశ్చిమబెంగాల్‌కు చెందిన 75 యేళ్ల దోషికి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆయన అప్పీలుకు ప్రాధాన్యత ఇవ్వాల్సిదిగా కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది. దోషికి విధించిన శిక్షను రద్దు చేసేందుకు నిరాకరిస్తూ మే 2023లో కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ అభయ్ ఎస్ ఓకా. జస్టిస్ పంకజ్ మిత్తల్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం విచారించింది. విచారణ పూర్తి చేసేందుకు ఇంత జాప్యం ఎందుకని పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. హత్యాచార ఘటన 1983లో జరిగితే 40ఏళ్ల తర్వాత కస్టడీకి




తీసుకోవడంపై ఆశ్చర్యం వ్యక్తంచేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సునీల్ ఫెర్నాండెజ్ వాదనలు వినిపించారు. ఈ కేసును హైకోర్టుకు బదిలీ చేయాలని కోర్టుకు విన్నవించారు. కేసు నమోదైన నాటి నుంచి అతడు బెయిల్‌పైనే ఉన్నాడని కోర్టుకు తెలిపారు. అంతేకాకుండా అతడిని మళ్లీ బెయిల్‌పై విడుదల చేయాలన్న ఆలోచనని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. 1983, 1988 మధ్య కాలంలో ఈ కేసుపై పూర్తి స్థాయిలో విచారణ జరిగిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే అప్పీలుదారు తన వద్ద ఇతర ఆధారాలు న్యాయంటూ కోర్టును ఆశ్రయించారని, బాధితురాలు సూసైడ్ లేఖ రాసిందంటూ కొత్త వాదనను తెరమీదకు తెచ్చారని అన్నారు. అయితే ఎఫ్ఐఆర్‌లో సూసైడ్ నోట్ ప్రస్తావన లేకపోవడంతో ఆ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత 1988 నుంచి 2018 వరకు దీనిపై విచారణ జరగలేదని వివరించారు. దీనిపై జస్టిస్ అభయ్ ఓకా స్పందిస్తూ స్టే కోసం దరఖాస్తు చేసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకున్నట్లు కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. బెయిల్‌పొందేందుకు ఖచ్చితంగా ఇంతకాలంపాటు జైలుశిక్ష అనుభవించాలని నియమం ఏమీలేదని పేర్కొన్నారు. దీనిపై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసేందుకు పశ్చిమబెంగాల్ ప్రభుత్వ న్యాయవాది రెండు వారాల గడువు కోరగా ధర్మాసనం తిరస్కరించింది. సంబంధిత అంశాలన్నీ ఇప్పటికే ట్రయల్ కోర్టు రికార్డుల్లో ఉన్నాయంటూ పిటిషనర్‌కు బెయిల్ మంజూరు చేశారు. ఇందుకు సంబంధించిన విచారణను వేగవంతం చేయాలని హైకోర్టును ఆదేశించారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-40

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్ 26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 40 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49, 98,565కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,078మంది కోలుకోగా 456 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,031కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణం గా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,480కి చేరగా,80,22,747మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,286కి చేరింది. అందులో 68,35,226మంది కోలుకున్నారు. 72,042 మంది మరణించారు.

# గత 30 రోజుల్లో 85 మంది ప్రపంచ నేతలను కలిశా: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** గత 30 రోజుల్లో భారత దౌత్యం సరికొత్త శిఖరాగ్రాలను అందుకుందని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. ఈ వ్యవధిలో తాను 85 మంది ప్రపంచ నేతలను కలిసినట్లు చెప్పారు. జి20 సదస్సులో భాగంగా తీసుకున్న కొన్ని నిర్ణయాలు 21వ శతాబ్దపు ప్రపంచ దిశను మార్చే శక్తి కలిగి ఉన్నాయని తెలిపారు. విశ్వవిద్యాలయాల్లోని విద్యార్థులను, వివిధ వృత్తుల్లోని యువ నిపుణులను అనుసంధానం చేసేందుకు ఢిల్లీలోని భారత్ మండపంలో ఏర్పాటు చేసిన జి20 యూనివర్సిటీ కనెక్ట్ తుది వేడుకను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగించారు. అంతర్జాతీయంగా భిన్న పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత తరుణంలో ఇన్ని దేశాలను ఒకే వేదికపైకి తీసుకురావడం చిన్న విషయం కాదు అని ఇటీవల జి20 సదస్సును గుర్తుచేస్తూ ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. దేశ అభివృద్ధి ప్రయాణం కానసాగాలంటే స్పష్టమైన, స్థిరమైన పాలన అవసరమని స్పష్టం చేశారు. చంద్రయాన్ 3 విజయాన్ని ప్రస్తావిస్తూ ఆగస్టు 23 జాతీయ అంతరిక్ష దినోత్సవంగా దేశ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. గత 30 రోజుల్లో భారత దౌత్యం కొత్త శిఖరాలకు చేరుకుందని తెలిపారు. జి20 సదస్సు ఢిల్లీ



కేంద్రీకృత కార్యక్రమమే అయినప్పటికీ భారత్ దీన్ని దేశవ్యాప్త ఉద్యమంగా మలిచినట్లు చెప్పారు. భారత్ చొరవతో బ్రిక్స్ కూటమిలో కొత్తగా ఆరు దేశాలు చేరినట్లు ప్రధాన మోడీ తెలిపారు. ఢిల్లీ డిక్లరేషన్‌పై ఏకాభిప్రాయం ప్రపంచ హెడ్‌లైన్‌లలో నిలిచిందన్నారు. గత నెల రోజుల్లో పేదలు, ఎస్సీలు, ఎస్టీలు, ఒబిసిలు, మధ్యతరగతి వర్గాల సాధికారత కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. పిఎం విశ్వకర్మ యోజన, రోజ్‌గార్ మేళా, కొత్త పార్లమెంట్ భవనంలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడం వంటివి ప్రస్తావించారు. ఆశావాదం, అవకాశాలు, స్వేచ్ఛగా అభిప్రాయాలు వ్యక్తపరచగలిగే చోటే యువత రాణిస్తుంది. గొప్పగా ఆలోచించండి ఇదే యువతకు నా సందేశం అని ప్రధాని మోడీ అన్నారు.

# అణ్వాయుధాలే ప్రయోగిస్తే అంతం చేస్తాం!

### కిమ్‌కు దక్షిణ కొరియా హెచ్చరిక

**సియోల్, సెప్టెంబరు26:** వరుస క్షిపణి ప్రయోగాలు, కవ్వింపు చర్యలతో ఉత్తర కొరియా నుంచి ముప్పు ఎదుర్కొంటున్న వేళ దక్షిణ కొరియా సేనలు సియోల్ వీధుల్లో కదం తొక్కాయి. 75వ సాయుధ బలగాల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన సైనిక కవాతులో భాగంగా పెద్దఎత్తున ఆయుధ సంపత్తిని ప్రదర్శించాయి. ఈ స్థాయి ప్రదర్శన పదేళ్లలో ఇదే మొదటిసారి. ఉత్తర కొరియా ఆగడాలను కట్టడి చేసేందుకు పటిష్టమైన సైన్యాన్ని నిర్మిస్తామని దేశ అధ్యక్షుడు యూన్‌సుక్‌యోల్ ఈ సందర్భంగా ప్రతినబూనారు. ఉత్తర కొరియా అణ్వాయుధాలే ప్రయోగిస్తే అమెరికాతో కలిసి కిమ్ పాలనను అంతం చేస్తామని హెచ్చరించారు. యుద్ధ ట్యాంకులు, ఫిరంగి వ్యవస్థలు, డ్రోన్లు, ఉత్తరకొరియాలోని ఏ మూలకైనా చేరుకోగల శక్తిమంతమైన బాలిస్టిక్ క్షిపణులు, ఇతర ఆయుధ వ్యవస్థలను దక్షిణ కొరియా ప్రదర్శించింది. వేలాది మంది సైనికులు రైఫిళ్లు, జెండాలతో పరేడ్‌లో పాల్గొన్నారు. 300 మంది అమెరికన్ సైనికులు ఇందులో భాగమయ్యారు. 2013 తర్వాత ఇదే అతిపెద్ద మిలిటరీ పరేడ్ అని స్థానిక అధికారులు పేర్కొన్నారు. శత్రువులో భయాన్ని పుట్టించే బలమైన మిలిటరీని



నిర్మించేందుకు కృషి చేస్తానని దేశాధ్యక్షుడు యోల్ ఈ సందర్భంగా చెప్పారు. ఉత్తరకొరియా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే వెంటనే ప్రతికారం తీర్చుకుంటామన్నారు. ఒకవేళ అణ్వాయుధాలే ఉపయోగిస్తే దక్షిణ కొరియా, అమెరికా కూటమి ప్రతిస్పందనతో కిమ్ పాలన అంతం అవుతుందని పేర్కొన్నారు. గతేడాది అధికారం చేపట్టిన యూన్ సుక్ యోల్ దక్షిణ కొరియా సైనిక సామర్థ్యాన్ని పెంచడానికి కృషి చేస్తున్నారు. ఉత్తరకొరియాను ఎదుర్కొనేందుకు, దాని అణ్వాయుధ ఆశయాలను నిలువరించేందుకుగాను అమెరికాతో కలిసి సైనిక కసరత్తులను విస్తరిస్తున్నారు. మరోవైపు ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ ఇటీవల రష్యాలో పర్యటించడం అమెరికా సహా దాని మిత్రదేశాలను ఆందోళనకు గురిచేసింది. రష్యాకు ఉత్తర కొరియా నుంచి ఆయుధాల సరఫరా, ప్రతిఫలంగా కిమ్ క్షిపణి కార్యక్రమాలకు మాస్కో సాయం అందేలా ఒప్పందాలు జరుగుతాయేమోనని అనుమానం వ్యక్తం చేశాయి. అయితే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలను ఉల్లంఘిస్తూ ఇటువంటి ఒప్పందాలు చేసుకుంటే ఊరుకోమని యూన్ సుక్ యోల్ ఇప్పటికే స్పష్టం చేశారు.



లక్షసంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జ్యోతుల నవీన్ కుమార్

# బాబు కోసం నేను సైతం.. అంటూ లక్ష సంతకాల సేకరణ

## జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,కాకినాడ , సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో బాబు కోసం నేను సైతం అంటూ ..లక్ష సంతకాల సేకరణ కార్యక్ర మాన్ని జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ చేపట్టారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి సోమవారం జగ్గంపేటలో ప్రారంభించిన లక్షసంతకాల సేకరణలో భాగంగా మంగళవారం కాకినాడ పార్లమెంటు అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ నేను సైతం అంటూ ముందుగా ఏలేశ్వరంలో టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలియజేసి అక్కడ సేకరించిన సంతకాల పత్రాలను జగ్గంపేట మండలం ఇర్రిపాకలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూకి అందజేసి అనంతరం ప్రత్తిపాడు, పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ సిటీ, కాకినాడ రూరల్, తుని, కాకినాడ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల దీక్షా శిబిరాలని సందర్శించి వారందరికీ సంఘీ భావం తెలియజేసి నియోజకవర్గం ఇంచార్జ్‌లకు సంతకాలు సేకరణ బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో నవీన్ వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# టిడిపి నేతల వినూత్న నిరసన

## అక్రమ అరెస్టులు ఆపాలంటూ దున్నపోతుకు వినతిపత్రం

**రావులపాలెం ,సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** ప్రజాపాలనా, రాష్ట్ర అభివృద్ధి గాలికి వదిలేసి ప్రతిపక్షాలపై కక్ష్య పూరిత రాజకీయాలే సిఎం జగన్ చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జి బండారు సత్యానందరావు ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రావులపాలెం టిడిపి కార్యాలయం వద్ద గత పద్నాలుగు రోజులుగా జరుగుతున్న నిరసన దీక్షలో భాగంగా మంగళవారం కరుటూరి నరసింహారావు, లొల్ల సర్పంచ్ కాయల జగన్నాథంల పర్యవేక్షణలో అంకంపాలెం, మెర్లపాలెం, లొల్ల, నార్కెడిమిల్లి, ర్యాలీ, కట్టుంగ, వాడపల్లి గ్రామాలకు చెందిన క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్‌లు చేపట్టిన దీక్షల్లో బండారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ రాజ్యాంగ పాలన మానేసి రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్న జగన్ దున్నపోతు నిద్రమాని మేలుకోవాలని సూచించారు. అనంతరం ప్రతిపక్షాలపై అక్రమ అరెస్టులు ఆపాలని దున్నపోతుకు వినతిపత్రాన్ని సమర్పించి వినూత్న నిరసన తెలిపారు. దున్నపోతు లాంటి వైసిపి ప్రభుత్వానికి బుద్ధిని ప్రసాదించు దేవుడా.. అని ప్రజలిచ్చిన అధికారంతో నియంతలాగా ప్రవర్తిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని సత్యానందరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు, మాజీ ఎంపి అయితాబత్తుల బుచ్చి మహేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వ్యక్తి దారుణ హత్య

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** మద్యం సేవిస్తుండగా జరిగిన వాగ్వాదంలో ఒక వ్యక్తి హత్యకు గురైనట్లు రావులపాలెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రజిని కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల గ్రామానికి చెందిన కొమ్మూరి పరబ్రహ్మ శాస్త్రి 41 తను సహజీవనం చేస్తున్న భవాని మరి కొంతమంది స్నేహితులు వారితో పాటుగా కాకినాడకు చెందిన గెడ్డం నాగభూషణంతో కలిసి పిడుగురాళ్ల నుండి ఆదివారం బయలుదేరి కాకినాడకు వచ్చారు. చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాల్లో దేవాలయాలను దర్శించుకుని అక్కడి నుండి కొత్తపేట మండల పరిధిలోని మందపల్లిలో వేంచేసిన శనేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం ఉదయం అభిషేకం చేయించుకునేందుకు సోమవారం సాయంత్రం వచ్చారు. అదే రోజు రాత్రి 10 గంటల సమయంలో గుడి సమీపంలో ఉన్న సచివాలయం వద్ద పరబ్రహ్మశాస్త్రి, నాగ భూషణం కలిసి మద్యం సేవిస్తూ ఉండగా వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ వాగ్వాదంలో నాగభూషణం మద్యం సీసాతో పరబ్రహ్మంను నుదుటిపై బలమైన రక్తపు గాయం చేశాడు. ఛాతిపై పొడవగా వెంటనే కేకలు వేయడంతో తనతోపాటుగా వచ్చిన స్నేహితులు చూసి రక్తపు మడుగులో ఉన్న పరబ్రహ్మంను కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు వైద్య పరీక్షలు చేసి చనిపోయినట్లుగా నిర్ధారించారు. ఈ విషయాన్ని మృతుని భార్య శారదకు ఫోన్ చేసి భవాని తెలిపింది. ఈ సంఘటనపై మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై వి.మణికుమార్ కేసు నమోదు చేయగా రావులపాలెం సిఐ రజనీ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

## లోకేష్ పేరు చిత్తుకాగితాల్లో కూడా రాయం: కొడాలి నాని

**విజయవాడ,సెప్టెంబరు 26, ప్రభాతవార్తప్రతినిధి:** లోకేష్ తమ పేర్లు రెడ్‌బుక్ లో రాస్తున్నాడని,తాము లోకేష్ పేరు చిత్తు కాగితాల్లో కూడా రాయమని మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు(నాని) ఎద్దేవా చేసారు.ఎన్ని కేసులుంటే అంత పెద్దపదవి అని చెప్పిన లోకేష్ తన తండ్రి జైలు కెళ్తే ఎందుకు ఏడుస్తున్నాడన్నారు. చంద్రబాబుకు పెద్ద పదవి వద్దా అంటూ వెక్కిరించారు.బాబు అరెస్ట్‌తో లోకేష్ తిరునాళ్ళలో తప్పిపోయిన పిల్లాడిలా బిత్తర చూపులు చూశాడని విమర్శించారు. కొట్టండి.జైల్లో పెట్టండి.నిరూపించండి అన్న లోకేష్ అన్నారు.ఇప్పుడు బెయిల్ కోసం కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని దుయ్యబట్టారు,అడెవ్వడో స్టార్ వస్తే లోకేష్ అన్నయ్యఅంటాడు. ఓ పక్కన అన్నయ్యను,మరో పక్క మావయ్యను పెట్టుకుని ఏదో చేద్దామని లోకేష్ అనుకుంటున్నాడన్నారు.2శాతం హెరిటేజ్ షేర్లు అమ్మితే కోట్లు వస్తాయని భువనేశ్వరి అంటున్నారు.హెరిటేజ్ షేర్లు అమ్మి ప్రజలకు డబ్బులేమైనా పంచుతారా? అని ప్రశ్నించారు. తన భర్తకు వసతుల్లేవన్నారు. వేడినీళ్ళు లేవని భువనేశ్వరి అంటున్నారు. ఏసీలు,ఫ్రిజ్‌లు,కూలర్లు ఉండటానికి అదేం ఇల్లు కాదన్నారు.జైలులో ఉంటే దోమలు కుట్టక, రంభ, ఊర్వశి, మేనకలు కన్ను కొడతారా? అని ఎద్దేవా చేసారు. తప్పు చేసే వాడికి జైలుకు వెళ్ళక,ఎక్కడికి వెళ్ళాతాడన్నారు.

## పరిటాల సునీతను ఫోన్‌లో పరామర్శించిన రామకృష్ణ

**అనంతపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త బ్యూరో:** టిడిపి అధినేతమాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి పరిటాల సునీత చేపట్టిన ఆమరణ దీక్షను మంగళవారం పోలీసులు భగ్నం చేశారు. అనంతరం ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీతో ఆమె ఆసుపత్రిలోనే దీక్షను కొనసాగించారు. అనంతరం మధ్యాహ్నం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఫోన్‌లో ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా పోలీసుల తీరును రామకృష్ణ తప్పు బట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష నేతలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు.

# చంద్రబాబును ఎదుర్కొనే సత్తా లేకే అక్రమ కేసులు, అరెస్టులు

## జగన్‌రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా రానున్న ఎన్నికల్లో చంద్రబాబు సిఎం స్థానంలో కూర్చోవడం ఖాయం: వనమాడి కొండబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేకనే జగన్మోహనరెడ్డి చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయించి రిమాండ్‌కు పంపించారని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు రిమాండ్‌కు నిరసనగా కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో బాలాజీ చెరువు సెంటర్ నందు 13వ రోజు కాకతీయ అసోషియేషన్ (కమ్మ సోదరులు) ఒక నియంతపై పోరాటం కోసం చంద్రబాబుకు తోడుగా మేము సైతం అంటూ రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వనమాడి కొండబాబు నలుపు కండువాలు వేసి దీక్షను ప్రారంభింపజేశారు. జనసేన పిఏసి సభ్యులు పంతం నానాజీ ఆధ్వర్యంలో కరెడ్ల గోవింద్, సోదే ముసలయ్య, బండారు మురళీ, జనసేన శ్రేణులు దీక్షా శిబిరానికి చేరుకుని సంఘీభావం తెలిపి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల




రిలే నిరాహారదీక్షాశిబిరంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

నియంత్రత్వంతో రాష్ట్రాన్ని పాలిస్తున్న వైసిపి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో, దాన్ని పక్కదారి పట్టించేందుకే జగన్మోహనరెడ్డి కుట్రలు పన్ని చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి, అరెస్టు చేయించాడని, నియంతకు బుద్ధి చెప్పటానికి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఎదురు చూస్తున్నారని, జగన్ రెడ్డి బనాయించిన అక్రమ కేసులు నుండి తెలుగు రాష్ట్రాల ప్రజల ఆశీస్సులతో చంద్రబాబు త్వరలోనే బయటకు వస్తారని, వైసిపి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా రానున్న ఎన్నికల్లో చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి స్థానంలో ఆంధ్ర, రాష్ట్ర ప్రజలకు ప్రజా పరిపాలన అందించడం, వైసిపి పార్టీని బంగాళాఖాతంలో కలిపేయడం ఖాయమని అన్నారు. బొడ్డు సత్తిరాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తన రాజకీయ జీవితంలో ప్రతిక్షణం రాష్ట్ర ప్రజల కోసమే పరితపించేవారని, తన స్వలాభం కోసం గాని తన కుటుంబం కోసం గాని ఏనాడు అధికారాన్ని ఉపయోగించుకోలేదని, కానీ తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని లక్ష కోట్లు సంపాదించి జైలు జీవితం గడిపిన ఆర్థిక నేరస్థుడు అయిన జగన్మోహనరెడ్డి చంద్రబాబుపై అవినీతి మచ్చ వేయడానికి కుట్రలు పన్నడం దుర్మార్గపు చర్యని, ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా చంద్రబాబు సచ్చీలతను చెరిపి వేయలేరని పేర్కొన్నారు.

నెక్కంటి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం శ్రమించిన నారా చంద్రబాబుకు మద్దతుగా కాకినాడ నగరం నందు మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు చేసే పోరాటంలో మేము సైతం తోడుగా నిలబడటం జరుగు తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# అశ్వవాహనంపై విహరించిన గణనాథుడు

**కాణిపాకం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవర సిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి ఉభయదేవేరులతో కలసి అశ్వవాహనంపై కాణిపాకం పురవీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఈకార్యక్రమానికి బొమ్మసముద్రం, తిరువణంపల్లె, చింతమాకులపల్లె, కారకాంపల్లె, గ్రామాదుల గోనుగుంట బలిజవంశస్థులు ఉభయదారులుగా వ్యవహారించారు. ఉభయదారులచే ఉదయం స్వామివారికి అష్టోత్తర శతకలశాలతో క్షీరాభిషేకం నిర్వహించారు. అలాగే రాత్రి సిద్ధి బుద్ధి సమేత గణనాధుడు సర్వాలంకృతులై అలంకార మండపంలో వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ అర్చకస్వాముల పూజలందుకున్న అనంతరం రంగు రంగుల విద్యుద్దీపాలు, వివిధరకాల పుష్పాలతో దేదీప్యమానంగా అలంకరించిన అశ్వవాహనంపై అధిరోహించి మంగళవాయిద్యాలు, కోలాటాలు, చెక్కభజనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనల నడుమ కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయహస్తం అందించారు. అసందర్భంగా భక్తులు నారికేళ కర్పూర హారతులతో మొక్కులను తీర్చుకున్నారు.

**కమనీయం వరసిద్దుని కల్యాణం:** కాణిపాకం బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి స్వామివారికి తిరుకళ్యాణం కమనీయంగా అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకం, తిరువణంపల్లె వణిగ వంశస్థులు ఉభయదారులుగా వ్యవహారించారు. ఈమేరకు





సర్వాలంకృతులైన సిద్ధిబుద్ధి సమేత గణనాధునికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు, స్వామివారి తిరుకల్యాణంకు టీటీడీ తరపున నూతన పట్టువస్త్రాలను తీసుకువస్తున్న జెఇఒ దంపతులు

స్వామివారి తిరుకళ్యాణం నిర్వహించడానికి తల్లిదండ్రులైన శివపార్వతులు పగలు కాణిపాకం పురవీధుల్లో భిక్షాటన చేశారు. ఈసందర్భంగా అలంకృతులైన శివపార్వతులు మణికంఠేశ్వరాలయంలో అర్చకస్వాముల పూజలందుకున్న అనంతరం కాణిపాకం, కాకర్లవారిపల్లె గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ తమ పుత్రుడు వరసిద్దుని తిరుకళ్యాణానికి భిక్షాటన చేశారు. అనంతరం రాత్రి ప్రధాన ఆలయంలోని అలంకార మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసి, దేదీప్యమానంగా అలంకరించిన కళ్యాణ వేదికపై సిద్ధి, బుద్ధి, సమేత గణనాధుని ఉత్సవమూర్తులను వుంచి ఆలయ అర్చకులు వేదపండితుల మంత్రోచ్ఛరణ నడుమ అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే నూతన వధూవరులైన సిద్ధి, బుద్ధి గణనాధులకు పుణ్యాహావాచనం, కంకణదారణ, యజ్ఞోపవీతం గావించి స్వామివారికి పాదపూజ చేశారు. అనంతరం అశేష భక్తజనం నడుమ స్వామివారిచే ఉభయదేవేరులకు మాంగల్యదారణ చేశారు. అనంతరం స్వామి అమ్మవార్లు తలంబ్రాలు పోసుకునే కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈతిరుకళ్యాణాన్ని తిలకించిన అశేష భక్తజనం భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. ఈకార్యక్రమంలో ఆలయఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, ఏఈఓ ఎస్వీ.కృష్ణారెడ్డి సూపరెంటెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, సురేష్, స్థానిక సర్పంచ్ శాంతి సాగర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్‌లతో పాటు ఉభయదారులు,భక్తులు పాల్గొన్నారు.

# శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు దిగ్విజయం

## తిరుపతి జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి

**తిరుమల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి :** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఈ నెల 18వ తేది నుండి ప్రారంభమైంది. స్వామీ వారి ధ్వజారోహణంతో ప్రారంభం అయిన ఈ బ్రహ్మోత్సవాలు రాష్ట్ర డిజిపి కె. రాజేంద్రనాథ్ రెడ్డి స్వయంగా బ్రహ్మోత్సవాల భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. అది మొదలు తొలిరోజు నుండి వారి విలువైన సూచనలు సలహాలతో జిల్లా ఎస్పి పి. పరమేశ్వర రెడ్డి వారి ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన దాదాపు 5 వేల మంది పోలీసులు తిరుమల శ్రీ వారి బ్రహ్మోత్సవాలతో పాటు తిరుపతి అనుబంధ ఆలయాలలో సమన్వయంతో విధులు నిర్వర్తించి బ్రహ్మోత్సవాల విజయంలో కీలకపాత్ర పోషించారు. అంతే కాకుండా కట్టుదిట్టమైన భద్రతను దృష్టిలో పెట్టుకుని శ్రీవారి



భక్తులకు సేవ చేస్తూ, మరో పక్క చిన్న పిల్లలు, వృద్ధులు తప్పి పోకుండా జియో ట్యాగ్‌లు కట్టి, దీని ద్వారా సుమారు 15 మంది తప్పిపోయిన చిన్న పిల్లలను ఎప్పటికప్పుడు గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ప్రతి రోజు పండగ వాతావరణంలో శ్రీ వారికి ఇష్టమైన వాహన సేవలు ఉదయం, రాత్రి టిటిడి దేవస్థానం నిర్వహించారు. ఈ సేవలలోఎక్కడ కూడా చిన్న సమస్యలు ఉత్పన్నం కాకుండా కట్టుదిట్టమైన భద్రతను దృష్టిలో ఉంచుకుని మానవ సేవయే మాధవ సేవగా భావించి జిల్లా ఎస్పి సూచనలు సలహాలు పాటిస్తూ పోలీసులు సేవలందించారు. చిన్ననేరం కూడా పోలీస్ స్టేషన్ నందు నమోదు కాలేదంటే దానికి ప్రధాన కారణం పోలీసులు యొక్క కృషి ఎంతైనా వుంది అనడానికి నిదర్శనం. అదేవిధంగా శ్రీవారిని దర్శించుకోవడానికి వచ్చిన విఐపిలతో పాటు భక్తులకు మెరుగైన సేవలు పోలీసులు అందించారు. ముఖ్యంగా శ్రీ వారి గరుడ సేవ రోజున తిరుమలకు సుమారు 2 లక్షల పైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకోవానికి వచ్చారు. ఈ అశేష జనవాహిని దృష్టిలో పెట్టుకొని అదనపు పోలీసు బలగాలతో జిల్లా ఎస్పి ఆధ్వర్యంలో భక్తులకు సేవలు అందించారు. బ్రహ్మోత్సవాలలో చివరి రోజు అయిన శ్రీ వారి చక్రస్నానానికి కూడా అశేషంగా భక్తులు వచ్చారు. వారందరికీ కూడా స్వామి వారి పుష్కరిణిలో పుణ్య స్నానం ఆచరించే విధంగా తగిన ఏర్పాట్లను పూర్తి చేసి ప్రతి భక్తుడు పుణ్య స్థానం ఆచరించే విధంగా ఏర్పాట్లు చేశారు.

శ్రీవారి భక్తులకు సేవ చేసే అవకాశాన్ని వంద శాతం సద్వినియోగం చేసుకుంటూ క్రమశిక్షణ కలిగి, భక్తిభావంతో విధులు నిర్వహిస్తూ ఇతర శాఖల యంత్రాంగాల సమన్వయంతో సమిష్టిగా కృషి చేసి శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా పూర్తి చేసిన పోలీసు ఉన్నతాధికారులకు, అధికారులకు, సిబ్బందికి, మీడియా మిత్రులకు ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పి పి. పరమేశ్వర రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# ఎపిలో కక్షసాధింపు రాజకీయం

**జాతీయస్థాయిలో ఎండగట్టాలి**

**ధర్మమే 'తెలుగుదేశం'కు రక్ష, జగన్‌ది ఫ్యాక్షన్ కక్ష**

**తప్పుడు కేసులు టిడిపిని ఏంచేయలేవు**

**వైఎస్సార్సీ కక్ష రాజకీయాలపై రాజీలేని పోరాటం**

**ఢిల్లీలో టిడిపి ఎంపిలు, ముఖ్యనేతలతో లోకేష్ భేటీ**



మంగళవారం న్యూఢిల్లీలో టిడిపి ఎంపిలు, ముఖ్యనేతలపై భేటీ అయిన లోకేష్

**అమరావతి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఫ్యాక్షన్ మనస్థత్వంతో టిడిపిపై కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని, ధర్మమే టిడిపికి రక్షణాగా నిలుస్తుందని తెదేపా నేతలు ధీమా వ్యక్తం చేశారు.. ఢిల్లీలో అశోకా రోడ్డు 40లోని ఎంపి గల్లా జయదేవ్ కార్యాలయంలో మంగళవారం తెదేపా ఎంపిలు, అందుబాటులో ఉన్న పార్టీ నేతలతో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ భేటీ అయ్యారు.. చంద్రబాబు అక్రమ అరెస్టు, వైకాపా సర్కారు పెడుతున్న తప్పుడు కేసులు, టిడిపి న్యాయపోరాటం వంటి అంశాలపై చర్చించారు.. ఎటువంటి సంబంధంలేకున్నా అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్ కేసులో ఎ14గా నారా లోకేష్ పేరుని చేర్చుతూ ఎసిబి కోర్టులో సిఐడి మెమో దాఖలు చేయటంపైనా తెదేపా నేతలు చర్చించారు.. లోకేష్‌ది ఇన్నర్ రింగ్ రోడ్డుకి సంబంధించిన శాఖ కాకపోయినా , అసలు ఇన్నర్ రింగ్‌రోడ్డు అనేది వేయకపోయినా, ఇందులో స్కాం అంటూ కేసు నమోదు చేసి,. అందులో ఎ14గా నారా లోకేష్ పేరు చేర్చారంటేనే. ఇదిముమ్మాటికీ జగన్‌రెడ్డి మార్క్ ఫ్యాక్షన్ కక్షసాధింపుయేనని నేతలు అభిప్రాయం వ్యక్తంచేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకపోయినా, చంద్రబాబును అరెస్టు చేసినట్టే, లోకేష్‌ని సంబంధంలేని కేసులోఇరికించాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.. జగన్‌రెడ్డి ఎన్నికేసులు పెట్టుకుని వేధించినా, ధర్మం టిడిపి పక్షాన ఉందని, న్యాయపోరాటం ద్వారా ఎదుర్కొదాం అని తీర్మానించారు.. యువగళం మళ్లీ ప్రారంభిస్తానని లోకేష్ ప్రకటించిన నేపథ్యంలో..ఎలాగైనా పాదయాత్రను అడ్డుకోవాలని ఈ తప్పుడు ఎఫ్ఐర్ నమోదు చేశారని టిడిపి నేతలు మండిపడ్డారు అరాచక వైకాపా పాలనపై తెదేపా తలపెట్టిన జనచైతన్యకార్యక్రమాలు ఏ ఒక్కటీ ఆగవని, ఎన్ని అడ్డంకులు కల్పించినా యువగళం ఆగదని, ధర్మం టిడిపి వైపు ఉందని , న్యాయపోరాటంలో విజయంసాధిస్తామని టిడిపి ఎంపిలు, నేతలు ధీమా వ్యక్తంచేశారు. ఎపిలోజరుగుతున్న కక్షసాధింపు రాజకీయం జాతీయ స్థాయిలోఎండగట్టాలని మనవైపు న్యాయం ఉందని, ఏ తప్పూ చేయలేదని అనటానికి ఆధారాలు ఉన్నాయన్నారు.. వీటిని జాతీయ స్థాయిలో అందరికీ తెలిసే విధంగా పోరాడాలని లోకేష్ ఎంపిలకు మార్గనిర్దేశం చేశారు.. జగన్‌ప్రభుత్వం పెడుతున్న తప్పుడు కేసులు, నిజాలు వివరిస్తూ టిడిపి తయారు చేసిన పుస్తకాలు పంపిణీ చేసి జాతీయ మీడియా, జాతీయ నాయకులకు ఎపిలో జరుగుతున్న అరాచక పాలన గురించి వివరించాలని లోకేష్ ఎంపిలతో అన్నారు.

## అసెంబ్లీలో ఫైబర్‌నెట్ స్కామ్‌పై చర్చ



**విజయవాడ,సెప్టెంబరు26, ప్రభాత వార్తప్రతినిధి:** చంద్రబాబు హాయంలో ఏపీ ఫైబర్ నెట్ స్కామ్‌లో రూ.114 కోట్లు దోపిడి చేసారని ఐటి,పరిశ్రమలు శాఖల మంత్రి గుడివాడ అమర్నాధ్‌రెడ్డి వ్యాఖ్యానించారు.మంగళవారం శాసనసభలో ఏపీ ఫైబర్‌నెట్‌పై స్వల్పకాలిక చర్చ జరిగింది.ఈ చర్చలో మంత్రి అమర్నాద్ పాల్గొంటూ స్కిల్ స్కామ్‌లో రూ.331 కోట్లు అక్రమాలు జరిగాయన్నారు. సీమెన్స్ ఉచితంగా అందించే కోర్సులను ఒప్పించి తెచ్చామని చంద్రబాబు బిల్డప్ ఇచ్చారన్నారు. సీమెన్స్ నుంచి ఒక్క రూపాయి కూడా రాష్ట్రానికి పెట్టుబడి రాలేద న్నారు. చంద్రబాబు అనుకూలవ్యక్తులకే ఫైబర్‌నెట్ టెండర్ కట్టబెట్టా రన్నారు. డొల్ల కంపెనీల ద్వారా మనీ ట్రాన్స్‌ఫర్ చేసుకున్నారు,హెరిటెజ్‌లో పనిచేసే వారే టెరాసాఫ్ట్‌లో డైరెక్టర్‌లుగా పనిచేసారన్నారు. 2016లోనే చంద్ర బాబు అవినీతిని ప్రతిపక్షనేతగా వైఎస్ జగన్ శాసనసభలో ఎండగట్టారు, దెందులూరు ఎంఎల్‌ఏ కొఠారు అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ చంద్రబాబు స్కిల్ స్కామ్ మదర్ ఆఫ్ ఆల్ స్కామ్స్‌గా మారిందన్నారు. లోకేష్ విదేశాల్లో చదివి స్కాంపై స్పెషలైజేషన్ చేసాడన్నారు.ఫేక్ ఎంవోయూలు ఎలా చేయాలో లోకేష్ బాగా నేర్చుకున్నాడన్నారు. బీసీ జనగణనపై అసెంబ్లీలో చర్చ జరిగింది.పలువురు శాస నసభ్యులు ఈ చర్చలో పాల్గొంటూ కులాల వారిగా జనగణన జరగడంలేదన్నారు. సముచిత నిర్ణయాలు తీసుకునేందుకు జనగణన చేయాల్సిం దేన్నారు.ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తగిన రీతిలో స్పందించాలన్నారు.

# దుర్గమ్మకు దీపారాధన కుందులు బహూకరణ

## దుర్గమ్మ హుండీలు లెక్కింపు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో మంగళవారం రక్షక సిబ్బంది, బ్యాంకు అధికారులు ఎండోమెంట్ అధికారులు, దేవస్థానం సిబ్బంది సమక్షములో ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ఛైర్మన్ కర్నాటి రాంబాబు స్వీయ పర్యవేక్షణలో హుండీలు లెక్కించగా 22 రోజులకు గాను రూ. 2,92,28,842/-లు నగదుగాను, 740 గ్రాములు బంగారం రూపకంగాను, 6 కేజీల 950 గ్రాములు వెండి రూపకం గాను, విదేశీ కరెన్సీ యుఎస్ఎ డాలర్లు -1822, హాంకాంగ్ డాలర్లు -110, కెనడా డాల్లరు-75, ఆస్ట్రేలియా





చైర్మన్‌కు వెండి కుందులు విరాళంగా ఇస్తున్న దాతలు, ఆశీర్వచన మండపంలో కేంద్రమంత్రి

డాలర్లు-70,యూరోలు-75, సింగపూర్ డాలర్లు-4, యుకె-5 పౌండ్లు, ఇంగ్లాండ్-5 పౌండ్లు, మలేషియా-2 రింగెట్లు,ఒమాన్-100బైసా,క్వతార్-16దిర్హామ్స్, యుఏఈ-275 దిర్హమ్స్,కువైట్ 200.5దినార్లు,ఇరాక్ 20వేల దినార్లు ఆన్‌లైన్ హుండీ ద్వారా రూ.89,193/-లు లభించిందని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. కార్యక్రమంలో వీరితో పాటు చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలక మండలి సభ్యులు బచ్చు మాధవీ కృష్ణ, దేవదాయ శాఖ అధికారులు ఈవో గ్రేడ్-3 ఎల్.సత్యవతి, ఈవో గ్రేడ్-1 సి.జయప్రకాశ్, ఎస్‌పిఎఫ్ మరియు వన్‌టౌన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**దీపారాదన కుందులు బహుకరణ :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానమునకు హైదరబాద్‌కు చెందిన దాత మహేష్ అగర్వాల్ 1048 గ్రాములు బరువు గల రెండు (2) వెండి కుందులను విరాళముగా ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కర్నాటి రాంబాబుకు అందచేశారు. దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరంప్రసాదము,శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

**శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కొలువైయున్న శ్రీస్వామి అమ్మవార్ల దర్శనార్థం మంగళవారం కేంద్ర ఉక్కు మరియు గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి రాగా, వారికి ఆలయ మర్యాదలతో స్వాగతించి, దర్శనానంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేయగా, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.



విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

వార్త

బుధవారం, 27 సెప్టెంబర్, 2023




# శ్రీసంపత్ వినాయగర్ శ్రీ వీర గణపతిగా దర్శనం



విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

ఆసీలమెట్ట లో వేంచేసియున్న శ్రీ సంపత్ వినాయగర్ స్వామి వారికి వినాయకచవితి నవరాత్రి ఉత్సవంలో భాగంగా మంగళవారం నవరాత్రి ఉత్సవములలో తొమి ్మదవరోజు శ్రీ స్వామివారికి హోమం, అభిషేకాలు, మంగళహారితి ప్రసాద స్వీకారం తదుపరి ఉభయదా తలు చే ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం నారాయ ణసేవ అధిక సంఖ్యలో భక్తులకు అన్నదానము నిర్వహించారు. అనంతరం శ్రీ గణపతి స్వామి వారు శ్రీ వీర గణపతిగా అలంకరించి భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు. సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో వివిధ సంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అభిషేకాలు ఉదయం 7 గంటల మిగతా 11లో



భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తనయున్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి పరిచయం చేశారు. - విశాఖపట్నం, ప్రభాతవార్త

# సమాజాభివృద్ధికి మీడియా ప్రోత్సాహం అవసరం

## జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి



అనకాపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

సమాజాభివృద్ధికి పత్రికలు టీవీలు ఇతర సామాజిక మాధ్యమాలు తగిన ప్రోత్సహం అందిస్తుండాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి పిలుపునిచ్చారు మంగళవారం స్థానిక పెంటకోట మాన్సన్స్‌లో నిర్వహించిన ఏపీయూడబ్ల్యూజే ఈసమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న సమస్యలు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకచ్చేందుకు ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ ఫలాలను అర్హులందరికీ చేరవేసేందుకు దర్పణంలా పనిచేయలాన్నారు. వివిధ పత్రికలలో ప్రచురించే అంశాలు జిల్లా యంత్రాంగానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయన్నారు. అధికారుల దృష్టికి రాని ఎన్నో విషయాలను పత్రికలు టీవీల ద్వారా తెలుసుకుంటున్నా మన్నారు. పత్రికా సమాచారాన్ని బట్టి జిల్లా యంత్రాంగం తగిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అయితే సమాజంలో ఉన్న మంచి చెడులను నిష్పక్షపాత దృక్పథంతో బేరీజ వేసి ప్రచురణ, ప్రసారాలు చేయాలన్నారు. కొన్ని దీర్ఘకాలిక సమస్యలు కూడా ఉంటాయన్నారు. అయినప్పటికి సమాజానికి మీడియా చేస్తున్న సేవలు కొనియాడదగినవేని చెప్పారు. ప్రభుత్వం మండల స్థాయిలో చేపట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం విజయవంతం కావడానికి మీడియా సహకారం మరువలేమన్నారు. అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి మాట్లాడుతూ పత్రికలు ప్రసారమాద్యమాలు సమాజాభివృద్ధికి తోడ్పడుతూ అందరికీ మార్గదర్శకంగా దిశా నిర్ధేశం చేయాలని చెప్పారు. సమస్యలను సానుకూల దృక్పథంతో పరిశీలించి మంచిని ప్రోత్సహించాలన్నారు. సమాజానికి పాత్రికేయుల అవసరం ఎంతైనా ఉందన్నారు. సమస్యలను తప్పులనను ఎత్తి చూపడమే కాకుండా మిగతా 11లో

# అమరావతి ఓ ఆర్థిక అగాధం

## -చంద్రబాబు మాస్టర్ ప్లాన్‌ని ఎండగట్టిన కాగ్ -ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి



అమరావతి ఓ పెద్ద ఆర్థిక అగాధమని ఇప్పుడే కాదు భవిష్యత్తులోనూ గుదిండే అవుతుందని కాగ్ నివేదిక ద్వారా వెల్లడైనట్లు రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా మంగళవారం పలు అంశాలుపై ఆయన తనదైన శైలిలో స్పందించారు. అమరావతిపై చంద్రబాబు మాస్టర్ ప్లాన్ ను కాగ్ తన నివేదికలో ఎండగట్టిందని అన్నారు. రాజధానిపై నిపుణుల కమిటీ సిఫార్సులను పరిగణలోకి తీసుకోలేదని ప్రభుత్వ భూములు వదిలేసి ప్రైవేటు భూములు సేకరించారని రూ. 46400కోట్ల డీపీఆర్‌లు లోపభూ యిష్టంగా ఉన్నాయని కేంద్రం వివరణ కోరినా స్పందించలేదని గత చంద్రబాబు ప్రభుత్వ చర్యలను కాగ్ ఎండగట్టిందని అన్నారు. మిగతా 11లో

# జగనన్న కాలనీలు వేగవంతం చేయాలి

## -జియో ట్యాగింగ్ పనులు పెండింగ్ లేకుండా చూడాలి -కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున

విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



జిల్లాలో జగనన్న కాలనీ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర డా ఏ మల్లికార్జున సంబందిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ నుంచి హౌసింగ్ అధికారులతో కలిసి జిల్లాలోని జగనన్న లేఅవుట్లలో ఇండ్ల నిర్మాణ ప్రగతిపై వెబెక్స్ ద్వారా నిర్మాణ గుత్తేదారులు ఎస్ఈ లు డీఈలు, ఏఈలు, జివిఎంసీ, జెడ్సీలు, అన్ని మండలాల ఎంపిడిఓలు, విఎమ్మార్డిఏ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న లేఅవుట్లలో సకాలంలో ఇళ్ల నిర్మాణం జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సమీక్షలో పాల్గొన్న అధికారులను ఆయన ఆదేశించారు. పని ప్రారంభించిన ప్రతి ఇంటికి బ్యాంక్ అకౌంట్ లు ఓపెన్ చేసి ఆన్లైన్‌లో అప్డేట్ చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, స్టీల్ సిమెంట్ లను లేఅవుట్లకు ఎప్పటికప్పుడు సరఫరా చేసేలా చూడాలని సకాలంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకొవాలన్నారు. ఐరిష్ అప్డేట్ చేయాలన్నారు. ఎప్పటికప్పుడు ఇళ్ల నిర్మాణాల స్టేజి అప్డేషన్ చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణా స్టేజి అప్డేషన్ మిగతా 11లో

# నిన్నటి వరకు కోర్టులు...ఇప్పుడేమో కాగ్...

## ఇది కూడా విపక్షాల కుట్రేనా జగన్‌మోహన్‌రెడ్డి గారు... -వైసిపి గ్యాంగ్ 'కాగ్'ను కూడా వాలంటీర్ వ్యవస్థకు క్షమాపణ చెప్పాలి అంటూ డిమాండ్ చేస్తారేమో -ట్విట్టర్ వేదికగా ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు



జగదాంబ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

దేశానికి ఆదర్శలంవాలంటీర్ వ్యవస్తదేశవ్యాప్తంగా అమలుచేయ్యాలని కేంద్రం ఆలోచిస్తుందని ఇప ్పటి వరకు డప్పులు కొడుతూ వచ్చారు. మొన్న పవన్‌కళ్యాణ్ గారు చెప్పినట్టు...వార్డు సచివాయ వ్యవస్థ రాజ్యాగ 74వ సవరణచట్టాన్ని నీరుగార్చేలా ఉందని క్షేత్రస్థాయిలో వ్యవస్థ ఏర్పాటుస్థానిక స్వపరిపాలనను దెబ్బతీయడమే అని ఇప్పుడు కాగ్ మొట్టికాయలు వేసింది. విపక్షాల సూచనలపై విరుచుకుపడినట్టే ఇప్పుడు కాగ్‌పై కూడా వైసిపి గ్యాంగ్ తన మాటల దాడులను కొనసాగిస్తుందేమో... కాగ్‌ను కూడా వాలంటీర్ మిగతా 11లో

# ఫార్మా కోరి ఆర్గానిక్స్ పరిశ్రమలో ప్రమాదం



## -రియాక్టర్ అమరుస్తుండగా ఒకరు మృతి

అనకాపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

ఫార్మా పరిశ్రమలో భద్రత మరోమారు కనుమరుగుయింది. పరిశ్రమలో రియాక్టర్ అమరుస్తుండగా ఒక కార్మిక మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది ఈ ప్రమాదంపై స్థానిక పోలీసులు కార్మిక వర్గాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ఫార్మాసిటీలో గల కోరి ఆర్గానిక్ పరిశ్రమలో రియక్టర్ అమరుస్తుండగా పై నుంచి రియాక్టర అమరుస్తుండగా పైనుంచి రియాక్టర్ కిందపని చేస్తున్న కార్మికుడు రాజారావుకు తీవ్ర గాయాలు అయ్యాయి దీంతో హటాహుటిన కార్మికుడును గాజువాక లో ఒక ప్రవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే రాజారావు మృతి చెందాడని అక్కడ వైద్యులు తెలిపారని అన్నారు. కార్మికుడు తలకు తీవ్ర గాయం కావడంతో మృతి చెందినట్లు తోటి కార్మికులు తెలిపారు. కోరి ఆర్గానిక్ పరిశ్రమలలో సంఘటన ప్రదేశాన్ని పరవాడ డిఎస్పీ మిగతా 11లో

# సింహాచలం దేవస్థానంలో ప్రత్యేక పూజలు

## -మోకాళ్లపై కూర్చొని స్వామివారిని ప్రార్థించిన బుద్ధ నాగ జగదీష్

విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



చంద్రబాబునాయుడు పై పెట్టిన అక్రమ కేసులు తొలగిపోవాలని సింహాచలం శ్రీ లక్ష్మీనృషింహస్వామి వారి దేవస్థనంలోలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మోకాళ్ళపై స్వామివారిని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్ ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పై ఈ ముఖ్యమంత్రి కక్ష సాధించాలని అక్రమ కేసులు పెట్టి నిర్బందించినందుకు నిరసనగా దుష్ట శిక్షణ శిష్ట రక్షణ చేసిన నరసింహస్వామి ఈరాష్ట్రంలో రాక్షసపాలన ఫ్యాక్షన్‌పాలన ఆరాచక పాలన అక్రమ కేసులు పెట్టిగ విధ్వంజ పాలన చేస్తున్న ఈ ముఖ్యమంత్రికి తగిన గుణపాఠం చెప్పి ధర్మాన్ని కాపాడాలని స్వచ్ఛమైన నాయకుడు మచ్చలేని నాయకుడు, ప్రజానాయకుడు రాష్ట్ర వ్యాప్తంగా దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజల మనలి ్న పొందినటువంటి నారా చంద్రబాబు నాయుడు త్వరగతన ఈ అక్రమ కేసులు నుంచి బయట పడాలని ప్రార్థించారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర కె కె వి ఏ నారాయణరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు కడిమిశెట్టి నరసింహారావు, బోడి వెంకట్రావు కుప్పిల జగన్, గుడాల సత్యనారాయణ, విల్లూరి రమణబాబు పొలిమేర నాయుడు విల్లూరి మహాలక్ష్మీనాయుడు జంపా మల్లికార్జునరావు, అండిబోయిన శేషు, కాండ్రేగుల గోపి బుద్ధ భువనేశ్వరరావు, కొట్ని ఉమామహేశ్వరి కాయల ప్రసన్నలక్ష్మి బీసెట్టి హేమ కూరాకుల భారతి తదితరులు పాల్గొన్నారు.



## అనకాపల్లి ఏపీయూడబ్ల్యూజే

# నూతన కమిటీ ఎన్నిక

## -అధ్యక్షులుగా పెంటకోట, ప్రధాన కార్యదర్శిగా కోరాడ



అనకాపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు అనకాపల్లి జిల్లా నూతన కార్యవర్గ ఎన్ని కలు మంగళవారం అనకాపల్లి రింగ్‌రోడ్డులో ఉన్న పెంటకోట కన్వెన్షన్ హాల్లో మంగళ వారం ప్రశాంతంగా జరిగాయి. అధ్యక్షులుగా సూర్య పేపర్ రిపోర్టర్ పెంటకోట జోగినాయుడు ప్రధాన కార్య దర్శి కోరాడ చంద్రరావు ఉపాధ్యక్షులుగా మాడు గులు అచ్చుతాపురం రిపోర్టుర్లు శ్రీను, బెజవాడ శ్రీను, పెన్ పవ ర్‌స్టాఫ్ రిపోర్టుర్ సిహెచ్ లోకేష్ జిల్లా కోశాధికారిగా ఏకగ్రీవంగా ఏపీయూ డబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు ఐజేయు జాతీయ కార్యదర్శి బాబుసుందర్, రాష్ట్ర నాయకులు సీహెచ్ఎల్వి స్వామి ఎం. రాంబాబు సమక్షంలో ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

# న్యాయశాఖ సహాయ మంత్రికి వినతి




విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

కేంద్ర సామాజిక న్యాయ శాఖ సహాయ మంత్రి నారాయణస్వామి మంగళవారం రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ఆధ్వర్యంలో ఇటీవల వివిధ సామాజిక వర్గాలకు ఓబీసీ సాధనకై ఢిల్లీ వెల్లి పబ్లిక్ హియరింగ్‌లో తూర్పు కాపు కళింగ వైశ్య, సోందీ, శిష్టకరణ, సామాజిక వర్గాలు పాల్గొన్నాయి. వారితోపాటు ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన వ్యక్తులు ఆయా సామాజిక వర్గాల ఇతర సమస్యలకు సంబంధించి కేంద్ర సామాజిక న్యాయ శాఖ సహాయ మంత్రిని ప్రత్యక్షంగా కలిపించి, వారి వినతి పత్రాలు అందించారు.

## రింతాడ ప్రభుత్వ పాఠశాల బాలికల నీటికష్టాలపై

# అధికారుల విచారణ

-బాలికల పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంపై కన్నెర్ర

-హెచ్ఎం బుల్లయ్య, డిప్యూటీ వార్డెన్ సునీతకు నోటీసులు జారీ

**వార్త ప్రభావం**



8లో



# వారణాసికి రైలు నడపాలి

## ఎంపీ జివిఎల్ నరసింహారావు డిమాండ్..

జగదాంబ, సెప్టెంబర్ 26,ప్రభాతవార్త

దాదాపుగా 15 ఏళ్ళుగా వారణాసికి ట్రైను నడపాలన్న డిమాండ్ ఉంది...పార్లమెంట్‌లోఅడిగిన ఫలితంగా గత ఏప్రిల్‌లో స్పెషల్ రైలునడిపారు. వారంలో రెండురోజులు నడిచినంతవరకు ఎక్కువ ఆక్యుపెన్సీతో నడిచింది... రైల్వేబోర్డునుంచివిశాఖ నుంచి వారణసికి బుధవారం, మిగతా 11లో




## కరోనాలో కన్నాసేవలకు ప్రశంసలు

### గ్రీన్ అంబాసిడర్ కన్నారావుకు కమిషనరేట్‌లో సత్కారం



పాయకరావుపేట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

జిల్లాకలెక్టర్, జిల్లాపంచాయితీఅధికారి సూచనల మేరకు విజయవాడ పంచాయితీరాజ్ కమిషనరేట్‌లో పాయకరావుపేట పట్టణ మేజర్ పంచాయితీ గ్రీన్ అంబాసిడర్ ఈదరుల కన్నారావుకు సన్మానం జరిగింది. 10ఏళ్లనుండి పాయకరావుపేట గ్రామ పంచాయితీలో గ్రీన్‌అంబాసిడర్‌గా విశిష్టమైన, అత్యుత్తమమైన సేవలు అందించినందుకు అలాగే భాధ్యతగల పనితనం, క్రమశిక్షణ వీటన్నింటిని గుర్తించి పంచాయితీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడంతో ఈదరుల కన్నారావుని సన్మానంతో పాటుగా ప్రశంసాపత్రం అందచేసారు. కోవిడ్‌లో కూడ అధికారుల ఆదేశాలను తూచాతప్పకుండా పాటించి పారిశుధ్యం మెరుగుపరచడంలో కన్నారావు కీలకపాత్ర పోషించారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేసిన విశిష్టసేవలకు కమిషనరేట్‌లో కన్నారావు ఈగౌరవం దక్కింది. సన్మాన గ్రహీత కన్నారావుతోపాటు పాయకరావుపేట పంచాయితీ సర్పంచ్ [illegible], ఈవో చంద్రశేఖర్, ప్రతాప్‌కుమార్ సాహులతో పాటుగా ఆఫీసు సిబ్బంది పలువురు ప్రశంసించారు. కాగా తనకు ఇంతటి విశిష్టమైన గౌరవం లభించేందుకు తోడ్పడిన అధికారులకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు ఈసందర్భంగా కన్నారావు తెలియచేసారు.

## వ్యాపార్యుకాలనీలో దీపాలంకరణ భక్తిశ్రద్ధలతో పాల్గొన్న మహిళలు

పాయకరావుపేట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ మంగవరం రోడ్ ప్రక్కన వ్యాపార్యుకాలనీలో ఉన్న వినాయకుని ఆలయం వద్ద వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గతరోజు రాత్రి ప్రాంత మహిళలు మేడిశెట్టివెంకటలక్ష్మి, అపర్ణ, శిరి తదితరులు ప్రమిదలతో ఓంకార, త్రిశూలం శివలింగాల ఆకృతితో దీపాలంకరణ గావించారు. ఇక్కడ ఆలయంనకు ఈఏడాది చవితివేడుకలలో భాగంగా మేడిశెట్టిఅప్పారావు వెంకటలక్ష్మి దంపతులు వినాయకుని ప్రతిమను ఏర్పాటుచేయడంతో ఆలయకమిటీ ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు ప్రతిరోజూ ఆచరిస్తున్నారు. ప్రతిరోజూ ఉత్సవాలను పురస్కరించుకుని భక్తికార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వినాయకుని పూజా ప్రసాదం భక్తులకు అందచేస్తున్నారు. ఇక్కడ ఆలయకమిటీ నిర్వాహకులు ప్రతిఏటా వినాయకచవితిని పురస్కరించుకుని ఆట్టహాసంగా కార్యక్రమాలు చేపట్టడం తెలిసిందే.

## చంద్రబాబునాయుడు అరెస్టు అమానుషం అంటూ కరపత్రాలు పంపిణీ



పాయకరావుపేట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టుచేసారంటూ నిరసిస్తూ పాయకరావుపేటలో మండల, పట్టణ పార్టీల అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, పెదిరెడ్డిశ్రీను ఆధ్వర్యంలో మంగళవారం కరపత్రాలను పంపిణీచేస్తూ అందరికీ అరెస్టు తీరుతెన్నులపట్ల వివరించారు. పట్టణ శ్రీపాండురంగడేవస్థానం పరిసర ప్రాంతంలో నివాసీయులకు, దుకాణదారులకు అలాగే అందరివద్దకు వెళ్లి తెలియచేసారు. ఈకార్యక్రమంలో రమాకుమారి, పల్లావిలియంకేరి, సూరాసుబ్రహ్మణ్యం, జూలెడ్డిప్రసాద్, బత్తిన అప్పిరాజు, కశింకోటసత్తిబాబు, పెన్నింటిసూరిబాబు, వెములపూడి అప్పారావు, మలిపెద్ది వెంకటరమణ, బొందుకాశీ విశ్వవాదం, చిరుకూరిపేర్రాజు, భాస్కరచౌదరి, మహానంది, పెదిరెడ్డిపండు, రాజానఆది, గంపలచినరాజు, దువ్విశ్రీను, అరట్లకోట కుమార్, కట్టాశ్రీను తదితరులు ఉన్నారు.

## అందరి సహకారంతో అప్పన్న ఆలయ అభివృద్ధి

### ట్రస్టుబోర్డు నుంచి సలహాలు సూచనలు స్వీకరించిన ఈవో

సింహచలం సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



శ్రీవరహలక్ష్మినృసింహస్వామివారి ఆలయాన్ని అందరి సహకారంతో మరింతగా అభివృద్ధి చేద్దామని దేవస్థానం ఈవో ఎస్. శ్రీనివాసమూర్తి పెర్కొన్నారు. మంగళవారం కోండ దిగువన దేవస్థానం ఈవో కార్యాలయంలో ధర్మకర్తలమండలి సభ్యుల నుంచి ఆయన సలహాలు సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులకు కల్పించాల్సిన మెరుగైన సదుపాయాలు ,త్వరలో పూర్తి చేయనున్న పనుల వివరాలను ధర్మకర్తలమండలి సభ్యులు ఈవో దృష్టికి తీసుకువెళ్ళారు. నగరంలో ఉన్న అప్పన్న ప్రహ్లాద కల్యాణమండపము దేవస్థానం స్వాధీనం చేసుకోని అభివృద్ధి చేసే విధంగా తగుచర్యలు చేపట్టాలని ట్రస్టుబోర్డు సభ్యుడు గంట్ల. శ్రీనుబాబు ఈవోను కోరారు. అంతేకాకుండా పైడితల్లిమ్మ, బంగారమ్మ సత్తెమ్మ తల్లి, అనుబంధ ఆలయాలు అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని ఈవోను కోరారు. సింహగిరికి భక్తులకు స్వాగతద్వారాలు ఏర్పాటు చేయాలని శ్రీనుబాబు సూచించారు. మరో సభ్యుడు వారణాసి దినేష్‌రాజ్ మాట్లాడుతూ వీలైనంత త్వరగా ధర్మకర్తల మండలి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు ఈవో సానుకూలంగా స్పందించారు. ఇప్పటికే అజెండాను సిద్ధం చేస్తున్నమని ,త్వరలోనే సమావేశం నిర్వహణకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. మరో సభ్యుడు దోడ్డి రమణ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు తక్షణమే పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా బోర్డు సభ్యులు ఆయా అభీవృద్ధి పనులకు సంబందించిన వివరాలతో కూడిన లేఖలను ఈవోకి అందజేశారు. అనంతరం సభ్యులంతా ఈవోను ఘనంగా సత్కరించారు. సమావేశ:లో సభ్యులు గంట్ల. శ్రీనుబాబు, దినేష్‌రాజ్ ,దోడ్డి. రమణ ,ఎస్. శ్రీదేవి ,శ్రీదేవి వర్మ వంకాయల సాయి నిర్మల .ఎం. రాజేశ్వరి ,బయ్యావరపు రాధ, డి,రామలక్ష్మి, పాత్రుడు ,ప్రత్యేక ఆహ్వానితులు నర్సింహమూర్తి ,చందు యాదవ్ తదితరులంతా పాల్గోని సలహాలు ,సూచనలు అందజేశారు.

## ఆరోగ్యకర సమాజమే జగన్నన ఆరోగ్య సురక్ష లక్ష్యం

### ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త



ప్రతీ కుటుంబంలో అందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న జగన్నన ఆరోగ్య సురక్ష కార్యక్రమ ఉద్ధేశ్యమని అల్లూరిజిల్లా రాజవొమ్మంగి యంపిడిఓ యల్. యాదగిరేశ్వరరావు అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి మండలం శరభవరం గ్రామంలో జగన్నన ఆరోగ్య సురక్షలో ఇంటింటా జరుగుతున్న ఆరోగ్య సర్వేని యంపిడిఓ ఆకస్మిక తనిఖీ చేసారు. వ్యాధులు గుర్తించడం, వైద్యసేవలకు రిఫర్ చేయడం వంటి అంశాలను చూసారు. అక్టోబరు మూడో తేదీన శరభవరం యంపిపి పాఠశాలలో ప్రత్యేక వైద్యనిపుణులుతో జరిగే వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు యంపిడిఓ వివరించారు. ఆరోగ్యకర సమాజం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. హెచ్‌బి, బిపి, సుగర్, జ్వర పీడితులకు రక్తపరీక్షలను చేస్తున్నామని, జ్వరం తగ్గనివారిని రాజవొమ్మంగి పిహెచ్‌సికి తరలిస్తున్నట్లు ఎఎన్ఎమ్ గుమ్మడి సత్యవతిఅన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ యల్. యాదగిరేశ్వరరావు, ఎఎన్ఎమ్ గుమ్మడి సత్యవతి, సచివాలయ పశువైద్య సహాయకులు వెంకటేష్, మహిళా పోలీసు భూలక్ష్మి, ఆశవర్కరు సరస్వతి పాల్గొన్నారు.

## గడపగడప ప్రభుత్వంలో విద్యుత్ సమస్య పరిష్కార చర్యలు

రాజవొమ్మంగి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం కింద్ర సచివాలయం పరిధిలో జరిగిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన విద్యుత్ సమస్య పరిష్కారానికి అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ వారి ఇచ్చిన నిధులు ఆదేశాలతో విద్యుత్ స్థంబాలు లైనును ఏర్పాటు చేయడం జరిగిందని ఏఇ చినబాబు, సబ్ ఇంజనీర్ గంటి సురేష్‌కుమార్‌లు తెలిపారు. కింద్ర, కిర్రాబు, ముంజవరం గ్రామాల్లో 18 విద్యుత్ స్థంబాలతో బాటు వీధిలైన్లు కూడా కాంట్రాక్టరు పూర్తి చేసినట్లు సురేష్‌కుమార్ అన్నారు. ఈసమస్య పరిష్కారానికి రూ. 2లక్షల 48వేల 991లు నిధులు ఖర్చుఅయినట్లు ఏఇ చినబాబు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఇ చినబాబు, సురేష్‌కుమార్, కాంట్రాక్టరు వెంకటేష్, సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ గణేష్ పాల్గొన్నారు. విద్యుత్ సమస్య పరిష్కారానికి తోడ్పాటును అందించిన జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్‌కు యంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ బూసరి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపమాక వెంకన్న ఉంగరం మాయం ఆందోళనలో భక్తులు ఆలయ సిబ్బంది

నక్కపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



ఉపమాక వెంకన్న బ్రహ్మోత్సవాలు ఈఏడాది దాతల సహకారంతో ఎంతో ఘనంగా జరుగుతున్నాయనుకున్న తరుణంలో చివరిరోజు తీవ్ర గందరగోళం నెలకొంది. ముగింపు రోజైన ముంగళవారం స్వామివారి పసిడిఅంగులీకరణం (బంగారు ఉంగరం) మాయం కావడంతో ఆలయఅధికారులు భక్తులు తీవ్ర ఆందోళన చెందారు. మొదట ఆలయ అర్చకుల చేతివాటం ఉందని పలువురు భక్తులు అభిప్రాయపడగా, నిత్యం స్వామికైంకర్యం చేసే మేమేందుకు ఆపనిచేస్తామని అర్చకులు స్పష్టంచేసారు. అయితే ఎక్కడనుండో వచ్చి ఆలయంలో భాధ్యతలు నిర్వహిస్తున్న టిటిడి ఉద్యోగి గురవయ్యపై అర్చకులు అనుమానం వ్యక్తంచేసి అతనిని కూడా విచారించారు. దీంతో హాడలిపోయిన గురవయ్య కాదు కూడదు అని పంతులు ప్రసాదం పెడితే తింటాను తప్ప దేవుడి ఉంగరం ఎందుకు దొంగతనం చేస్తానని ఆవేదన వ్యక్తంచేసారు. అయితే ఇదే సమయంలో స్వామివారి ఉత్సవమూర్తులను తిలకించేందుకు వచ్చిన కొందరు భక్తుల కదలికలు అనుమానంగా ఉండటంతో మీరే స్వామివారి ఉంగరాన్ని అపహరించుకుపోయారని అర్చకులు నిలదీయడంతో వారు కన్నీటి పర్యంతమయ్యారు. బ్రహ్మోత్సవాలలో స్వామిని దర్శించుకుంటే పుణ్యం వస్తుందన్న ఉద్దేశ్యంతో తిలకించేందుకు వస్తే దొంగతనం అంటగడతారా అంటూ భక్తులు మనోవేదన చెందారు. ఈలోగా ఆలయప్రధాన అర్చకులు పల్లకీలో ఉన్న స్వామివారి ఉంగరంలో ఆయన ధరించిన దుస్తులు కింద ఉందని చెప్పడంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రతిఏటా స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉపమాక క్షేత్రంలో జరిగే వినోద ఉత్సవం భక్తులకు విశేషంగా ఆకట్టుకుంది. స్వామివారు మృగవేటకు వెళ్ళిన సమయంలో అత్తవారు ఇచ్చిన బంగారు ఉంగరాన్ని పారేయడంతో అమ్మవారు స్వామివారిని నిలదీస్తారు. మాతల్లిదండ్రులు ఇచ్చిన ఉంగరం ఏంచేసారని అడుగగా వేటకు వెళ్ళిన సమయంలో ఉంగరం పోయిందని స్వామివారిచెపుతారు. అంతటి స్వామివారి పల్లకీలో ముసుగువేసుకుని ఉంగరాన్ని వెతికేందుకు వెళ్తారు. ఈతంతు అంతా కళ్ళకు కట్టినట్లు ఉపమాక మాఢవీదుల్లో ఆలయప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటిశేషాచార్యులు, భాగవతం సాయిగోపాలాచార్యులు, నందూరి రాజగోపాలాచార్యులు, అర్చకులు ఆలయ వ్యవహారాల మేరకు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు మంగళవారంతో ముగిసాయి.

## వాహనతనిఖీల్లో పట్టుబడిన 4కిలోల గంజాయి

### ముగ్గురు నిందితుల అరెస్టు -బైక్, మొబైల్ ఫోన్లు స్వాధీనం

కొయ్యూరు, సెప్టెంబర్26. ప్రభాతవార్త



ముందస్తుసమాచారం అందుకున్న పోలీసులు నిర్వహించిన వాహనతనిఖీల్లో నాలుగు కిలోలగంజాయి పట్టుబడటంతో, ముగ్గురు నిందితులను అరెస్టుచేసిన సంఘటనపై మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ అందించిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని మంప పోలీసుస్టేషన్ పరిధిలోగల బూదరాళ్లరోడ్డులో ఈ సోమవారం మంప ఎస్ఐ లోకేష్‌కుమార్, తమసిబ్బందితో కలిసి వాహనతనిఖీలు నిర్వహిస్తుండగా అటుగా నాలుగు కిలోల గంజాయితోపాటు ద్విచక్రవాహనంపై వస్తున్న కొత్తపేటకు చెందిన జనపాటి శివకార్తీక్, తలాటం సత్యనారాయణమూర్తి, అలాగే నిమ్మపాడుకు చెందిన గొల్లూరు కామేశ్వర్రావు పోలీసులకు పట్టుబడ్డారు. వెంటనే వారివద్దనున్న గంజాయితోపాటు, ద్విక్రవాహనాన్ని, మొబైల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనంచేసుకున్నారు. నిందితులు ఒరిస్సానుండి గంజాయిని తీసుకువస్తున్నట్టు నిర్ధారణైంది. కాగా మంగళవారం నిందితులను రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ లోకేష్‌కుమార్ వివరించారు.

## మండలంమీదుగా సాగిన సిపిఎం ర్యాలీ

### తురబాలగెడ్డ వద్ద విప్లవవీరుడు కామయ్యకు ఘననివాళి

కొయ్యూరు, సెప్టెంబర్26, ప్రభాతవార్త



విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించవద్దంటూ, స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించాలంటూ సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన బైక్‌ర్యాలీ మంగళవారం సాయంత్రం మండలానికి చేరుకుంది. మండలంలోని తురబాలగెడ్డవద్ద గల విప్లవవీరుడు మర్రికామయ్య విగ్రహానికి సిపిఎంనేతలు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అటుపై బైక్ ర్యాలీ నర్సీపట్నంవైపు వెళ్లిపోయింది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్రకార్యవర్గసభ్యులు లోకనాధం, సిపిఎం జిల్లాఅధ్యక్షులు కె. అప్పలనరసయ్య, చింతపల్లిమండల సిపిఎం కార్యదర్శి పాంగిధనుంజయ్, కొయ్యూరుమండల సిఐటియు కార్యదర్శి యామలఅప్పలనాయుడులతోపాటు సుమారు 30బైక్‌లపై 70మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆశ్రమ విద్యార్ధి కాబోతున్నాడు ఎంబిబిఎస్ వైద్యుడు



కొయ్యూరు, సెప్టెంబర్26, ప్రభాతవార్త

ఉన్నతపాఠశాలగా రూపాంతరం చెందిన తరువాత పదోతరగతి మొదటిబ్యాచ్‌కు చెందిన ఓ పూర్వవిద్యార్ధి మెడికల్‌సీటు సాధించి, రేపోమాపో ఎంబిబిఎస్ వైద్యుడు కానుండటంతో ఆ పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, ఇతరసిబ్బంది ఎంతోగర్వం పొందుతున్న సంఘటనిది. మండలంలోని డౌనూరు గిరిజన సంక్షేమాశ్రమపాఠశాల ఉన్నతపాఠశాలగా మారిన తరువాత తొలి పదోతరగతిబ్యాచ్‌కు చెందిన కొర్రాఇసాక్ అనే విద్యార్ధి 2019-20 విద్యాసంవత్సరంలో పదోతరగతి ఉత్తీర్ణతపొంది అటుపై విశాఖపట్నం ఎన్ఆర్ఐ మెడికల్‌కళాశాలలో అడ్మిషన్ పొందడంపై పాఠశాలయాజమాన్యం ఆనందం వ్యక్తంచేస్తున్నారు. ఈమేరకు మంగళవారం హెచ్‌ఎం ఎస్. ప్రభుదాస్, ఉపాధ్యాయులు జెవిగిరిబాబు తదితరులు ఘనంగా సత్కరించారు. పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. త్వరితగతిన వైద్యాన్ని అభ్యసించి ఏజన్సీప్రాంతానికి సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## సస్పెండ్‌లతో సరి విద్యార్థుల మరణ నివారణ చర్యలేవి

### ఆశ్రమ పాఠశాలల్లో హెల్త్ వర్కర్లలేమిపై తల్లిదండ్రుల ఆందోళన

కొయ్యూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



ఆశ్రమపాఠశాలల్లో విద్యార్థులు అనారోగ్యసమస్యలతో మృత్యువాతపడ్డ వెంటనే సంభంధిత సిబ్బందిని సస్పెండ్ చేయడంతో ఉన్నతాధికారులు సరిపెట్టుకుంటున్నారని, కాని మరలా ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా నివారణాచర్యలు చేపట్టడంలో చొరవచూపడంలేదన్న విమర్శలు వినబడుతున్నాయి. ఇటీవలకాలంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పలు ఆశ్రమపాఠశాలల్లో విద్యార్థులు అనారోగ్యంతో మృత్యువాడపడ్డ విషయం తెలిసిందే. విద్యార్థులు అనారోగ్యంతో మృత్యువాతపడిన మరుక్షణమే యధాప్రకారం విచారణకు ఆదేశించిన ఉన్నతాధికారులు అటుపై విచారణనివేదిక ఆధారంగా సంభంధిత వార్డెన్‌లనుగాని, హెచ్‌ఎంలనుగాని సస్పెండ్ చేసేస్తున్నారు. అయితే ఇంతవరకు బాగానే ఉంది. సిబ్బంది నిర్లక్ష్యం కనబడితే సస్పెండ్ చేయొచ్చు. కానీ అటుపై ఆశ్రమపాఠశాలల్లో విద్యార్థుల మరణాలను నివారించేదిశగా మాత్రం ముందస్తుజాగ్రత్తగా చర్యలు చేపట్టినట్టు కనబడలేదు. ముఖ్యంగా ఆశ్రమపాఠశాలల్లో ప్రస్తుతం హెల్త్‌వర్కర్లు లేరు. దీనితో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేకంగా శ్రద్ధకనబర్చేవారు లేకపోతున్నారు. వార్డెన్‌లు, హెచ్‌ఎంలు వారికున్న సమయానుకూలంగా కొంతశ్రద్ధవహించినప్పటికీ ప్రత్యేకశ్రద్ధ కనబర్చేంత సమయం వీరికి ఉండటంలేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనితో ఆశ్రమపాఠశాలల్లో ఖచ్చితంగా హెల్త్‌వర్కర్లు ఉండాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు, పలుయూనియన్లు ఎన్నో నెలలుగా డిమాండ్లు కూడా చేస్తున్నారు. అయినప్పటికీ ఈ విషయమై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఆశ్రమపాఠశాలల్లో హెల్త్‌వర్కర్లను నియమించలేదు. ఈ కారణంగానే విద్యార్థుల మృత్యువాత పరంపర కొనసాగుతుందని కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాసంఘాలనేతలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ విషయమై దృష్టిసారించి ఆశ్రమపాఠశాలలుచ వసతిగృహాల్లో హెల్త్‌వర్కర్లను నియమించడంతోపాటు విద్యార్థుల ఆరోగ్యపరిరక్షణకు సంభంధించి ముందు జాగ్రత్తచర్యలు తీసుకోవాలన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

## 98వార్డులో చంద్రబాబు నాయుడుకు మద్దతుగా కాగడాల నిరసన



సింహచలం సెప్టెంబరు 26, ప్రభాతవార్త

98వవార్డు కార్పోరేటర్ పివి. నరసింహం ,ఆధ్వర్యంలో సింహచలం తోలిపావంచా వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు కాగడాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం కార్పోరేటర్ పివి. నరసింహం విశాఖ పార్లమెంటరి ప్రధాన కార్యదర్శి పాశర్ల. ప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా శాంతి పూర్వకంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జగన్ ప్రభుత్వంలో టిడిపి కార్యకర్తలను భయాందోళనకు గురి చేస్తున్నారు. అన్యాయంగా అరెస్టు చేయడమే కాకుండామా నాయకుడిని ఇబ్బందులకు గురి చేయడం చాలా భాధాకర విషయం అని, చంద్రబాబు నాయుడు నిర్ధోషిగా బయటికి వచ్చే వరకు నిరంతరం మా కార్యక్రమాలు శాంతియుతంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పంచదార్ల. శ్రీనివాసరావు, యవత అధ్యక్షుడు గుసిడిఅవినాష్, రౌతు. రాంబాబు, లండ. రాంబాబు, బివి. రావు, మద్ది. శ్రీనివాసరావు, బంతి. శ్రీనివాసరావు, జనసేన నాయకులు మజ్జి. సూరిబాబు తదితరలు పాల్గోన్నారు.

## చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమం అమానుషం

### -టిడిపి నేత హర్ష, కార్పోరేటర్లు కాకి గోవిందరెడ్డి లేళ్ళ

గాజువాక, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



స్కిల్ డవలప్మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అరెస్టు అక్రమం, అమానుషం అని తెదేపా సస్పెండెడ్ కార్పోరేటర్లు కాకి గోవిందరెడ్డి, లేళ్ళ కోటేశ్వరరావు, తెదేపా నేత హర్షవర్ధన్ ప్రసాద్, దోమ్మేటి అప్పారావులు తెలిపారు. మంగళవారం గాజువాకలోని ఓ హోటలో ఏర్పాటు చేసిన మిడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఎంతో అనుభవం ఉన్న నేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఆయనపై కావాలనే ఇరికించి రాజకీయంగా దెబ్బతీయాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పన్నిన పన్నాగం అని ధ్వజమెత్తారు. నిర్దోషిగా ప్రకటించి, తక్షణమే భేషరతుగా చంద్రబాబునాయుడును విడుదల చేయాలని డిమాండ్ చేసారు. తాము ఇన్నాళ్ళు స్తబ్దతగా ఉన్నామని, అంతే తప్ప ఏ పార్టీకి కొమ్ము కాయలేదని, ఏపార్టీ కండువా కప్పుకోలేదని, తాము తెదేపాలోనే కొనసాగుతున్నామని అన్నారు. తామ పార్టీ వ్యతిరేక కార్యకార్యకలాపాలకు పాల్పడుతున్నామని విశాఖ పార్లమెంటరీ తేదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పార్టీ నుంచి తొలగించినట్లు ప్రకటించడం తప్పుడు నిర్ణయం అని అన్నారు. తమను పార్టీనుంచి సస్పెండ్ చేసే అధికారం ఒక్క రాష్ట్ర తెదేపా అధ్యక్షుడుకు మాత్రమే ఉంటుందని అన్నారు. ఇక నుంచి చంద్రబాబు నాయుడుకు అండగా, పార్టీ కార్యక్రమాలను చేపడతామని కాకిగోవిందరెడ్డి, హర్షవర్ధన్ ప్రసాద్, లేళ్ళ కోటేశ్వరరావు, దోమ్మేటి అప్పారావులు తెలిపారు.

## గాజువాక సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి



గాజువాక, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి గాజువాకలోని పలు సమస్యలు వాటి పరిష్కారంపై గళం వివిపించారు. మంగళవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ గాజువాకలో మత్స్యకారుల ఉపాధికోసం గంగవరంలో ఫిషింగ్ జట్టీని నిర్మించాలని ఎ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. దివంగతనేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి దీని నిర్మాణానికి ప్రతిపాదించగా నేవీ అధికారులు అప్పుడు అడ్డు చెప్పినట్లు తెలిపారు. ఇప్పుడు నేవీ అధికారులు ఎటువంటి అడ్డు చెప్పడంలేదని, దీనిని దృష్టిలో పెట్టుకొని పునఃపరిశీలించాలని అన్నారు. గాజువాకలో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న హౌస్ కమిటీ సమస్యను, ఆరోగ్యకేంద్రాల ఏర్పాటు, రహదారులు విస్తరణ పనులు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం ద్వారా గాజువాక ప్రజానీకం మనసులో చిరస్థాయిగా నిలిచిపోయి పదికాలాలు పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటూ ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి గాజువాక నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికు ధన్యవాదాలు తెలియజేసారు.

## అసెంబ్లీ ఎస్సురెన్స్ కమిటీ సభ్యురాలుగా

### పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి నియామకం

పాడేరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త





పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటీవ్ అసెంబ్లీ కమిటీ ప్రభుత్వ ఎస్సురెన్స్-2023-24 కమిటీ సభ్యురాలుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తరు వ్రలు జారీ చేసింది. రాష్ట్ర ఎస్సురెన్స్ కమిటీ చైర్మన్‌గా అనీల్‌కుమార్ కైలే, పూర్ణచంద్రప్రసాద్ పర్వత ప్రత్తిపాడు ఎమ్మెల్యే. అన్నాబతు _ని శివకుమార్ తెనాలి ఎమ్మెల్యే, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పాడేరు ఎమ్మెల్యే, మేడా వెంకటమల్లికార్జునరెడ్డి, రాజ ంపేట ఎమ్మెల్యే, కడుబండి శ్రీనివాసరావు, శృంగవరపుకోట ఎమ్మెల్యే, రామకృష్ణబాబు వెలగపూడి విశాఖ తూర్పు ఎమ్మెల్యేలను రాష్ట్ర అసె ంబ్లీ ఎస్సురెన్స్ కమిటీలో నియమిస్తూ ప్రహుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలో తనపై నమ్మకంతో సభ్యురాలుగా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, కమిటీ చైర్మన్ అనీల్‌కుమార్ లకు పార్టీ అధిష్ఠానానికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

## నేడు జగన్నన ఆరోగ్య సురక్షపై మండలస్థాయి సమావేశం

రాజవొమ్మంగి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలపై మండలస్థాయి సమావేశం జరుగుతుందని యంపిడిఓ యల్. యాదగిరేశ్వరరావు తెలిపారు. జెడ్‌పిటిసి, వైస్‌యంపిపిలు, మండల కోఆప్షన్ సభ్యులు, యంపిటిసిలు, సర్పంచులు, మూడు పిహెచ్‌సిల వైద్యులు పాల్గొనాలని యంపిడిఓ కోరుతున్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు జరిగే గ్రామాలు ఇవే

### ఎంపిడిఓ ఎల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఇంటింటా సర్వే చేసి అనారోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించివారికి వివరాలను నమోదుతో బాటు టోకెస్ ఇచ్చి ఆన్‌లైన్ చేయడం జరుగుతుందని రాజవొమ్మంగి యంపిడిఓ యల్. యాదగిరేశ్వరరావు అన్నారు. వైద్యశిబిరాలకు వచ్చేటప్పుడు ఆటోకెన్‌ను తీసుకుని రావాలన్నారు. ప్రత్యేక వైద్యనిపుణులుతో వైద్యపరీక్షలను చేసి అనారోగ్య సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అక్టోబరు 3 తేదీ నుండి 17 తేదీ వరకూ మండల తహశీల్ధారు, మండల అభివృద్ధి అధికారి రెండు టీమ్‌లకు పర్యవేక్షణలో ఈ వైద్యశిబిరాలు జరుగుతాయని యంపిడిఓ యల్. యాదగిరేశ్వరరావు తెలిపారు. అక్టోబరు 3 తేదీన శరభవరం, 4న కింద్ర, 5న అమీనాబాద్, 6న వట్టిగడ్డ, 7తేదీన గడుఒకుర్తి, 9న వంచంగి, 10న బడదనాంపల్లి, 11న వాతంగి, 12న దూసరపాము, 13న చికిలింత, 16న రాజవొమ్మంగి, 19న చెరుకుంపాలెం, 18 తేదీన లోదొడ్డిలో వైద్యశిబిరాలు జరుగుతాయని యంపిడిఓ వెల్లడించారు.

## రింతాడ ప్రభుత్వ పాఠశాల బాలికల నీటి కష్టాలపై విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు

### బాలికలపై పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంపై కన్నెర్ర -ప్రధానోపాధ్యాయుడు బుల్లయ్య డిప్యూటీ వార్డెన్ సునీతకు షోకాజ్ నోటీసులు జారీ

గూడెంకొత్తవీధి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త

ఊటగెడ్డ నుంచి రింతాడ ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు నీళ్లు తెచ్చుకుని కాలకృత్యాలు తీర్చుకోవడంపై గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు (డీడీ) కొండలరావు విచారణ చేపట్టారు. పాఠశాలలో రక్షిత మంచినీటి పనిచేయపోవడం, ఉపాధ్యాయులు ప్రత్యామ్నయంగా విద్యార్థినులకు నీటి సరఫరా చేయక పోవడంతో విద్యార్థినులు రెండు రోజులు కిలోమీటరు దూరంలోనున్న ఊటగెడ్డ నుంచి నీళ్లు తెచ్చుకుంటున్నారు. విద్యార్థినులు ఎదుర్కొంటున్న దయనీయ పరిస్థితిపై పత్రికల్లో ప్రచురితమైన వార్తా కథనాలపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పందించారు. తక్షణమే విచారణ చేపట్టాలని డిటీడబ్ల్యూ ఉప సంచాలకులకి ఆదేశాలు జారీ చేశారు. ఈమేరకు సోమవారం డీడీ కొండలరావు చింతపల్లి ఏటీడబ్ల్యూవో జయ నాగలక్ష్మితో కలిసి పాఠశాలను సందర్శించారు. తొలుత పాఠశాలలో విద్యార్థినులకు అందుబాటులో నున్న రక్షిత మంచి నీటి పథకాలు, పనితీరును పరిశీలించారు. విద్యార్దినులు, ఉపాధ్యాయులతో వేర్వేరుగా విచారించారు. విద్యార్థినులు నీళ్లు తెచ్చుకున్న ఊటగెడ్డ వద్దకు వెళ్లి పరిస్థితిని స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీడీ విలేకర్లతో మాట్లాడుతూ పాఠశాలలో విద్యుత్ సరఫరాలేకపోవడం వల్ల రక్షిత మంచినీటి పథకం పనిచేయలేదన్నారు. విద్యార్థినులకు ప్రత్యామ్నయంగా నీటి సరఫరా చేయాలే తప్పా విద్యార్థినులను పాఠశాల బయటకు పంపించరాదన్నారు. ఈ మేరకు ప్రధానోపాధ్యాయులు పాటి బుల్లయ్య, డిప్యూటీ వార్డెన్ సుర్ల సునీతలకు షోకాజు నోటీసులు జారీ చేశామన్నారు. విచారణ నివేదికను జిల్లా కలెక్టర్‌కి పంపిస్తున్నామని, తదుపరి చర్యలు కలెక్టర్ తీసుకుంటారన్నారు. పాఠశాలలో విద్యుత్ మోటారు కలిగిన బోర్డు మూడు ఉన్నాయని, అలాగే హ్యాండ్ బోర్డు రెండు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీడబ్ల్యూవో నాగ జయలక్ష్మి, హెచ్ డబ్ల్యూడో పరుపులేటి వినాయకరావు పాల్గొన్నారు.

## శాసనసభలో బీసీ కుల గణన బిల్లు ప్రవేశపెట్టడంతో

### హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర నగరాల కార్పొరేషన్ చైర్పర్సన్ పిళ్ళా సుజాత సత్యనారాయణ

పీఎం పాలెం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



గత ప్రభుత్వం మా నగరాలు సామాజిక వర్గం ప్రజలు రాష్ట్రం మొత్తం మీద రెండు లక్షల పైగా ఉన్న జనాభాను కేవలం 50 వేల మంది మాత్రమే చూపించి మాకు అందవలసిన నిధులు, సంక్షేమ పథకాల కోత విధించి మా సామాజిక వర్గానికి చాలావరకు అన్యాయం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గతంలో నేను అనేకసార్లు బీసీ కుల గణన చేసి మా నగరాలు సామాజిక వర్గానికి న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, బీసీ సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణకి, ప్రభుత్వ పెద్దల దృష్టికి, ఉత్తరాంధ్ర పర్యటన వచ్చిన బీసీ కమిషన్‌కి విజ్ఞప్తి చేయగా అందుకు అనుగుణంగా వెనకబడిన కులాలకు కులగణన అంశాన్ని శాసనసభలో ప్రవేశపెట్ట డంపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి సీఎం వైఎస్. జగన్ మోహన్ రెడ్డికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణకి నగరాలు కార్పొరేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

# జగన్‌రెడ్డి భజన కోసం శాసనసభ సమావేశాలు

## -బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి,సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శాసన సభ్యులు మంత్రులు గాలికి వదిలేసి శాషనసభలో కేవలం ముఖ్యమంత్రి కి భజన చేయడానికి ఈ సమావేశాన్ని దుర్వినియోగం చేశారని తండ్రిని మించిన తనయుడిగా జగన్‌రెడ్డినీ కీర్తిస్తూ వారి వారి వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకోవడానికి మంత్రులు శాసనసభ్యులు వారి స్థాయిని దిగజార్చి జగన్‌రెడ్డి భజన చేయడానికి శాసనసభలో పోటీ పడ్డారని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగజగదీష్‌రావు వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. పార్లమెంటు కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశంలో మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధరలేక వర్షా బావ పరిస్దితులుతో రైతాంగం సతమతమవుతుండగా రైతు భరోసా ద్వారా రైతంగానే మోసగించిన విషయాన్ని పక్కన పెట్టి జగన్నే కీర్తించడం చూస్తుంటే వీరింకా బానిస బతుకులు బతుకుతున్నారనాన నాగజగదీష్ అన్నారు. ఈ ప్రభుత్వంలో పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక ఆత్మా హత్యలు చేసుకుంటున్నా వైనం కూడా మరిచి జగన్ ప్రభుత్వం లో రైతులకు పండగ వాతావరణం నెలకొందని ఎమ్మెల్యే కాను మహేశ్వర్ రెడ్డి శాసనసభలో మాట్లాడడం ఇతని దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో అటు రైతాంగం ఇటు కార్మికులు ఉద్యోగులు ఉపాధ్యాయులు, అంగన్వాడీ సమస్యల మీద రోడ్డుకి వస్తుంటే ఎక్కడకక్కడే పోలీసులు చేత అణచివేత చేస్తున్నారని ప్రనజలని భయభ్రాంతులను చెస్తున్నారని వాళ్ళ జీవితాలతో జగన్‌రెడ్డి చలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు రాజ్యాంగ పదవి అనుభవిష్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం కేవలం వైసీపీ ఏజెంట్గా శాసనసభలో వ్యవహరిస్తున్నారని మనవాళ్ల ప్రతిపక్షం వాళ్ళని శాసనసభలో స్పీకర్ వ్యాఖ్యానించడం రాజ్యాంగానిన తుంగలో తొక్కడమేనని స్పీకర్ స్థానాన్ని దిగదారుస్తున్నారని ఆ పదవికి అనర్హుడని వ్యాఖ్యనించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కే.కే.వి.ఏ నారాయణరావు బోడి వెంకటరావు బుద్ధ మహాలక్ష్మినాయుడు గుడాల సత్యనారాయణ, కుప్పిలి జగన్ అండి బోయిన శేషు, మహిళా నాయకులు కాయల ప్రసన్నలక్ష్మి, కోట్ని ఉమాభీశెట్టి హేమ కూరాకుల భారతి తదితరులు పాల్గొన్నారు.

# సంకురాత్రికి ఫౌండేషన్‌కు ప్రగతి ట్రస్టు నిధులు మళ్లింపు

విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



సమాజ సేవలో కీర్తి పతాక ఎగురవేసిన ప్రగతి చారిటబుల్ ట్రస్టు నిధులను మరో ప్రతిష్టాత్మక సేవా సంస్థకు బదిలీ అయ్యాయి. ప్రగతి ట్రస్ట్ కీలక సభ్యులు చాలా మంది కాలం చయడం ప్రసుత భవనం ఆంధ్రవిశ్వకళాపరిషత్తు తన అవసరాలకు తిరిగి వెనక్కు తీసుకున్న నేపథ్యంలో ట్రస్టీలు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పూర్వ ప్రధాన లోకాయుక్త ఆవుల ఆంబశివరావు సతీమణి ఆవుల జయప్రదదేవి దశాబ్దాల క్రితం ప్రగతి చారిటబుల్ ట్రస్టు స్థాపించారు విశాఖ కేంద్రంగా జయప్రదదేవి మేనేజింగ్ ట్రస్టీ గా ప్రగతి కార్యాకలాపాలు మొదలయ్యాయి. ఈ ట్రస్టు లో మాజీ ఎం.పి.ఎం.వి విఎస్ మూర్తి భారత బార్ కౌన్సిల్ పూర్వ అధ్యక్షులు డి వి సుబ్బారావు, బ్రహ్మయ్య అండ్ కో వ్యవస్థాపకులు ఎ.ఎస్.ఎన్ ప్రసాద్, డాక్టర్ పునుకోళ్లు రామనాథ్, డాక్టర దాసరి మంజుల అల్లూరి హేమతలత తదితరులు ట్రస్టీలుగా ఉన్నారు. ఎంతో పారదర్శకంగా విలువలకు ప్రాధాన్యత ఇస్తూ దశాబ్దాల కాలంగా ప్రగతి చారిటబుల్ ట్రస్టు చేస్తున్న సేవలను గుర్తించిన ఆంధ్రా యూనివర్సిటీ యాజమాన్యం ట్రస్టు కోసం ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించింది. ఈ భవనం లో విద్య ఉపాధి నిమిత్తం వివిధ ప్రాంతాల నుంచి వచ్చే మహిళల కోసం హాస్టల్ సదుపాయాన్ని కల్పించింది అంతే కాకుండా న్యాయ సలహా కేంద్రం , 24గంటలూ అందుబాటులో ఉండే విధంగా సహాయ కేంద్రాన్ని ట్రస్టు విజయవంతంగా నడిపింది. ఈ పరిస్థితుల దృష్ట్యా ప్రగతి చారిటబుల్ ట్రస్టు నిదులను కాకినాడ కేంద్రంగా నిస్వార్ధ సేవ చేస్తున్న సంకురాత్రి ఫౌండేషన్‌కు మళ్లించాలని సభ్యులు నిర్ణయంచారు. కిరణ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆప్తమాలజీ పేరుతో రాష్ట్రంలో అతి పెద్ద గోలుసు కంటి ఆసుపత్రులను ఫౌండేషన్ నిర్వహిస్తోంది ఇంత వరకు 37లక్షల మంది కంటి రోగులకు శ్రీకిరణ్ సేవలు అందించింది.అదే విధంగా మూడున్నర లక్షల మందికి కంటి చికిత్సలు కూడా నిర్వహించింది. ఫౌండేషన్ ను సమర్ధవంతంగా నడిపిస్తున్న సంకురాత్రి వ్యవస్థాపకులు పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ సుంకురాత్రి చంద్రశేఖర్ ప్రగతి చారిటబుల్ ట్రస్టు ఒక కోటి రూపాయల నిధులను అందజేసింది ప్రముఖ ఆడిటర్, సార్క్ అసియేట్స్ చార్టెడ్ అకౌంటెంట్స్ సంస్థ వ్యవస్థాపకులు ఆకుల చంద్రశేఖర్ ఆద్వర్యంలో వాల్తేరు క్లబ్ లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ట్రస్టు నిధులను సంకురాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ చంద్రశేఖర్కు అప్పగించారు ఈ కార్యక్రమంలో డా. పి సుధాకర్, డా.కళ్యాణ్‌చక్రవర్తి , డా. చిక్కాల సరోజినీదేవి గాయిత్రీ విద్యాసంస్థల అధినేత డా. దక్షిణామూర్తి రియర్ అడ్మిరల్ డా.శ్రీనివాస్, ఆచార్య ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు క్షేమంగా విడుదల అవ్వాలని ప్రత్యేక పూజలు

అగనంపూడి సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసనగా పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గం అగనంపూడి ప్రజల ఆరాధ్యదైవం శ్రీ బోర్ర మాంబ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక కుంకుమార్చన కొబ్బరికాయలు కొట్టి క్షేమంగా విడుదల అవ్వాలని కోరిన స్థానిక 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ ఈ పూజలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కరణం సత్యారావు జిల్లా నాయకులు గంత కోరు అప్పారావు, వార్డు అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మచ్చు శివ బొబ్బరి సూర్య, 79వ వార్డు మహిళా అధ్యక్షురాలు గొల్లవిల్లి కనక భవాని 79వ వార్డు బీసీ సెల్ అధ్యక్షులు సింగిడి సింహాచలం జగన్నాథం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ గొల్లవిల్లి వెంకట్రావు, మామిడి అప్పారావు, టిఎన్టయిసి నాయకులు కె నాగార్జున వార్డు మాజీ అధ్యక్షులు మామిడి నాయుడు గల్లా రుద్ర కుమార్, దొక్కా రమేశ్ మాడుస వెంకట్రావు అర్జున రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్పీబాలు తృతీయ వర్ధంతి

జగదాంబ, సెప్టెంబర్ 26,ప్రభాతవార్త



వైజాగ్ ఫిల్మ్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో అమర సినీ నేపథ్య గాయకుడు ఎస్పీబాలసుబ్రహ్మణ్యం తృతీయ వర్ధంతి సభ ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో నిర్వహించారు. తొలుత బాలు చిత్రపటానికి పూల మాలలు వేసి సంస్థకార్యదర్శి నరవ ప్రకాశరావు నివాళులర్పించారు. అనంతరం జరిగినసమావేశంలో ఆయన మాట్లాడుతూ బాలుతెలుగువారి సంపదఅని వారు లేకున్నను ఆయన ఆలపించిన పాటలు ఎల్లప్పుడూ వింటూనే ఉన్నామన్నారు. ఆయన వర్ధంతి ఒక సామాజికభాధ్యతగా వైజాగ్ ఫిల్మ్ సొసైటీ బాలుగారికి నివాళులర్పిస్తున్నట్టు నరవప్రకాశరావు తెలిపారు.అనంతరం బాలునటించిన అవార్డులు మిధునం చిత్రాన్ని ప్రదర్శించి,చిత్రంపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కాశీ విశ్వేశ్వరరావు, శ్రీమన్నారాయణ..బి.చిన్నారావు, బాబ్జి, అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన మెలోడి అక్కినేని సంబరాలు

జగదాంబ, సెప్టెంబర్ 26,ప్రభాతవార్త



ద్వారకానగర్ పౌరగ్రంధాలయం హాల్లో మెలోడి క్రియేటర్స్ సిహెచ్‌వి సత్యనారాయణ సారథ్యంలో నిర్వహించిన అక్కినేని సంబరాల సినీ సంగీత విభావరి ఆద్యంతం ప్రేక్షకులను సంగీత లోకంలో విహరింప చేసింది. ముందుగా సకసం మాజీ అధ్యక్షుడు కొణతాలరాజు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కినేని నాగేశ్వర రవు తనదైన విన్యూత్న శైలిలో పాత్రలో నటించేవారన్నారు.ఇందులో ఫణిస్వామి, సన్‌మూర్తి, నాంచారయ్య, తిలక్‌పట్నాయక్, ఫణిభూషణ్, వెంకటేష్ మాస్టారు, భయ్యాశ్రీనివాసరావు ,శైలజామీరాజ్, సివి.రాజేశ్వరి, కంద్పరాధ, జి.జ్యోతి తదితర గాయనీ గాయకులు పాల్గొని అక్కినేని నటించిన పలు చిత్రాల్లోని పాటలను మధురంగా ఆలపించారు.

# లింక్డెన్ ప్రీమియం సభ్యులుగా గీతం విద్యార్థులు

విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



ప్రపంచ ప్రఖ్యాత వృత్తి నిపుణనుల సమూహం లింక్డెన్ గీతం విద్యార్థులకు ఉచితంగా ప్రీమియం సభ్యతాన్ని ప్రకటించింది దీనికి సంబందించి ప్రత్యేక కార్యక్రమాన్ని మంగళవారం విశ్వవిద్యా లయంలోని స్కూల్ ఆఫ్ బిజినెస్ లో విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు. లింక్డెన్ గ్రోత్ పార్ట్నర్ సిప్ అధిపతి రాందాస్ కన్నన్ మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాలు అన్వేషణ ఇంటర్న్ సిప్ లభించే సంస్థలు నిపుణుల సలహాలు సూచనలు పొందడం ప్రపంచ వ్యాప్తంగా విలువైన సమాచారంతో అనుసంధానం చేయడంలో లింక్డెన్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. గీతం విధ్యార్థులు తమ కెరీర్ ను ఉన్నంతంగా తీర్చి దిద్దుకోవడానికి లింక్డెన్ ను వేదికగా ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమం కోఆర్డినేటర్ గీతం కెరీర్ గైడెన్స్ సెల్ డిప్యూటీ డైరెక్టర్ అనిల్ మాట్లాడుతూ లింక్డెన్ ద్వారా 2022-23 సంవత్సరం కాలంలో 12వేల మందిగీతం విద్యార్థులు సభ్యులుగా చేరారని పరువురు గీతం విదా ర్యర్థులు వివిధ దేశాలలో ప్రముఖ విశ్వవిద్యాలయాలలో ఇంటర్న్ షిప్ అవకాశాలు పోందారని తెలిపారు. కెరీర్ గైడెన్స్ మరియు మెంటారింగ్ విభాగం డైరెక్టర్ ఉమాదేవి కెరీర్ ఫుల్ ఫిల్ మెంట్ డైరెక్టర్ సి.ఎ శ్రీరామ్ మాట్లాడుతూ లింక్డెన్ ద్వారా ప్రపంచంలోని వివిధ రంగాల నిపుణులతో గీతం విద్యార్థులు అనుసంధానం కావాలని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వరంగ సంస్థలన్నీ ఆదానీ, అంబానీకి కట్టబెట్టడమే దేశభక్తా?

జగదాంబ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



ప్రభుత్వరంగ సంస్థలన్నీ అదానీ, అంబానికి కట్టబెట్టడమేనా దేశభక్తి అని ఎఐటిఉసి జిల్లా ఉపప్రధాన కార్యదర్శి బూసి వెంకట్రావు పేర్కొన్నారు.గత 906 రోజులుగా గాంధీ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న ఉక్కు పరిరక్షణ దీక్ష శిభిరంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉక్కును అమ్మేయాలని ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు,కార్మికులు మూడేళ్ళుగా చేస్తున్న పోరాట ఫలితంగా ఒక్క అంగుళంకూడా ముందుకు వెళ్ళలేకపోయారన్నారు.ఈ కార్యక్రమంలో ఫర్మావర్కర్స యూనియన్ అధ్యక్షుడు కాంద్రేగుల సత్యాంజనేయ, ప్రధాన కార్యదర్శి మతలఅర్జున్, చుక్కాశ్రీనివాసరావు, జి.తిరుపతిరావు, పిలకఅప్పలరెడ్డి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ప్రభుత్వంపై తెలుగు శక్తి దండయాత్ర

## -విశాఖలో రాజధాని అంటూ హడావిడి దేనికి?

## -శాంతియుత నిరసనలను అడ్డుకునే హక్కు పోలీసులకు లేదు

విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



విశాఖలో రాజధానిని ఎవరూ కోరుకోవడం లేదని తెలుగు శక్తి అధ్యక్షుడు బి వి రామ్ అన్నారు. అటువంటప్పుడు విశాఖ నుంచే పరిపాలన చేస్తానంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎందుకు హడావిడి చేష్తున్నారని ప్రశ్నించారు. ఇదే విషయమై మంగళవారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజంగా విశాఖపట్నంపై అంత ప్రేమ ఉంటే విశాఖ నుంచి పోటీ చేసి తనపై గెలవాలని సవాల్ చేశారు. ప్రభుత్వం సెక్షన్ 30, సెక్షన్ 144 విధించి ప్రజల ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగిస్తోందని ఆరోపించారు. పోలీసులు జగన్ సర్కార్‌ను తొత్తులుగా పనిచేస్తున్నారని రాష్ట్రంలో కొనసాగుతున్న దుర్మార్గపు పాలన పోలీసుల వైఖరిపై మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేసినప్పుడు హింసాయుత ప్రధర్శనలు చేస్తున్న సమయంలో నే పోలీసులు అడ్డుకునే బాధ్యత ఉందని మానవ హక్కు ల సంఘా తెలిపిందన్నారు. అంతేగాని శాంతియుత నిరసనలు కొనసాగుతున్న సమయంలో అడ్డుకునే హక్కు పోలీసులకు లేదని మానవ హక్కుల సంఘం స్పష్టం చేసిందన్నారు. ముఖ్యమంరతికి అతనికి భజన చేసే గుడివాడ అమర్నాథ్ తో పాటు ఇతర మంత్రులకు కూడా వచ్చే ఎన్నికలలో ఓటమి భయం పట్టుకుందన్నారు ఈకార్యక్రమంలోనే చంద్రబాబు నాయుడు నేరుగా ఎదుర్కొలేక తప్పుడు కేసలు పెట్టి దొంగ దెబ్బ తీస్తున్నారని ఆరోపించారు. ఈసమావేశంలో సి వసంతరావు, బి వెంకటేశ్వరరావు, పి మదుసూధన్‌రావు, జి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# 29వ వార్డులో అన్నప్రసాద వితరణ

జగదాంబ, సెప్టెంబర్ 26,ప్రభాతవార్త



శ్రీవరసిద్ధి వినాయక చవితినవరాత్రిఉతవాల్లోభాగంగా 29వ వార్డు అడివమ్మ సందు,ఆంథోనీ నగర్‌యూత్‌బాయ్స్ ,మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విశాఖ జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు మన్యాల శ్రీనివాస్ హాజరై అన్నప్రసాదవితరణ చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు,ఆంథోనినగర్ యూత్ బాయ్స్ తదితరులు పాల్గొన్నారు.

# కళారంగానికి చెన్నా సేవలు ఆదర్శనీయం


జగదాంబ, సెప్టెంబర్ 26,ప్రభాతవార్త



మూడున్నర దశాబ్దాలపాటు కళారంగానికి విశేష సేవలందిస్తున్న చెన్నాతిరుమలరావు ఆదర్శప్రాయుడని మాజీ ఎమ్మెల్యే తైనాలవిజయ్‌కుమార్ అన్నారు.ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో మంగళవారం సాయంత్రం ఘంటసాల కల్చరల్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్, ఉపకార్ ట్రస్ట్ ఎండి కంచర్ల అచ్యుతరావు సంయుక్త ఆధ్వర్యంలోనిర్వహించన సినీ సంగీత విభవరిఆద్యంతం అలరించింది. ఈ సందర భంగా సాంస్కృతిక ఉదయమకరుచెనాన తిఉమలరావునుపలువురు ఈ సందర్భంగా ఘనంగాసన్మానించారు. కార్యక్రమంలో పైడా విదాయసంస్థలఅధినేత పైడాకృష్ణప్రసాద్, మాజీడిప్యూటీమేయర్ దాడి సత్యనారాయణ,వ్యాఖ్యాత రాజేంద్రప్రసాద్,, మాజీ ఎడిసిపి, గాయకుడుమహమ్మద్‌ఖాన్, సంఘం ఉపాధ్యక్షుడు బొమ్మిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ జన్మదిన వేడుకలు : చౌక్కాకుల వెంకటరావు

జగదాంబ, సెప్టెంబర్ 26,ప్రభాతవార్త



పండిట్ దీనదయల్ ఉపాధ్యాయ జయంతి వేడుకల ను భాతీయ జనతాపార్టీ కొత్త వలసమండలం పార్టీ అధ్యక్షుడు చొక్కాకుల అప్పారావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మండలంలో పెరావుపల్లి, రెల్లి , కొత్తవలసలలోజన్మదిన వేఉకలు పరిగాయి. పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ ఎంతోకష్టపడి పార్టీ నిర్మాణం చేసారు. భారతదేశంలో బిజెపి అధికారం ఉంది అంటే ఎందరో మహానుభావులు కృషి ఫలితం అని చెప్పవచ్చని అప్పారావు పేర్కొన్నారు. ఆయన గొప్ప మానవతావాది అన్నారు.ఆయన అడుగుజగాడల్లో మన ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో దేశం ప్రగతిపథంలో ముందక సాగతుందన్నారు. బడుగు, బలహీనవర్గాల వాఇకి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నరేంద్రమోడీ అమలు జరుపుతున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తమటపురాము, ప్రధానకార్యదర్శి వెపలిగోవింద,యువమోర్చా అధ్యక్షుడు పోలుపర్తి శివకుమార్, సీనియర్ నాయకులు మాన్యం దేవుడు, వెన్నకోటగణేష్, దున్నరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జగన్నన ఆరోగ్య సురక్షపై మండలస్థాయి సమావేశం

రాజవొమ్మంగి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలపై మండలస్థాయి సమావేశం జరుగుతుందని యంపిడిఓ యల్. యాదగిరేశ్వరరావు తెలిపారు. జెడ్‌పిటిసి, వైస్‌యంపిపిలు, మండల కోఆప్షన్ సభ్యులు, యంపిటిసిలు, సర్పంచులు, మూడు పిహెచ్‌సిల వైద్యులు పాల్గొనాలని యంపిడిఓ కోరుతున్నారు.

# ఉండవల్లి కాదు ఊసరవెల్లి

## -టిడిపి మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి

జగదాంబ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



చంద్రబాబు కేసును సిబిఐకి అప్పగించాలని వ్యాఖ్యానించిన లోక్‌సభ మాజీ సభ్యులు ఉండవల్లిఅరుణ్‌కుమార్ 'ఉండవల్లి కాదు ఊసరవెల్లి' అని తెలుగుదేశం మహిళ అధ్యక్షురాలు సర్వసిద్ధిఅనంతలక్ష్మి అన్నారు. మంగళవారం జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యలయంలో అనంతలక్ష్మి ఆధ్వర్యంలో విన్నూత్న నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అనంతలక్ష్మి మాట్లాడుతూ ఉండవల్లిఅరుణ్‌కుమార్ ఉండి, ఉండీ నేనున్నానని బయటకు వచ్చి మంగళవారం ఇస్తినమ్మ వాయనం పుచ్చుకుంటున్నామా వాయనం అన్నట్టుగా , ఆనాడు రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన ప్యాకేజీ తీసుకుని ఈనాడు రామోజీరావు మీద హైకోర్టులో కేసు వేశారు. రాజశేఖరరెడ్డ మరణం తర్వతాకాలగ భంలో కలిసిపోయిన ఉండవల్లి ఈరోజు జగన్‌రెడ్డిప్యాకేజి తీసుకుని చంద్రబాబునాయుడుపై కేసు సిబిఐకి కి అప్పగించాలని అవాచకులు,చవాకులు పలుకుతున్న ఉండవల్లిని చూసి ఊసరవెళ్ళి కూడా సిగ్గపడుతుందన్నారు. ఉండవల్లికి దమ ంటే32 కేసులు ఉన్నా ఎ1 ముద్దాయి జగన్‌మోహన్‌రెడ్డిపై పలు సందర్భాలలో అక్రమాఉ, ఇసుకదందా, భూ దోపిడీ, అవినీతిఇ పాల్పడుతున్నాడన్నావని, అటువంటివాడిమీద నువ్వుకేఉ వేయగలవా అని ప్రశ్నిస్తూ దమ్మున్నమగాడివైతే నువ్వుజగన్‌రెడ్డిమీద కేసు వేయి అంతేగాని ఏ తప్పుచేయలేని నారాచంద్రబాబు గురించి మాట్లాఏ అర్హత నీకు లేదన్నారు. అసదుద్దీన్ ఓవైసి నువ్వు ఎప్పునా ముసింలంల బాగోగుల గురించి మాట్లాడావా, ఆంధ్రరాష్ట్రంలో జగన్ పాలన బాగుందిఅన్నప్పుడ ముస్లింల మీద ఎందుకుఅని దాడు అత్యాచారాలు జరిగాయని జగన్‌రెడ్డిని ఎందుకు నీవు ప్రశ్నించలేదని ఉండవల్లిని ప్రశ్నించారు.వారి మాస్కులు ధరించి విన్నూత్నంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గణగళ్ళ సత్యరామలక్ష్మి, రాంబాయి, రాణి, పుష్ప, జ్యోతి, మంగ తదితరులు పాల్గొన్నారు.

# తూర్పులో బాబుతో నేను

ఆరిలోవ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ మంగళవారం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు విశాఖ తూర్పు నియోజకవర్గంలో 'బాబుతో నేను' నిరసన కార్యక్రమం చేపట్టారు. చంద్రబాబు అరెస్టు అన్యాయమని, రాష్ట్రంలో ప్రజలందరూ రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయకత్వమే కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఇంకెంతో కాలం సాగవని తెపాదే శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పట్టాభి, 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్, విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, 12వ వార్డు ఇంచార్జు ఒమి మ్మ అప్పలరాజు, గాడి సత్యం తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# హృదయ సంబంధ వ్యాధులపై అవగాహన

ఆరిలోవ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా పెరుగుతున్న హృదయసంబంధ వ్యాధుల సవాళ్లపై భారతదేశంలో అవగాహన పెంచడంచాలా ముఖ్యమని నిశ్చల జీవనశైలి పొగాకు, ఆహార విధానాల్లో మార్పులు, సకాలంలో రోగనిర్ధారణ లేకపోవడం వ్ల హృదయ సంబందవ్యాధుల సమస్యలు పెరుగుతున్నాయని హెర్బాలైఫ్ చీఫ్ అండ్ న్యూట్రిషన్ ఆఫీసర్ డాక్టర్ కెంట్ బ్రాడ్లీ తెలిపారు. హెర్బాలైఫ్ లైన్ క్యాప్సుల్స్ ఎప్పటికి ఇ పి ఎ డి హెచ్ ఎ సహ ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉన్నాయనిఇవి కొలెస్ట్రాల్ , ట్రైగ్లిజరైడ్ స్థాయిలను నిర్వహించడం ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయన్నారు. గుండె - ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవటం, మరీ ముఖ్యంగా కూరగాయలు, పండ్లు, తృణదాన్యాలు, చేపలు, సీఫుడ్, చిక్కుళ్ళు, గింజలువిత్తనాలు వంటి వివిధ రకాల ప్రోటీన్ మూలాలు కలిగిన ఆహారం గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుందన్నారు.

# నేడు జైపూర్ 'రగ్' ఉత్సవ్-2023 ప్రారంభం

జగదాంబ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

భారతదేశంలో హ్యాడ్‌మేడ్ రగ్గుల తయరీలో ప్రఖ్యాతి గాంచిన జైపూర్ రగ్స్ వార్షిక 'రగ్ ఉత్సవ్-2023ను ఈనెల 27న ప్రారంభించనున్నట్టు జైపూర్ రగ్‌స డైరెక్టర్ యోగేష్ చౌదరి తెలిపారు. ఈ సంవత్సరంరగ్‌ఉత్సవ్ వినియోగదారులకు అసాధారణమైన అనుభవాన్ని అందిస్తుంద న్నారు. ప్రత్యేక తగిగంపులు,నేత కార్మికుతో ఇంటరాక్టవ్ సెసన్‌లు,జెఆర్ మెరిటరియస్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌స ఉన్నాయన్నారు. ధుర్రీస్,హ్యాండ్‌టఫ్టెడ్, హ్యాండ్లూమ్ అండ్ హ్యాండ్ నాటెడ్, హ్యాండ్లూమ్ అండ్ హ్యాండ్‌నాటెడ్, మంచాహ్ కలక్షన్‌పై ప్రత్యేకమైన తగ్గిపుకలదన్నారు. మొదటిసారి జైపూర్‌రగ్గుల నుంచి ప్రశంసలు పొందిన మంచాహ్ సేకరణ ప్రత్యేక తగ్గింపు ధరలలో అందుబాటులో ఉందన్నారు. జైపూర్‌రగ్స్ నైపుణ్యం కలిగిననేతకార్మికులోపరస్పరచర్య కోసం వినియోగదారులకు ఆహ్వానం పలుకు తోందన్నారు.జైపూర్ రగ్స్ స్టర్‌లలో మరుకూడా రగ్గు తయరీ కళలో మునిగిపోవచ్చున్నారు. ఈఏడాది రగ్‌ఉత్సవ్‌లో కొంత భాగాన్ని జెఆర్ మెరిటోరియస్ స్కాలర్‌షిప్ షా్కలర్‌షిప్ ప్రోగ్రామ్‌కుఅందిం చనున్నాని తెలిపారు. విద్యార్థులకు మరింత సమాచారం కోసండబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు జైపూర్‌రగ్స్.కామ్‌ని సందర్శించాలన్నారు.

# చంద్రబాబునాయుడు అరెస్టు అన్యాయం

## -మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి

జగదాంబ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



చంద్రబాబునాయుడి అరెస్టు అన్యాయ మని మాజీ శాసనసభ్యులు తెలుగు దేశం పార్టీదక్షిణ నియోజకవర్గం ఇన్చార్జి గండి బాబ్జి అన్నారు. చంద్రబాబునాయుడు అరెస్టు ఖండిస్తూ మంగళవారం 34 వవార్డు మనోరమ థియేటర్ పరిసర ప్రాంతాలలో ఇంటి బయటికి వెళ్ళి జగన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకోలను చంద్రబాబు నాయుడుని అరెస్టును ఖండిస్తూ మంగళవారం 34వ వార్డు మనోరమ థియేటర్ పరిసర ప్రాంతాల్లో ఇంటి ఇంటికి వెళ్ళి జగన్‌రెడ్డి ప్రభుత్వం చేస్న్ను అరాచకాలను , చంద్రబాబునాయుడుపై అక్రమ అరెస్టులను గండిబాబ్జి వివరించరు. అనంతరం దక్షిణి నియోజకవర్గం 31,32,33 వార్డుల్లో నాయకు ఆధ్వర్యంలో అల్లిపురం కూడలిలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా జరుగుతున్న నిరసన దీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గండిబాబ్జి మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టును అన్నివర్గాల ప్రజలు ఖండిస్తున్నారన్నారు. ఈ విషయాన్ని రాష్ట్రంలో 80 శాతం ప్రజలు తమ అభిప్రాయన్ని తెలియచేసారన్నారు. శాంతి యుతంగా నిరసన తెలియచేస్తుంటే పోలీసులు అడ్డుకుంటున్నారని విమర్శించారు.రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా విశాఖ పోలీసులు వ్యవహరిస్తున్నారన్నారని విమర్శించారు.జగన్ తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉన్న ఆస్తికి, జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆస్తికి చాలా తేడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలోవార్డు అధ్యక్షులు దాసరి దుర్గారెడ్డి, మహేష్ బంటుపల్లి సూర్యనారాయణ,వాసుపల్లి రామ్‌కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జి పుక్కల రాజేశ్వరి కె.వి.రాజు గరికినధనరాజు సరస్వతి,జిల్లా పార్టీ సీనియర్ నాయకులు దాసాని సత్యనారాయణ , విల్లూరి చక్రర్తి, స్థానిక నాయకులుఫణికుమారి, శ్రీనివాసరెడ్డి,రవినాయక్, పత్రికోదండరామ్, అల్లిపల్లి గురుమూర్తి, అశోక్ సీనియర్‌నాయకుఉ,జిల్లా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మెయిన్ బ్రాంచ్, విశాఖపట్నం, ఫోన్: 9581533116

**బంగారు నగల వేలము ప్రకటన**

ఈ దిగువన ఉదహరించిన వ్యక్తులు బంగారు నగల హామీపై బ్యాంకు నందు అప్పు తీసుకుని బ్యాంకు నిబంధనల ప్రకారం అప్పు తీర్చనందున వారి బకాయి చెల్లించి వారి యొక్క నగలు విడిపించుకోవలసిందిగా కోరుచూ రిజిష్టర్ నోటీసు ద్వారా తెలియజేసినప్పటికినీ వారు ప్రతిస్పందించనందున వారు బ్యాంకునకు తాకట్టు పెట్టిన బంగారు నగలు **తేది.30-09-2023 అనగా శనివారం మధ్యాహ్నం గం.2-00 నుండి సాయంత్రం గం.4-00ల వరకు** బ్యాంకు నందు బహిరంగ వేలము ద్వారా విక్రయించుటకు నిర్ణయించడమైనది.

వేలములో పాల్గొనదలచిన వారు **రూ.5000/- (అక్షరాల ఐదు వేల రూపాయలు)** ధరావత్తు సొమ్మును **"స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా", మెయిన్ బ్రాంచి, విశాఖపట్నం** పేరున డిడి/బ్యాంకర్స్ చెక్ ద్వారా బ్యాంకు పనిచేయు వేళలలో జమచేసి వేలములో పాల్గొనవలెను. వేలములో వస్తువులు పాడుకొనిన వారు మిగతా సొమ్మును **అదే రోజు సాయంత్రం గం.4-00 లోపు** బ్యాంకు నందు చెల్లించి వస్తువులను పొందవచ్చును. అట్లు చెల్లించని ఎడల పాటదారులు తమ యొక్క ధరావత్తు సొమ్మును కోల్పోవుదురు. ఆసక్తి కలిగిన వ్యక్తులు సదరు బహిరంగ వేలములో బంగారు నగలు కొనుగోలు చేయవచ్చును. వేలమునకు సంబంధించిన వివరములు ఇతర విషయములు బ్యాంకు పనిచేయు వేళల యందు బ్యాంకు యొక్క కార్యనిర్వహణాధికారి వారిని సంప్రదించగలరు.

ఎట్టి కారణములు చూపకుండా వేలము తేదీలలో మార్పులు చేయుటగాని, రద్దు చేయుటకు గాని, వేలం ఆఫర్ తిరస్కరించుటకు గాని బ్యాంకునకు సర్వహక్కులు కలిగియున్నవి.

| క్ర.సం | ఖాతా నెం. | ఋణగ్రస్తుని పేరు | నెట్ బరువు గ్రా.లలో |
|---|---|---|---|
| 1 | 40880338640 | ఐతం ప్రభాకర్, డి.నెం.12-1-21, ప్రకాశరావుపేట, మహారాణిపేట, విశాఖపట్నం | 34.00 గ్రా |

తేది: 26-09-2023, ప్రదేశం: విశాఖపట్నం సం/- బ్రాంచ్ మేనేజర్,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## మన్యంలో ఉత్తేజ భరితంగా సాగిన ఉక్కు రక్షణ యాత్ర

### ఉక్కు రక్షణకు ఉద్యమించాలని బైక్ యాత్రలో లోకనాథం, అప్పలనర్స పిలుపు



పాడేరు,సెప్టెంబర్26, ప్రభాతవార్త

విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకై ఉత్తరాంధ్ర జిల్లాల్లో సిపిఎం ఈ నెల 20 నుంచి చేపట్టిన ఉక్కు రక్షణ బైక్ యాత్ర అల్లూరి జిల్లాలో సోమ, మంగళవారాల్లో రెండు రోజులు సాగింది. అనంతగిరి నుంచి చింతపల్లి మండలం వరకు ఏడు మండల కేంద్రాల మీదుగా సాగిన ఈ ఉక్కు రక్షణ యాత్ర కు విద్యార్థి కార్మిక వర్గాలు సిపిఎం గిరిజన సంఘాల శ్రేణుల స్వాగతించాయి. తమ ద్విచక్ర వాహనాలతో యువత కదిలి రావడంతో మన్యంలో ఉక్కు రక్షణ యాత్ర ఉవ్వెత్తున సాగింది. మంగళవారం ఉదయం అరకులో ప్రారంభమైన ఈ యాత్ర మండలం కేంద్రాల మీదుగా అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు 10 గంటలకు చేరుకుంది. ఈ యాత్రలో భాగంగా ఐటిడిఏ ఆర్టిసి కాంప్లెక్స్ జంక్షన్లో ప్రజానాట్యమండలి కళాకారులు ఉక్కు పరిరక్షణకు ఉద్యమించాలని చేసిన గీత నృత్య ప్రదర్శనలు ప్రజలను ఉత్తేజ పరిచాయి. పాడేరు పురవీధుల్లో ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి సుంద్రు పుట్టు మెయిన్ రోడ్ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని ఆపాలని, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని స్టీల్ ప్లాంట్లో 5వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని, స్టీల్ ప్లాంట్ నిర్వహణకు ప్రభుత్వం ఐదు వేల కోట్లు నిధులు కేటాయించాలని నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని స్టీల్ ప్లాంట్ ను అమ్మకానికి పెట్టిన మోడీ ప్రభుత్వ ద్రోహాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని ఈ ర్యాలీలో సిపిఎం శ్రేణులు నినాదాలు చేశారు. అక్టోబర్ 5న స్టీల్ ప్లాంట్ గేట్ వద్ద బహిరంగ సభకు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ప్రజలకు ఉక్కు రక్షణ యాత్ర రథసారథి సిపిఎం సిపిఎం జిల్లాకార్య వర్గ సభ్యులు కె.లోకనాథం పిలుపు నిచ్చారు. వేలాదిమంది ఉత్తరాంధ్ర జిల్లాల యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్న విశాఖ ఉక్కును కాపాడుకోవడానికి ఉత్తరాంధ్ర ప్రజలు చైతన్యవంతులై సంఘటిత పోరాటం సాగించాలని సిపిఎంరాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.లోకనాథం పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర జిల్లాల ఉక్కు రక్షణ బైక్‌యాత్రలో భాగంగా మంగళవారం అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ఐటీడీఏ జంక్షన్‌లో యాత్రను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి విశాఖ ఉక్కు కీలకమని ఉద్ఘాటించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కష్టాల్లోకి, నష్టాల్లోకి నెట్టి తమ కార్పొరేట్ మిత్రులకు అమ్మేయాలని మోడీ ప్రభుత్వం చూస్తోందని. విశాఖ ఉక్కు ద్వారా ఉపాధి పొందుతున్న వేలాది మంది యువకుల మనుగడను ఫణంగా పెడుతోందని ఆయన ధ్వజమెత్తారు. విశాఖ ఉక్కు రక్షణకు కార్మికులు చేస్తున్న ఉద్యమానికి ఉత్తరాంధ్ర ప్రజలు ప్రజా సంఘాలన్నీ మరింత ఊతమిచ్చి ఉక్కు అమ్మకాన్ని అడ్డుకునేందుకు ఉద్యమించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలతోనే ఉపాధి మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఏర్పాటు మంచిదే అయినా అభివృద్ధిలో ఒక్క అడుగు ముందుకు వేసిన పరిస్థితి లేదని ప్రభుత్వం తీరును ఆయన విమర్శించారు. పాడేరు పేరుకే జిల్లా కేంద్రమని, అభివృద్ధి పగటి కలలుగానే ఉందని, గిరిజనానికి విద్యా వైద్యం రహదారుల అభివృద్ధి ప్రధానమని దీనిపై ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలని అన్నారు. అలాగే పాడేరు ఆర్టీసీ డిపోలో కొత్త బస్సులు మంజూరు అన్ని మండలాలకు రవాణా సదుపాయాలు విస్తరించాలని ఆయన చెప్పారు. ఎస్టి బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ఆయన డిమాండ్ చేశారు. ఈ యాత్రలో పాల్గొన్న సిపిఎం అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి పి అప్పలనరస మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ యువతకు ఉద్యోగ ఉపాధి లో నూరు శాతం రిజర్వేషన్ కల్పించే జి.ఓ నెంబర్ 3ను రద్దు చేసి నేటికీ 3సం.కాలం అయిన నేటికీ పునరుద్ధరణ చేయలేదని, ఆదివాసీ యువత నిరుద్యోగులుగా మిగిలారాని అన్నారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు సుదీర్ఘంగా పోరాడు తున్న కార్మికుల పట్ల మోడీ ప్రభుత్వం కనికరం లేకుండా కర్కసంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు విశాఖ ఉక్కును అమ్మజూస్తున్న మోడీ బరితెగించి ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నారని ఆయన విమర్శించారు. మోడీతో జతకట్టి వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని తాకట్టు పెడుతోందని దుయ్యబట్టారు. ఈ ఉక్కు రక్షణ బైక్ యాత్ర ముగింపు సందర్భంగా అక్టోబర్ ఐదున స్టీల్ ప్లాంట్ గేట్ వద్ద నిర్వహిస్తున్న బహిరంగ సభకు సి.పి.ఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి హాజరవుతున్నారని స్టీల్ ప్లాంట్ కార్మికులకు మద్దతుగా ఉక్కు రక్షణ కోసం జరుగుతున్న ఈ పోరాట సభకు మన్య ప్రజానీకం అధిక సంఖ్యలో హాజరై ఉక్కు అమ్మకాన్ని అడ్డుకునేందుకు మద్దతు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అల్లూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వివిధ మండలాల సిపిఎం నాయకులు బోనంగి చిన్నయ్య పడాల్ ధర్మన్న పడాల్, పొద్దు బాలదేవ్, హైమావతి పాలికి లక్కు సుందర్ రావు ప్రభుదాస్ పి చిన్నారావు, నరేష్, బొజ్జన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వ్యక్తి హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయండి

### ప్రతి వైద్య శిభిరానికి వైద్య నిపుణులను కేటాయించండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు,సెప్టెంబర్26, ప్రభాతవార్త



అక్టోబర్ ఒకటి నుండి జరుగనున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల ద్వారా రోగుల హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా మంగళవారం పాడేరు మండలం దిగువ సొలమూలపుట్టులో గల గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల లో పైలట్ ప్రాజెక్టుగా నిర్వహించిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన వివిధ విభాగాలను పరిశీలించిన కలె క్టర్ అక్కడ హాజరైన రోగులతో ముచ్చటించి వారి అనారోగ్యాలకు సంబంధించి డాక్టర్ల సూచనల మేరకు చికిత్స తీసుకోవాలని, తద్వారా ఆరోగ్యం మెరుగు పరుచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి వైద్య శిబిరానికి వైద్య నిపుణులను కేటాయించాలని, అవసరమైతే ఇతర ప్రాంతాలనుండి రప్పించటానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా కంటి వైద్య నిపుణులు, గైనకాలజిస్ట్, ఆర్థోపెడిసియన్, గుండె సంబంధిత వైద్య నిపుణులు ఉండాలని, అదేవిధంగా అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. వైద్య శిబిరానికి హాజరైన వారందరికి హెచ్.బి, బిపి, షుగర్ నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఇతర వ్యాధులకు సంబంధించి వ్యాధి నిర్ధారణ పరీక్షల అనంతరం పాజిటివ్ వచ్చిన వారికి తెలియజేయటంతో పాటు క్రమం తప్పకుండా ట్రాక్ చేస్తూ మందులు వాడే విధంగా ఆశ వర్కర్ కు సూచనలు జారీ చేయాలని ఆదేశించారు. వ్యాధి రకాన్ని బట్టి కేటగిరీ వారిగా హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి వైద్య శిబిరానికి ప్రత్యేక వైద్య నిపుణులను మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. బిపితో బాధపడుతున్న ఒక రోగిని పరామర్శించి అతనికి రెండు నెలలకు సరిపడా మందులు ఇప్పించటంతో పాటు మందులు క్రమం తప్పకుండా వాడుతూ, ఉప్పు, కారం, మసాలా తగ్గించాలని, ధూమపానం, మద్య పానం మానివేయాలని తద్వారా ఆరోగ్యం పరిరక్షించుకోవాలని హితబోధ చేశారు. ఆ విధంగా కె.రోహిత్ అనే నాల్గు సంవత్సరాల వయసు గల మానసిక ఎదుగుదల సరిగా లేని, తరచూ ఫిట్స్ తో బాధ పడుతున్న బాలుడు ఎత్తుకుని పరిశీలించి అతని మానసిక ఎదుగుదలకు చికిత్స అందించాలని వైద్యులను కోరారు. వారి పేద స్థితికి చలించిన కలెక్టర్ ఆ అబ్బాయికి 61 శాతం శారీరక వికలాంగం ఉన్నందున వికలాంగ పింఛన్ మంజూరుకు పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**గిరి పిల్లల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి పెట్టండి.. పాఠశాలకు కలెక్టర్ వరాలు**

గిరి పిల్లల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి సారించాలని డి.సొలమూలపుట్టు గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం జగనన్న సురక్ష వైద్య శిబిరం ప్రారంభంలో భాగంగా ఆ పాఠశాలను పరిశీలించిన కలెక్టర్ అక్కడ సుపాయాలపై ఆరా తీశారు. పాఠశాలకు కిచెన్ చిన్నదిగా ఉండటంతో భోజనాలకు ఇబ్బంది పడుతున్నామని, కిచెన్ ను అనువైన స్థలంలో షెడ్ ఏర్పాటు చేస్తే పిల్లల భోజనాలకు వర్షం వచ్చినా ఇబ్బంది ఉండదని కలెక్టర్ దృష్టికి ఉపాధ్యాయులు తీసుకు వచ్చారు. అదే విధంగా మరుగుదొడ్లు ఉన్నప్పటికీ రన్నింగ్ వాటర్ లేనందున ఇబ్బందిగా ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. కలెక్టర్ స్పందిస్తూ రన్నింగ్ వాటర్ సౌకర్యం కల్పించుటకు ఖర్చైన బిల్లు ను ఎటి డబ్ల్యూ.ఓ ద్వారా అందజేస్తే ఖర్చును సంబంధిత వ్యక్తికి చెల్లిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా డైనింగ్ రూమ్ షెడ్ కు పంచాయితీ రాజ్ సహాయ ఇంజనీర్ ద్వారా అంచనాలు తయారు చేసి ప్రతి పాదనలు పంపిస్తే తగు చర్య తీసుకుంటానని హామీ ఇవ్వటంతో ఉపాధ్యాయులు సంతోషంతో కలెక్టర్ ను అభినందించారు. జగనన్న సురక్ష రాష్ట్ర నోడల్ అధికారి డా.రమేష్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.సి.జమాల్ బాషా, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డా.కృష్ణారావు, టిబి నియంత్రణాధికారి డా.విశ్వేశ్వర నాయుడు, డి.ఎల్.డి.ఓ, ఎ.టి.డబ్ల్యు.ఓ రజని, స్థానిక సర్పంచ్ ఎల్. చిట్టిబాబు, ఎంపిటిసి కే.నరసింహ మూర్తి, ఎ.ఎం.సి చైర్మన్ కే. సూరిబాబు, ఎ.ఎం.సి డైరెక్టర్ జి రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నోత్తరాలు చర్చిలో పాల్గొన్న డిప్యూటీ సీఎం.. కొన్ని అంశాలపై సుదీర్ఘ ప్రసంగం

మాడుగుల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



శాసనసభ సమావేశాలు నాలుగవ రోజు మంగళవారం జరిగిన ప్రశ్నోత్తరాల చర్చలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు. గ్రామ వార్డ్ సచివాలయలు ఏర్పడక ముందు సంక్షేమ పథకాల పట్ల, ధృవీకరణ పత్రాలకు సంబందించి అవగాహన ఉండేది కాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 15,004 సచివాలయాల ద్వారా ఎనిమిది శాఖలకు సంబంధించిన సేవలను 1.60 లక్షల మంది సచివాలయ సిబ్బందితో అందిస్తున్న ఘనత ప్రభుత్వానిదన్నారు. గత ప్రభుత్వంలో జిల్లా, మండల కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రతి 50 ఇళ్లకు ఏర్పాటు చేసిన వాలంటీర్ ద్వారా ప్రజలకు కావలసిన సేవలను స్వయంగా వారే అందిస్తున్నారనీ, సచివాలయంలో భూముల రిజిస్ట్రేషన్ కోసం సర్వం సిద్ధం ఇప్పటికే 15,002 సచివాలయల్లో అందుబాటులో సేవలు, వీటిపై రెండువేల సచివాలయం సిబ్బందికి ప్రత్యేక తర్ఫీదు తీసుకుంటున్నారన్నారు. గ్రామాల అభివృద్ధి దిశగా, ప్రజల అవసరాల నిమిత్తం, పరిపాలన సౌలభ్యం కొరకు 1.10 కోట్ల రూపాయలతో ప్రతి సచివాలయం పరిధిలో సచివాలయం, డిజిటల్ లైబ్రరీ, రైతు భరోసా కేంద్రం, అరోగ్య కేంద్రం మొదలైన ప్రాధాన్యత భవనలను ఏర్పాటు చేస్తున్నామని 543 సేవలతో పాటు మరిన్ని సేవలు సచివాలయ వ్యవస్థ ద్వారా అందుబాటులోకి తెచ్చామన్నారు. జగనన్న సురక్ష ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 95 లక్షల ధృవీకరణ పత్రాలకు 46 కోట్లు ఖర్చు కాగా, ప్రభుత్వం ఉచితంగా సచివాలయ, వాలంటీర్ సిబ్బంది ద్వారా ప్రజలకు అందించి సేవలందించా రన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్తశుద్ధి, విప్లాత్మకమైన పరిపాలన ద్వారానే ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నామనీ ఆయన వివరించారు.

## వేంకటేశ్వర స్వామికి క్షీరాభిషేకం



విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

గాజువాకలోని బీహెచ్‌పీవీ జంక్షన్ వద్ద ఉన్న శ్రీవేంకటేశ్వర, వినాయక స్వామి దేవస్థానంలో తిరువేంగడ ముడయాన్ తిరు నక్షత్రమైన శ్రవణా నక్షత్రం సందర్భంగా వేంకటేశ్వర స్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామి వారికి క్షీరాభిషేకం నిర్వహించారు. ప్రత్యేక అలంకారం చేసి చామంతి పూలతో అర్చన చేశారు. విశేష అలంకారంలో కాంతు లీనుతున్న స్వామి వారిని చూసి భక్తకోటి పులకించిపోయింది. ఉదయం నుంచే ఆలయానికి భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తకోటి తిరుప్పావై సహా వివిధ దేవతా స్త్రోత్రాలను పఠించారు. ఆలయ అర్చకుడు ఫణిహారం నారాయణాచార్యులు నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.

## చందన భస్మ అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన స్వయంభు



చోడవరం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఏకైక స్వయంభు దేవాలయంగా విరాజిల్లుతున్న చోడవరం శ్రీ స్వయంభు విఘ్నేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న వినాయక ఉత్సవాల లో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదో రోజేనా మంగళవారం స్వామివారు చందన బస్మా అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తొమ్మిది రోజులు కూడా స్వామి వారు తొమ్మిది అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారు. సందర్భంగా కుం కుమ స్వామి వారిని భక్తులు పుర ప్రముఖులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రధాన అర్చకుడు కొడమంచిలి చలపతి బృందించే పూజాది కార్యక్రమాలు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.

## మాడుగులలో 14వ రోజు మోకాలిపై నిలుచుని దేశం నేతలు, నిరసన

### చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్



మాడుగుల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చంద్రబాబుకు తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం చేస్తున్న రిలే నిరాహార దీక్షల మంగళవారం నాటికి 14వ రోజుకి చేరుకుంది. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు, ఇన్‌చార్జి పీవీజీ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు, కార్యకర్తలు మోకాలిపై నిలుచుని నిరసన కార్యక్రమం చేపట్టారు..టిడిపి నేతలు, కార్యకర్తలు మాట్లాడుతూ చంద్రబాబును తక్షణమే విడుదల చేయాలని సిఎం జగన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. చంద్రబాబును తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నుండి టిడిపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆడ పెయ్యలు పట్ల రైతులు జాగ్రత్తలు వహించాలి



మాడుగుల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

ఆడ పెయ్యలు పట్ల రైతులు జాగ్రత్తలు వహించాలనీ ఖండివరం పశువైద్య అధికారి డా.ఏ.గణేశ్వరరావు అన్నారు. మంగళవారం చీడికాడ మండలంలోని అప్పలరాజుపురం రైతు భరోసా కేంద్రం ఆధ్వర్యంలో చుక్క వారి కల్లాల వద్ద నిర్వహించిన పసువిజ్ఞాన బడి కార్యక్రమంలో అండ్ పాల్గొని మాట్లాడుతూ ఆడ పెయిల పట్ల రైతుల జాగ్రత్త వహించాలని పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని సూచించారు. అలాగే తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ, ఆడ పెయ్యిలకు ఆరు నెలలు నుండి దాన పెట్టవచ్చని అన్నారు. నేటి లేక దూడలే పాడి పశువులని పేయ్యలకు తగు మోతాదులో ఆహారాన్ని ఇవ్వాలని ఎప్పటికప్పుడు రైతులు పాడి పశువుల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. రైతు భరోసా కేంద్రం ద్వారా ఇచ్చే, టిఎంఆర్ పశుదానాను, చాప్ కట్టర్ (గడ్డి కత్తిరించుకున్న యంత్రం) గడ్డి విత్తనాలను రైతులు వినియోగించుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక సహాయకులు మూర్త శ్రీనివాసరావు, పాడి రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విజయవంతమైన నేత్ర వైద్య శిబిరం

మాడుగుల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



భారత నిర్మాణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం మాడుగుల పాల కేంద్రం వద్ద విశాఖ శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారిచే నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతమైంది. సర్పంచ్ ఎడ్ల కళావతి, ఎంపీపీ వేమవరపు రామ ధర్మజ, శ్రీనాదు శ్రీనివాసరావు, ముప్ప బుచ్చయ్య చౌదరి తదితరులు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ నేత్ర వైద్య శిబిరంలో 260 మంది నేత్ర రోగులు పాల్గొని తనిఖీలు నిర్వహించుకున్నారు. వారిలో 80 మందినీ శాస్త్ర చికిత్సలకు ఎంపిక చేసి విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ హాస్పిటల్‌కి తరలించారు. ఆప్తమాలజిస్ట్ అసిస్టెంట్ హరిచందన, మాడుగులకు చెందిన నాగలక్ష్మి, క్యాంప్ ఆర్గనైజర్ అరుణ్ కుమార్, పాల్గొని రోగులను తనిఖీ చేశారు. ట్రస్ట్ సభ్యులు పెలూరు కృష్ణ, సిహెచ్ మధు, జాగానీశ్వరరావు, పెదపాటి నాగు, కొప్పాక రామ్‌కి, పసగడు గుల సూరిబాబు, భార్గవ్, తాళ్లపరెడ్డి నాగచంద్రా, డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాడుగులలో మన దేశం మనమట్టి

మాడుగుల సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మన భూమి మన మట్టి కార్యక్రమం మంగళవారం మాడుగులలో నిర్వహించారు. ఎంపీపీ రామ ధర్మజ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఆర్‌సీఎం ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు మట్టి సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి.. ఏడుగురుపై కేసు నమోదు

గొలుగొండ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

కృష్ణా దేవి పేట పోలీస్ స్టేషన్ పరిధిలో గల చోద్యం గ్రామం వద్ద పేకాట శిబిరంపై పోలీసులు దాడిచేసి పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచారంపై సిబ్బందితో కలిసి దాడి చేసి ఏడుగని అదుపులోకి తీసు కున్నామని కృష్ణాదేవి పేట ఎస్ఐ.ఉపేంద్ర తెలిపారు. అదుపులోకి తీసుకొన్న వారి వద్ద నుండి పదివేల 200 నగదు పేక ముక్కలను స్వాధీనం చేసుకుందామని అన్నారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు.

## చోద్యం జంక్షన్లో ఉచిత వైద్య శిబిరం



గొలుగొండ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

మండలంలో చోద్యం జంక్షన్లో ఉచిత వైద్య శిబిరాన్ని వరలక్ష్మీ మెడికల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. విశాఖ పట్నం కిమ్స్ ఐకాన్ ఆసుపత్రి నుంచి వచ్చిన వైద్య బృందం ద్వారా రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో ప్రధా నంగా గుండె జబ్బులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే ఇటువంటి ఫీజులు తీసుకోకుండా ఉచితంగా గుండెకు సంబంధించిన పరీక్షలను అక్కడికక్కడే రోగులకు నిర్వహించారు. ఐకాన్ ఆసుపత్రి నుంచి వచ్చిన డాక్టర్ నారాయణ రాజు గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. షుగర్ వ్యాధి, బిపి గుండె సంబంధిత వ్యాధులకు ఈ వైద్య శిబిరంలో వైద్య సేవలు అందించారు. ఈ శిబిరానికి 150 మందికి పైగా రోగులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక మెడికల్ షాప్ ఆధ్వర్యంలో సలాదుల నాగేశ్వరరావు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది స్థానికులు కపిలేశ్వర రావు, ఎంపీటీసీ సభ్యులు, యువకులు సహాయ సహకారాలు అందించారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడులు...



నక్కపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

మండలంలోని సీతంపాలెం శివారులో పేకాట ఆడుతున్న శిబిరం పైన మంగళవారం సాయంత్రం పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్ఐ శిరీష ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించగా నలుగురు వ్యక్తు లను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టి వారి వద్ద రూ.81 వేల నగదు స్వాధీన పరుచుకొని నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.



తహశీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితాల పరిశీలన విషయంలో రాజకీయ పార్టీలతో సమావేశమైన ఏఈఆర్ఓ అంబేద్కర్ తనతోపాటు నియోజకవర్గానికి చెందిన తహశీల్దార్‌తో పాల్గొన్న దృశ్యం... (నక్కపల్లి, ప్రభాతవార్త)

## గొలుగొండ తహశీల్దార్‌కు ఘనంగా సత్కారం

### సుందరంగా కార్యాలయం - కలెక్టర్ ద్వారా ప్రశంసలు అందుకున్న సందర్భం



గొలుగొండ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా గొలుగొండ తహశీల్దార్ గారా ఆనంద్‌కు ఘనంగా సత్కారం జరిగింది. మంగళవారం దళిత సేవ పరిరక్షణ (డి.యస్.పి) జిల్లా అధ్యక్షులు యాదగిరి దాసు, దళిత కులాల సంక్షేమ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు చిట్ల చలపతి ఆధ్వర్యంలో గొలుగొండ మండలం తహశీల్దార్ గారా ఆనంద్‌కి సన్మానం చేశారు. స్థానిక సర్పంచ్ కసిపల్లి అప్పారావు (బుజ్జి), జిల్లా విజిలెన్స్ ఎండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యంఏ రాజు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత తదితరులు హాజరై తహశీల్దార్‌కు ఘనంగా సన్మానం చేసి మెమెంటో అందించారు. జిల్లాలోనే అత్యంత సుందరంగా తహశీల్దార్ కార్యాలయాన్ని నవీకరించడం, జిల్లా కలెక్టర్‌తో ప్రశంసలు పొందడమే దీనికి ముఖ్య కారణం అని అన్నారు. ప్రభుత్వం నిధులు ఇచ్చినా చిత్తశుద్ధితో పని పూర్తి చేసే అధికారులు, నాయకులను గౌరవిస్తామన్నారు. డిఎస్‌పి సంఘం నర్సీపట్నం నాయకులు అల్లంపల్లి సతీష్ కుమార్, తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలు గాలికొదిలేసిన వార్డెన్లకు వత్తాసు పలుకుతున్న ప్రజాప్రతినిధులు

### ప్రజా ప్రతినిధులపై అసహనం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

గూడెంకొత్తవీధి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త



విధుల పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడమే కాకుండగా రెండు రోజులు కాలకృత్యాలు తీర్చుకునేందుకు విద్యార్థినులను ఊటగెడ్డకు పంపించిన రింతాడ ఆశ్రమ పాఠశాల వార్డెన్ సుర్ల సునీతపై ఎటువంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోవద్దని జీకేవీధి ఎంపీపీ బోయిన కుమారి డీడీ కొండలరావుని కోరడంపై తల్లిదండ్రులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే రింతాడ ఆశ్రమ పాఠశాలలో రక్షిత మంచి నీటి పథకం పనిచేయకపోవడంతో ప్రత్యామ్నయంగా ట్యాంకర్లతో నీరును విద్యార్థినులకు సరఫరా చేయాల్సిన వార్డెన్ సుర్ల సునీత అత్యంత బాధ్యతారాహిత్యంగా ఆడ పిల్లలను పాఠశాల నుంచి సుమారు కిలోమీటరు దూరంలోనున్న ఊటగెడ్డకు పంపించి నీళ్లు తెచ్చుకోమని ఉచిత సలహా ఇచ్చింది. ఆది, సోమవారాలు విద్యార్థినులు ఊటగెడ్డ వద్దకు ఉదయాన్నే వెళ్లి బకెట్లతో నీళ్లు తెచ్చుకుని కాలకృత్యాలు తీర్చుకున్నారు. కొంత మంది విద్యార్థిలు గెడ్డ వద్దనే స్నానాలు చేసి పాఠశాలకు వచ్చారు. ఈవిషయాన్ని పత్రికలు వెలుగులోకి తీసుకొని రావడంతో సోమవారం డీడీ కొండలరావును విచారణ చేపట్టి నివేదిక అందజేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. డీడీ కొండలరావు ఆశ్రమ పాఠశాలకు వస్తున్నారని తెలుసుకున్న జీకేవీధి ఎంపీపీ మరికొంత మంది వైసీపీ నాయకులు ఉదయం నుంచి పాఠశాలకు చేరుకుని ఆయన కోసం నిరీక్షించారు, మధ్యాహ్నం విచారణకు వచ్చిన డీడీకి సునీత అరకు ఎంపీ మాదవి బందువని భావించి ఎంపీపీ, వైసీపీ ఆయనకు విజ్ఞప్తి చేశారు.డీడీ విచారణ చేస్తున్న సమయంలోనూ ఎంపీపీ, వైసీపీ నాయకులు ఆయన వెంటనే పాఠశాల ఆవరణలో ఉండిపోయారు. డీడీ విచారణ సమయంలో ఎంపీపీ, వైసీపీ నాయులు అక్కడ ఉండాల్సిన అవసరం లేదు. అయితే వార్డెన్‌పై డీడీ ఆగ్రహం వ్యక్తం చేస్తారోననే భయంతో విచారణ పూర్తి అయ్యే వరకు అక్కడే ఉండిపోయారు. డీడి విచారణ సమయంలో వైసీపీ నాయకులు, ఎంపీపీ పాఠశాల ఆవరణలో ఎందుకు ఉన్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఆదివాసీ విద్యార్థినులపై బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన వార్డెన్లపై చర్యలు తీసుకోకుండ అడ్డుపడుతున్న వైసీపీ నాయకులపై తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయితే విచారణ నివేదిక కలెక్టర్కి అందజేయడం నా బాధ్యతని, క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం, తీసుకోకపోవడం తన పరిధిలోలేదని డీడి కొండలరావు తెలిపారు. ఏదేమైనా గిరిజన విద్యార్థుల అన్యాయాలపై పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోకుండా ప్రజా ప్రతినిధులు బాధ్యత రహితంగా వ్యవహరించిన వారికి వత్తాసు పలకడం చర్చనీయమైంది.

## కోన రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా అన్న సమారాధన



గాజువాక, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

జీవీఎంసీ 86వ వార్డులో శాత వాహన నగర్, రోడ్ నెం.3లో వినాయక చవితి సందర్భంగా చవితి మంటపం ఏర్పాటు చేశారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా గాజువాక నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి, పాల్గొన్నారు. మంటపానికి కోన రమేష్ దంపతులు విగ్రహ దాత, మంగళవారం జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమం విరాళం ఇచ్చారు. స్థానికులు, ఉత్సవ కమిటీ దంపతులను ఆశీర్వదించారు. 2500 మందికి ఈ అన్న ప్రసాదాన్ని స్వీకరించారు అని కమిటీ సభ్యులు తెలిపారు. విశాఖ జిల్లా వైఎస్సార్సీపీ వైస్ ప్రెసిడెంట్ దామా సుబ్బారావు, గాజువాక నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఇన్‌చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పేద మహిళలకు కుట్టు మిషిన్ల పంపిణీ

గాజువాక, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త




పేద వర్గాలను గుర్తించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు నందించడం అభినందనీయమని 72వ వార్డు కార్పొరేటర్ ఏజె స్టాలిన్ అన్నారు. మహిళలు స్వయం సమృద్ధి దిశగా రాణించాలని సూచించారు. గాజువాక శ్రీనగర్‌లోని సీఎల్సీ చర్చిలో సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల పేద మహిళలకు కుట్టు మిషిన్లను పంపిణీ చేశారు. సంస్థ ఛైర్మెన్ బిషప్ మొహంతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్టాలిన్ మాట్లా డుతూ పేదలకు బాసటగా నిలుస్తోన్న సంస్థను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీవర్స్ అసోసియేషన్ నాయకులు పప్పు రాజారావు, ఆల్ఫ్రెడ్ మొహంతి, మెర్సీ మొహంతి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టను వ్యతిరేకిస్తూ చేతులకు సంకెళ్లు మోకాళ్లపై కూర్చొని నిరసన

### పల్లా నిరసన దీక్షకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు

గాజువాక, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



వ్యవస్థలను అడ్డం పెట్టుకొని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని కుట్ర పూర్వకంగా జైల్లో పెట్టిన జగన్మోహన్ రెడ్డికి జ్ఞానోదయం కలిగే వరకు రాష్ట్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ నిరసనలతో కనువిప్పు కలిగిస్తారని గాజువాక మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంటరీ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాత గాజువాక దీక్షా శిబిరం వద్ద చేతులకు సంకెళ్లు (బేడీలు వేసుకుని) వేసుకొని మోకాలుపై కూర్చొని, మోకాళ్లపై కూర్చుని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ తీరుని ఖండించారు. చంద్రబాబు నాయుడు ప్రభంజనంలో జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వైసిపి పార్టీ కొట్టుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వరపు రామారావు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అరెస్టుతో ప్రజాస్వామ్యం ఉనికి కోల్పోయింది అన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోవు ప్రభుత్వాల్లో అధికారులను ముఖ్యమంత్రులు మంత్రులు జైలు గోడల మధ్య బంధీగా ఉంచవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక తెదేపా సమన్వయ కర్త ప్రసాదుల శ్రీను, కార్పొరేటర్లు బోండా జగన్, పల్లా శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పుచ్చ విజయకుమార్, మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో నేడు ఎపిఇపిడిసిఎల్ కేంద్రం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన

గాజువాక, సెప్టెంబర్ 26,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజలపై విద్యుత్ చార్జీల భారాలకు వ్యతిరేకంగా నేడు (27న) విశాఖ నగరం సీతమ్మధారలో గల ఎపిఇపిడిసిఎల్ కేంద్రం వద్ద వామపక్ష పార్టీలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్ర మానికి నాంది పలుకుతూ మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు పిలుపు నిచ్చారు. గాజువాక నియోజకవర్గ సిపిఐ సమావేశం పెదగంట్యాడ సిపిఐ పోతిన సన్యాసిరావు భవనంలో ఎంఎస్ అప్పారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పైడిరాజు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు చార్జీలు ఏడు సార్లు పెంచి, ప్రజలపై రూ.50 వేల కోట్ల భారం వేశారని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోపిడీ చేస్తున్నారని చండిఘర్, రాజస్థాన్ రాష్ట్రాల్లో స్మార్టు మీటర్ ధర రూ.7900 లోపు ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో వారి అనుయాయులకు మేలు చేకూర్చేవిదంగా రూ.32000లకు ఒప్పందం చేసుకున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో కసిరెడ్డి సత్యనారాయణ, యేల్లేటి శ్రీనివాసరావు, జి.ఆనంద్, కె.అచ్యుతరావు, తాండ్ర కనకరాజు పల్లెటి పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాలకన్నా... అన్నదానం మిన్న



గాజువాక, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 62వ వార్డు పరిధిలో గల ప్రకాష్ నగర్‌లో యంగ్ స్టార్ యూత్ నిర్వహిస్తున్న వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా మంగళవారం స్థానిక వైకాపా నాయకులు సూరాడ అనుదీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నిదానాలకన్నా అన్నదానం మిన్న అని ఉత్సవ నిర్వాహకులు అనవసరమైన ఖర్చులు పెట్టకుండా ఇలాంటి అన్నసమారాధనలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులతో పాటు స్థానిక నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అమరావతి ఓ ఆర్థిక అగాథం

7వ పేజీ తరువాయి..

### పోలవరంలో మరో కీలక ఘట్టం

పోలవరంలో మరో కీలక ఘట్టం పూర్తియిందని జలాశయాన్ని ఎడమకాలువతో అనుసంధానం చేసే సొరంగం పూర్తియినట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. 919మీటర్ల పొడవు 18మీటర్ల వ్యాసార్థం 20వేల క్యూసెక్కుల సామర్థ్యంతో తవ్వకం పూర్తియిందని అన్నారు.

### దేశంలో 4.43లోల ఓడీఎఫ్ ప్లస్ గ్రామాలు

ప్రభుత్వ లెక్కల ప్రకారం దేశంలో 4.43లక్షల గ్రామాలు ఓడీఎఫ్ (బహిరంగ మలవిసర్జన రహిత) గ్రామాలుగా ప్రకటించినట్లు తెలిపారు. స్వచ్ఛభారత మిషన్-గ్రామీణ్ 2024-25 లక్ష్యం చేరుకోవడానికి ఇదో కీలక మైలురాయి అని అన్నారు. స్వచ్ఛత ప్రచారంలో పాల్గొంటున్న ప్రజల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని అన్నారు. పరిశుభ్రమైన పర్యావరణంతో దేహం మనస్సు ఆరోగ్యకరంగా ఉంటాయని అనా ర్రు. పరిశుభ్రత పాటిస్తే రోగాలు దరిచేరవు అలాగే నీరు ఆహారం కలుషితం కాదని అన్నారు. స్వచ్ఛమైన పర్యవరణం అంటే ఆరోగ్యకరమైన జీవనశైలి అని ఆయన అన్నారు.

# జగనన్న కాలనీలు వేగవంతం చేయాలి

7వ పేజీ తరువాయి..

చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక స్టీల్ సిమెంట్ లను లేఅవుట్లకు ఎప్పటికప్పుడు సరఫరా చేసేలా చూడాలని సకాలంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఐరిష్ అప్లోడ్ కావడంలేదని క్షేత్ర స్థాయి ఇంజనీర్లు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పరిష్కరించాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. నిర్మాణాలు పూర్తి చేసిన ఇండ్లకు కరెంట్ అందించాలని ఆ వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ఈపిడిసిఎల్ ఎస్ఈని ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫరా అధికారులు కాలనీల్లో మంచినీటి కుళాయి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. లేబర్ సమస్య లేకుండా చూడాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. సోక్ పిట్స్ నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. కాలనీ ముఖ ద్వారా ఆర్చ్ ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. స్టేజ్ అప్డేట్ ఆన్లైన్ లో ఎప్పటి కప్పుడు నమోదు చేయాలని చెప్పారు. జీవీఎంసీలో మిగిలిపోయిన ఇండ్ల పనులు పూర్తి చేయాలని ఆయన తెలియజేశారు. క్షేత్రస్థా యి లో ఇంజనీరింగ్ అధికారులు సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకొని ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్లైన్ అప్డేట్ చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఇంజనీరింగ్ అధికారులు పూర్తి స్థాయిలో సహకరించి పనిచేయాలన్నారు. ఈ వెబెక్స్ సమావేశంలో హౌసింగ్ పిడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### రేపు పెదగంట్యాడ మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం

7వ పేజీ తరువాయి..

ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం పెందగంట్యాడ మండలంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లికార్జున ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం ఉదయం 10గంటల నుంచి పెదగంట్యాడ ఫైర్ స్టేషన్ వెనుక పివా కమ్యూనిటీ హాల్ నందు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ప్రతి సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నారు. ప్రజలకు మరింత చేరువ చేయా లనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాటు చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా హెచ్ఓడీలు, జీవీఎంసీ అధికారులు, మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది తప్పకుండా హాజరుకావాలని ఆదేశించారు. పెదగంట్యాడ మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలని కోరారు.

# సమాజాభివృద్ధికి మీడియా ప్రోత్సాహం అవసరం

7వ పేజీ తరువాయి..

జరిగిన అభివృద్ధిని ఫలితాలను కూడా ప్రజలకు తెలియజేయాలన్నారు. పోలీసు సూపరిండెంట్ కె వి మురళీకృష్ణ మాట్లాడుతూ మీడియా వారు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతంగా అలవర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తమ విధి నిర్వహణలో టీవీలో పత్రికలతో పాటు సామాజిక మాధ్యమాలలో వచ్చిన వార్తలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. పాత్రికేయులకు ముఖ్యంగా అన్ని రంగాలలో విషయ పరిజ్ఞానం అవసరమన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు మాట్లాడుతూ పత్రికా టీవీ విలేకరులు, ఫోటో జర్నలిస్టులను పత్రికా యాజమాన్యంతో పోల్చి చూడకూడదన్నారు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడం లో ప్రజా ప్రతినిధులు అధికారులు సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలన్నారు. మీడియా ప్రతినిధులు యాజమాన్యానికి లోబడి పని చేయాల్సిరానని. ఏజేయు ఉపాధ్యక్షులు డి సోమసుందర్రావు మాట్లాడుతూ విలేకరుల హక్కులు పరిరక్షించేందుకు సంక్షేమం కొరకు జర్నలిస్టు యూనియన్లు త్రికరణ శుద్ధిగా పనిచేస్తున్నాయన్నారు. అక్టోబర్ 2వ తేదీన ఏపీ జర్నలిస్ట్ డే పాటించాలని పిలుపు నిచ్చిందన్నారు. సామాజిక మాధ్యమాలు వచ్చిన తరువాత వార్తల స్వరూప స్వభావాలు పూర్తిగా మారిపోయా యన్నారు. జర్నలిస్టుల వార్తలకు ప్రముఖ పత్రికలో స్థలాభావం చిన్న పత్రికలకు ఎక్కువ సర్క్యులేషన్ లేకపోవడంతో వారు సామాజిక మాధ్యమాన్ని ఆశ్రయించక తప్పడం లేదన్నారు. విలేకరులకు విషయ పరిజ్ఞానం విమర్శ దార్శనికత ముఖ్యమన్నారు. పత్రికలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు యాజమాన్యాలు ప్రకటనల పత్రిక లుగా ఆమారడం మనం చూస్తున్నామన్నారు. ప్రభుత్వాలు పాత్రికేయుల సంక్షేమానికి ఇళ్లస్థలాలు నిర్బంధాలు పెట్టడం సరికాదని దీనిపై ప్రభుత్వాలు దృష్టి సారించాలన్నారు. పాత్రికేయులకు సంక్షేమ కార్యక్రమాలు ఉన్నా ఆచరణ కరువైందన్నారు పాత్రికేయుల హక్కుల పరిరక్షణకు పరిశీలనకు సంఘం ఏర్పాటు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో దాడి విద్యాసంస్థల అధినేత దాడి రత్నాకర్ రా ష్ట్ర సాంస్కృతిక కళల కమిషన్ క్రియేటివ్ చైర్మన్ ఎల్ జోగినాయుడు ప్రముఖ సంఘ సేవకులు ముత్యాల రాజేష్, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీశ్వరరావు ఎంపీ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఏఎం సామ్య రాష్ట్ర అధ్యక్షులు నల్లి ధర్మారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల రాజులు, ఏపీ ఈఎంజేఏ రాష్ట్ర కార్యదర్శి చింత కిషోర్ ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు సిహెచ్ బి ఎల్ స్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి పి జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నిన్నటి వరకు కోర్టులు...ఇప్పుడేమో కాగ్...

7వ పేజీ తరువాయి..

వ్యవస్థను క్రమాపణ చెపాలని అంటు డిమాండ్ చేస్తోరేమో.. అంధుల కలలరాజధానిఅమరావతిని జగన్మోహనరెడ్డి ఎంత నాశనం చేసారో....ఎంత కక్షసాధింపుతో వ్యవహరించారో అనడానికి..ఈ కాగ్ నివేదికే నిలువుటద్దం.. 2019 తర్వాత జరిగిన అక్రమాల నిర్ధయాలను ఒక్కొక్కటిగా

### ప్రజలముందు పెట్టింది కాగ్ నివేదిక....

రాజధాని నిర్మాణానికి సాయం చేయాలనికేంద్రాన్ని వైకాపా ప్రభుత్వం ఒక్కసారి కూడా అడగలేదంటే జగన్మోహనరెడ్డి మనసులోఎంత విషంఉందో అర్ధమవుతుందన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం 2019లో పంపిన డిపిఆర్ లలో కొన్నిసవరణలు చేసిపంపమంటే...తిరిగ్గా 2022 జూన్ లో స్ందించింది.. కేవలం వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రాజధాని నిర్మాణానికి కేంద్రం నుంచి తదుపరి సాయం అందలేదని కాగ్ చెప్పింది. రాజధానికి భూ సమీకరణలో స్వచ్ఛందంగా భూములిచ్చిన రైతులకు జరిగిన నష్టాన్ని అన్యాయాన్ని కాగ్ తెలిపింది. కూర్చున్న కొమ్మనే నరుకున్నట్టుందంగా...ముఖ్యంగా తొలి సమీక్షలోనే ప్రజావేదికహాల్ ను అదేవేదికపై ఉండి..ప్రజా వేదిక అక్రమ కట్టడమనే ముద్రవేసి తెల్లికూల్చి వేయించారు....ప్రజా వేఖ కూల్చేయడంవల్ల పడకొండుకోట్ల ప్రజా ధన వృధా రాజ్యాంగ ఉల్లంఘనే కాగ్ తెలిపింది. జగన్మోహనరెడ్డి గారు అధికారంలోకి వచ్చాక రాజధాని పనులను నిలిపివేయడంతో ...అప్పటికే అక్కడ మౌలిక వసతులపై ఖర్చుపెట్టిన వేలకోట్లరూపాయ వృధా అయినట్లు కాగ్ తెలిపింది. జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చాక రాజధాని పనుల్నినిలిపివేయటంతో...అప్పటికేఅక్కడ మౌళికవసతుల పై ఖర్చుపెట్టిన వేల కోట్ల రూపాయలు వృథా అయినట్లు కాగ్ తెలిపింది. రాజధానిని జాతీయ రహదరి-16తో కనకదుర్గ వారధివద్ద అనుసంధానించేందుకు తలపెట్టిన సీడ్ యాక్సెస్ రోడ్డు అసంపూర్తిగామిగిలింది. మొత్తం 21.34కి.మీ.రహదారిలో 14.47కిమీలేపూర్తి చేశారు.కృష్ణానదిపై రూ॥1,387 కోట్లతో తలపెట్టిన ఐకానిక్ బ్రిడ్జిని నిలిపివేశారు.దానిపై అప్పటికేడిజైన్లు, డ్రాయింగ్లకోసం ఖర్చుపెట్టిన రూ.2.22 కోట్లువృధా అయ్యింది. అమరావతిలోని శాఖమూరు పార్కుకు రూ.1.86 కోట్లతోఅంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టారు. ప్రాజెక్టు నిలిపివేయడంతో అవన్నీ వృథాగా మారాయి. అమరావతి పరిపాలన నగరంలో నిర్మాణంలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అఖిలభారత సర్వీసుల అధికారులనివాస గృహలకుఖర్చిపెదన అక్కడ రూ.1,505కి22కోట్లు వెచ్చించి చేపటిన నిర్మాణాలు వృథాగా మారాయి. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి శతజయంతుత్సవాల్నిపురస్కరించుకుని తెలుగుదేశం ప్రభుత్వం తలపెట్టిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహంతో పాటువిజ్ఞానవనం నిర్మాణానికి రూ.44.61 కోట్లుఖర్చుచేశారు... పనులనునిలిపివేయడంతో అమొత్తం వృధా అయ్యింది . వైకాపాప్రభుత్వం రాజధాని పనులనునిలిపివేయడంతో..భూగర్భలైన్లవద్దవిద్యుత్ న ఆర్డీఎ రద్దుచేసుకుంది.400 కెవి లైన్లుదాని మళ్లించేందుకు రూ.394.60కోట్లతో ట్రాన్స్కో ఒకసంస్థకు కాంట్రాక్టు అప్పగించింది.ఇప్పటివరకురూ.60కోట్లు ఖర్చయ్యింది. ఆ ఖర్చు వృథాగానేమిగిలింది.ఈ విధంగా అన్నివిధాలుగా ఆంధ్రప్రదేశ్ ఆడ్రస్ ను నిర్ధయాలతో రాష్ట్రాన్ని సర్వనాశనంచేసి, ప్రజల జీవితాల్నిదుర్భ ర్రరం చేస్తూ..ప్రతిపక్షాలు గొంతెత్తితే అరెస్టులు, కేసులతో పేరుతోగొంతునొక్కేస్తూ వస్తున్నారు. ..మీరాజకీయ కక్ష సాధింపుకోసం రాష్ట్రాన్నిఇప్పటికేఅప్పులపాలుచేశారు... మీకు కోర్టులుచెప్పినా వినరు...కాగ్ చెప్పినా వినరు...ఎవరున్యాయస్థానం చెప్పినావినరు...కానీ 2024లో మాత్రం ప్రజలు ఇచ్చిన తీర్పుకుమీప్రభుత్వం పతనమైందనే వ్యా ఖ్యా వినకతప్పదన్నిగ్రహించండి జగన్మోహనరెడ్డిగారు...అని ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.

### శాసనసభలో బీసీ కుల గణన బిల్లు ప్రవేశపెట్టడంతో

## హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర నగరాల కార్పొరేషన్ చైర్పర్సన్ పిళ్ళా సుజాత సత్యనారాయణ



పీఎం పాలెం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

గత ప్రభుత్వం మా నగరాలు సామాజిక వర్గం ప్రజలు రాష్ట్రం మొత్తం మీద రెండు లక్షల పైగా ఉన్న జనాభాను కేవలం 50 వేల మంది మాత్రమే చూపించి మాకు అందవలసిన నిధులు, సంక్షేమ పథకాల కోత విధించి మా సామాజిక వర్గానికి చాలావరకు అన్యాయం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గతంలో నేను అనేకసార్లు బీసీ కుల గణన చేసి మా నగరాలు సామాజిక వర్గానికి న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, బీసీ సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణకి, ప్రభుత్వ పెద్దల దృష్టికి, ఉత్తరాంధ్ర పర్యటన వచ్చిన బీసీ కమిషన్ కి విజ్ఞప్తి చేయగా అందుకు అనుగుణంగా వెనకబడిన కులాలకు కులగణన అంశాన్ని శాసనసభలో ప్రవేశపెట్టడంపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి సీఎం వైఎస్.జగన్ మోహన్ రెడ్డికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణకి నగరాలు కార్పొరేషన్ తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : ఏఐటీయూసీ



యలమంచిలి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అనకాపల్లి జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాస్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం మెయిన్ రోడ్డు పై మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుదాస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారాని రాష్ట్ర సంఘం ఈ నెల 21 నుండి 27 వరకు వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలపై పిలుపునిచ్చిందని అందులో భాగంగానే యలమంచిలిలో కార్మికులు మానవహారం, నిరసన కార్యక్రమం నిర్వహించామని, మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, కాంట్రాక్ట్ కార్మికుల అందర్నీ పర్మినెంట్ చేయ్యాలని, కనీస వేతనం 26000 ఇవ్వాలని, పర్మినెంట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై.నూకరాజు, సిహెచ్ వెంకటరమణ, డి.మహేష్, ఈ చంద్రరావు, జె వెంకటరమణ, ఎం.నాగరాజు, కె.నరసింహమూర్తి, అదిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన స్థలాన్ని శుభ్రపరచిన మున్సిపల్ అధికారులు




యలమంచిలి, సెప్టెంబర్ 26,ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో పదో వార్డులో మంగళవారం మున్సిపల్ అధికారులు క్లబ్ రోడ్డు మార్గంలో ఉన్న ఆక్రమణకు గురైన స్థలంలో మట్టి దిబ్బలు పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేశారు. మున్సిపల్ కమిషనర్ కొండలరావు ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఎన్ఆర్ఇజిఎస్ వేతన దారులకు పని కల్పించండి

### తొలగించబడిన జాబ్ కార్డులు పరిశీలించి నివేదిక అందించండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, సెప్టెంబర్26, ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కింద తొలగించిన జాబ్ కార్డులను పునః పరిశీలించి తొలగింపుకు కారణాలతో సహా పూర్తి నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎంపిడిఓలను ఆదేశించారు. అదేవిధంగా వేతనదారులకు పని కల్పించాలని ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గత మూడు సమావేశాల నుండి చెప్తున్నప్పటికీ సరిగా స్పందించని పోవటం పట్ల ఎన్ఆర్ఇజిఎస్ లో పని చేస్తున్న క్షేత్ర స్థాయి సిబ్బంది పనితీరుపై కలెక్టర్ అసహనం వ్యక్త పరిచారు. అక్టోబర్ పదవ తేదీలోగా నివేదికలు అందించాలని, పని తీరు మెరుగు పడకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొత్త పనులకు అంచనాలు తయారు చేసి ప్రతిపాదిస్తే పనులు మంజూరు చేస్తామని చెప్పారు. పాఠశాల విద్యార్థుల డ్రాప్ అవుట్స్ వివరాలు సమర్పించాలని మండల విద్యా శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. పదవ తరగతి ఫెయిల్ అన విద్యార్థులను తప్పనిసరిగా పాఠశాలలో తిరిగి ప్రవేశ పెట్టాలని లేదా ఓపెన్ స్కూల్ లో ప్రవేశ పెట్టాలని ఆదేశించారు. అదే విధంగా ఏయే తరగతుల విద్యార్థులు ఎంతమంది బడి బయట ఉన్నదీ వివరాలు నివేదిక రూపంలో అందజేయాలన్నారు. భవనాలు లేని పాఠశాలలు, విద్యా వాలంటీర్ల అవసరం గుర్తించి వివరాలు అందజేయాలని ఎంఈఓలను ఆదేశించారు. అదేవిధంగా డిజిటల్ తరగతుల ఎక్విప్మెంట్ వెంటనే ఇన్స్టాల్ చేయాలని ఆదేశించారు. లేట్ బర్త్ రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఆమోదించిన జాబితాను ఆయా మండలాలకు పంపించినప్పటికీ సంబంధిత పంచాయితీ కార్యదర్శులు బర్త్ సర్టిఫికెట్లను జారీ చేయటంలో తాత్సారం వహించటం పట్ల ఆగ్రహం వ్యక్త పరిచిన కలెక్టర్ సంబంధిత కార్యదర్శి సంతకం చేసినట్లు ఎంపిడిఓలు ధృవీకరించి సర్టిఫికెట్లను పంపిణీ చేయాలని ఆదేశించారు. పంచాయితీ కార్యదర్శులను రేషనలైజ్ చేయాల్సిందిగా డిపిఒను ఆదేశించారు. వారి హాజరును పర్యవేక్షించాలని డిఎల్డిఓ శాంతకుమారిని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎల్డిఓ శాంతకుమారిని, డిడిఓ పి.వి. వీవ మేనేజర్ నరేష్, గ్రామ వార్డు సచివాలయాల జిల్లా మేనేజర్ సునీల్, మండలాల నుండి, మండల అభివృద్ధి అధికారులు, ఎం.ఇ.ఒలు, ఏపిఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## భారీగా గంజాయి పట్టివేత

### 14 వందల కిలోల గంజాయి స్వాధీనం.. ఇద్దరు వ్యక్తులు అరెస్టు .. బొలెరో వాహనం సీజ్.. చింతపల్లి అడిషనల్ ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ వెల్లడి..



పాడేరు,సెప్టెంబర్26,ప్రభాతవార్త

అల్లూరి జిల్లాలోని చింతపల్లి మండలం అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో నిమ్మ పాడు గ్రామ శివార్లలో మంగళవారం వేకువ జామున బొలెరో వాహనంలో భారీగా రవాణా చేస్తున్న గంజాయిని పోలీసులు నిఘా వేసి పట్టుకున్నారు. గంజాయి రవాణాపై ముందస్తు సమాచారం అందుకున్న అన్నవరం ఎస్సై ఎన్ వి.రమణ, సిబ్బంది మాటు వేసి సుమారు 1400 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చింతపల్లి అడిషనల్ ఎస్పీ.ప్రతాప్ శివ కిషోర్ మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ గంజాయి రవాణాలో పట్టుబడిన చింతపల్లి మండలం రాళ్లగడ్డ గ్రామస్థుడు సిందేరి చిన్నయ్య భీమసింగి గ్రామస్థుడు కూడా ప్రసాద్ లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు వీరి నుంచి లక్ష రూపాయల నగదు రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు అలాగే గంజాయి రవాణా చేస్తున్న బొలెరో వాహనాన్ని సీజ్ చేశామని తెలిపారు. బస్తాలతో ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు ఈ గంజాయి విలువ సుమారు మూడు కోట్లు ఉంటుందని తెలిపారు. అందిన సమాచారం మేరకు మాటు వేసి భారీగా తరలిస్తున్న గంజాయిని పట్టుకున్న చింతపల్లి అన్నవరం ఎస్ పోలీస్ అధికారులను సిబ్బందిని అడిషనల్ ఎస్పీ అభినందించారు.

## పాడేరు అంబేద్కర్ జంక్షన్ వద్ద భారీ అన్నసమారాధన



పాడేరు,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త

వినాయక ఉత్సవాల్లో పాడేరు శ్రీ సిద్ధివినాయక కమిటీ నిర్వాహకులు మంగళవారం అంబేద్కర్ జంక్షన్ వద్ద భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. స్వామి వారి అన్న ప్రసాదం స్వీకరించడానికి పాడేరు పట్టణంలో ఉన్న వేలాది మంది భక్తులు హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# ఫార్మా కోరి ఆర్గానిక్స్ పరిశ్రమలో ప్రమాదం

7వ పేజీ తరువాయి..

సత్యనారాయణ సిఐ ఈశ్వరరావు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కోరి ఆర్గానిక్ పరిశ్రమలో ఇప్పటికే పలుమార్లు ప్రమాదాలు చోటు చేసుకున్నా విషయంలో సరైన భద్రతా చర్యలు చేపట్టపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతూ ఉంటున్నాయని పలు కార్మిక సంఘాలు అంటున్నాయి. కాగా ప్రమాదంలో మృతి చెందిన రాజారావు కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలని ఫార్మాసిటీ వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్ గౌరవాధ్యక్షులు గనిశెట్టి యూనియన్ గౌరవాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఫార్మా పరిశ్రమల్లో మరో మారు భద్రతా ప్రొటోకాల్ కనిపిస్తున్నాయని వీటిపై కఠిన చర్యలు తీసుకుంటేనే కార్మికుల ప్రాణాలకు విలువ ఉంటుందని పలు కార్మిక సంఘాలు నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# శ్రీసంపత్ వినాయగర్ వీర గణపతిగా దర్శనం

7వ పేజీ తరువాయి..

నుంచి 12గంటల వరకు అభిషేకం జరిగిన తేని వారికి సర్వదర్శనం ఉదయం ఆరుగంటల నుంచి 12గంటల వరకు కలదు, కార్యక్రమంలో ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ టి ఆర్ పోసీ వ్యవస్థాపక ధర్మకర్త వ్యవస్థాపక కుటుంబ సభ్యులు, దేవాలయం అర్చకులు పి మోహన్స్వామి సిబ్బంది, వేదపండితులు, నాదస్వర కళాకారులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉన్న సెక్షన్లను తనిఖీ చేసిన ఎస్పీ తుహిన్ సిన్హా

### బాగా పనిచేసిన వారికి అభినందనలు



పాడేరు,సెప్టెంబర్ 26, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉన్న అన్ని సెక్షన్లను మంగళవారం తనిఖీలు నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రతి సెక్షన్ను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఎస్పీ చేశారు. కార్యాలయంలో బాగా పనిచేస్తున్న వారిని అభినందిస్తూ సర్టిఫికెట్, నగదు అందజేసి ఎస్పీ ప్రోత్సహించారు. అదేవిధంగా పోలీస్ విభాగంలో పనిచేస్తున్న ప్రత్యేకమైన విభాగాలైన స్పెషల్ బ్రాంచ్, డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డు బ్యూరో, ఐ.టికోర్ టీం, కమ్యూనికేషన్, ఎన్డిపిఎస్ సెల్ లో మంచిగా పనిచేసినటువంటి వారికి అభినందిస్తూ సర్టిఫికెట్, నగదుతో ప్రోత్సహించడం జరిగింది. సిబ్బందితో మాట్లాడి వారియొక్క సాధకబాధలు ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) పి.అనిల్ కుమార్, డిస్ట్రిక్ట్ స్పెషల్ బ్రాంచ్ సిఐ ఎల్.హిమగిరి పాల్గొన్నారు.

## వారణాసికి రైలు నడపాలి

7వ పేజీ తరువాయి..

ఆదివారాల్లో అప్ట్రైన్లు. మంగళవారం, శుక్రవారం డౌన్ ట్రస్తుంటాయి. అతిత్వరలో రైళ్లు ప్రారంభించ చబోతున్నారు. దసరాలల్లా వస్తుందని ఆశిస్తున్నామ.డైలీనడిచేరైలుగా కూడ త్వరలో సాధించుకు టాము...రైల్వేజోన్గురించి కూడా పనువేగంతమవుతున్నాయి..కేంద్రప్రాధ్యాల్లో విశాఖ అగ్రస్థానంలో ఉంది.. గ్రోత్ హబ్గా నగర ఆధారితఅభివృద్ధి లక్ష్యంగా పెట్టుకున్నాము. నాలుగు నగరాల్లో విశాఖను ఒకటిగా ఎంపికచేసామని, ముబై, సూరత్,విశాఖ, వారణాసిని నగరాలు ఎంపికచేసామని జీవీఎల్ తెలిపారు. నీతి ఆయోగ్ దీనిపైకసరత్తు చేస్తు ంది. విజన్ విశాఖ 2023 పేరుతో అనేక సమావేశాలు చేశామన్నారు.పిఎం గతిశక్తికింద పోర్టుకు 24/7 కనెక్టవిటి ఉండాలి. కొత్త హైవేస్కుప్రతిపాదించాము.. ఆక్వా ఉత్పత్తు ఎగుమతు 70శాతం విశాఖనుంచే జరుగుతుందన్నారు. బ్లూ ఎకానమీ సాధనలోవిశాఖ ప్రధాన భూమిక పోషిసుందన్నారు. ఫార్మా సెక్టార్ అభివృద్ధికికూడా సమావేశం నిర్వహిసామన్నారు. నీతిఆయోగ్ద్వారా 2047 ప్లానింగ్లో విశాఖను అంతర్భాగం చేస్తామన్నారు. ఎస్సీవర్గీకరణ సమస్య సుప్రీంకోర్టులో పెండింగ్లోఉందని మాదిగ సామాజిక వర్గ ప్రతినిధుతో కేంద్ర మంత్ర నారాయణస్వామి కలిశారన్నారు. కోర్టుల నుంచి సముచి నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నామన్నారు.ఢిల్లీలో నేషనల్కమిషన్ఫోర్బ్యాక్ వర్డ్ క్లాసెస్ పబ్లిక్ హియరింగ్ జరిగిందన్నారు. నాలుగు కులాలకు సంబంధించిన ప్రతినిధులు కేంద్రసామాజిక న్యాయశాఖ మంత్రినికలిసి వినతులుఇచ్చారు.

### స్టీల్ప్లాంట్ అంశంపై హాట్ కామెంట్స్...

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఇప్పట్లో జరగదు..ఇదిప్రజలందరి అస్తి..పబ్లిక్ సెక్టార్రంగంలో కొనసాగించల్సిన్నా, లాభాల బాటలోకి తీసుకురావడం మా ప్రధాన కర్తవ్యం..స్టీల్ప్లాంట్ న క్రమంగా నడవడం దేశానికే అవసరం. ప్లాంటుకుభారీన ఓర్ బవేలి నుంచి ఇవ్వాలని నేనుఅడిగాను..ఎన్ఎండిసి నుంచి పూర్తిగా ముడిసరుకు రాకపోవడానికి మాన్సూన్ కారణం.ఎన్ఎండిసి3 రేక్స్ ఇవ్వడానికి అంగీకరించారు. పూర్తిస్థాయి సరఫరా చేయబోతున్నారు. బిదాస్ఓర్ విశాఖస్టీల్ప్లాంట్కి ఇవ్వకపోవడానికి బీజేపి ప్రభుత్వం కారణమా... పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నాము..మూడో బ్లాస్టఫర్నేస్ వాడుకో లేకపోవడంతో 5 మిలియన్టన్నులకు మించి ఉత్పత్తి జరగడం లేదని జీవీఎల్ నరసింహారావు పేర్కొన్నారు.

# కట్టిపడేస్తోన్న విశాఖ ఏజెన్సీ ప్రకృతి సోయగాలు



ప్రభాతవార్త, విశాఖపట్నం

చలికాలం... ప్రకృతి సోయగాలకు నిలయం... మరే కాలంలోనూ కనిపించని ప్రకృతి అందాలు ఒక్క శీతాకాలంలోనే కనువిందు చేస్తుంటాయి... జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకాలను అందిస్తుంటాయి... దట్టంగా అలుముకునే పొగమంచు, మన చుట్టూ, చేతికి అందేంత ఎత్తులో తేలియాడే మేఘాలు... చలికాలంలో మాత్రమే సొంతం... ప్రకృతి మధ్యలో నిల్చుంటే... దాని మజానే వేరు... వెన్నులో వణుకుపుట్టించేంతటి చలిని తట్టుకోవడానికి అవసరమైన దుస్తులను ధరించగలిగితేనే అందాలను ఆస్వాదించగలుగుతాం...

### స్వర్గంలా మారిన ఏజెన్సీ...

సూర్యుడి లేలేత కిరణాల వెచ్చదనాన్ని ఆస్వాదిస్తూ... మేఘాల మధ్య తిరుగాడటానికి ఏ పశ్చిమ కనుమలకో... లేదా ఊటీకో వెళ్లనక్కర్లేదు... మన విశాఖపట్నం జిల్లా ఏజెన్సీ ప్రాంతం చాలు.మన రాష్ట్రంలో విస్తరించిన తూర్పు కనుమలు సరికొత్త అందాలను పులకిపుమ్మకున్నాయి. ఏజెన్సీ స్వర్గధామంలా మారింది అంటే అతిశయోక్తి కాదు. ఇదివరకెప్పుడూ లేనంతగా కనివ్ర స్థాయిలో ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ఫలితంగా... దట్టమైన మేఘాలు, పొగమంచు విశాఖ ఏజెన్సీ పర్యత పంక్తులను ఆవరించుకున్నాయి.

### అరుకు, లంబసింగికి తోడుగా....

ఇది వరకు విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతం మొదట గుర్తుకొచ్చేది అరకులోయ... అరకును సందర్శించడానికి పర్యాటకులు పోటెత్తే వారు. క్రమంగా అక్కడి అందాలు కనుమరుగవుతున్నాయి. పట్టణీకరణ పెరిగింది. ఫలితంగా... ఇదివరకటి రోజులతో పోల్చుకుంటే... అరకు కొంత సహజ స్వరూపాన్ని కోల్పోయినట్టే కనిపిస్తోంది. ఇదే సమయంలో లంబసింగి వెలుగులోకి వచ్చింది. ఏపీలో అత్యంత కనిష్టస్థాయి ఉష్ణోగ్రత నమోదయ్యేది ఇక్కడే అయిదారేళ్లుగా చలికాలంలో లంబసింగిలో పర్యాటకుల తాకిడి పెరిగింది.

### వంజంగి హిల్ స్టేషన్...


ఇప్పుడు మరో కొత్త హిల్ స్టేషన్ పేరు మారుమోగుతోంది. అదే.. వంజంగి. లంబసింగి-అరుకులోయ మధ్యలో ఉంటుంది ఈ కొత్త పర్యాటకప్రాంతం. పాడేరుకు సమీపంలో ఉన్నటువంటి ఈ మండల కేంద్రం ప్రకృతి సోయగాలకు నిలయం. మండలకేంద్రం పాడేరు నుంచి ఆర కిలోమీటర్ల దూరం. విశాఖపట్నం నుంచి వంజంగి సర్గం వంద కిలోమీటర్ల దూరంలో ఉంది. కార్లు, బైక్స్ ద్వారా రాకపోకలు సాగించడానికి రోడ్డు అనువుగా ఉంటుంది. విశాఖ నుంచి మూడు గంటల్లో వంజంగికి చేరుకోవచ్చు. పాడేరుకు సమీపించిన తరువాత పొగమంచు వల్ల రోడ్డు సరిగ్గా కనిపించదు.

### 3,400 మీటర్ల ఎత్తులో....

సముద్రమట్టం నుంచి 3,400 మీటర్ల ఎత్తులో ఉంటుంది ఈ వంజంగి హిల్ స్టేషన్. సాధారణంగా హిల్ స్టేషన్లలో ఒకటి లేదా రెండు వ్యూ పాయింట్లు ఉంటుంటాయి. వంజంగిలో మాత్రం ఆయిదుకు పైగా వ్యూపాయింట్లు ఉన్నాయి. వంజంగి వ్యూపాయింట్, వంజంగి క్లౌడ్ హిల్ టాప్, వంజంగి సన్ వ్యూ, కొత్తవలస వ్యూపాయింట్, ట్రెక్కర్స్ వ్యూ పాయింట్స్ ద్వారా అక్కడి అందాలను చూడవచ్చు. క్లౌడ్స్ ఆఫ్ ఓషన్గా పిలుస్తుంటారు ఇక్కడకు వచ్చిన పర్యాటకులు.

### అరకు-లంబసింగి- వంజంగి టూరిస్ట్ సర్క్యూట్...

అరకులోయ నుంచి లంబసింగి మధ్య దూరం సుమారు 90 కిలోమీటర్లు... పాడేరు మీదుగా ఈ రోడ్డు సాగుతుంది. అదే పాడేరుకు ఆర కిలోమీటర్లు దూరంలో ఉండే వంజంగిని కలుపుకొని టూరిస్ట్ సర్క్యూట్గా రూపొందించడానికి ఏపీ పర్యాటక మ ంత్రిత్వ శాఖ సన్నాహాలు పూర్తి చేసింది. లంబసింగి నుంచి 47, అరకు నుంచి 50 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది వంజంగి. అందుకే ఈ మూడు ఒకే మార్గంలో ఉండటం వల్ల దీన్ని టూరిస్ట్ సర్క్యూట్గా అభివృద్ధి చేస్తోంది.



## మధురవాడ ఆస్పత్రికి విజిట్ చేసిన ఎన్‌క్యూఎఎస్ టీం



పీఎం పాలెం, సెప్టెంబర్ 26,ప్రభాతవార్త
మధురవాడ ఆస్పత్రికి ఎన్‌క్యూఎఎస్ టీం విజిట్ చేశారు. హాస్పటల్లో క్వాలిటీ ఏ న్సూరెన్స్ బాగుందని ప్రశంసించారు. అలాగే హాస్పటల్ సిబ్బంది రోగులుకు మెరుగైన సేవలు అంది స్తున్నారని కొనియాడారు. అలాగే ఆస్పటల్ పరిసరాల అంతా పరిశీలించి బాగా మెయింటైన్ చేస్తున్నారని హాస్పటల్ సిబ్బందిని, మెడికల్ ఆఫీసర్‌ని కొనియారడం జరిగింది. రికార్డ్స్ అండ్ రిపోర్ట్స్ అన్ని వాళ్ళకి నచ్చిన విధంగా ఉన్నాయి దానికి కూడా వాళ్ళు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముగ్గురితో కూడిన బృందం మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిన్న ఈరోజు విజిట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెడికల్ ఆఫీసర్ డా.ప్రశాంతితో పాటు హాస్పటల్ సిబ్బంది ఉన్నారు. ఎన్‌క్యూఎఎస్ టీంలో వాళ్లు అమూల్, నితిన్ సిబ్బందితో కూడిన బృందం విజిట్ చేశారు. ఈ కార్యక్ర మానికి డిఎంహెచ్‌ఓ ఆఫీస్ నుంచి జిల్లా క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ తదితరులు రావడం జరిగింది. డా.నిర్మలా రాయ్, డా.శాంతి కుమార్, డా.ఎమోల్, డా.భాస్కర్, డా.తులసి, డా.ప్రశాంతి పాల్గొన్నారు.

## అరకు ఎంఎల్‌ఏ చెట్టి పాల్గుణ మీద ఆరోపణలు తగదు



పెదబయలు సెప్టెంబర్ 26, ప్రభాతవార్త
పెదబయలు మండలం లక్ష్మిపెట్టా పంచాయితీ లక్ష్మిపెట్టా గ్రామం అంగన్వాడీ కార్యకర్త పోస్ట్ విషయమై కొందరు ఆరోపణలు చేయడంమానుకోవాలని లేదంటే తగిన ఆధారాలు నిరూపించాలని ఎవరైతే కాకరి అప్పన్న కొర్రా గంగాధర్ అను వెక్తులు వారు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు కానీ ఆ పోస్ట్ విషయమై ఎటువంటి బేరసారాలు జరగ లేదు డబ్బులు విషయం ఏమి చెప్పడం జరగలేదు ఒక్కమాటలో చెప్పాలంటే ఎంఎల్‌ఏ ఒకరికి సహాయం చేస్తారు తప్ప ఒకరి దగ్గర నుండి ఆశించే వ్యక్తి కాదు దయచేసి ఈ విషయంపై నిరూపించలేని పక్షాన పోలీస్ వారికీ తెలియపరచి తగినటువంటి చర్యలు తీసుకోబడునని అన్ని మండలపార్టీ అధ్యక్షులు వంతాల ఆనందరావు తెలిపారు. అదేవిధంగా ఎంఎల్‌ఏ ప్రజాధారణ చూసి కొందరు నిరందరమైన ఆరోపణలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పెదబయలు వైస్‌ఎంపీపీ కోరా రాజుబాబు రుడకోట్ట సర్పంచ్ కాంతారి సురేషకుమార్ పెదబయలు వైఎస్సార్‌సీపీ కన్వినర్ కోరా కనకరాజు జేసీఎస్ కన్వినర్ గంపరాయి అజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీతంలో మీ ఆలోచనలు మార్చుకొంటే.. ప్రపంచం మారుతుంది

### అనే అంశంపై రెండో రోజు ఇండక్షన్ ప్రోగ్రాం



మాధవధార, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త
స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో మీ ఆలోచనలను మార్చుకొంటే – ప్రపంచం మారుతుంది అనే అంశంపై సీతం డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావుమొదటి సంవత్సరం విద్యార్థులందరికీ సెషన్ నిర్వహించారు. దేనిలో భాగంగా అతను విషయాన్ని అర్థం చేసుకోవడానికి ముందుగా విద్యార్థులతో కొన్ని వినోదభరితమైన కార్యకలాపాలతో తన సెషన్‌ను ప్రారంభించారు. కర్పూర మంటతో ప్రయోగం చేయించారు. కొంతమంది విద్యార్థులను ఛాలెంజింగ్ టాస్క్ చేయమని అడిగారు. ఇద్దరు విద్యార్థులు ముందుకు వచ్చి దానిని పూర్తి చేశారు. చూపుడు వేలితో పెన్సిల్‌ను పగలగొట్టడం అనేది చాలా మంది విద్యార్థులను ఆకర్షించింది. కొందరు విద్యార్థులు ముందుకు వచ్చి పెన్సిల్‌ను పగలగొట్టారు. విద్యార్థులందరికీ తమలో అంతులేని శక్తి ఉందని చెప్పడానికి ఈ ప్రయోగాలు నిర్వహించారు. వారు కోరుకున్న లక్ష్యాలను సాధించడానికి కళాశాలలో ఉన్న వనరులను ఉపయోగించుకోవాలని ఆయన విద్యార్థులను కోరారు. ఉపాధ్యాయులు, మొదటి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

## గోడిచెర్లలో బాబుతో నేను...



నక్కపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త
మండలంలోని గుడిచర్ల గ్రామంలో బాబుతో నేను కార్యక్రమాన్ని మండల పార్టీ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రస్తుత పరిస్థితులను వారికి వివరించి బాబుతో నేను కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని వారికి వివరించారు. త్వరగా జైలు నుంచి బయటకు రావాలని తను చూడాలని ఆశగా ఉందని పలువురు మహిళలు కన్నీరు పెట్టుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ న్యాయంగా బయటికి వస్తారని బాబుకు మీ అందరి దీవెనలు అందజేయాలని కోరారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు అల్లు అప్పారావు, పార్టీ కార్యదర్శి వారా గాంధీ, టిడిపి నాయకులు కొడాలి రామకృష్ణ, కొంత సతీష్, మొల్లి నాగరాజు, కొల్లి అప్పలకొండ, కురందాస రమణ, కుందాసు బాబు, రావు, గొర్ల బాబురావు, అల్లు దేవుడు, రేఖా రమణ, బొండాడ జగదీష్, గొర్ల నరసింహమూర్తి, గొర్ల బాబ్జి, వియ్యపు యేసు రత్నం తదితరులు ఉన్నారు.

## నక్కపల్లి ఈవోఆర్ వెంకట నారాయణకు ఎంపీడీవోగా పదోన్నతి




నక్కపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త
నక్కపల్లి ఈవోఆర్ వెంకట నారాయణకు ఎంపీడీవోగా పదోన్నతి లభించింది. గత ఏడాది నుంచి నక్కపల్లి ఎంపీడీవోగా ఆయన పనిచేస్తున్నారు. ఆయన్ని పదోన్నతిపై కాకినాడ జిల్లా ఉప్పాడ కొత్తపల్లి ఎంపీడీవోగా నియమించారు. సోమవారం ఆయన నక్కపల్లి నుంచి బదిలీపై వెళ్లి ఉప్పాడ కొత్తపల్లి ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

## బల్క్ డ్రగ్స్ ప్రతిపాదనలను అడ్డుకుంటాం : మత్స్యకారుల హెచ్చరిక....



నక్కపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త
మండలంలోని రాజయ్యపేట సమీపంలో ఉన్న గ్రామాలను ఆనుకొని ప్రతిపాదన సిద్ధం చేసిన బల్క్ డ్రగ్స్ సెంటర్‌ను వ్యతిరేకిస్తూ బల్క్ డ్రగ్స్ ప్రమాదాన్ని చుట్టుపక్కల గ్రామాల మత్స్యకారులకు ఆ గ్రామాల ప్రజలకు తెలియజేస్తామని మండలంలోని రాజయ్యపేట మత్స్యకార నాయకులు తెలియజేశారు. ఈ బల్క్ డ్రగ్స్ ప్రతిపాదనలపై ప్రభుత్వం నిర్ణయాలను ఏ విధంగా అడ్డుకోవాలని విషయంపై మాజీ సర్పంచ్ పిక్కి శ్రీనివాసరావు, సర్పంచ్ కుమారుడు కామేశ్వరరావు, టిడిపి నాయకులు కోదండరావ్, గంగరాజు, రాంబాబు తదితరులు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్‌తో భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో ఈ బల్క్ డ్రగ్స్ ప్రతిపాదనను అడ్డుకుంటామని అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశిస్తామని చెప్పారు. ఇప్పటికే మండలంలోని అమలాపురం గ్రామంతోపాటు అన్ని గ్రామాల్లో ఈ సెంటర్‌పై చర్చి జరుగుతుందని అన్నారు. గ్రామ ప్రజలందరూ కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామన్న ప్రమాద కరమైనటువంటి రసాయన పరిశ్రమలు బల్క్ డ్రగ్స్ కంపెనీస్‌ని మా దగ్గర ఏర్పాటు చేయడానికి వీళ్ళు లేదని నినాదాలు చేశారు. ఎక్కడో తిరస్కరించిన బల్క్ డ్రగ్స్ కంపెనీస్ ఎక్కడ నెల కొల్పాలని చూస్తేని అడ్డుకుంటామని ముక్తా కంఠం అడ్డుకుంటామని చెప్పారు. అవసరం అయితే ప్రాణా లైనా అర్పిస్తామని ఈ కంపెనీ రావడానికి వీల్లేదని మండల ప్రజలంతా ముక్తకంఠంతో వ్యతిరేకిచడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఇక్కడ రసాయన పరిశ్రమలు ఏర్పాటు చేయడం వలన ఇక్కడ బ్రతుకు తున్న టువంటి మత్స్యకారులు, శెట్టిబలిజలు వారితోపాటు అన్ని వర్గాలకు చెందిన వారికి జీవనోపాధి కూడా దెబ్బ తింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అందరూ పాల్గొన్నారు.

## విద్యార్థులలో సామర్థ్యాలను సాధించాలి : మండల విద్యాశాఖాధికారి కె.నరేష్



నక్కపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త
విద్యార్థులలో సామర్థ్యాలను గుర్తించి వాటిని మెరుగుపరచే విధంగా తగిన వ్యూహాలను రూపొందించుకోవడానికి స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు దోహదపడతాయని స్థానిక మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ అన్నారు. మంగళవారం స్థానిక హైస్కూలులో హెచ్. ఎం.రాణీలలిత ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు పాఠశాల సముదాయ తరగతులకు మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రతీ విద్యార్థికీ శ్రవణ భాషణ పఠన లేఖనాదులపై దృష్టిసారించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అంది పుచ్చుకోవాలని, లెర్నింగ్ ఇంప్రూవ్ మెంట్, టరల్ వంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు.. ఇక్కడ స్కూల్ కాంప్లెక్స్‌లో పేర్కొనబడిన అంశాలవారీగా నిర్వహించడం పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల్లో అమలవుతున్న విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు, వెనుకబడిన విద్యార్థులు పట్ల తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధను ఆయన అడిగి తెలుసుకున్నారు. రిసోర్స్ పర్సన్‌గా కె.సత్తిబాబు, రామకృష్ణ లు వ్యవహరించారు. ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, టి.వి.రమణలతో పాటు నక్కపల్లి, రాయవరం, పాయకరావు పేట మండలాల నుండి 60 మంది భాషోపాధ్యాయులు పాల్గొన్నారు.



నక్కపల్లి పట్టణంలోని వెంకట నగర్ కాలనీలో జరిగిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సంఘ సేవకులు నవర మనరాజు శర్మలను కొప్పిశెట్టి వెంకటేష్, వీసం శ్రీనుతోపాటు యువకులు, కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించిన దృశ్యం... (నక్కపల్లి, ప్రభాతవార్త)

## వేంపాడులో భారీ అన్న సమారాధన....



నక్కపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త
మండలంలోని, వేంపాడు గ్రామం శెట్టి బలిజ వీధిలో గణపతి నవరాత్రుల సందర్భంగా అన్న సంతర్పణ కార్యక్రమంను పెద్ద ఎత్తున సోమ వారం నిర్వహించారు. ముందుగా భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కమిటీ నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణి రాజు (బంగారు రాజు), వార్డు సభ్యులు అయినంపూడి సురేష్ రాజు, పాము నాగేష్, సర్పంచ్ కుమారుడు సూర్యనారాయణ, శెట్టిబలిజ యూత్ కమిటీ సభ్యులు, సంతర్పణలో పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ బీమా సహాయం అందజేత....



ఎటపాక, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త
మండలంలోని రాయనపేట పంచాయితీ ఎర్రబోరు గ్రామానికి చెందిన కుర్సం వెంకటేష్ అనే వ్యక్తి అనారోగ్యంతో మరణించగా వైఎస్ఆర్ భీమా తక్షణ సహాయం కింద రూ.10 వేలు స్థానిక సర్పంచ్ బొర్రా శాంతిలేను, ఎంపిటిసి సోయం వెంకటరమణ చేతుల మీదుగా నామిని అయిన వెంకటేష్ భార్య సుభద్రకి అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ పి.రాపుకృష్ణ, గ్రామ వాలంటీర్ పి.ముత్యయ్య, వార్డ్ సభ్యుడు పి.బాలరాజు, వైకాపా నాయకులు బొర్రా రాంబాబు, శక్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 26,ప్రభాతవార్త
మండలంలోని గల పనసపుట్టు పంచాయితీ బొడ్డపడ, కదు తుల, కోరాయి పుట్ పాఠశాలల్లో గల 110 మంది విద్యా ర్థుల విద్యార్థులకు జర్రెల పంచాయితీ సర్పంచ్ బొంగిరి భాగ్యవతి, పనసపుట్ సర్పంచ్ జనం నోయిన చేతుల మీదుగా పలకలు, వర్ణ మాల పుస్త కాలు, రిబ్బన్స్ పంపిణీ చేశారు. జర్రెల పంచాయితీ సర్పంచ్ భాగ్యవతి ఒకపక్క సర్పంచ్‌గా పంచాయితీ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తూనే, తన సొంత నిధులతో పాఠశాల విద్యార్థుల విద్యార్థులకు పలకలు రిబ్బన్లు వర్ణమాల పుస్తకాలను బొడ్డపడ, కదుతుల కోరాయి పుట్ పాఠశాలలోగల 110 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జనం నోయిన మాట్లాడుతూ నాతోటి సర్పంచ్ భాగ్యవతి పంచాయితీ అభివృద్ధితోపాటు, మండల పరిధిలోగల వివిధ పాఠశాలల విద్యాబ్యసిస్తున్న పేద విద్యార్థులకు సొంత నిధులతో పలకలు రిబ్బన్లు వర్ణమాల పుస్తకాలను పంపిణీ చేయడం చాలా సంతోషకరమన్నారు. పనసపుట్ పంచాయితీ పరిధిలో గల మూడు గ్రామాల్లో పంపిణీ చేయడంతో విద్యార్థులకు తల్లిదండ్రులు సర్పంచ్ బలంగి భాగ్యవతికి హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని పేద విద్యార్థులకు సొంత నిధులతో ఎంతో కొంత సహాయం సహకారాలు అందిస్తున్న సర్పంచ్‌ని చూసి చాలా నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. అంతకు ముందు జర్రెల సర్పంచ్ భాగ్యవతి మాట్లాడుతూ గతంలో నేను కూడా చదవలేకపోవడం అర్థికపరమైన సమస్యలు ఉన్నప్పటికీ విద్యా నేర్చుకుని పంచాయితీ సర్పంచ్‌గా ఎన్నికై పంచాయితీ అభివృద్ధికి కృషి చేస్తున్నాని, పాఠశాలలకు వెళ్లే పేద విద్యార్థులకు ఏదో ఒకటి చేయాలని తపనతో తన సొంత నిధులు వెచ్చించి పలకలు రిబ్బన్లు పరీక్ష అట్టలు, వర్ణమాల పుస్తకాలు పంపిణీ చేస్తూ సహాయం చేస్తున్నందుకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని ఆమె అన్నారు.

## ముంచంగిపుట్టు అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ



ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త
ముంచంగిపుట్టు మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్య స్తంగా మారింది. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వర్షం పడిన ప్రతిసారి కాలువల నుంచి ఒక్కసారిగా నీరు రోడ్లపైకి ప్రవహిస్తుంది. ముఖ్యంగా నాలుగు రోడ్ల కూడలి నుంచి సుజనకోట వెళ్లే రహదారిలో ఉన్న డ్రైనేజీ మరింత దయనీయంగా మారింది. మందుబాబులు సేవించిన మద్యం సీసాలు, వివిధ ప్లాస్టిక్ బాటిల్స్, బురద వంటి చెత్త చెదరమంతా డ్రైనేజీలో పేరుకుపోయింది. దీంతో మంగళవారం ఉరుముల మెరుపులతో కూడిన భారీ వర్షం కురవడంతో డ్రైనేజి నుంచి వరద నీరుతో పాటు చెత్త చెదరమంతా రోడ్డుపైకి వచ్చి చేరింది. దీంతో అటుగా రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా భారీ వర్షాలు పడినప్పుడల్లా పలు దుకాణాల్లో వరద నీరు చేరుతుండటంతో దుకాణ యజమానులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. కానీ కొంతవరకు డ్రైనేజి బాగానే ఉన్నప్పటికి సంతబయలు సమీపంలో, ఎంపిడివో కార్యాలయ గేటు, ఆధార్ సెంటర్, మీ–సేవ సెంటర్ల ఎదుట డ్రైనేజి కాలువ అక్కడక్కడా పూర్తిగా చెత్త చెదరంతో కూరుకుపోయి బురదతో మూసుకుపోయింది. ఇంజినీరింగ్ కార్యాలయం వైపు నుంచి వస్తున్నా వరద నీరంతా ఎంపిడివో కార్యాలయం గేటు, మీసేవ సెంటర్ లవద్ద నిల్వ అయ్యి రోడ్డుపైకి చేరుతుంది. దీంతో రొడ్డుపై చెత్తాచెదారం అంతా చేరి పాదచారులకు ఇబ్బంది కలిగిస్తుంది. అలాగే నూతనంగా నిర్మించిన తారు రోడ్డు సైతం పాడై పోతుందని, అయితే పాలకులు, అధికారులు మారుతున్న ముంచంగిపుట్టు మండల కేంద్రంలో మాత్రం డ్రైనేజి మెరుగుపడటం లేదు. కనీసం డ్రైనేజీ లో కూరుక్కుపోయిన చెత్తాచెదారం సైతం తొలగించి శుభ్ర పరిచే నాధుడే కరువయ్యారని స్థానికులు వాపోతున్నారు. పంచాయితీ అధికారులు సైతం డ్రైనేజి వైపు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ప్రథమ స్థానంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు




అరకులోయ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త
విజయవాడ ఐజిఎంసి స్టేడియంలో ఈనెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వారు నిర్వహించిన 36వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ మేరకు మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్ విలేకరులతో మాట్లాడుతూ 36వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీల్లో కళాశాలకు చెందిన శెట్టి లోహిత్ 200 మీటర్ లోనూ, టి గోపాల్ లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానాన్ని సాధించినట్లు తెలిపారు. స్పోర్ట్స్ ఇన్చార్జి పి నాగబాబు, పిడిఎస్ అప్పారావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న ఇద్దరు విద్యార్థులు త్వరలో వరంగల్‌లో జరగబోయే జాతీయస్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కాగా రాష్ట్రస్థాయి అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రథమ స్థానాన్ని పొందిన ఇద్దరు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్, పిడి, అధ్యాపకులు అభినందించారు.

## ట్రైబల్ యూత్ ఎక్సేంజ్ ప్రోగ్రాంకు డిగ్రీ కళాశాల విద్యార్థులు



అరకులోయ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త
డెహ్రాడూన్‌లో వచ్చే నెల 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు జరగనున్న ట్రైబల్ యూత్ ఎక్సేంజ్ ప్రోగ్రాంలో అరకు డిగ్రీ కళాశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు పాల్గొంటున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.భరత్ కుమార్ నాయక్ తెలిపారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనడం ద్వారా వారికి ఆయా రాష్ట్రాల్లో ఉండే ఆచార సాంప్రదాయాలు, పరిస్థితులు గురించి అవగాహన కలుగుతుందన్నారు. వైస్ ప్రిన్సిపల్ డా.కె. పుష్పరాజు మాట్లాడుతూ విజ్ఞాన సము పార్జనలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు మేలు కలుగుతాయని చెప్పారు. ఎన్‌ఎస్‌ఎస్‌పిఓలు పి నాగబాబు, వై విజయలక్ష్మి, ఎం అనితకుమారి మాట్లా డుతూ భిన్న సంస్కృతి, సాంప్రదాయాలను తెలుసుకొనుటకు ఇది ఒక సదవకాశం అన్నారు. ఐక్యూఏసి కో–ఆర్డినేటర్ డా.పి కొండబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## 29న నర్సీపట్నంలో ఉపకరణాలకు ఎంపిక శిబిరం : ఎంపిడిఓ జయమాధవి



నర్సీపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త
భారత ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన ప్రముఖ కృత్రిమ అవయవాల తయారీ కేంద్రం (ఆలిమ్ కో హైదరాబాద్ వారి సౌజన్యంతో జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు సహాయ ఉపకరణాల ఉచిత సరఫరా కొరకు గుర్తింపు శిబిరం ఏర్పాటు చేస్తున్నామని నర్సీపట్నం ఎంపిడిఓ ఎన్.జయమాధవి తెలిపారు. ఈ సందర్భంగా 50 ఆమె మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీ అనగా శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మూడు చక్రాల సైకిళ్లు, వీల్ చైర్లు, చంక కర్రలు, కృత్రిమ కాళ్లు, కాలిఫర్సు, రోలేటర్స్, చెవిమెషిన్లు, వాకింగ్ స్టిక్స్ పరికరాల పంపిణీకై తగు ధృవపత్రములు సమర్పించాల్సి ఉంటుందన్నారు. 40 శాతం కన్నా ఎక్కువ వికలాంగత్వం ఉన్నట్లు ధృవపత్రం సదరంలో పొందినదై ఉండాలన్నారు. నెలకు 1500 ఆదాయం మించని ధృవపత్రం ఉండాలన్నారు. రేషన్ కార్డు లేదా ఓటరు కార్డు చిరునామా కొరకు, ఆధార్ కార్డు, పాస్ పోర్టు సైజు ఫొటోలు అంగవైకల్యం కనిపించే విధంగా, యుడి ఐడి కార్డు తప్పనిసరి. గత మూడు సంవత్సరాల్లో ఈ ఉపకరణాలు పొంది ఉండకూడదనే నిబంధన ఉంటుందన్నారు. 80 శాతం అంగవైకల్యం ఉంటే బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్‌కి అర్హులన్నారు. ఉదయం 10 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు నర్సీపట్నం నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, మున్సిపాలిటీతో పాటు రోలుగుంట, కోటవురట్ల మండలాలకు చెందిన వారంతా పెదబొడ్డేపల్లి రెసిడెన్షియల్ స్కూల్‌కి సకాలంలో వచ్చి గుర్తింపు నమోదు చేయించుకోవాలని ఆమె తెలిపారు.

## నక్కపల్లిలో బాబుతో నేను...



నక్కపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త
టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మేము అంటూ నక్కపల్లి పట్టణంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, పట్టణ అధ్యక్షులు అడ్డూరి లోవరాజుల ఆధ్వర్యంలో మంగళవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు కొప్పిశెట్టి కొండబాబు, ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు, టిడిపి నాయకులు మీసాల ఉమామహేశ్వరరావు, అల్లాడ తాతారావు సన్యాసిరావు, సీనియర్ కార్యకర్త అల్లాడ రాము, పెదకాపు, నగిరెడ్డి వెంకట రమణ, కొప్పిశెట్టి వీరబాబు, పెద్దిరెడ్డి రమేష్, కొప్పిశెట్టి జగదీష్, గెట్టం గణేష్, పచ్చిపులుసు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## పాడేరు డిగ్రీ విద్యార్థి సౌత్ జోన్ జాతీయ పోటీలకు ఎంపిక



పాడేరు,సెప్టెంబర్ 26, ప్రభాతవార్త
ఈ నెల 21వ తేదీ నుంచి 23వ తేదీ వంకు అండర్ 20 స్టేట్ మీట్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరులో జరిగే పోటీలలో 100/200 మీటర్స్ పరుగుపందెంలో పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యనభ్యసిస్తున్న ఎన్ సింహాచలం నాయుడు తరుడు బిఎస్సి సీటెక్ విద్యార్థి సిల్వర్ మెడలు సాధించాడు. ఈ విద్యార్థికి ప్రిన్సిపాల్ డా.వనం చిట్టి అబ్బాయి, వైస్ ప్రిన్సిపాల్ రసూల్ కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు, పిడి ప్రసాద్ నాయుడు అభినందించారు. సౌత్ జోన్ జాతీయ పోటీలు తెలంగాణలోని వరంగల్లో అక్టోబరు 11వ తేదీలలో 13వ తేదీలలో జరుగునని పిడి ప్రసాద్ నాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు. దీనికి కూడా ప్రసాద్ నాయుడు అర్హత సాధించినందుకు కళాశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## జీపీఎస్ విధానంను వ్యతిరేకిస్తూ జిల్లా ఫ్యాఫ్టో

### ఏపిసిపిఎస్ఈఎ ఆధ్వర్యంలో పాడేరులో ఉపాధ్యాయులు భారీ ర్యాలీ.. కలెక్టరేట్ ధర్నా



పాడేరు,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త
రాష్ట్ర ఫ్యాఫ్టో నాయకత్వం పిలుపు మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో రాష్ట్ర కేబినేట్‌లో ఆమోదం తెలిపిన జిపిఎస్ విధానంను వ్యతిరేకిస్తూ జిల్లా ఫ్యాఫ్టో ఏపిసిపిఎస్ఈఎ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉపాధ్యాయులతో ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాతపెన్షన్ పునరుద్ధరించే వరకు పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్యాఫ్టో చైర్మన్ రావుల జగన్ మోహనరావు, సెక్రెటరీ జనరల్ ముఖి రామక్రిష్ణ, ఏపిసిపిఎస్ఈఎ జిల్లా అధ్యక్షులు ఎం.ఈశ్వర రావు, గిడ్డి వరలక్ష్మీ, గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ముఖి శేషాద్రి, వి.వెంకట రమణ, కె.పోతురాజు, సేసాగిరి, చిన్నారావు, జిల్లా, మండల స్థాయి నాయకులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై నిరసన తెలియజేసి, జిల్లా కలెక్టర్ అందుబాటులో లేని కారణంగా కార్యాలయంలో గల డిఆర్‌ఓకి వినతిపత్రం అందజేశారు.

### నక్కలపుట్ ఎస్సి కాలనీలో బీజేపీ సంపర్క ఎస్సి, ఎస్టీల

## సంక్షేమ పథకాలు అందించేందుకు బీజేపీ కృషి

### బీజేపీ ఎస్సి మోర్చా జోనల్ ఇన్‌చార్జి రవికుమార్ పెనుమాక



పాడేరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త
దేశ వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ లకు సంక్షేమ పథకాలను అందించేందు బీజేపీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని బీజేపీ ఎస్సి మోర్చా జోనల్ ఇన్‌చార్జ్ రవికుమార్ పెనుమాక అన్నారు, మంగళవారం ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని మంగళవారం నక్కలపుట్‌లో పదిహేను రోజుల సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం నక్కలపుట్ గ్రామం ఎస్సి కాలనిలో ఎస్సి మోర్చా కోనసీమ జోనల్ ఇంచార్జి రవికుమార్ పెనుమాక ఆధ్వర్యంలో బస్తీ సంపర్క చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సి కాలని పెద్దలను, యువకులను, మహిళలను కలిసి ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన పథకాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సి మోర్చా జోనల్ ఇంచార్జి రవికుమార్ మాట్లాడుతూ బీజేపీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ వ్యాప్తంగా కరోనా సోకిన వారికి కోవిడ్ టీకా ఉచితంగా ఇవ్వడం జరిగింది అని అదే విధంగా కరోనా జాతీయ విపత్తు పరిగినించి అందరి ఉచితంగా 5 కేజీల బియ్యం ఉచితంగా అందిస్తున్న ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అని వివరించారు, డా.బి.ఆర్ అంబెడ్కర్ రాజ్యాంగం ద్వారా అందించిన ఓటు హక్కును ప్రతీ ఎస్సీ బస్తీ లో ఓటు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అట్టడుగు వారికి బీజేపీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పథ కాలు లబ్ధిదారులకు అందించేందుకు జన్ ధన్ బ్యాంకు ఖాతాలు ప్రతీ ఒక్కరూకి ఇవ్వడం ద్వారా ప్రతీ ఒక్కరూకి నేరుగా పథకాలు చేరటానికి నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. అసెంబ్లీ కన్వీనర్ కుడా కృష్ణా రావు మాట్లాడుతూ ఎస్సిలకు బీజేపీ అండగా ఎప్పుడూ ఉంటుందని సమస్యలు పరిష్కరించే దిశగా తాము ఎస్సిలకు ఉంటామని, కేంద్రంలో బీజేపీ ప్రధానమంత్రి పుట్టినరోజు సందర్భంగా వేడుకలు కాకుండా ఎస్సి బస్తీలలో ప్రజలు సమస్యలు పరిష్కరించాలని నరేంద్రమోదీ సూచించారు. అందుకే ఎస్సి బస్తీలలో తాము పర్యటనలు చేస్తున్నామని ఎస్సిల బీజేపీ భరోసా ఇస్తున్నదని ఆయన అన్నారు. బీజేపీ సేవా పక్వడా జిల్లా ఇన్‌చార్జి సల్లా రామకృష్ణ, కాలనీ మహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నేడు పెదబయలులో స్పందన

పాడేరు సెప్టెంబర్26, ప్రభాతవార్త
ఈనెల 27వ తేదీ బుధవారం పెదబయలులో జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రకటించారు. పెదబయలు ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించే స్పందనకు జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలని ఆదేశించారు. స్పందన కార్య క్రమం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు కొనసాగుతుందన్నారు. అనంతరం శాఖాధికారులు సంబంధిత క్షేత్ర స్థాయి సిబ్బందితో సచివాలయాల్లో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. ఈ అవకాశాన్ని పెదబయలు ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## విశాఖ కింగ్‌జార్జ్ ఆసుపత్రిలో ఆదివాసుల వైద్యం కోసం పాడేరు ఐటీడీఏ నిధులు కేటాయించాలి

### గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్



పాడేరు,సెప్టెంబర్26, ప్రభాతవార్త
అల్లూరి జిల్లా ఆదివాసి ప్రాంత ఆదివాసులు అనారోగ్య సమస్య వస్తే పాడేరు జిల్లా ఆసుపత్రి, నర్సీపట్నం ఆసుపత్రులలో వైద్య సేవల కోసం వస్తుంటారు. అయితే అక్కడ ఆదివాసుల అనారోగ్య పరిస్థితి విషమిస్తే మెరుగైన వైద్యం అందించేందుకు వైద్య సేవల నిమిత్తం విశాఖపట్నం కింగ్ జార్జ్ ఆస్పత్రిలో రిఫరల్ చేస్తుంటారనీ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ పేర్కొన్నారు. ఆదివాసుల మెరుగైన వైద్యం కోసం ఏ వ్యాధి అయినప్పటికీ విశాఖ కేజీహెచ్‌లో లేనటువంటి కార్పొరేట్ ఆసుపత్రిలో చేయించవలసిన ఇతర టెస్టులు ఏమైనా, ఇలాంటి మెడిసిన్ అయినా, ఆదివాసులకు మెరుగైన వైద్యం అందించడం కోసం ఎంత డబ్బైనా పాడేరు ఐటీడీఏ నుండి చెల్లించేవారనీ అదేవిధంగా ఏదైనా బ్లడ్ టెస్ట్ ముంబై పంపించాలంటే సుమారు రూ.3 వేల నుండి 5వేల వరకు ఖర్చు అవుతుందని ఆ డబ్బులు కూడా ఐటీడీఏ చెల్లించేది కానీ ప్రస్తుతం ఐటీడీఏ నిధులు చెల్లించకపోవడంతో విశాఖపట్నం కెజిహెచ్‌లో వైద్యం పొందుతున్న ఆదివాసులు వైద్యమందక, ప్రాణాలు పోగొట్టుకుంటున్న పరిస్థితి ఉందనీ రాధాకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. ముంబాయికి బ్లడ్ టెస్ట్ లు పంపించాలంటే ముందుగానే రెండు మూడు వేల రూపాయలు అడ్వాన్స్ పేచేయాలని, లేనిపక్షంలో అవ్వదని వైద్యులు తేల్చి చెబుతున్న పరిస్థితి ఉంది. మందులు కూడా బయట కొనుకోవాలని, పరిస్థితి ఉంది. కొంతమంది తెలిసిన వ్యక్తులు పాడేరు ఐటీడీఏ పీవో కి ఫోన్ చేయడం, లేదా ఎమ్మెల్యేలు, ఎంపీలుకి ఫోన్ కాల్ చేస్తే తప్ప మందులు బ్లడ్ టెస్ట్‌లు ఇతర వైద్య సేవలు ఏమి అందే పరిస్థితి లేదన్నారు. కనీసం ఒక పూట తింటే మరో పూట పస్తులు ఉండే పరిస్థితి ఆదివాసులులాది. అలాంటిది వేలాది రూపాయలు ఖర్చు పెట్టుకొని వైద్య సేవలు పొందే పరిస్థితి ఆదివాసి ప్రాంతంలో ఆదివాసులకు లేదు. అందుకనే గిరిజనులకు ఉచిత వైద్యం అందించాలని, పాడేరు ఐటీడీఏ ద్వారా నిధులు కేటాయించేవారు. అయితే గత రెండు సంవత్సరాలుగా విశాఖ కింగ్ చార్జ్ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న ఆదివాసుల కోసం ఐటీడీఏ నిధులు కేటాయించక పోవడం చాలా దుర్మార్గం కనుక ఆదివాసుల మెరుగైన వైద్యం అందించటం కోసం, ఐటిడిఏ నిధులు కేటాయించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి ఉంటుందని గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ హెచ్చరించారు.

## గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త
గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ప్రస్తుతం విషజ్వరాలతో అల్లాడుతున్నారని, తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర డిమాండ్ చేశారు. మంగళవారం నాతవరం మండలం వెదురుపల్లి గ్రామంలో పర్యటించి. విషజ్వరాలతో బాధపడుతున్న వారిని పరామర్శించి పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ ప్రస్తుతం నియోజకవర్గంలోని ఏ గ్రామంలో చూసినా ఇంటికి ఒకరిద్దరు చొప్పున మంచం పట్టారన్నారు. గ్రామాల్లో ముఖ్యంగా డెంగ్యూ, టైఫాయిడ్ వంటి జ్వరాలతో బాధపడుతున్నారన్నారు. నాతవరం మండలంలోని వెదురుపల్లి, గుమ్మడు గొంది, సరుగుడు తదితర గ్రామాల్లో జ్వర బాధితులు అధికంగా ఉన్నారన్నారు. దీనిపై వైద్యశాఖ అధికారులు స్పందించకపోవడం అన్యాయమన్నారు. తక్షణమే జిల్లా వైద్యశాఖ అధికారులు స్పందించి గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళతామన్నారు. నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, సీనియర్ నాయకులు వేగిశెట్టి శ్రీను, మాకిరెడ్డి వెంకట రమణ, పోలుపర్తి సూరిబాబు, నాతవరం యూత్ అధ్యక్షులు బైన మురళీ, జనసైనికులు పాల్గొన్నారు.

# పెచ్చులూడుతున్న కలెక్టరేట్ ఆబ్కారీ కార్యాలయం..!



## భయాందోళనలో సిబ్బంది

విజయనగరం కలెక్టరేట్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

జిల్లా పరిపాలనా కేంద్రం కలెక్టరేట్ కార్యాలయం. ఇక్కడ అనేక ప్రభుత్వ శాఖల కార్యాలయాలు ఈ కార్యాలయ కేంద్రంగా విధులు నిర్వహిస్తాయి. అంటే ఇతర మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాలకు ఇది దిక్సూచి వంటిది. అన్ని మండలాల్లోని కార్యాలయాలకు ఆదర్శంగా ఆహ్లాదకరంగా ఉండాల్సిన కార్యాలయ వాతావరణం,పరిసరాలు అత్యంత అధ్వాన్నంగా దర్శనమిస్తున్నాయి. కొన్నైతే పెచ్చులూడి అత్యంత భయానక పరిస్థితుల్లో కనబడుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ పరిసరాలు, పరిశీలనచేసిన 'ప్రభాతవార్త'కు అక్కడున్న అధ్వాన్న పరిస్థితులు కళ్లకు కట్టినట్టి గోచరించాయి. జిల్లా మద్య నిషేధ,ఆబ్కారీ కార్యాలయం సీలింగ్,గోడలు పెచ్చులూడి ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితిలో ఉంది. ఈ కార్యాలయంలో పని చేస్తున్న సిబ్బంది భయంతో విధులు నిర్వహిస్తున్నారు. 'ప్రభాతవార్త' పరిశీస్తున్నప్పుడు కూడా పై నుండి పెచ్చులూడి కింద పడిన ఘటన చోటు చేసుకుంది. ఈ పరిస్థితి నిత్యకృత్యమని వర్షాలు పడితే మరీ దారుణంగా ఉంటుందని సిబ్బంది తెలిపారు. వర్షపు నీరు ఈ కారా ్యలయంపైన స్లాబ్‌పై నిలిచి ఉండడం వలన ఆ చెమ్మ స్లాబ్‌గుండా కిందకి దిగి స్లాబ్ దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. కార్యాలయం గోడలు అన్నీ నీటి చెమ్మతో బీటలు వారి కూలిపోయే స్థితిలో ఉన్నాయి. కిటికీ ఐరన్ గ్రిల్స్ కూడా తుప్పుపట్టి శిథిలావస్థ పరిస్థితిలో దర్శనమిస్తున్నాయి. ఏదైనా ప్రమాదం చోటు చేసుకోకముందు ఈ కార్యాలయాన్ని తక్షణమే వేరే ప్రాంతానికి తరలించాల్సి ఉంది. ఆ దిశగా అధికారులు దృష్టి సారించాలని సిబ్బంది కోరుతున్నారు.

# చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా దీక్షలు

గరివిడి,సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు అరెస్ట్‌కి నిరసనగా గత 14 రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షల్లో భాగంగా మంగళవారం మండలం లోని వెదుళ్లవలస తెలుగుదేశ కార్యకర్తలు, నియోజకవర్గ జనసేన ప్రతినిధులు దీక్ష చేపట్టారు.తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జనసైనికులు,దేశం నాయకులు అనంతరం దీక్ష చేపట్టి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేసారు. మాజీ ఎంపిపి పైల బలరాం,దేశం పార్టీ అధ్యక్షుడు సారేపాక సురేష్‌లు,జనసేన నాయకులను స్వాగతించారు.నియోజకవర్గ జనసేన నాయకుడు తుమ్మగంటి సూరినాయుడు,చీపురుపల్లి మండల జనసేన అధ్యక్షుడు విసినిగిరి శ్రీనివాసరావు,మరో 14మంది దీక్షలో పాల్గొన్నారు. కాగా వెదుళ్లవలస మాజీ సర్పంచిఒ మన్నెపురి సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన 50 మంది మహిళా దేశం కార్యకర్తలు దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. గత నాలుగున్నరేళ్లుగా జగన్ సర్కార్ చేసింది శూన్యమన్నారు.అభివృద్ధి గాలికొదిలేసి అక్రమ అరెస్టులు,కక్షసాధింపు చర్యలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు. 2024లో తెలుగుదేశం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. జగన్మోహనరెడ్డిపై ప్రజలు తిరగబడే రోజులు ఆసన్నమయ్యాయన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగ సంఘానికి ఏకగ్రీవ ఎన్నిక



బొబ్బిలి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

ఈ నెల 225,26 తేదీల్లో కాకినాడలో జరిగిన రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ ఎన్నికల్లో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా రౌతు రామ్మూర్తి, రాష్ట్ర కార్యదర్శిగా ఎల్.జగన్నాథంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు వారిని పలువురు రిటైర్డ్ ఉపాధ్యాయులు, సంఘ ప్రతినిదులు అభినందించారు.

# ఇంటింటి జనసేనను జనంలోకి...

భోగాపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



పూసపాటిరేగ మండలంలో కొప్పెర్ల పంచాయతీలో గొల్లపేట గ్రామంలో లోకం మాధవి ఆధ్వర్యంలో ఇంటింటి జనసేనను జనంలోకి తీసుకెళ్ళడం జరిగింది. మన పార్టీ సిద్ధాంతాలను, మన పార్టీ మ్యానిఫెస్టోను, పవన్ కల్యాణ్ ఒక అవకాశం ఇవ్వమని లోకం మాధవి అడగడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన సీనియర్ నాయకులు గుడివాడ జమరాజు, గుడివాడ శేఖర్, శివ, బోనాల సత్యకీర్తి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కనెక్షన్ మంజూరులో నిబంధనలు బేఖాతర్



మక్కువ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

అధికారులు అవినీతికి అలవాటు పడితే ఏ నిబంధన అయినా బేఖాతరు చేయగల సామర్థ్యం వారిది. మండలంలోని పలు చోట్ల విద్యుత్ మోటారు కనెక్షన్ విషయంలో నిబంధనలకు విరుద్ధంగానే కనెక్షన్లు మంజూరు చేసిన వ్యవహారం ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. మండల కేంద్రం నుంచి మాకవలస వెళ్ళే రహదారికి ఆనుకుని వెంగళరాయసాగర్ కుడి ప్రధాన కాలువకు ఆనుకుని గతంలో ట్రాన్స్‌ఫార్మర్ అమర్చారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి మూడు విద్యుత్ స్తంభాలు 180 మీటర్ల వరకు ఇవ్వాలన్న నిబంధన ఉన్నప్పటికీ సుమారు 300 మీటర్ల విద్యుత్ వైర్లు టేకు చెట్టు మీద వేలాడుతూ ఉండటం దర్శనమిస్తుంది. నిబంధన ప్రకారమే చేస్తామని చెప్పి అధికారులు మాత్రం అమ్యామ్యాలకు అలవాటు పడ్డ నేపథ్యంలో నిబంధనలను పక్కన పెట్టి విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడం గమనార్హం విద్యుత్‌శాఖాధికారులు కాంట్రాక్టర్ కుమ్మక్కై అమర్చటలేని కనీస పరికరాలు కూడా సరిగా అమర్చకుండా విద్యుత్ ఇస్తున్నారని కెపాసిటి లేకపోవడానికి చాలా విద్యుత్ కనెక్షన్లు అవతరిస్తున్నాయి. సుమారు ఏడాదిన్నర క్రితం మక్కువ ప్రధాన మార్కెట్లో 60 కే.వి.ఎ ట్రాన్స్‌ఫార్మర్ షాపింగ్ కాంప్లెక్స్ విద్యుత్ అవసరాలకు అమర్చినప్పటికీ అక్కడ ఏర్పడ్డ తగాదాల కారణంగా ఓ వ్యక్తి వ్యాపారి ఇచ్చిన ఫిర్యాదుతో ట్రాన్స్‌ఫార్మర్ తొలగించారు. అయితే షాపింగ్ కాంప్లెక్స్‌కు సుమారు 350 మీటర్ల దూరం నుంచి వేరొక ట్రాన్స్‌ఫార్మర్ నుంచి విద్యుత్ కనెక్షన్ అమర్చారు. అయితే 60 కెవి ట్రాన్స్‌ఫార్మర్ ఏమైంది అన్న ఆరోపణ కూడా వ్యక్తమవుతున్నాయి. అలాగే శంబర కవిరిపల్లి రహదారులకు ఆనుకుని ఉన్న విద్యుత్ మోటారు కనెక్షన్లు కూడా నిబంధనలకు విరుద్ధంగానే ఉన్నాయన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టిసారిస్తే మరిన్ని అక్రమాలు వెలుగు చూసే ఆస్కారం ఉందని ఆరోపణ అలాగే బాధ్యులపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# నాణ్యతా ప్రమాణాలు పాటించని బిటి రహదారి

పాచిపెంట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



మండలంలో మోదుగు పంచాయతీలో గల కుంతం నుంచి తుమ్మగుడ్డి గిరిజన గ్రామానికి నిర్మిస్తున్న సిసిమా రహదారి నిర్మాణం పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడంతో పాటు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ లేదని గిరిజనులు విలేకర్ల వద్ద వాపోయారు. గిరిశిఖర గ్రామాలకు రహదారులు లేక ప్రసవ సమయంలో డోలీలే శరణ్యం అవుతున్న నేపథ్యంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సాలూరు నియోజకవర్గంలో గిరిశిఖర గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించి, గిరిజన ప్రజలు పడుతున్న కష్టాలు తొలగించాలని ప్రధాన ఉద్దేశ్యంతో డిప్యూటీ సీఎం గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్నదొర పట్టుదలవలన వి క్రమార్కుడు వలె పోరాడి, గిరిజన గ్రామాలకు రహదారులు మంజూరు చేయించడమే కాకుండా అటవీశాఖ అనుమతులు తెప్పించి కొన్ని కోట్ల రూపాయలతో రహదారులు నిర్మాణానికి విధులు మంజూరు చేయించారు. అన్ని చోట్ల పనులు కూడా ప్రారంభమయ్యాయి. అయితే కొంత మంది అధికారులు పర్యవేక్షణ లోపంతో అదే అదునుగా భావించిన గుత్తేదారులు కనీసం నాణ్యత ప్రమాణాలు కూడా పాటించకుండా రహదారి నిర్మాణాలు చేపట్టి కోట్లు రూపాయలు కొల్లగొట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని కుంతాం నుంచి తుమ్మిగుడ్డి వరకు ప్రధాన మంత్రి గ్రామీణ సడక్‌యోజనలో సుమారు 5.40 కోట్ల రూపాయలతో 6.9 కిలోమీటర్ల మేర గతేడాది రోజులుగా బీటీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ రహదారి నిర్మాణంలో ఎనిమిది పైప్ కల్వర్లు, మూడు స్లాబ్ కల్వర్లు నిర్మాణం చేపడుతున్నారు. బీటీ నిర్మాణంలో కనీసం నాణ్యత ప్రమాణాలు పాటించకుండా మట్టితో కలిసిన ఇసుక, క్వారీ బుగ్గి కలిపి ఉన్న మెటల్‌తో తక్కువ మోతాదులో సిమ్మెంటు వేస్తూ కాంక్రీట్ పనులు చేపడుతున్నారని స్థానిక గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గిరిజన గ్రామాలకు రహదారుల కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు మంజూరు చేస్తుంటే అధికారులు, నిర్లక్ష్యంతో గుత్తేదారులు నాసిరకంగా పనులు చేపడుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులైన కలెక్టర్ ఐటిడిఎపిఓ స్పందించి తమ గ్రామానికి నాణ్యమైన రహదారి నిర్మాణం జరిగేలా చూడాలంటూ వేడుకుంటున్నారు. మట్టి కలిసిన కాంక్రీట్‌తోనే పనులు చేపడుతున్నారు. రహదారి నిర్మాణంలో భాగంగా చేపడుతున్న పైపు కల్వర్టు స్లాబ్ కల్వర్టు నిర్మాణంలో నాణ్యత పాటించకుండా మట్టి కలిసిన ఇసుకతో కాంట్రాక్టర్లు ఇష్టం వచ్చినట్లుగా సిమ్మెంటు తక్కువగా పాటించకుండా మట్టి కలిసిన ఇసుకతో కాంట్రాక్టర్లు ఇష్ట వచ్చినట్లు సిమ్మెంటు తక్కువ వేస్తూ నిర్మాణాలు చేపడుతున్నట్లు గమ్మెల బాబూరావు తెలిపారు. దీనిపై అధికారులు స్పందించాలని కోరారు. ఇప్పలగుడ గ్రామం ఈ విషయంపై విలేకర్లకు డీఈఈఆర్ (ప్రాజెక్ట్) వి.వి.వి శర్మను వివరణ కోరగా నాణ్యత ప్రమాణాలు పరిశీలించి బిల్లులు చెల్లిస్తామని తెలిపారు. సిబ్బంది కొరతగా ఉండటవల్ల పనులు పర్యవేక్షణ చేయలేకపోతున్నామని, ఏ రకంగా పనులు చేయాలో కాంట్రాక్టర్లకు సూచించామని ఆయన తెలిపారు.

# ప్రజల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం చైర్‌పర్సన్

సాలూరు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త




సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ రహిత సేవా కార్యక్రమం కమీషనర్ జయారం ఆధ్వర్యంలో అవగామన సభను నిర్వహించగా చైర్‌పర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంగళవారం ఉదయం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణ వార్డులలో ఉన్న ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వినియోగించుకోవాలని వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అలాగే ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు, సిబ్బందికి బీపీ, సుగర్ లెవెల్ పరీక్షలు వైద్య సిబ్బంది నిర్వహించారు. మేనేజర్ రాఘవచార్యులు, సి.హెచ్.పి డాక్టర్లు సిబ్బంది ఎ.ఎస్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగడమే ధ్యేయం

పార్వతీపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి సమాజంలో తమ గౌరవ ప్రతిష్టలను ఇనుమడింప చేసుకోవాని డిఆర్‌డిఎ పి.డి కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో సీసీలకు, వివోఏలతో నిర్వహించిన సమీక్షా సమావేశం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కిరణ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళ సంక్షేమ పథకాలు అన్ని మహిళా సంఘ సభ్యులకు అర్థమయ్యేటట్లు అవగాహన కల్పించాలన్నారు. అలాగే గ్రామాలలో గ్రామసంఘ అసిస్టెంట్ అవగాహన కల్పించాలని గ్రామ సంఘం పరిధిలో సమావేశం ఏర్పాటు చేసి సభ్యులకు పథకాల పట్ల అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రభుత్వం వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, జగనన్న తోడు, స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ, సిఐఎఫ్ హెచ్‌డిఎఫ్ ఉన్నత వంటి పథకాలు అమలు చేస్తునానయని ఈ పథకాలు గురించి సిబ్బంది గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. అలాగే వమిళలు ఆర్థికంగా కాదు వ్యాపార వేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం అన్ని విధాల తోడ్పడుతుందని, మహిళలు తయారు చేసిన ఉత్పత్తులతో మహిళామార్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు ప్రతీ మహిళా సంఘ సభ్యురాలు వాటా ధనం చెల్లించాలని తెలిపారు. ప్రతి మహిళా లక్షాదికారి, వ్యాపార వేత్తలు కావాలన్న లక్ష్యంతో సిబ్బంది పని చేయాలని, ప్రాజెక్టు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపియుపి సురేష్, ఎఫ్ఎన్‌హెచ్‌డబ్ల్యు ఎపిఎం త్రినాధమ్మ,చేయూత ఏపిఎం సతీష్, మండల సమాఖ్య కార్యదర్శి వై.జగదీశ్వరి, సీసీలు, వివోఏలు హాజరు కావడం జరిగింది.

# చంద్రబాబును వెంటనే విడుదల కావాలి!

శృంగవరపుకోట, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



చంద్రబాబు వెంటనే విడుదల కావాలని ప్రార్థిస్తూ ఉత్తరాంధ్ర ఇలవేల్పు తల్లి మండలలోఇ కొట్టాం కోటమ్మ తల్లి అమ్మవారికి మంగళవారం మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ప్రత్యక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోళ్ళ మాట్లాడుతూ చంద్రబాబు 45 సంవత్సరాలు రాజకీయ చరిత్రలో 14 సంవత్సరాల ముఖ్యమంత్రి పదవి కాలంలో తొమ్మిది సంవత్సరాల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు అలాగే రాష్ట్ర విభజనలో అయిదు సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా పని చేసి పరిపాలనలో దేశంలోనే చంద్రబాబు మంచి ఖ్యాతి సంపాదించారని అలాంటి స్థాయిగల వ్యక్తి చంద్రబాబును ఎటువంటి సాక్షా ్యదారాలు లేకుండా అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని తెలిపారు. చంద్రబాబుపై సైకో సీఎం జగన్ ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ఆయన నిజాయితీగా బయటకు వస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్, మండల టీడీపీ అధ్యక్షుడు జీ.ఎస్.నాయుడు, జడ్పీటీసీ అభ్యర్థి బీశెట్టి అరుణ పలువురు టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఈడ్చి పడేసారు..లాక్కెళ్లి అరెస్టు చేసారు..!

## విద్యార్థి నాయకులపై పోలీసుల దాష్టీకం

విజయనగరం కలెక్టరేట్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ చేపట్టిన ధర్నాలో మంగళవారం ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విద్యా రంగంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ వద్ద ధరా ్న చేస్తున ్న విద్యార్థులపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నవారిని లాగి పడేసారు.మహిళలని కూడా చూడకుండా విద్యార్థినులను ఈడ్చి పాడేసారు. దొరికిన వారి దొరికినట్లే అరెస్టు చేసి లాక్కెళ్లారు.ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో పెద్ద ఎత్తున మోహరించిన టౌన్ పోలీసులు వారిపై విరుచుకుపడ్డారు. కాగా ఎస్.ఎఫ్.ఐ విద్యార్థుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్.వెంకటేష్,పి.రామ్మోహనరావు మంగళవారం తెలిపారు.నిర్దాక్షిణ్యంగా ఎస్ఎఫ్ఐ నాయకులను రోడ్లపై ఈడ్చి,బట్టలు చించి అరెస్టు చేయడం దారుణమని,విద్యార్థుల సమస్యలను పరిష్కరించలేక,సమస్యలు చెప్పుకోడానికి వచ్చిన విద్యార్థులను భయపెట్టి అణగిమణగి ఉంచే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోందని మండిపడ్డారు.అరెస్టులతో ఉద్యామాలు,పోరాటాలను ఆపలేరని, విద్యార్థి నాయకులపై పెట్టిన కేసులను కొట్టి ్వేసి బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేసారు.ఇదిలా ఉండగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల వైఖరిని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఖండించినట్లు తెలిసింది. అంతకు ముందు ధర్నాలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.రాము మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు,కాస్మెటిక్ ఛార్జీలను పెంచాలని,సంక్షేమ హాస్టళ్లకు స్వంత భవనాలను కల్పించాలని,జూనియర్ కళాశాలలకు టెక్ట్స్‌బుక్స్ అందించి మధ్యాహ్న భోజన వసతి కల్పించాలని,గవర్నమెంటు డిగ్రీ కళాశాలకు స్వంత భవనం కల్పించాలని,జిఒ నెం.77ను రద్దు చేసి విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంటు అందించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో రాము,సౌమ్య,రమేష్,భారతి తదితరులు పాల్గొనగా వీరిని అరెస్టు చేయగా విడుదల చేయాలని డిమాండ్ చేసారు.

# సేవలు వెలకట్టలేము!

కొత్తవలస, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

మానవసేవయే మాదవ సేవ మంగళపాలెంలోని శ్రీ గురుదేవాచారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం వికలాంగులకు ఉచితంగా కృత్రిమ అవయవాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా వి.వి.రమణమూర్తి విచ్చేశారు. అతిథి ముందుగాగా ట్రస్టును, శ్రీగురుదేవ హాస్పటల్‌ను సందర్శించిన ట్రస్టు చైర్మన్ రాపర్తి జగదీశ్ కుమార్ చేస్తున్న సేవలను అబినందించారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 20 మంది దివ్యాంగులకు పైగా కృత్రిమ కాళ్లు, చేతులు పోలియో కాలివర్స్, వీల్‌చైర్స్, చెవిటి మెషిన్ ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా 5 మంది వృద్దులకు రేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ రాపర్తి జగదీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిమాను తిరిగే ప్రాంతంలో త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

## కమీషనర్ శ్రీరాములునాయుడు వెల్లడి

విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



నగరంలో పైడితల్లి అమ్మవారు జాతరలో సిరిమాను తిరిగే ప్రాంతంలో ఎక్కడా ఎటువంటి లోపాలు లేకుండా మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం హుకుంటపేట నుంచి కోట వరకు సిరిమాను తిరిగే ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఇంజనీరింగ్, పారిశుద్ధ్య అధికారులు సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయి పర్యటన చేసి చేపట్టాల్సిన పనులు గురించి వివరించారు. ముఖ్యంగా హుకుంపేట నుంచి అమ్మవారు గుడికి సిరిమాను వచ్చే ప్రాంతంలో రహదారి మరమ్మతు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. అలాగే సిరిమాను తిరిగే అమ్మవారి గుడి నుంచి కోట జంక్షన్ వరకు కూడా రోడ్డు మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కాలువలో పేరుకుపోయిన పూడికలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. వీధి దీపాలు సమస్య లేకుండా చూడాలని మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. పురాతన భవనాల స్థితిగతులను పరిశీలించిన ఆయన పాడైన భవనాలపై భక్తులను అనుమతించకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఈఈ కె.శ్రీనివాసరావు, డీఈ సబ్బవరపు అప్పారావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు లావేటి బాలకృష్ణ, కర్రోతు రవిశేఖర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# వాహనాలు వేలంపాట

సీతంపేట,సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

అక్రమ సారా తరలిస్తు పట్టుబడ్డ వాహనాలకు పాలకొండ డిఎస్పీ క్రిష్ణారావు ఆధ్వర ్యంలో మంగళవారం వేలంపాట నిర్వహించారు.స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీజ్ చేసి ఉన్న బుల్లెట్టు,రెండు ద్విచక్ర వాహనాలకు వేలంపాట నిర్వహించామని ఎస్సై నీలకంతరావు తెలిపారు.అయితే ఆటోను పాడేందుకు ఎవరూ ముందుకు రాలేదన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

# రాష్ట్రంలో రాక్షస పాలన!

## టీడీపీ మాజీ ఎమ్మెల్యే మీసాల గీత

విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతో ందని టీడీపీ మాజీ ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. మేము సైతం బాబుతో నేను మీసాల గీత కార్యక్రమంలో భాగంగా మంగళవారం తోటపాలెంలోని శ్రీవిజ్ఞాన జూనియర్ కళాశాల, ఎం.ఎస్.ఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో సంతకాలు సేకరణ, పోస్టుకార్డుల ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆరాచక పాలన సాగిస్తుందని ఆరోపించారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రెండు తెలుగురాష్ట్రాలతో పాటు అనేక రాష్ట్రాలో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని ఆమె అన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ఓటమి తప్పదని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తుంపల్లి రమణ, రాష్ట్ర పద్మశాలి సంఘం కన్వీనర్ దేవేంద్రనాద్, మాజీ కౌన్సిలర్ కెల్ల సూరిబాబు, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి మాడుగుల భానుప్రకాష్, పార్టీ నాయకులు చిప్పాడ మణికంఠ స్వామి, అంబళ్ల సూర్యప్రకాష్, మీసాల సూరిబాబు, చందక రాజు, సూరప్పుడు, రవి, గౌరి తదితరులు పాల్గొన్నారు.

# భారీగా అన్న సమారాధన

విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



నగరంలోని 11వ డివిజన్ అంబటిసత్రం గోషాసుపత్రి రోడ్డులో ఏర్పాటు చేసిన పంచముఖ గణపతి మండపం వద్ద భారీ అన్న సమారాధన చేశారు.ఈ సందర్భంగా నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజల్లో భక్తి భావన రోజు రోజుకి పెరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా అనేకచోట్ల అన్నసమారాధన కార్యక్రమాలు విరివిగా జరుగుతున్నాయని, ఇలాంటి కార్యక్రమాలు భక్తి సామరస్యానికి ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు వెంపడాపు శ్రీనివాసరావు, 11వ డివిజన్ వైఎస్సార్ సిపి అధ్యక్షుడు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ కక్షసాధింపు చర్యలకు తెర దించుతాం

## టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు

నెల్లిమర్ల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త



సిఎం జగన్మోహనరెడ్డి టిడిపి అధినేత చంద్రబాబునాయుడుపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని, ఈ తరహా రాజకీయాలకు త ్వరలో తెర దించుతామని టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. చంద్రబాబు అరెస్టు, రిమాండ్‌లకు నిరసనగా గత 14 రోజులుగా నెల్లిమర్లలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరం మంగళవారం కూడా కొనసాగింది. ఈ శిబిరాన్ని నియోజక వర్గంలోని యాదవ సాధికారత కమిటి ప్రతినిధులు కొర్నాన ఆదిబాబు, దుక ్క రాజు, కోల రామసూరి తదితరులతో పాటు అధిక సంఖ్యలో ప్రతినిధులు హాజరైదీక్ష బూనారు.ఈ సందర్భంగా శిబిరాన్ని ఉద్దేశించి బంగార్రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ అరాచక, నియంతృత్వ పాలన సాగిస్తున్నారని, ఈ పిరిణామాలను ప్రజలు గమనిస్తు న్నారని అన్నారు. త్వరలోనే జగన్ తీరుకు తగిన సమాధానం చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నం నాయడులతో పాటు సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, డెంకాడ మాజీ ఎంపిపి కంది చంద్రశేఖర రావు, మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, నెల్లిమర్ల, భోగాపురం, పూసపాటిరేగ, డెంకాడ మండల కమిటిల అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, కర్రోతు సత్యనారాయణ, మహంతి శంకరరావు,పల్లి భాస్కరరావు, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, కార్యదర్శి లెంక అప్పల నాయుడు, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, నగరపంచాయితీ ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ,పతివాడ అప్పలనాయుడు,పసుపులేటి గోపి, గురాన చక్రధర్, తాడ్డి సత్యనారాయణ, బొంతు వెంకటరమణ, రెడ్డి వేణు, చింతపల్లి వెంకటరమణ,ఇజ్జురోతు ఈశ్వరరావు, దన్నాన రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, కర్రోతు వెంకటనరసింగరావు, బొద్దల నరసింగరావు తదితరులు శిబిరాన్ని సందర్శించి సంఘీభావాన్ని తెలిపారు.

# అభ్యసన, బోధనలను మెరుగుపర్చుకోక పోతే చర్యలు తప్పవు : డిఇఓ లింగేశ్వరరెడ్డి హెచ్చరిక

నెల్లిమర్ల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త



ఉపాధ్యాయులు అభ ్యసన, బోధనలను మెరుగుపర్చుకోకపోతే తీవ్ర చర్యలు తప్పవని జిల్లా విద్యాశాఖాధికారి లింగేశ్వరరెడ్డి హెచ్చరించారు. స్థానిక రామతీర్థం జంక్షన్ ప్రాథమిక పాఠశాలను ఆయన మంగళవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఆంగ్లంపై అభ్యసన విషయాలను ప్రశ్నించారు. విదా ్యర్థులు సరిగ్గా చెప్పకపోవడంతో సంబంధిత ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇన్ని సదుపాయాలు కల్పిస్తున్నా ఉపాధ్యాయులు అభ్యసన, బోధనలో మెళకువలు తెలుసుకోకపోవడం ,నిర్లక్ష్యంగా వ్యవహరించడం భావ్యం కాదని అన్నారు. ఉపాధ్యాయులు తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని అన్నారు. ఈకార్య క్రమంలో ఎంఇఓ ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌టి నాయుడు తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గంలో ఆరు పోలింగ్ కేంద్రాల మార్పు



నెల్లిమర్ల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త

నియోజకవర్గంలో ఆరు పోలింగ్‌కేంద్రాలను మార్పు చేయడం జరుగుతున్నదని నెల్లిమర్ల నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.నూకరాజు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం వివిద రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెల్లిమర్ల మండలంలో 1, డెంకాడలో 1, పూసపాటిరేగలో 4 కేంద్రాలు మార్పు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఓటర్ల జాబితా సవరణలో తేడాలు ఉన్నాయని, బిఎల్‌ఓలు ఇంటింటి సర్వేకి బిఎల్‌ఎలు ఆయా పోలింగ్ కే ంద్రాల్లో చేసిన సర్వేకి తేడాలు ఉన్నట్లు వాటిని సవరించాలనిటిడిపి నాయకులు ఆ అధికారి దృష్టికి తీసుకువెళ్లారు. ఆర్ఓ నూకరాజు మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, వచ్చే నెల 17 తర్వాత తుది జాబితా ప్రచురణ జరిగిన తర్వత సవరణలు ఉంటే సరిచేయడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో ఎఆర్ఓ, తహసీల్దార్ డి.ధర్మరాజు, వైసిపి నాయకులు సముద్రపు రామారావు,టిడిపి నాయులు కంది చంద్రశేఖరరావు,మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా అదికార ప్రతినిధి గేదెల రాజారావు,డెంకాడ మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు

# రామతీర్థంలో ఘనంగా స్వామివారికి శ్రీచక్రస్నానం

నెల్లిమర్ల, సెప్టెంబరు 26 ప్రభాతవార్త



ప్రసిద్ధపుణ్యక్షేత్రం రామతీర్థం రామసా ్వమి వారి దేవస్థానంలో జరుగు తున్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా మంగళవారం సుదర్శన స్వామి వారికి పుష్కరిణి వద్ద శ్రీచక్ర స్నానం ఘనంగా జరిగింది. అర్చకుల వేదమంత్రాలు, మంగళవాయిద్యాల మధ్య ఈ కార్యక్రమాన్ని అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, కిరణ్, గొడవర్తి నరసింహాచార్యులు, పాణంగి పల్లి ప్రసాద్, పవన్‌కుమార్, రామ్‌గోపాల్ తదితరులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం ప్రాత:కాలార్చన అనంతరం యాగశాలలో సుదర్శనస్వామి ని వేంచేపుచేసి ప్రత్యేక హోమాలు నిర్వహించారు. తర్వాత పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు.యాగశాలనుంచి పల్లకిపై స్వామి వారిని పుష్కరిణి వరకు తీసుకువెళ్లి శ్రీచక్రస్నానం చేశారు. సాయంత్రం అర్చన అనంతరం గరుడ పూజ చేసిన తర్వాత ధ్వజ పటాన్ని అవరోహణ చేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు వీక్షించారు.

# మేకప్‌లో షార్ట్‌కట్స్ వద్దు !



ప్రస్తుతం మేకప్ ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగమైపోయింది. అయితే ఈ విషయంలో కొంతమంది కొన్ని షార్ట్‌కట్స్ ఫాలో అయిపోతూ ఉంటారు. మరి, ఇవి మంచివో, కావో తెలుసుకుందాం రండి..

**మేకప్‌పై మేకప్ వద్దు..!** ఆఫీస్ పూర్తవగానే మీరు ఒక ఫంక్షన్‌కు వెళ్లాల్సి ఉంది. ఇంటికొచ్చి తయారై వెళ్లే సమయం లేదు. నేరుగా ఆఫీస్ నుంచే ఫంక్షన్‌కు వెళ్లాల్సి వస్తే ఏం చేస్తారు. ఉదయం వేసుకున మేకప్‌పై నుంచే తిరిగి టచప్ ఇస్తుంటారు చాలామంది కానీ అదే వద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే మేకప్ పైన వేసే మేకప్ సరిగా సెట్ అవ్వదు. పైగా ఎబ్బెట్టుగా కనిపిస్తుంది. చర్మం బాగా ఎండిపోయినట్లు నిర్జీవంగా మారిపోవడమే కాకుండా మొటిమలు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు.

**బ్రష్‌లు శుభ్రం చేస్తున్నారా? ...** మీరు ఉపయోగించే మేకప్ బ్రష్‌లను శుభ్రం చేసి ఎన్ని రోజులైంది? ఇలా అడుగుతున్నారేంటని అనుకుంటున్నారా? ఎందుకంటే.. తరచూ శుభ్రం చేయని బ్రష్‌లలో బ్యాక్టీరియా చేరుతుంది. వాటిని తిరిగి ఉపయోగిస్తే లేనిపోని చర్మ సమస్యలు కొని తెచ్చుకున్నట్లే. అందుకే మేకప్‌కు ఉపయోగించే బ్రష్‌లనుఎప్పటి కప్పుడు శుభ్రం చేయడం తప్పనిసరి.

**సన్‌స్క్రీన్ తప్పనిసరి...** చాలామంది మేకప్ వేసుకున్నాం కదా.. ఇంక సన్‌స్క్రీన్ అవసరం ఉండదులే అనుకుంటారు. కానీ అది పొరపాటు. మిగతా సమయాల్లో ఎలా ఉన్నా



మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లాల్సి వస్తే తప్పకుండా సన్‌స్క్రీన్ రాసుకోవాలి. ఎందుకంటే సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల నుంచి చర్మాన్ని రక్షించగలిగేదా సన్‌స్క్రీన్ మాత్రమే. సన్‌స్క్రీన్ రాసుకున్న తర్వాత దాని మీద మామూలుగా మేకప్ వేసుకున్నా సెట్ అవుతుంది.

**డ్రయర్‌తో తల ఆరబెడుతున్నారా?** పొద్దున్నే లేచి తలస్నానం చేసే సరికే ఆఫీసు టైం దగ్గరపడుతుంది. ఇక తల ఆరబెట్టుకునే టైం ఎక్కడుంటుంది? అందుకే గబగబా హెయిర్ డ్రయర్‌తో ఆరబెట్టేసి, స్ట్రెయిట్‌నర్‌తో స్ట్రెయిట్



చేసేసి, నచ్చిన హెయిర్ స్టైల్ వేసేసుకుంటారు చాలామంది. కానీ దానివల్ల జుట్టుకు, ఆరోగ్యానికి నష్టం .

**నిద్రపోయే ముందు....** పార్టీకో, ఫంక్షన్‌కో వెళ్లొచ్చి బాగా అలసిపోయారు. ఇక ఏపనీ చేసే ఓపిక లేక అలాగే వెళ్లి మంచం ఎక్కేస్తారు. ఇలా చేస్తే మీ చర్మానికి మీరే హాని తలపెట్టినట్లవుతుంది. ఎందుకంటే ముందు మీ



ముఖానికి ఉన్న మేకప్‌ను పూర్తిగా తొలగించుకోవాలి. లేదంటే మేకప్ అవశేషాలతో చర్మ రంధ్రాలు మూసుకుపోయి మృతకణాలు, మొటిమల సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు.

**గడువు తేదీ గమనిస్తున్నారా? ......** మేకప్ సామగ్రి కొన్న తర్వాత అవి ఎన్ని రోజులు ఇంట్లో అలానే ఉన్నా వాటిని ఉపయోగిస్తూనే ఉంటాం. కానీ వీటి గడువు తేదీ కూడా ఎప్పటికప్పుడు గమనించాలంటున్నారు నిపుణులు. ఒకవేళ ఎక్స్‌పైరీ దాటిన ఉత్పత్తులను ఉపయోగిస్తే అలర్జీ, చర్మ సంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఎక్కువంటున్నారు. కాబట్టి గడువుతేదీని బట్టి ఏడాదికోసారి మేకప్ ఉత్పత్తులు మార్చడం మంచిది. ❑

# అటవీ శాఖ తొలి అధికారిణి



కజిరంగా నేషనల్ పార్క్.. 430 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉన్న ఈ అటవీ ప్రాంతానికి 118 ఏళ్ల ఘన చరిత్ర ఉంది. వన్యప్రాణులు, ఖడ్గమృగాలు, వందలాది పక్షులు, క్షీరదాలు, చుట్టూ పచ్చదనంతో అలరారే ఈ జాతీయ ఉద్యానవన సంరక్షణ బాధ్యతలు ఇప్పటివరకు పురుషుల చేతుల్లోనే ఉన్నాయి. కానీ తొలిసారిగా ఈ పగ్గాలందుకోనున్నారు భారత అటవీ శాఖ అధికారిణి డాక్టర్ సొనాలీ ఘోష్. ఈ ఘనత సాధించిన తొలి మహిళగా చరిత్రకెక్కారు.

**ఆమె ప్రమేయంతో...** మన దేశంలోని సుప్రసిద్ధ జాతీయ ఉద్యానవనాల్లో కజిరంగా నేషనల్ పార్క్ ఒకటి. దేశంలోనే సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉన్న రెండో నేషనల్ పార్క్ ఇది. అసోంలోని బ్రహ్మపుత్ర నది ఒడ్డున 430 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న ఈ జాతీయ పార్కు, ఒంటి కొమ్ము ఖడ్గమృగాలకు నెలవు. ప్రపంచ వ్యాప్తంగా మూడింట రెండు వంతుల ఒంటి కొమ్ము ఖడ్గ మృగాలు ఇక్కడ ఉన్నట్లు ఖడ్గ మృగాల జనగణన నివేదికలు చెబుతున్నాయి. అయితే ఇది ఇప్పటి మాట. ఒక్కసారి 118 ఏళ్ల వెనక్కి వెళ్తే.. 1904లో ఈ ఖడ్గ మృగాల సంఖ్య శూన్యం. అప్పటి భారత వైస్రాయ్ లార్డ్ కర్జన్ భార్య మేరీ కర్జన్. ఆ సమయంలో కజిరంగాను సందర్శించడంతో.. వేటగాళ్ల వల్లే ఈ ఖడ్గ మృగాలు అంతరించిపోయాయన్న విషయం తెలుసుకన్నారు. దీంతో ఈ విషయాన్ని ఆమె తన భర్త లార్డ్ కర్జన్‌తో చెప్పడం.. ఆయన చొరవ తీసుకోవడంతో 1908లో దీన్ని రిజర్వ్ ఫారెస్ట్‌గా ప్రకటించారు. 1974లో జాతీయ ఉద్యానవనంగా హోదాను అందుకున్న కజిరంగాను 1985లో ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తించింది.

**అడవులపై ప్రేమతో...** ఇలా గత 118 ఏళ్లుగా ఒక్కో ఘనతను అందుకుంటూ వచ్చిన ఈ జాతీయ ఉద్యానవనానికి ఇన్నేళ్లుగా పురుషులే అటవీ అధికారులుగా ఉన్నారు. ఇకపై ఆ బాధ్యతల్ని ప్రముఖ మహిళా ఐఎఫ్ఎస్ ఆఫీసర్ డాక్టర్ సొనాలీ ఘోష్ అందుకోనున్నారు. తద్వారా ఈ జాతీయ ఉద్యానవనానికి తొలి మహిళా ఫీల్డ్ డైరెక్టర్‌గా చరిత్ర సృష్టించనున్నారామె. ఆర్మీ కుటుంబంలో పుట్టి పెరిగిన సొనాలీ.. తన తండ్రి ఉద్యోగ రీత్యా చిన్నతనం నుంచి అటవీ ప్రాంతాల్లో ఎక్కువగా గడిపారు. దీంతో ప్రకృతి, వన్యప్రాణి సంరక్షణపై ప్రేమను పెంచుకున్నారు. ఈ మక్కువతోనే వన్యప్రాణి సంరక్షణ, అటవీ శాఖలోనే తన కెరీర్‌ను వెతుక్కోవాలనుకున్న ఆమె. అటవీ, వన్యప్రాణి శాస్త్రం ప్రధాన సబ్జెక్టులుగా పిజి పూర్తి చేశారు. 'ఎన్విరాన్‌మెంటల్ లా' విభాగంలో పిజి డిప్లొమా చేశాక.. ఇండో-భూటాన్ భూభాగంలో విస్తరించి ఉన్న మానస్ నేషనల్ పార్క్‌లోని పులుల సంరక్షణకు రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీ ఎంతవరకు ఉపయోగపడుతుందన్న అంశంపై పరిశోధనలు చేసి డాక్టరేట్ పొందారు. ఇక 2000-2003 ఐఎఫ్ఎస్ బ్యాచ్ టాపర్‌గా నిలిచిన సొనాలీ.. అసోం రాష్ట్ర జూ డివిజన్, కజిరంగా నేషనల్ పార్క్ పరిధిలోని అడవులకు అసిస్టెంట్ కన్జర్వేటర్‌గా తొలి బాధ్యతలు అందుకున్నారు.

**వివిధ హోదాల్లో....** తన 23 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో.. వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించారు సొనాలీ. 'సెంట్రల్ జూనియర్ అథారిటీకి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (డిఐజి)గా, స్వచ్ఛ భారత్ మిషన్'కి డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ఆమె. ఢిల్లీలోని నేషనల్ జూలాజికల్ పార్క్ డైరెక్టర్‌గా పనిచేశారు. ప్రస్తుతం గువహటి 'చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్' హోదాలో కొనసాగుతోన్న ఆమె. కజిరంగా నేషనల్ పార్ ఫీల్డ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. . ఈ క్రమంలో వన్యప్రాణి పర్యాటకానికి సంబంధించినకార్యక్రమాలు నిర్వహించడం, వన్యప్రాణి సందర్శన, పర్యటకాన్ని ప్రోత్సహించడం, సందర్శకుల అనుమతులు.. వంటి అంశాలపై దృష్టి సారించనున్నారు. గత కొన్నేళ్లుగా అటవీ శాఖలో మహిళల సంఖ్య క్రమంగా పెరుగుతుండడం మంచి పరిణామం అంటున్నారామె.



**అది మంచి పరిణామం !..**2000లో నేను విధుల్లో చేరినప్పుడు మహిళా ఐఎఫ్ఎస్ ఆఫీసర్ల సంఖ్య వంద కంటే తక్కువగా ఉండేది. కానీ గత కొన్నేళ్లుగా ఈ రంగాన్ని ఎంచుకునే మహిళలు పెరుగుతున్నారు. అయితే ఈ రంగంలో మహిళలు ఇంటిని-పనిని సమన్వయం చేసుకోవడం కష్టమే. ఈ విషయంలో నేనూ పలు సవాళ్లను ఎదుర్కొన్నా.ఎందుకంటే అడవుల్లో పిల్లల కోసం వైద్య, విద్యా సదుపాయాలు ఉండవు. పసి పిల్లల్ని చూసుకోవడానికి క్రెచ్ లాంటి వసతులు కూడా తక్కువే! నేను విధుల్లో చేరిన కొత్తలో అయితే బాత్‌రూమ్స్/ టాయిలెట్స్ సదుపాయాల్లేక పలు ఇబ్బందులు ఎదుర్కొన్నా. నిజానికి ఈ పరిస్థితుల్లో క్రమంగా మార్పులొస్తున్నాయి. కానీ వర్క్-లైఫ్ బ్యాలన్స్ చేసుకోవడానికి కావాల్సిన సదుపాయాలన్నీ సమకూరితే.. పురుషులతో సమానంగా మహిళలూ ఈ రంగంలో రాణించగలరు. అంతేకాదు. అటవీ వాతావరణంలో పెరిగిన పిల్లలు జీవితానికి సంబంధించిన బోలెడన్ని విషయాలు నేర్చుకోగలుగుతారు. అవి వారికి వ్యక్తిగతంగానే కాదు. కెరీర్‌లోనూ దూసుకుపోయేలా సహాయపడతాయి అంటోన్న సొనాలీ. ఎంచుకున్న రంగమేదైనా మనసు పెట్టి పనిచేస్తే ఎదురే ఉండదంటున్నారు. వన్యప్రాణి సంరక్షణ, అటవీ పరిరక్షణపై ఆయా వేదికలపై ప్రసంగాలు కూడా ఇస్తుంటారీ ఐఎఫ్ఎస్ ఆఫీసర్. ❑

## చెలి చిట్కా

వేపుడు పులుసు.. కూర ఏదైనా ఉప్పు ఎక్కువైతే దానిలో పచ్చి ఉల్లిపాయ ముక్కలు వేయండి. పావు గంట తర్వాత వాటిని తీసేస్తే సరిపోతుంది. ❑

# శరీరం దృఢంగా..



ప్లాంక్స్.. సులువుగా చేయగలిగే వ్యాయామం. దీంతో శరీరం దృఢంగా మారుతుంది. ప్లాంక్స్ చేయడం మొదట్లో కష్టంగా అనిపించినప్పటికీ రోజూ సాధన చేయడం వల్ల లాభాలు చాలానే.. అవేమిటంటే...

- భుజాలు, చేతులు బలంగా తయారవుతాయి. చక్కని ఆకృతిని పొందుతాయి.
- ఎముకలు, కీళ్లు, కండరాల స్థానంలో మార్పు రాదు.
- ప్లాంక్ చేస్తే వెన్ను కండరాలు బలోపేతం అవుతాయి. వెన్ను నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.
- రోజూ ప్లాంక్స్ చేస్తే అదనపు క్యాలరీలు ఖర్చవుతాయి. జీవక్రియరేటు పెరుగుతుంది.
- కండరాల అలసట, ఒత్తిడి తగ్గుతుంది. మానసిక ఆరోగ్యం కూడా మెరుగవుతుంది. ❑

# క్యారట్ మూంగ్‌దాల్ సలాడ్



పచ్చిగా, కచ్చాపచ్చాగా, ఉడికించి.. ఎలా తిన్నా టేస్టీగానే ఉంటుంది. క్యారట్ అందుకే కరకరల క్యారట్‌ను మరింత రుచిగా ఇలా కూడా వండుకోవచ్చు.

**తయారీకి కావల్సినవి :** క్యారట్ తురుము- కప్పు, పెసరపప్పు-పావు కప్పు, పచ్చికొబ్బరి తురుము-రెండు టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చితరుగు-రెండు టీస్పూన్లు, నిమ్మరసం-రెండు టీస్పూన్లు, ఉప్పు-రుచికి సరిపడా, కొత్తిమీర తరుగు-టేబుల్ స్పూను.

తయారీ విధానం : పెసరపప్పుని శుభ్రంగా కడిగి గంటసేపరు నానబెట్టుకోవాలి. నానిన పప్పులోనీళ్ల వంపేసి పప్పుని పెద్ద గిన్నెలో వేయాలి. ఈ పప్పులో క్యారట్ తురుము, కొబ్బరి, పిచ్చిమిర్చి తురుము, నిమ్మరసం, ఉప్పువేసి చక్కగా కలపాలి. చివరిగా కొత్తిమీర తరుగుతో వేసి సర్వ్ చేసుకోవాలి. ❑

# నువ్వులతో జ్ఞాపకశక్తి

పిల్లల్ని స్కూలుకి, ఆయన్ని ఆఫీసుకి పంపాలి. ఈ హడావుడిలో ఏ వస్తువు ఎక్కడ పెట్టామో మర్చిపోతాం. అంతే కాదు, రేపు బాబు స్కూలుకి వెళ్లేప్పుడు గుర్తుపెట్టుకుని మరీ పెన్సిల్ బాక్సు ఇవ్వాలనుకుంటాం. కానీ, ఆ ధ్యాసే ఉండదు. మన ఇంట్లో దొరికే నువ్వుల్లో ఆరోగ్యకరమైన విటమిన్లెన్నో ఉన్నాయి. వీటిని రోజువారీ ఆహారంలో తీసుకోవడం వల్ల జ్ఞాపకశక్తి సహా పలురకాల ఆరోగ్యకరమైన ప్రయోజనాలు న్నాయి. అవేంటో తెలుసుకుందాం...



**బరువు తగ్గించే :** నువ్వుల్లో ఉండే లిగ్నాన్స్ బరువుని తగ్గిస్తాయి. హార్మోన్ల పని తీరుని మెరుగు పరిచి చెడు కొవ్వుని పెరగుండా చేస్తాయి.


**జీర్ణవక్తిని పెంచి...** వీటిల్లోని పీచు జీర్ణశక్తిని పెంచుతుంది. పేగు కదలికల్ని సులభం చేస్తుంది. కడుపు నిండిన భావన కలిగించి అతిగా తినకుండా చేస్తాయి. వీటిలో ఉండే విటమిన్ ఇ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.

**మెదడుకి మేలు..** వీటిలో మెగ్నీషియం ఎక్కువ ఇది మెదడు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. జ్ఞాపకశక్తిని నాడీవ్యవస్థ పని తీరునీ మెరుగుపరుస్తుంది.

**గుండెకు ఆరోగ్యం....** వీటిఓ ఒమెగా 3ఫాటీ యాసిడ్లు ఎండుగా ఉంటాయి . ఇవి కొలెస్ట్రాల్‌ని కరిగించడమే కాకుండా, శరీరంలో చెడు కొవ్వుని పెరగకుండా చూస్తాయి. 5. రోగ నిరోధకశక్తి.. నువ్వులోని జింక్ యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసి శరీరానికి వ్యాధులో

# పట్టు చీరెపై మరక సులువుగా..

పండగలకు వేడుకలకు వ్రత మూహూర్తాలకు పట్టు చీరెలు కట్టందే గడవదు. కానీ వాటిపై ఏవైనా మరకలు పడితే మాత్రం మనసు చివుక్కుమంటుంది. వాటిని సలువుగా తొలగించే చిట్కాలివి.



- పట్టు వస్త్రాల మీద చాక్లెట్ మరకలు పడితే గోరువెచ్చని నీళ్లలో జాడించి ఉతికితే పోతాయి. పెరుగు, వెన్న వంటి మరకలు పడితే మాత్రం మరకపై ఒక చుక్క కార్బన్ టెట్రాక్లోరైడ్‌ను వేసి ఉతకాలి.
- కాఫీ, టీలు పడితే పట్టు వస్త్రంపై మరక ఎబ్బెట్టుగా కనిపిస్తుంది. ఇలాంటప్పుడు కార్బన్ టెట్రాక్లోరైడ్‌ను అద్ది ఆపై ఉతికితే మరకలు పోతాయి. అప్పటికీ పోకపోతే చన్నీటిలో కొద్దిగా హైడ్రోజన్ పెరాక్సైడ్ ఆ నీటిలో ఉతికితే సరి.
- . అసలే వర్షాకాలం. పేరంటానికో, ఏదైనా కార్యక్రమానికో రోడ్డుపై నడిస్తే.. బురద మరకలు అంటడం ఖాయం. వీటిని వదిలించడానికి కాస్త షాంపూ చాలు. అదే షూ పాలిష్ మరకలు పడితే కొద్దిగా లిక్విడ్ డిటర్జెంట్ వేసి రుద్దాలి. ఆపై రబ్బింగ్ ఆల్కహాల్ వేసి మరోసారి మృదువుగా ఉతికి ఆరేయాలి.
- పట్టు వాటిమీద ఇంక్ లేదా లిప్‌స్టిక్ డిటర్జెంట్ మరకలు పడితే ఆ భాగంలో పేపర్ టవల్‌ను ఉంచి వెనుక నుంచి డ్రైక్లీనింగ్ ద్రావణం లేదా ఆల్కహాల్ రాయండి. మరక పూర్తిగా పోయేవరకు నీటిని వాడకూడదు. అదే నెయిల్ పాలిష్ పడితే అసిటోన్‌లో ముంచితే సరిపోతుంది. ❑



# ఏది ఎక్కువ పుణ్యమంటే..

వెయ్యేళ్ల తపశ్శక్తిని ధారపోశాడు విశ్వామిత్రుడు. కొన్నాళ్లకు తన ఆశ్రమానికి విశ్వామిత్రుడు రాగా సకల ఉపచారాలూ చేశాడు వశిష్ఠుడు. పుణ్యానికి సంబంధించిన విషయాలు మాత్రం కొద్దిసేపే మాట్లాడుకున్నారు. వీడ్కోలు సమయంలో అందాకా తాము మాట్లాడుకున్న మంచి విషయాల పుణ్య ఫలాన్ని బహుమానంగా ఇస్తున్నట్టు చెప్పాడు వశిష్ఠుడు. విశ్వామిత్రుడు చిన్నబోయాడు. తానుకానుకగా ఇచ్చిన వెయ్యేళ్ల తపఃఫలానికి బదులు కొద్దిసేపు మాట్లాడుకున్న మంచి మాటల పుణ్యఫలం సాటి రాదుగా అనుకుని, ఆ మాటే అడిగాడు విశ్వామిత్రుడు. వాదన పెరిగి, ఏది గొప్పదో తెలుసుకోవడానికి ఇద్దరూ బ్రహ్మవద్దకు వెళ్లారు. ఆయన విష్ణువు వద్దకు వెళ్లమన్నాడు. విష్ణువు, పరమశివుడే సరైన సమాధానం చెప్పగలడన్నాడు. శివుడేమో పాతాళంలో ఉన్న ఆదిశేషుడు తప్ప మరెవరూ చెప్పలేరని అక్కడికి పంపాడు. సందేహాన్ని తీర్చాలంటే కొంత వ్యవధి కావాలని, అప్పటివరకు తాను మోస్తున్న భూలోకాన్ని ఇద్దరిలో ఎవరో ఒకరు మోయాలంటూ షరతు పెట్టాడు ఆదిశేషుడు. తలపై పెట్టుకుంటే బరువు కనుక గగనంలో నిలబెట్టగలిగితే మంచిదని సలహా ఇచ్చాడు. వెంటనే విశ్వామిత్రుడు 'నా వేయి సంవత్సరాల తపఃఫలాన్ని ధారపోస్తాను. ఆ తపశక్తితో ఈ భూమి ఆకాశంలో నిలబడుగాక అన్నాడు. కానీ భూమిలో చలనం లేదు. అప్పుడు వశిష్ఠుడు ' ఒక పూట సమయంలో మేం చర్చించిన ఆధ్యాత్మిక విషయాల వలన కలిగిన పుణ్యఫలం ధారుపోస్తున్నాను. ఆ శక్తితో భూమి ఆకాశంలో నిబడాలని కోరుకుంటున్నాను అన్నాడు. అంతే ఆదిశేషుని తలపై ఉన్న భూమి ఆకాశంలో తేలుతూ నిలబడింది. కాసేపయ్యాక ఆదిశేషుడు తిరిగి భూమిని తన తలపై పెట్టుకుని మీరిద్దరూ ఇక వెళ్లవచ్చు అన్నాడు. వెయ్యేళ్ల తపశ్శక్తి కంటే కొద్దిసేపటి మంచి మాటల పుణ్యఫలమే గొప్పదని గ్రహించారు. మంచి మాటల ప్రభావం గొప్పదంటూ రామానుజులు చెప్పిన కథ ఇది. ❑

ఆధ్యాత్మికం

# మనసుకి నచ్చినట్టుగా ..

మారిన జీవనశైలి పెరిగిన అంతర్జాల వినియోగం.. భార్యాభర్తలు కలిసి గడిపే సమయాన్ని తగ్గిస్తోందంటున్నాయి పలు అధ్యయనాలు. ఆ ఇబ్బందుల్ని అధిగమించి సంసారాన్ని సంతోషంగా సాగేలా చేయాలంటే ఈ చిట్కాలు పాటించమంటున్నారు నిపుణులు.



❖ ఆలుమగలు ఇద్దరూ ఉద్యోగాలు చేస్తే కానీ ఇల్లు గడవని రోజులు.. దాంతో మిగిలిన సమయాన్ని కుటుంబ బాధ్యతల నిర్వహణ, పిల్లల పెంపకం వంటి వాటికోసమే కేటాయించాల్సిన పరిస్థితి. ఈ ఇబ్బంది మీకూ ఉందా! అయితే, పనుల పంపకంతో కాస్త వెసులువాటు తీసుకోండి. ఇంట్లో ఎవరి పని వారు పూర్తి చేసుకోవాలన్న నిబంధన తీసుకురండి. అంటే ఉదయాన్నే వేసుకోవాల్సిన దుస్తులను ముందు రోజే ఎవరికివారు తీసి పెట్టుకోవడం, షూస్ పాలిష్ చేసుకోవడం వంటివన్న మాట. వీటితో మీకు కొంత తీరిక చిక్కుతుంది.

❖. ఇద్దరికీ కాస్త సమయం దొరికిందంటే చాలు.. ఫోనులు మాట్లాడటం, వీడియోలు చూస్తూ గడిపేయడం చేస్తున్నారా? దీనివల్ల ఇలా ఎవరికివారే పర్చువల్ ప్రపంచంలో మునిగి తేలుతుంటే మీ ఇద్దరి సంతోషం కోసం సమయందొరకదు. మీరు మాత్రమే ఉన్నప్పుడు ఓ అరగంటైనా ఫోనుల్ని, టీవిల్ని ఆపేసి మనసు విప్పి మాట్లాడుకోండి. ఆ టైమ్ మీ మధ్య అభతద్రను దూరం చేస్తుంది. ఆనందనంగా గడిపేందుకు బాటలు వేస్తుంది.

❖ మీ కోసం కేటాయించుకునే సమయం ఎంతో ఎప్పుడైనా గమనించుకున్నారా? అయినా అసలు అలా ప్రత్యేకంగా ఎందుకు కేటాయించుకోవాలి? ఇంక ఇంట్లో కలిసే ఉంటాం కదా అనేయకండి. మనసుకి నచ్చినవారితో మాట పంచుకోవడానికీ, ఏకాంతంగా గడపడానికి కొంత సమయం ఉంటేనే ఒకరికి ఒకరు తోడుగా ఉన్నామన్న భావన ఉంటుంది. లేదంటే ఒంటరితనం ఒత్తిడిని కలుగజేస్తుంది. అసహనానికి గురి చేస్తుంది. అలానే ఏం చేసినా ఎవరికి వారు కాకుండా ఇద్దరూకలిసి చేయండి కలిసి నడవండి. కాఫీ తాగుతూ కబుర్లు చెప్పుకోండి. టివినే చూస్తున్నా.. సరదాగా ఆ సమయాన్ని వినియోగించుకోండి. అలా చేస్తుంటే మీ మధ్య దూరం పెరగదు. ❑

# ఆరోగ్య గుణాలు మెండుగా..



తీపి కోసం చక్కెరకు ప్రత్యామ్నాయంగా బెల్లం వాడుతాం. ఆరోగ్య గుణాలు మెండుగా ఉండే బెల్లం సత్వరమే శక్తి నివ్వడమే కాదు శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. బెల్లం తినడంవల్ల కలిగేప్రయోజనాలివి..

- బెల్లం జీర్ణాశయంలోని ఎంజైమ్‌లను ఉత్తేజం చేసి జీర్ణక్రియ సాఫీగా జరిగేలా చూస్తుంది.
- కాలేయంలోని విషపదార్థాలను తొలగిస్తుంది. ఒంట్లోని మలినాలను బయటకు పంపుతుంది. సత్వర శక్తినిస్తుంది.
- దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు. జింక్, సెలీనియం వంటి లవణాలు ఫ్రీరాడికల్స్‌ను బయటకు పంపుతాయి.
- మహిళలు రోజూ కొద్దిగా బెల్లం తింటే నెలసరి సమయంలో వచ్చే పొత్తికడుపులో నొప్పి, పోస్ట్ మోనోపాజ్ లక్షణాలు తగ్గిపోతాయి.
- బెల్లంలో అధిక మోతాదులో ఉండే ఐరన్, ఫోలిక్ ఆమ్లం రక్తహీనత సమస్యను తగ్గిస్తాయి. ముఖ్యంగా గర్భిణులకు బెల్లం అన్ని విధాలా మేలు చేస్తుంది.
- వేడినీళ్లలో బెల్లం వేసుకొని తాగితే ఈ సీజన్ తరచుగా వేధించే జలుబు, దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. బెల్లం తింటే ఒళ్లు వెచ్చగా ఉంటుంది. ❑

# త్రైత సిద్ధాంత గ్రంథాలు ప్రచారం

**పాతపట్నం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**



పాతపట్నం పట్టణం లోని అచ్యుతాపురం కాలనీలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి సత్రం కమిటీ ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగింది. త్రిమత ఏకైక గురువు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోదానంద యోగీశ్వరులు రాసిన ఆధ్యాత్మిక 100 రకాల త్రైత సిద్దాంత గ్రంథాలను ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలియజేయడమే త్రైత సిద్ధాంతం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. భగద్గీతలోని పురుషోత్తమ ప్రాప్తి యోగ అధ్యాయంలో 16, 17 శ్లోకాలు త్రైత సిద్ధాంతానికి ఆధారమని, త్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞానం ద్వారా సమాజంలో ఉన్న కులమతాలను రూపు మాపడానికి, ప్రజల మధ్యలో ఉన్న అసమానతలను తొలగించడానికి, సర్వమతాలకు దేవుడు ఒక్కడేనని ప్రజలలో దైవభక్తిని పెంపొందించడానికి దోహద చేస్తుందని తెలిపారు. త్రైత సిద్ధాంతం ప్రబోధసేవా సమితి సత్రం కమిటీఅధ్యక్షులు, సభ్యులు జనార్ధనరావు, రాము, ఆదినారాయణ, శ్రీనివాస్, నవ్య, భాగ్యమ్మ, రాజు, ధన్వంతరి, తాతయ్య, రామ్మోహన్, మౌనిక తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

# వ్యాపార వర్గాలకు తీరని నష్టం

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**



ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో వ్యాపారవర్గాలకు తీరని నష్టం కలుగుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు అన్నారు. ముఖ్యంగా పన్నుల భారం ఎక్కువైందన్నారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయ ఆవరణలో టీడీపీ శ్రేణులు చేపడుతున్న రిలే నిరాహారదీక్షలో మంగళవారం వాణిజ్య విభాగానికి చెందిన వారు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బోయిన మాట్లాడుతూ వ్యాపార వర్గాలకు సరైన ప్రోత్సాహం లేక దివాళా తీసే పరిస్థితి నెలకొందని అన్నారు. కార్యాలయం ముందు మానవహారంగా ఏర్పడి పలు నినాదాలుచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, కోరాడ పెద్దగోవింద, చిన్న గోవింద, ఎస్.రాంకుమార్, మెండ దమయంతి, బోయిన హరి, నగేష్, రామ్‌లాలు కూచెట్టి కాంతారావు, టెక్కలి మండల పార్టీ అధ్యక్షుడు బగాది శేషు, మెండ అప్పారావు, సకలాభత్తుల వైకుంఠరావు, లాడి శ్రీనివాసరావు, టిఎన్‌టియుసి టెక్కలినియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, కొత్తకోట శ్రావణ్‌కుమార్, కోరాడ సాయి, నాలుగు మండలాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# భూరీసర్వే పూర్తి చేయాలి

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న భూరీసర్వే త్వరితగతినపూర్తి చేయాలని టెక్కలి సబ్‌కలెక్టర్ నూరిల్ కమార్ అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. పలు రికార్డులు పరిశీలించారు. అనంతరం కలిసిన విలేకర్లతో మాట్లాడుతూ 2003 సంవత్సరం ముందు డిపట్టాలు పొందిన వారు గాని, వారి కుటుంబ సభ్యులు గాని హక్కుపత్రం పొందే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ప్రస్తుతం జరుగుతున్న భూసర్వే ద్వారా ఎవరు సాగు చేసే భూమిని వారికి వర్తించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. వెబ్ సమస్యలు వలన కొన్ని పనులు ఆలస్యమవుతున్నాయన్నారు. మండలంలోని 43 రెవెన్యూ గ్రామాల్లో 13 రెవెన్యూ గ్రామాల్లో సర్వే పూర్తి చేసి భూహక్కుపత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఇంకా 30 గ్రామాల్లో ఏడు గ్రామాల్లో రీసర్వే జరుగుతుందని వెబ్‌లో అంతర్జాల సమస్యలు వలన 27 గ్రామాలు పెండింగ్‌లో ఉన్నాయని త్వరితగతిన పూర్తిచేస్తామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ జామి ఈశ్వరమ్మ, ఉపతహశీల్దార్ ఆర్.మధు, సిఎస్‌డిటి రాము, సీనియర్ సహాయకులు, ఆర్ఐ తదితర సిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు.

# క్లాప్ మిత్రులతో కాఫీ

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**



మేజర్ పంచాయతీలోని జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా చెత్తతో సంపద తయారీ కేంద్రం వద్ద మంగళవారం క్లాప్ మిత్రులతో కాఫీ తాగే కార్యక్రమం నిర్వహించారు. డివిజనల్ పంచాయతీ అధికారి ఐ.వి.రమణ, సర్పంచ్ కాళ్ల సంజీవరావు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు శరీర రక్షణ పరికరాలు, చేతి తొడుగులు అందజేశారు. అనంతరం వారితో పాటు కాఫీని తాగి ప్రోత్సహించారు. గ్రామ పంచాయతీ పారిశుధ్యం మెరుగుకు మీవల్లే సాధ్యమని మానసికంగా సిద్ధపడేలా చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్ స్వచ్ఛతహి మండల కోఆర్డినేటర్ పల్లి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు, ఇఓపిఆర్‌డి బి.రామారావు తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# రాష్ట్రస్థాయి విలువిద్య పోటీలకు జి.హెచ్.స్కూల్ విద్యార్థిని ఎంపిక

**రాజాం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**




స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో జరిగిన విలువిద్య పోటీల్లో రాజాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పైల రమ్యశ్రీ రాష్ట్రస్థాయి విలువిద్య పోటీలకు ఎంపిక కాబడిందంటూ శిక్షణ ఉపాధ్యాయులు బి.శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థిని శిక్షణ కొరకు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు బి.శ్రీనివాసరావు సుమారుగా రెండు లక్షల వరకు వెచ్చించి పరికరములు అందజేశారు. విద్యార్థిని ఎంపిక పట్ల బి.శంకరరావు, బి.వి.అచ్యుత్‌కుమార్, బి.శ్రీనివాసరావు, ఎన్.ఎ.శ్రీనివాసరావు, హెచ్‌ఎం, సిబ్బంది అభినందించారు.

# ఒరిస్సా నుంచి అక్రమ మద్యం తరలిస్తున్న ముగ్గురు అరెస్ట్

**పాతపట్నం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**

స్థానిక ఎస్సై మహమ్మద్ యాసిన్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా మోటార్ సైకిల్‌పై ఇద్దరు వ్యక్తులు అక్రమంగా ఒరిస్సా నుంచి మద్యం తరలిస్తూ పట్టుబడ్డారు. వారి వద్ద 14 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని వాహనం సీజ్ చేసినట్లు తెలిపారు. అలాగే ఇంకోక వ్యక్తి కూడా ఒరిస్సా నుంచి మోటార్ సైకిల్‌పై ఒరిస్సా మద్యం తరలిస్తుండగా పట్టుబడ్డాడు. అతని వద్దనుంచి 4 ఫుల్ బాటిల్స్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని వాహనం కూడా సీజ్ చేసినట్లు తెలిపారు.

# జగనన్న ఆరోగ్య సురక్షను విజయవంతం చేయాలి

**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**



జగనన్న ఆరోగ్య సురక్షను విజయవంతం చేయాలని ఎంపీపీ బోరపుష్ప అన్నారు. అరకభద్ర సచివాలయంలో సిఎంఓ నుంచి వచ్చిన గంగాధర్ ఆశా కార్యకర్తలకు, ఎఎన్‌ఎంలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సాడి కాంచన, మాజీ ఎంపిపి కారంగి మోహనరావు, సర్పంచ్ కారంగి త్రినాధరెడ్డి, ఎంఎల్‌ఓ సందీప్, ఆశిపురుషోత్తంరెడ్డి, రంగాల కృష్ణారెడ్డి, కార్యదర్శి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# 15 నుంచి స్వేచ్ఛావతి దసరా నవరాత్రి ఉత్సవాలు



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**

అక్టోబర్ 15 నుంచి 23 వరకు గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది. ఈ మేరకు ఈ నెల 27న శుభరాట వేయనున్నట్లు చెప్పారు. ఉదయం 5 గంటలకు మర్ధన పూజ, విశేషపూజలు నిర్వహిస్తారని ఆలయ కమిటీ తెలిపింది.

# పొదుపు నిల్వలు ఎందుకు వినియోగించుకోరు

## ఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.విద్యాసాగర్




**ఆమదాలవలస, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**

స్వయంశక్తి సంఘాలు పంచ సూత్రాల్లో భాగంగా ఏ గ్రేడ్ వచ్చేటట్లు అన్ని సంఘాలు కూడా పొదుపు నిల్వలను సభ్యులు అప్పుగా వాడుకోవడంలో ఎందుకు వెనుకబడి ఉంటున్నారని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిబ్బందిని ప్రశ్నించారు. మంగళవారం మండల మహిళా సమాఖ్యలో తమ్మినేని ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన సిబ్బంది సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రివ్యూ మీటింగ్‌నకు హాజరు కాని సిబ్బందిపై ఆరా తీసి సెలవు పెట్టడానికి గల కారణాలను తెలుసుకున్నారు. సొంత నిధులు ఉంటుండగా బ్యాంకు రుణాలు ఎందుకు వాడుతున్నారని విఓఎలను ప్రశ్నించారు. గ్రామ సంఘం, బ్యాంకు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ కృష్ణాపురం పరిధిలో గల స్వయంశక్తి సంఘాలు అతి తక్కువ ఇంటర్నల్ లెండింగ్ ఉండడానికి కారణం ఏమిటని ఎపిఎం కూర్మారావును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలో భాగంగా సొంత నిధులను శతశాతం వినియోగించుకున్న తర్వాత శ్రీనిధి రుణాలను వాడుకోవాలని సూచించారు. మైక్రో క్రెడిట్ ప్లాన్ తయారు చేసుకుని కేవలం ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు మాత్రమే బ్యాంకు రుణాలు పొందాలని తెలిపారు. వైఎస్సార్ చేయూత లబ్ధిదారులందరకు జీవనోపాదులను మెరుగుపరిచే కార్యక్రమాలకు రుణాలను ఇప్పించాలని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ చింతాడ రామ్మోహనరావు సూచించారు. తీసుకున్న అన్ని రుణాలను ఖచ్చితంగా రిపేమెంట్ ఉండాలని ఏరియా కోఆర్డినేటర్ పి.రవికుమార్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య సిబ్బంది, క్లస్టర్ కోఆర్డినేటర్లు, 19 మంది పాల్గొన్నారు.

# అధిక ధరలకు ఎరువులు

## -చోద్యం చూస్తున్న అధికారులు



**ఆమదాలవలస, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**

పట్టణంలో, మండలంలో ఉన్న ఎరువుల షాపుల డీలర్లు ఎరువులను అధికరేట్లుకు అమ్ముకుని రైతులను నిలువునా ముంచుతున్నరనే విమర్శలు ఉన్నాయి. వ్యవసాయ పనుల్లో రైతులు బిజీగా ఉన్నారు. ఈ సీజన్‌లో వర్షాలు సకాలంలో పడుతుండడంతో రైతులు ఎరువులు దుఖాణాలు వైపు పరిగెడుతున్నారు. ఇదే అదునుగా భావించిన ఎరువుల షాపుల డీలర్లు అధిక రేట్లుకు అమ్ముతున్నారు. ఇది ఏమిటని ప్రశ్నించిన రైతులకు కొంటే కొను లేకపోతే వెళ్లిపోమ్మని నిర్మొహమాటంగా చెప్పడంతో రైతులకు అవసరం కాబట్టి డీలర్లు ఎంత చెబితే అంతకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. రైతు భరోసా కేంద్రాల్లో అరకొర ఎరువులు విక్రయాలు జరగడంతో రైతులు ప్రైవేటు డీలర్ల వైపు పరుగులు పెడుతున్నారు. డీలర్లు ఎరువులను కృత్రి కొరత సృష్టించి అధిక రేట్లుకు అమ్ముకుని రైతులను మోసం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ సీజన్‌కు సంబంధించి కుళ్లు తెగుళ్లు, ఆకుమచ్చ, తెల్లదోమ తదితర వ్యాధులు వరికి సోకినప్పటికి సంబంధిత అధికారులు జాడ కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా పొటాష్ ఎరువులు నకిలీవి ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించి ఎటువంటి రశీదులు లేకుండా అమ్ముతున్నారని రైతులు గగ్గోలు పెడుతున్నారు. కనీసం కొనే వస్తువుకు రశీదు కూడా ఇవ్వడం లేదు. రికార్డులో నమోదు చేయకుండా నకిలీ మందులు రైతులకు అంటగడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా వ్యవసాయాధికారులు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# సైకో ముఖ్యమంత్రిని గద్దె దించాలి

## జిల్లా పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు కూన

**ఆమదాలవలస, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**



రాష్ట్రంలో సైకో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని ఇంటికి పంపించే వరకు ప్రతి టీడీపీ కార్యకార్య సైనికుల్లా పని చేయాలని జిల్లా టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. మంగళవారం టీడీపీ కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్ష చేపడుతున్న కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు జనాదరణ చూసి ఓర్వలేక తప్పుడు కేసులు పెట్టి పైశాచిక ఆనందం వైకాపా నాయకులు పొందుతున్నారని అన్నారు. రానున్న ఆరు నెలల్లో రాష్ట్రంలో రాక్షస పాలనకు చరమగీతం పాడడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా, కులాలకు అతీతంగా చంద్రబాబుకు అనుకూలంగా మాట్లాడుతున్నారంటే చంద్రబాబు నిజాయితీపరుడని ప్రజలందరికి తెలుసున్నారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని దోచుకున్నాడనే కేసులు జగన్‌పై 33 ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని గీత, గొండు రవి, జి.డి.ప్రసాద్, కంచరాన లోకేశ్వరరావు, తమ్మినేని చంద్రశేఖర్, సుజాత, ఎండ అప్పలనాయుడు, కోరుకొండ వెంకటరమణ, తమ్మినేని అమర్నాథ్, శిల్లా గురునాథ్, సనపల చల్లంనాయుడు, కూన అప్పలనాయుడు, బొడ్డేపల్లి గౌరీపతి తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా రిలే నిరాహారదీక్షలు

**టెక్కలి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా రాష్ట్ర అధ్యక్షులు మరియు టెక్కలి నియోజకవర్గ శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు కోటబొమ్మాళి మండలంలోని ఎన్‌టిఆర్ భవన్ వద్ద మంగళవారం శాంతియుతంగా రిలే నిరాహారదీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కళింగ వైశ్య ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అండర్ 14, అండర్ 17 విభాగాల్లో బాలబాలికల ఎంపికలు

**టెక్కలి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**



టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నియోజకవర్గం స్థాయి స్కూల్ గేమ్స్, అథ్లెటిక్స్ అండర్ 14, అండర్ 17లో బాలబాలికలు ఎంపికలు నిర్వహించారు. అండర్ 14 విభాగం నుంచి రన్నింగ్ 100, 200, 400, 600, జంప్స్, లాంగ్ జంప్, త్రోసు, హైజంప్, షాట్‌ఫుట్, జావిలిన్‌త్రో, అండర్ 17 విభాగం నుంచి 100, 200, 400, 800, 1500, 3000 కిలోమీటర్లు, లాంగ్ జంప్, హైజంప్, త్రిబుల్ జంప్, షాట్‌ఫుట్, జావిలిన్‌త్రో, డిస్కస్ త్రోలు నిర్వహించడం జరిగింది. నాలుగు మండలాల నుంచి సుమారు 290 మంది అథ్లెటిక్స్ క్రీడాకారులు హాజరయ్యారు. నియోజకవర్గం ఇన్‌చార్జ్ బాడాన నారాయణరావు, నలుగురు ఎంఎస్‌ఓలు, కెకె రామిరెడ్డి, జి.శ్రీనివాసరావు, పంగ తిరుపతిరావు, వాసుదేవరావు, ఎన్.జనార్ధన, కాపల రఘునాధరావు, రాజా, పి.వి.రమణ, వై.వెంకటరమణ, ఆదిశేషు, సునీత, రితిసోన, రమేష్, శైలజ, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్లాప్ క్లీన్ మిత్రులే మన ఆరోగ్య రక్షకులు

**బూర్జ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**



మండలంలోని పంచాయతీల పరిధిలో ఉన్న గ్రామాల్లో పని చేస్తున్న క్లాప్‌క్లీన్ మిత్రులే మన అందరి ఆరోగ్య రక్షకులని జెడ్పీటీసీ బెజ్జిపురం రామారావు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో స్కావెంజర్లుగా పని చేస్తున్న క్లాత్ క్లీన్ మిత్రులతో ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, అధికారులు సామూహికంగా కాఫీలు తాగారు. అనంతరం వారందరికీ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాల కాలంగా గ్రామాల్లో చెత్తను తొలగించకపోవడంతో గ్రామీణ ప్రజలు అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్పందించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని ఉద్దేశంతో వీరిని నియమించారు. వీరి ద్వారా గ్రామాల్లో పేరుకుపోయిన తడి పొడి చెత్తను వేరు చేసి గ్రామాలకు దూర ప్రాంతాల్లో చెత్తను డంపింగ్ చేసి పరిశుభ్రంగా చేసి పల్లెలను అందంగా తీర్చిదిద్దుతున్నారు. ఇటువంటి వారి పట్ల చిన్నచూపు చూడకూడదని అందరితో సమానంగా చూస్తూ వారికి శ్రమకు తగ్గ వేతనం చెల్లించాలన్నారు. ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు మాట్లాడుతూ క్లాప్ క్లీన్ మిత్రులే మనకు దేవుళ్లని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి గోపి బాల, ఎంపీడీఓ రవీంద్రబాబు, తహశీల్దార్ ఎస్.రమణారావు, డిపిఆర్‌సి రిసోర్స్ పర్సన్ శాంతి కుమారి, ఈఓఆర్‌డి విజయలక్ష్మి, బూర్జ సర్పంచ్ అనురాధ, మామిడివలస, వావాం, అల్లిన సర్పంచ్‌లు, ఎంపీటీసీ పోలినాయుడు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం 25 వార్త

# సింగుపురంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

**పాతపట్నం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**



మండలం సింగుపురం గ్రామంలో శ్రీవరసిద్ధి వినాయక నవరాత్రుల ఉత్సవాలు ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తుంటారు. గ్రామంలో ఉన్న యువత ఉద్యోగ రీత్యా ఎక్కడ ఉన్నా సరే ఈ నవరాత్రి ఉత్సవాలకు వచ్చి తమ భక్తిని చాటుకుంటారు. ముఖ్యంగా ప్రతి సంవత్సరం వినాయక విగ్రహాన్ని గ్రామ నుంచి ఉద్యోగం సంపాదించిన వ్యక్తి స్పాన్సర్ చేస్తారు. మంగళవారం గ్రామంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున భక్తులు పాల్గొని అన్నదాన ప్రసాదాలు స్వీకరించారు.

# బొడ్డు గ్రామంలో సచివాలయం ఎంపీడీఓ సందర్శన



**సంతకవిటి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**

మండలంలోని బొడ్డు గ్రామ సచివాలయాన్ని ఎంపీడీఓ సందర్శించారు. రైతులందరికీ ఈకెవైసి తప్పనిసరిగా చేయాలని ఆర్‌బికె సిబ్బందికి చెప్పడం జరిగింది. అలాగే సీజనల్ వ్యాధులు రాకుండా ముందుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. వైఎస్సార్ చేయూత లబ్ధిదారులకి అందేటట్లు చూడాలన్నారు.

# రూ.50వేలు పలికిన వినాయకుని లడ్డు

**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**



మండలంలో గణేష్ నవరాత్రుల్లో భాగంగా మూలపేటలో జరిగిన వినాయకుని లడ్డు వేలంపాటలో 50వేలుకు పలికింది. ఆటో డ్రైవర్ జీరు గజేంద్ర వేలం పాట పాడి లడ్డునును దక్కించుకున్నారు. అనంతరం వినాయకుడి నిమజ్జనం ఆటపాటలతో సందడిగా జరిగింది. అలాగే బోరుభద్ర మెయిన్‌రోడ్డులోని బాలుర వసతి గృహం వీధిలో నెలకొల్పిన వినాయకుని మండపంలో భక్తులు పూజలు చేశారు. నవరాత్రుల్లో భాగంగా మంగళవారం మహాఅన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమారాధనలో వేలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించారు.

# రిస్క్ కాంప్రహెన్షన్ ఇన్వెస్టర్ అధ్యయన ఫలితాలను వెల్లడించిన యాక్సిస్ మ్యూచువల్ ఫండ్

**సరుబుజ్జిలి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**

భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మ్యూచువల్ ఫండ్ హౌస్‌లలో ఒకటైన యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ భారతీయ పెట్టుబడిదారులలో రిస్క్ కాంప్రహెన్షన్‌ని నిర్ధారించడానికి పెట్టుబడిదారుల సర్వేను నిర్వహించింది. దేశవ్యాప్తంగా 1700 మంది యాక్సిస్ ఎంఎఫ్ పెట్టుబడిదారుల నుంచి ఈ సర్వేకు స్పందనలు అందాయి. మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టింగ్‌లో ఇన్వెస్టర్ల వైఖరి మరియు రిస్క్‌ల అవగాహనపై పరిజ్ఞానంను పొందడం ఈ అధ్యయనం యొక్క లక్ష్యమని ఎఎంసి ఎండి మరియు సీఈఓ బి.గోప్‌కుమార్ అన్నారు.

# జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన వంగర విద్యార్థి అశోక్

**వంగర, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**



వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి దేవకివాడ అశోక్ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం ముద్దాడ రమణమ్మ, పీడీ బి.కవిత తెలిపారు. ఈ నెల 21, 22 తేదీల్లో గుంటూరు నాగార్జున యూనివర్శిటీలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో దేవకివాడ అశోక్ అండర్-14 అథ్లెటిక్స్ పోటీల్లో లాంగ్ జంప్‌లో పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని జాతీయ స్థాయిలో అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థి అశోక్‌కు పీడీ కవిత ప్రతిరోజు సాయంకాలం ప్రత్యేక శిక్షణను ఇచ్చారు. ఈ శిక్షణ హైస్కూల్ విద్యార్థి జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక కాడం పట్ల కవిటి, హెచ్‌ఎం రమణమ్మ ప్రత్యేకంగా అభినందించారు. జాతీయస్థాయిలో మంచి ప్రతిభ కనబరుస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పిడుగుపాటు మూగ జీవులు మృతి

**హిరమండలం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**

కొమనాపల్లి గ్రామంలో మంగళవారం పిడుగుపడి 20 గొర్రెలు, మేకలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన గడివేసి లక్ష్మణరావు తనకున్న మేకలను సమీప పొలాల్లోకి మేతకు తీసుకు వెళ్లారు. మంగళవారం మధ్యాహ్నం హఠాత్తుగా పిడుగు పడి 20 మేకలు గొర్రెలు మృతి చెందాయి. విషయం తెలుసుకున్న సర్పంచ్ ప్రతినిధి గోవిందరావు పలువురు గ్రామస్తులతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి ఓదార్చి ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న మండల పశువైద్యాధికారి రాజశేఖర్ సంఘటన స్థలానికి చేరుకుని వైద్య సేవలను అందించారు. అలాగే వీఆర్వో గిరి ప్రమాదాలకు గల కారణం తెలుసుకుని నివేదికను అధికారులకు అందించారు. ఎంపీపీ ప్రతినిధి తూలుగు తిరుపతిరావు, మాస్టర్ సంఘటన స్థలానికి చేరుకుని సంఘటనకు గల కారణాలు తెలుసుకుని విచారం వ్యక్తం చేశారు.

# తిరుపతిపాలేంలో అన్నదానం

**రణస్థలం, సెప్టెంబరు 26 ప్రభాతవార్త**



వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని తిరుపతిపాలేం గ్రామంలో ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో మంగళవారంభారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తొలిత ఈ కార్యక్రమాన్ని బిజేపీ విజయనగరం జిల్లా అధ్యక్షులు నడుకుదిటి ఈశ్వరరావు ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో హాజరై అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతిపాలేం సర్పంచ్ ఆకుల రవి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్ పాలనలో విద్యా వ్యవస్థ బలోపేతం

## -వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం జోనల్ ఇన్‌చార్జ్ పాణీకుమార్

**రణస్థలం, సెప్టెంబరు 26 ప్రభాతవార్త**



రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బలోపేతానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వెఎస్సారిసీపీ విద్యార్థి విభాగం జోనల్ ఇన్‌చార్జ్ వడ్డాది పాణీకుమార్ అన్నారు. ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్రయ విశ్వవిద్యాలయాలను విద్యార్థులకు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో అత్యధిక సెంట్రల్ యూనివర్సిటీలను మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కు దక్కుతోందన్నారు. దేశవ్యాప్తంగా 87కేంద్రీయ విశ్వవిద్యాలయాలు మంజూరైతే అందులో 8విశ్వ విద్యాలయాలు ఆంధ్రరాష్ట్రానికే మంజూరయ్యాయంటే ముఖ్యమంత్రి జగన్ విద్యాబలోపేతానికి చేస్తున్న కృషికి నిదర్శనమన్నారు. విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న కృషిని ప్రజలు గుర్తించాలని ఆయన కోరారు. విశ్వ విద్యాలయాలు మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి జగన్‌కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

27-9Pg10:Layout 1 1/1/02 6:22 AM Page 1



# బంగ్లాదేశ్‌పై న్యూజిలాండ్ విజయం

## సిరీస్ కైవసం!

**మిర్పూర్:** వన్డే ప్రపంచకప్ ముందు బంగ్లాదేశ్ పర్యటనను న్యూజిలాండ్ విజయంతో ముగించింది. మూడు వన్డేల సిరీస్‌ను 2,0తో సొంతం చేసుకుంది. మంగళవారం జరిగిన ఆఖరి వన్డేలో న్యూజిలాండ్ 7 వికెట్ల తేడాతో ఆతిథ్య బంగ్లాదేశ్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 34.3 ఓవర్లలో 171 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ షాంటో ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. న్యూజిలాండ్ బౌలర్లలో ఆడమ్ మిల్నే నాలుగు వికెట్లతో బంగ్లాదేశ్ పతనాన్ని శాసించగా, కోల్ మెక్‌కోనిక్, ట్రెంట్ బౌల్డ్ రెండేసి వికెట్లు తీసారు. లూకీ ఫెర్గూసన్, రచిన్ రవీంద్ర తలో వికెట్



తీసారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన న్యూజిలాండ్ 34.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 175 పరుగులు చేసి సునాయాసంగా విజయాన్నందుకుంది. విల్‌యంగ్, హెన్రీ నికోల్స్ హాఫ్ సెంచరీలతో రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో షోరిఫుల్ ఇస్లామ్ రెండు వికెట్లు తీయగా నసుమ్ అమ్మద్ తలో వికెట్ తీసారు. హాఫ్ సెంచరీతో పాటు రెండు కీలక క్యాచ్‌లు అందుకున్న విల్ యంగ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కగా హెన్రీ నికోల్స్‌కు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు వరించింది. ఈ సిరీస్ తొలి వన్డే వర్షం కారణంగా రద్దవగా రెండో వన్డేలో న్యూజిలాండ్ 86 పరుగుల తేడాతో గెలుపొందింది. బంగ్లాదేశ్ నుంచి నేరుగా న్యూజిలాండ్ వన్డే ప్రపంచకప్ కోసం భారత్‌కు రానుంది. శుక్రవారం హైదరాబాద్‌లోని ఉప్పల్ మైదానం వేదికగా పాకిస్థాన్‌తో ప్రపంచకప్ వామప్ మ్యాచ్ ఆడనుంది. ఉప్పల్‌లో జరగనున్న ఈ మ్యాచ్‌కు ప్రేక్షకులకు అనుమతి లేదు. వినాయక నిమజ్జనం నేపథ్యంలో సెక్యూరిటీ కల్పించలేమని పోలీసులు సమాచారం ఇవ్వడంతో హెచ్‌సిఎ ప్రేక్షకులు లేకుండా మ్యాచ్ నిర్వహించేందుకు సిద్ధమైంది. కేన్ విలియమ్సన్ సారథ్యంలోనే న్యూజిలాండ్ వన్డే ప్రపంచకప్ బరిలోకి దిగనుంది. బంగ్లాదేశ్ పర్యటనకు దూరంగా ఉన్న అతను భారత్‌లో జట్టుతో కలవనున్నాడు. న్యూజిలాండ్ వరల్డ్ కప్ టీమ్: కేన్ విలియమ్సన్, ట్రెంట్ బౌల్డ్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, లాకీ ఫెర్గూసన్, మ్యాట్ హెన్రీ, టామ్ లాథమ్, డారిల్ మిచెల్, జిమ్మీ నీషమ్, గ్లేన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, మిచెల్ సాంట్నర్, ఇష్ సోదీ, టీమ్ సౌథీ, విల్‌యంగ్.



# ఆసియా క్రీడల్లో భారత్‌కు మరో స్వర్ణం

## ఈక్వెస్ట్రియన్‌లో బంగారు పతకం

**హాంగ్‌ఝౌ:** ఆసియా క్రీడల్లో ఈక్వెస్ట్రియన్ విభాగంలో భారత్ బంగారు పతకం సాధించింది. 41 యేళ్ల తర్వాత తొలిసారి ఈక్వెస్ట్రియన్‌లో భారత్ బంగారు పతకం కైవసం చేసుకోవడం గమనార్హం. సుదీప్తి హాజెలా, హృదయ్ విపుల్, అనూష్ గార్వాలా, దివ్యకృతి సింగ్‌లతో కూడిన భారత బృందం ఈక్వెస్ట్రియన్‌లో భారత్‌కి నాలుగో గోల్డ్‌మెడల్. మిగిలిన మూడు బంగారు పతకాలు 1982 ఆసియా క్రీడల్లో గెలుచుకోవడం విశేషం. మరోవైపు సెయిలింగ్‌లో భారత్ పతకాలవేట కొనసాగుతోంది. ఇప్పటికే సెయిలింగ్‌లో నేహా ఠాకూర్ రజత పతకం గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు సెయిలింగ్‌లోనే మరో రెండు పతకాలు భారత్ ఖాతాలో చేరాయి. పురుషుల విభాగంలో రెండు కాంస్య పతకాలు దక్కాయి. ఎబాద్ అలీ ఆర్ఎస్ ఎక్స్ కేటగిరీలో విష్ణు శరవణన్ ఐఎల్‌సిఎ విభాగంలో విష్ణు శరవణన్ కాంస్య పతకాలు సాధించారు. భారత బాక్సర్ సచిన్ అదరగొట్టేశాడు. దీంతో రెండో రౌండ్‌లోకి ఎంటరయ్యాడు. 57 కేజీల విభాగంలో ఇండోనేషియాకు చెందిన అస్రి ఉదిన్‌పై 5,0 ఆధిక్యంతో విజయం సాధించాడు. ఇక 92 కేజీల విభాగంలో 16వ రౌండ్‌లో కర్గిస్తాన్ బాక్సర్ ఒమురేబెక్‌తో భారత బాక్సర్ నరేంద్ర తలపడేందుకు సిద్ధమవుతున్నాడు. మరోవైపు ఈ స్పోర్ట్స్‌లో భారత ద్వయం అయాన్ బిస్వాస్, మయాంక్ అగర్వాల్ స్ట్రీట్ ఫైటర్ నాకౌట్ రౌండ్ల నుంచి ఎలిమినేట్ అయ్యారు. టెన్నిస్‌లో సుమిత్ నగల్ మూడో రౌండ్‌లో తలపడుతున్నారు.

# వన్డే ప్రపంచకప్ జట్టును ప్రకటించిన శ్రీలంక

## స్టార్ ఆల్‌రౌండర్ దూరం

**కొలంబో:** శ్రీలంక ఎట్టకేలకు వన్డే ప్రపంచకప్ జట్టును ప్రకటించింది. మరో రెండు రోజుల్లో గడువు ముగుస్తుందనగా డాసున్ శనక కెప్టెన్‌గా 15 మందితో కూడిన జట్టు వివరాలను వెల్లడించింది. కుశాల్ మెండిస్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. చమిక కరుణరత్నెను ట్రావెలింగ్ రిజర్వ్‌గా ఎంపిక చేశారు. తొడ కండరాల గాయంతో బాధపడుతున్న ఆల్‌రౌండర్ వానిందు హసరంగను వన్డే ప్రపంచకప్ జట్టుకు ఎంపిక చేయలేదు. శ్రీలంక ప్రీమియర్ లీగ్‌లో గాయపడిన అతడు త్వరలో శస్త్రచికిత్స చేయించుకునే అవకాశముంది. హసరంగ లేకపోవడం శ్రీలంకకు గట్టిదెబ్బగానే చెప్పవచ్చు. ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌లో అతడు 7 మ్యాచుల్లో 22 వికెట్లు పడగొట్టి లంక ప్రపంచకప్‌కు అర్హత సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. పేసర్ దుష్మంత చమీరా భుజం గాయం నుంచి ఇంకా కోలుకోకపోవడంతో వరల్డ్ కప్‌కు దూరమయ్యాడు. ఇదిలా ఉండగా ప్రపంచకప్‌లో పోటీపడే 10 జట్లతో ఇప్పటివరకు శ్రీలంకతో కలిపి తొమ్మిది దేశాలు తమ జట్లను ప్రకటించాయి. బంగ్లాదేశ్ ఒక్కటే ఇంకా జట్టును ప్రకటించలేదు. సెప్టెంబరు 28 వరకు గడువు ఉంది. డాసున్ శనక, కుశాల్ మెండిస్, కుశాల్ పెరేరా, పాథుమ్ నిశాంక, దిముత్ కరుణరత్నె, సదీర సమరవిక్రమ, చరిత్ అసలంక, ధనంజయ డి సిల్వా, దుషన్ హేమంత, మహీశ్ తీక్షణ, దునిత్ వెల్లలాగె, మతీశా పతిరన, లహిరు కుమార, దిల్షాన్ మధుశంక.

# నం.1 ర్యాంక్‌తో మాకు కొమ్ములు రాలేదు

## - కెప్టెన్ రోహిత్ శర్మ

**రాజ్‌కోట్:** వన్డే ప్రపంచకప్ ముందు టీమిండియా నెంబర్ వన్ ర్యాంక్ అందుకోవడం సానుకూలాంశమని కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. అయితే ఈ నెంబర్ వన్ ర్యాంక్‌తో జట్టుకు ఒరిగేదేమే లేదని, ప్రస్తుత కాలంలో ఉంటూ మంచి క్రికెట్ ఆడితేనే విజయం దక్కుతుందని అభిప్రాయపడ్డాడు. నెంబర్ వన్ ర్యాంక్‌తో తమకు ఏం కొమ్ములు రాలేదని పరోక్షంగా వెల్లడించాడు. ఆస్ట్రేలియాతో మూడో వన్డే నేపథ్యంలో మంగళవారం మీడియాతో మాట్లాడిన రోహిత్ శర్మ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ప్రస్తుతం తమ జట్టులో 13 మంది ఆటగాళ్లే అందుబాటులో ఉన్నారని చెప్పిన రోహిత్ శర్మ అనారోగ్యం, వ్యక్తిగత కారణాలతో చాలా మంది ఆటగాళ్లు చివరి వన్డేకు దూరమయ్యారని తెలిపాడు. మా జట్టులో కొందరు అస్వస్థతకు గురయ్యారు. మరికొందరు వ్యక్తిగత కారణాలతో ఇంటికివెళ్లారు. కొందరికి ప్రపంచకప్ నేపథ్యంలో రెస్ట్ ఇచ్చాం. దాంతో మూడో వన్డేకు 13 మంది ఆటగాళ్లు మాత్రమే అందుబాటులో ఉన్నారు. రవిచంద్రన్ అశ్విన్ సీనియర్ ప్లేయర్. అతని అనుభవాన్ని ఉపయోగించుకునేందుకు మేం ఎప్పుడూ సిద్ధం ఉంటాం. అతను అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. బౌలింగ్‌లో వేరియేషన్స్ కూడా చూపిస్తున్నాడు. అవకాశం ఉంటే అతను ప్రపంచకప్ జట్టులోకి రావచ్చు. ప్రపంచకప్ టోర్నీకి బ్యాకప్స్ కూడా సిద్ధంగా ఉండటం మాకు కలిసొచ్చే అంశం. మెగా టోర్నీకి ముందు నెంబర్ వన్ ర్యాంక్ అందుకోవడం టీమిండియాకు సానుకూలాంశం. అయితే దీని వల్ల జట్టుకు ఒరిగేదీ ఏం లేదు. ప్రస్తుత కాలంలో ఉంటూ మంచి క్రికెట్ ఆడితేనే విజయం దక్కుతుంది. నెంబర్ ట్యాగ్‌తో వచ్చే ఉపయోగం ఏం లేదు అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌ను



ఇప్పటికే 2,0తో కైవసం చేసుకున్న టీమిండియా క్లీన్ స్వీప్‌పై కన్నేసింది. చివరి వన్డేలో విజయం సాధించి సిరీస్‌ను 3,0తో క్లీన్ స్వీప్ చేస్తే టీమిండియా అరుదైన ఘనతను సొంతం చేసుకుంటుంది. ఆసీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన జట్టుగా చరిత్రకెక్కుతుంది. తొలి రెండు వన్డేలకు దూరంగా ఉన్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఈ మ్యాచ్‌తో రీఎంట్రీ ఇవ్వనుండగా శుభ్‌మన్‌గిల్, మహ్మద్ షమీ, శార్దూల్ ఠాకూర్, హార్దిక్ పాండ్యాలకు రెస్ట్ ఇచ్చారు. రుతురాజ్ గ్వైక్వాడ్ సైతం వ్యక్తిగత కారణాలతో ఇంటికి వెళ్లిపోయాడు. దాంతో 13 మంది ఆటగాళ్లు మాత్రమే ఈ మ్యాచ్‌కు అందుబాటులో ఉన్నారు.



# 10 వేల మంది ఉన్న స్టేడియంలో పోయిన ఫోన్

## అయినా కనిపెట్టిన వలంటీర్లు

**హాంగ్‌ఝౌ:** పోగొట్టుకున్న ఫోన్ దొరకడం అంటే చాలా కష్టమే! అదీనూ స్విచాఫ్ చేసిన ఫోన్ రద్దీ ప్రదేశాల్లో పోతే ఇక దానిపై ఆశలు వదులుకోవాల్సిందే. చైనాలోని హాంగ్ ఝౌలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో ఓ క్రీడాకారిణికి ఇలాంటి పరిస్థితే ఎదురైంది. 10వేల మంది ఉన్న స్టేడియంలో ఆమె తన మొబైల్ ఫోన్ పోగొట్టుకుంది. అయితే అదృష్టమేమంటే ఆ ఫోన్ ఆమెకు దొరికింది. ఆసియా గేమ్స్ వాలంటీర్లు ఎంతో కష్ట పడి 24 గంటల్లోనే ఆమె ఫోన్‌ను కనిపెట్టేశారు. హాంకాంగ్‌కు చెందిన 12 యేళ్ల చెస్ క్రీడాకారిణి లియు తియాన్ యి హాంగ్‌ఝౌలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో పాల్గొంది. టోర్నీలో పాల్గొనేందుకు స్టేడియంకు వచ్చిన లియు తన ఫోన్‌ను పోగొట్టుకుంది. పైగా అది స్విచ్ఛాఫ్ చేసి ఉంది. దీంతో ఈ విషయాన్ని నిర్వాహకులకు చెప్పింది. దీంతో టోర్నీలు పూర్తయిన తర్వాత వలంటీర్లు ఫోన్ కోసం వెతికారు. 10వేల సీట్ల సామర్థ్యం, 5,23000 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్టేడియంలో అణువణువు గాలించారు. సీట్ల వద్ద ఏర్పాటు చేసిన వేలాది వ్యర్థాల బ్యాగుల్లో రాత్రంతా వెతికారు. చివరకు ఓ బ్యాగులో లియు ఫోన్‌ను గుర్తించి ఆమెకు అందచేశారు. ఈ విషయాన్ని ఆసియా గేమ్స్ తన అధికారిక ఖాతాలో వెల్లడించింది. అసాధ్యమనుకున్న ఈ పనిని తమ వాలంటీర్లు 24 గంటల్లోనే పూర్తి చేసి ఆ క్రీడాకారిణి ఫోన్‌ను కనిపెట్టారని వారిని ప్రశంసించింది. ప్రస్తుతం ఈ పోస్టు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. సెప్టెంబరు 23 నుంచి మొదలైన ఆసియా క్రీడలు అక్టోబరు 8వ తేదీ వరకు కొనసాగనున్నాయి. 45 దేశాల నుంచి దాదాపు 12 వేల మందికిపైగా అథ్లెట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ మెగా టోర్నీలో భారత్ పతకాల వేట కొనసాగిస్తోంది.


# 10వేల కోట్లకుపైగా విదేశీ నిధుల ఉపసంహారణ!

**ముంబై, సెప్టెంబరు 26:** భారత్ ఈక్విటీల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు డబ్బులు వెనక్కి తీసుకుంటున్నారు. సెప్టెంబరు మొదటి మూడు వారాల్లోనే విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ) మన మార్కెట్ల నుంచి రూ.10వేల కోట్లకుపైగా నిధులను ఉపసంహరించుకున్నారు. అమెరికాలో వడ్డీ రేట్లు పెరగడం, మాంద్యం భయాలు, దేశీయంగా కంపెనీల షేర్లు ప్రీమియంలో ఉండడం వంటి అంశాలు ఎఫ్‌పిఐ అమ్మకాలకు కారణం. గడచిన ఆరు నెలల్లో మార్చి నుంచి ఆగస్టు మధ్య ఎఫ్‌పిఐలు వరుసగా కొనుగోళ్లను కొనసాగించారు. ఈ మధ్య కాలంలో మొత్తం రూ.1.74 లక్షల కోట్లకు విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడి పెట్టారు. భారత్ ఆర్థిక వృద్ధిలో అవకాశాలు, షేర్లు ఆకర్షణీయంగా ఉండడం, ప్రభుత్వ సంస్కరణలు విదేశీ పెట్టుబడులకు మద్దతిస్తున్నాయి. ఇటీవల కొంత అమ్మకాల ధోరణి కనిపించినప్పటికీ వచ్చే నెలలో విదేశీ పెట్టుబడులు తిరిగి ఈక్విటీల్లోకి వస్తాయని కూడా గణాంకాలు వెల్లడించాయి. తాజా డిపాజిటరీ గణాంకాల ప్రకారం, సెప్టెంబరులో ఇప్పటి వరకు రూ.10,164 కోట్ల విదేశీ నిధులు బయటకు వెళ్లాయి. గత వారంలో ఎఫ్‌పిఐలు రూ.4,700 కోట్లకుపైగా ఉపసంహరించబడ్డాయి. దీంతో ఈ యేడాది ఇప్పటి వరకు భారత్ ఈక్విటీల్లోకి వచ్చిన మొత్తం నిధులు రూ.1.25 లక్షల కోట్లుగా ఉన్నాయి. డెట్ మార్కెట్లోకి రూ.28,476 కోట్లకు చేరాయి. ముఖ్యంగా విదేశీ ఇన్వెస్టర్లు మైనింగ్, ఎనర్జీ, సర్వీసెస్, ఆయిల్, టెలి కమ్యూనికేషన్ రంగాల నుంచి నిధులు వెనక్కి తీసుకున్నారు. ఫైనాన్స్, కేపిటల్ ఫుడ్స్, కన్స్యూమర్ సర్వీసెస్, ఐటి, రియాల్టీ రంగాల్లో కొను గోళ్లు జరిగాయి.



# ఎక్స్ డివిడెండ్ స్టాక్‌గా 'మహారాష్ట్ర స్కూటర్స్'!

**ముంబై, సెప్టెంబరు 26:** ఇంతకు ముందు కరోనాతో అనేక వ్యాపారాలు కుదేలైనప్పటికీ, ప్రస్తుతం మంచి రాబడులను ప్రకటిస్తున్నాయి. దీంతో తమ పెట్టుబడి దారులకు కూడా తాము సంపాదించిన లాభాలను చాలా కంపెనీలు పంచుతూ వారిని ధనవంతులుగా మార్చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మహారాష్ట్ర స్కూటర్స్ కంపెనీ ఇన్వెస్టర్లకు అతిపెద్ద గుడ్‌న్యూస్ అందించింది. దీంతో ఈ కంపెనీ షేర్లపై పందెం కాసిన ఇన్వెస్టర్లు సంతోషంలో ఉన్నారు. కంపెనీఒక్కో షేరుపై రూ.110 డివిడెంట్ రూపంలో చెల్లించాలని నిర్ణయించింది. రానున్న వారం స్టాక్ మార్కెట్లలో కంపెనీ ఎక్స్ డివిడెంట్ స్టాక్‌గా ట్రేడ్ అవుతోంది. అందుకే చాలా మంది ఇన్వెస్టర్లు ఈ స్టాక్‌పై దృష్టి పెట్టారు. మహారాష్ట్ర స్కూటర్స్ రూ.10 ఫేస్ వాల్యూ కలిగిన ఒక్కో షేరుపై 1100 శాతం డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. అంటే అర్హులైన షేర్ హోల్డర్లకు ఒక్కో స్టాక్‌పై రూ.110 డివిడెండ్ అందనుంది. దీనికోసం కంపెనీ సెప్టెంబరు 15, 2023ను రికార్డు తేదీగా ప్రకటించింది. అంటే ఈ తేదీ నాటికి కంపెనీ రికార్డు బుక్‌లో పేరు ఉన్న ఏ పెట్టుబడిదారుడైనా ఒక్కో షేరుపై రూ.110 లాభాన్ని పొందుతారు. గత నెలలో కంపెనీ షేరు ధర దాదాపు 21శాతానికిపైగా పెరిగాయి. అదే 6 నెలల క్రితం ఈ కంపెనీలో షేర్లను కొనుగోలు చేసిన ఎవరైనా పెట్టుబడి దారులు ఇప్పటి వరకు తమ హోల్డింగ్‌లో 82శాతం లాభం పొందారు. ప్రస్తుతం కంపెనీ తన యేడాది గరిష్టస్థాయి అయిన రూ.7,799కి సమీపంలో ట్రేడయింది.




# స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ వేళల్లో మార్పులు!

**ముంబై, సెప్టెంబరు 26:** భారత్ స్టాక్ మార్కెట్లను అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలో అనేక కీలక మార్పులకు మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి శ్రీకారం చుడుతోంది. ప్రస్తుతం దేశంలో స్టాక్ మార్కెట్లపై అవగాహన పెరగడంతో చాలా మంది పెట్టుబడులు పెడుతున్నారు. దీనికి తోడు స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్ రోజురోజుకు పెరుగుతోంది. కరోనా కాలం నుంచి ట్రేడర్ల సంఖ్య విపరీతంగా పెరిగిన విషయం విదితమే. అందుకే మార్కెట్ రెగ్యులేటర్ స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో భారీ మార్పులు చేయడానికి సన్నద్ధమవుతోంది. ఈ క్రమంలో దేశంలోని అతిపెద్ద స్టాక్ ఎక్స్చేంజీ ఎన్ఎస్ఇ తన ఎఫ్అండ్ఒ ట్రేడింగ్ సమయాన్ని పొడిగించే పనిలో ఉంది. ఈ ప్లాన్ అమలైతే ఎఫ్అండ్ఒ ఇన్వెస్టర్లు రోజులో ఎక్కువ గంటలు ట్రేడింగ్ చేయవచ్చు. నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ అర్ధరాత్రి వరకు ట్రేడింగ్ అనుమతించవచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం మార్కెట్లు ఉదయం 9.15 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు ఈక్విటీ, డెరివేటివ్ సెగ్మెంట్లలో ట్రేడింగ్ జరుగుతున్నాయి. అయితే ఈ వేళల తర్వాత సాయంత్రం 6-9 వరకు



5 గంటల వరకు కొనసాగించేందుకు వీలుగా సెబి ఇప్పటికే నిబంధనలను రూపొందించింది. సాయంత్రం వేళల్లో ట్రేడింగ్ గురించి కొన్ని నెలలుగా బ్రోకర్లు, ఇతరులతో ఎన్ఎస్ఇ చర్చలు జరిపింది. ఈ క్రమంలో సాయంత్రం సెషన్‌లో నిఫ్టీ, బ్యాంకు నిఫ్టీతో పాటు ఎఫ్అండ్ఒను అనుమతించాలని ప్రతిపాదించింది.

ట్రేడింగ్ చేయవచ్చని ఎన్ఎస్ఇ సెబి ముందు ప్రతిపాదన ఉంచింది. నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ప్రారంభ సమయాన్ని అర్ధరాత్రి వరకు పొడిగించవచ్చని నివేదికలు చెబుతున్నాయి. అంటే ఎన్ఎస్ఇ ఎఫ్అండ్ఒ ట్రేడింగ్ సెషన్‌లో రాత్రి 11:30 వరకు పొడిగించాలని ఆలోచిస్తోంది. ఎన్ఎస్ఇ తన ప్రతిపాదనను ఆమోదం కోసం సెబికి పంపినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎఫ్అండ్ఒ ట్రేడింగ్‌ను రాత్రి 11:55 వరకు, స్టాక్ ట్రేడింగ్‌ను సాయంత్రం

# అక్టోబర్‌లో బ్యాంకు సెలవులు ఇవే..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** బ్యాంకులతో కస్టమర్లకు ఎప్పుడూ ఏదోక పని ఉంటుంది. పెద్ద మొత్తంలో డబ్బులు డిపాజిట్ చేయడం లేదా విత్ డ్రా చేసుకోవడం, ఏదైనా లోన్ తీసుకోవడం, చెక్ డిపాజిట్ చేయడం లాంటి పనుల కోసం బ్యాంకులకు ఖాతాదారులు తప్పనిసరిగా వెళ్లాల్సి ఉంటుంది. ఇలాంటి సమయంలో బ్యాంకులకు ఏ రోజులు సెలవులు ఉంటాయనేది ముందుగానే తెలుసుకోవడం మంచిది. దీని వల్ల ముందే జాగ్రత్త పడి నగదు లావాదేవీలు నిర్వహించుకోవడంతో పాటు సమయం ఆదా అవుతుంది. ప్రాంతాలను బట్టి బ్యాంకు సెలవులు మారుతూ ఉంటాయి. ప్రాంతీయ పండుగలను బట్టి రాష్ట్రాల వారీగా బ్యాంకు సెలవులు వేర్వేరుగా ఉంటాయి. మొత్తం 15 రోజుల పాటు అక్టోబర్‌లో బ్యాంకులు మూతపడనున్నాయి. శనివారం, ఆదివారంతో పాటు గాంధీ జయంతి, దసరా, దుర్గాష్టమి సందర్భంగా బ్యాంకులకు సెలవులు ఉండనున్నాయి. ఏయే రోజులు బ్యాంకులు మూతపడతాయనేది ఇప్పుడు తెలుసుకుందాం. తెలుగు రాష్ట్రాల్లో అక్టోబర్‌నెలలో 10 రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. అక్టోబర్ 2 గాంధీ జయంతి, అక్టోబర్ 22 దుర్గాష్టమి, అక్టోబరు 24 దసరా సందర్భంగా బ్యాంకులకు సెలవులు ప్రకటించగా, అక్టోబరు 1, 8, 15, 22, 29వ తేదీలు ఆదివారాలు, అక్టోబరు 14 రెండో శనివారం, అక్టోబరు 28 నాలుగో శనివారం సందర్భంగా బ్యాంకులకు సెలవు.




# వాణిజ్యం

# అకౌంటెంట్ల స్థానాలను భర్తీ చేయనున్న కృత్రిమ మేధ!

**ముంబై, సెప్టెంబరు 26:** ఇటీవల టెక్ రంగంలో ఎక్కువగా వింటున్న పదం కృత్రిమ మేధ( ఏఐ). ముఖ్యంగా ఈ కొత్త టెక్నాలజీ కారణంగా ఉద్యోగాలు పోతాయనే ఆందోళన ఎక్కువ మంది నుంచి వినిపించింది. ఇదే సమయంలో ఏఐ కారణంగా ఉత్పాదకత పెరుగుతుందని, కొత్త ఉపాధి అవకాశాలు ఉంటాయని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నారు. అయితే ఇప్పటివరకు ఏఐ వల్ల కొన్ని రకాల ఉద్యోగాలు ప్రభావితం అవుతాయని నిపుణులు అభిప్రాయపడ్డారు. తాజాగా ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఆడిటర్లు, అకౌంటెంట్లు ఏఐ కారణంగా ఉద్యోగాలను కోల్పోయే ప్రమాదం ఉందని కేంద్ర ఆర్థిక కార్యదర్శి టివి సోమనాథన్ తెలిపారు. ఆడిటర్లు, అకౌంటెంట్లు చేసే పనిని ఏఐ వేగంగా చేయగలదని ఆయన పేర్కొన్నారు. వ్యాపార కార్యకలాపాల్లో ఆటోమేషన్‌ను ఏఐ మరింత శక్తివంతంగా మార్చగలదు. కాబట్టి ఆడిటర్లు, అకౌంటెంట్లు చేసే పనిని ఏఐ భర్తీ చేయగలదు. భారత్ ఆర్థికవ్యవస్థలోలన క్రెడిట్ రుణాల విస్తరణ భవిష్యత్తులో పెరగనుంది. ప్రస్తుతం దేశ జిడిపిలో ప్రైవేట్ రంగం 55శాతం క్రెడిట్‌ని కలిగి ఉంది. చైనాలో 180 శాతం ఉంది, అయితే ఇది ఆరోగ్యకరమైనదని చెప్పట్లేదు. జిడిపిలో క్రెడిట్ విస్తరణ పెట్టుబడుల వృద్ధిని వేగవంతం చేస్తుందని సోమనాథన్ వివరించారు. ఈ నేపథ్యంలో క్రెడిట్ విస్తరణ ద్వారా అకౌంటెంట్లకు డిమాండ్ మరింత వేగంగా పెరుగుతుందన్నారు. దేశంలో ఆదాయ పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరుగుతుండడం కూడా దీనికి దోహదం కానుందని ఆయన వెల్లడించారు.




# టాప్‌గేర్‌లో మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్స్ విక్రయాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** కొత్తగా రిలీజ్ అయిన ఐఫోన్ 15 అమ్మకాల్లో ఆపిల్ దూసుకుపోతోంది. భారత్‌లో కూడా తొలిసారిగా మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్ విడుదల చేయడంతో సేల్స్ పీక్‌లో ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇదే జోరులో భారత్‌కు ఆపిల్ మరో శుభవార్తను అందించనుంది. ఇండియాలో కొత్తగా ఐఫోన్స్ తయారీ ప్రారంభించిన ఆపిల్, మరో 5 యేళ్లలో తన ఉత్పత్తిని ఐదు రెట్లు పెంచాలని యోచిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. తద్వారా గతేడాది 7 బిలియన్ డాలర్లు ఉన్న ప్రొడక్షన్‌ను ఏకంగా 40 బిలియన్ డాలర్లకు పెంచాలని ప్లాన్ చేస్తున్నట్లు చెప్పాయి. కంపెనీ టాప్ 5 మార్కెట్లలో భారత్ ఒకటి కావడం వల్ల కంపెనీ ఆ దిశగా ఆలోచిస్తూ ఉండవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం భారత్‌లో ఐఫోన్‌లను తయారు చేస్తున్న ఆపిల్, ఐప్యాడ్‌లు లేదా ల్యాప్‌టాప్‌ల ఉత్పత్తికి ప్రస్తుతమైతే ఎటువంటి ఆలోచన లేదని ఓ ప్రభుత్వాధికారి వెల్లడించారు. ఐటి హార్డ్‌వేర్‌కు సంబంధించిన పిఎల్ఐ స్కీమ్‌లో పార్టిసిపేట్ చేసి ప్రణాళికలు ప్రస్తుతం లేవన్నారు. వారి దృష్టి అంతా ఉత్పత్తిని పెంచడంపైనే కేంద్రీకరించినట్లు చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో ఆపిల్ ప్రపంచవ్యాప్తంగా 191 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్‌లు, 38.36 బిలియన్ డాలర్ల విలువైన ఇతర వేరబుల్, ఇంటి ఉపకరణాలను విక్రయించింది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి 9 నెలల్లో ఐఫోన్ల అమ్మకాలు 4శాతం మేర 156.77 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ఇక మిగిలిన ఇతర విభాగాల్లో కూడా స్వల్ప క్షీణత నమోదైంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.